నెల్లూరుజిల్లాలో లభించిన పల్లవుల శాసనాల్లో ఎక్కడా నెల్లూరు పేర్కొనబడలేదు. ఈ శాసనాలు, పెనుకు ఉత్తరంగానుండే నెల్లూరు, కోవూరు, ఆత్మకూరు తాలూకాలను కలిపి 'ముండరాష్ట్ర' మని పేర్కొన్నాయి (3). ముండరాష్ట్రం రెండు భాగాలుగా విభజింపబడి వుండేది. నెల్లూరు, కోవూరు తాలూకాలను (దిగువ) ముండరాష్ట్ర మని, ఆత్మకూరు తాలూకాను "మేల్ముండరాష్ట్రం" లేక (ఎగువ) ముండరాష్ట్రమని ఈ పల్లవ శాసనాలు సూచిస్తాయి. 12, 13 శతాబ్దాల నాటి చోళ, పాండ్యశాసనాల్లోకూడా ఈసామ్యంతం ముండరాష్ట్రమనే పేర్కొనబడింది. ఈ శాసనాల్లో ముండరాష్ట్రంలోనివిగా కోవూరు తాలూకాగ్రామాలైన ఉదవలూరు, మోడేగుంట, గండవరం, కొడవలూరు, దామరమడుగు, ఉలవపాళ్ళ, వేగూరు; ఆత్మకూరు తాలూకా గ్రామాలైన కొండమీదకోడూరు, రేవూరు; నెల్లూరుతాలూకా గ్రామాలైన గొల్లపల్లి కూరు, కనుపూరు చెప్పబడ్డాయి. ముండులనేజాతి వారు ఈ ప్రాంతాల్లో నివసించుటచే, ఈ ప్రాంతానికి ముండరాష్ట్రమనేపేరు ఏర్పడ్డదని మల్లంపల్లి సోమశేఖరశర్మగారు అభిప్రాయపడ్డారు

పెన్న - సుప్రయోగ

పల్లవరాజు విష్ణుగోపుని ఉదయపల్లె లేక ఉదయపాళ్ళ శాసనంలో, ఆగ్రామ సరిహద్దుకు దక్షిణంగా కొంతదూరంలో సుప్రయోగానది కలదని చెప్పబడ్డది. ఈ సుప్రయోగానదే మన పెన్నానది అని మల్లంపల్లివారు నిరూపణచేశారు (4) రేనాటి చోళుడైన పుణ్యకుమారుని మాలెపాడు శాసనంలో కూడ సుప్రయోగపేర్కొనబడింది (5). సంస్కృత వాయు, బ్రహ్మాండ పురాణాల్లో, సంస్కృత భారత భీష్మ, అరణ్యపర్వాల్లో, పదమటికనుమలలో పుట్టిన ఈనది సుప్రయోగ అనే చెప్పబడ్డది (6). మార్కండేయపురాణంలో సంస్కృతంలో పెన్నకే సుప్రయోగ అనివాడాడు. కాని నెల్లూరువాడైన తిక్కన ప్రాంతీయాభిమానంతో, సంస్కృత భారతంలో "సుప్రయోగ" అన చోట్లలా "పెన్న" అని తెలుగు చేశాడు. (చూడు, తిక్కన భారతము, భీష్మపర్వం, పృథ్వీరాజ్యాసం, 38; అరణ్యపర్వం, ద్వితీయాశ్వాసం, 278). తనకు ఆ నదిపైగల అభిమానంతో, ఆ నదిలో మునిగితే బొందితో కైలాసానికి విమానం

---

1. History and Culture of the Indian People, I, PP-264-267
2. డా॥ గాయత్రీదేవి సుప్రయోగ్యాం "నెల్లూరు మండలము–భైరవకోండ", విక్రమమండల సర్వస్వము పు. 27 మొ॥
3. సింహవర్మ పికిరశాసనం Epigraphia Indica, VIII, P. 159 రెండవ సింహవర్మ బుద్ధివర్మ్మశాసనం, Epigraphia Indica XXIV. No. 48; ఉదయగిరి శా॥ Indian Antiquary, 1876, V, Feb; వరసింహవర్మ తామ్ర శా॥ Journal of Sri Venkateswara Oriental Institute, VIII. 2; నెల్లూరుజిల్లా శాసనాలు, నెల్లూరు తాలూకా; సంఖ్య 19,31,72,61; రాపూరు 8.
4. ఆంధ్రపత్రిక సంవత్సరాది సంచిక, 1940 "సుప్రయోగ".
5. Epigraphia Indica, XI; 337-346
6. వాయుపురాణం, అధ్యా. 45 శ్లో. 104; మార్కండేయపురాణం, అధ్యా. 54 శ్లో 26; అరణ్యపర్వం, అధ్యా. 222, శ్లో. 24; భీష్మపర్వం, అధ్యా. 9, శ్లో. 19.

Andhra Pharma Distributors

TRUNK ROAD — NELLORE (A. P.)

We have the pleasure to Announce that We are the Stockists for

"Squibb", Dey's Lepetit & Ranbaxy, Warner Hindustan

(Waterbury's Compound) A. F. D. company's Quality Medicines and the products of Pharma Laboratories and Pharmacuetical Research Laboratories.

Wholesale Dealers for the Medicines of:

Alembic Chemical Works Co., Abbot Laboratories, Albert David Ltd Boehringer Knoll Ltd.. Bengal Immunity Co., Ltd., East India Pharmaceutical Works Ltd., Hoechst Pharmaceuticals, Indo-Pharma, John-Weyth & Geofrey Manners & Co, Ltd., Parke Davis Ltd. T. C. F. (Rallis India), Suhrid Geigy Ltd. Standard Pharmaceuticals Ltd., Smith Stanistreet & Co., Ltd.. Sted-Med Ltd., Unichem Laboratories, U. S, Vitamin Corporation.

All other general Drugs & Chemicals of other Reputed Companies also will be supplied promptly at reasonable Rates.

N. B.: Our Sales Representatives will be on tour with the ready stocks in a Van and will visit the following Districts once a month — Nellore, Chittoor, Ananthapur, Cuddapha, Kurnool, and Prakasam Districts.

Enquiries are solicited from all Government Institutions and Hospitals and Chemists and Druggists for their requirments. We request all our old Customers to Continue their patronage and earnestly solicit the patronage of all the Concerns in the other Districts.

Office: 534 — Phone — Residence: 405

C. C Subbarayudu
Managing Partner.

మీద పోవచ్చునన్నాడు ("పెన్న యను మహా నదినాడిన మయూర హంస విమానగతులగు దురు") వుయ్యకుమారుని మాజెపాడు శాసనంలో, దిరువనహళ (దిరమన, అత్మకూరు తాలూకా) వాసియైన కేశవశర్మ అనువానికి, హిరణ్యరాష్ట్రం (నెల్లూరు జిల్లా పశ్చిమోత్తర భాగాలు)లో, సుప్రయోగావది దక్షిణ తీరానగల వీరపాలు (విల్లుపాడు) గ్రామం దానం చేయబడ్డది. హిరణ్యరాష్ట్రానికి అపేరు హిరన్యాకులను ఒకజాతి అక్కడ నివసించుటచే వచ్చిందని ఒక ఊహ (7).

వేంగి చాళుక్యులు

తూర్పు చాళుక్యుడైన గుణగ (మూడవ) విజయాదిత్యుడు క్రీ. శ. 849 లో సింహాసనానికివచ్చి, 44 ఏండ్లు పరిపాలించాడు. ఇతని కాలానికి నెల్లూరు, లేక విక్రమ సింహపురం, చక్కని రూపు రేఖలు దిద్దుకొని నాటి మేటి నగరాల్లో ఒకటిగా పేరుకొచ్చినట్లుంది. అప్పట్లో, పల్లవరాజ్యంలో భాగంగావున్న నెల్లూరు మండల పశ్చిమ ప్రాంతాలను 'బోయ'అనబడే కాకతీయేతర వీరులు పరిపాలిస్తూ వుండేవారు. వీరు పరిపాలించే ప్రాంతాలను 'బోయకొట్టాలు' అనేవారు. ఇవి పన్నెండు ఉండెవి. ఈ బోయ కొట్టాలు నెల్లూరుమండల, విజయనగర శాసనాల్లో ఇట్లా వివరింపబడ్డాయి.

"ఉదయగిరి రాజ్యమందుల బోయ విహారదేశం లోపలను పెన్న కటకతీరమందున అనంత సాగరానకు పడమటను గుడకుట్టు అనెటి బహదూరి పురము." (8)

"బోయవీళ్లగొనిన గుమ్మళ్లపాటిపాలఁ" (9)

"ఉదయగిరి స్థళ బోయవిండ్లలో... మణువు పాడు" (10)

"ఉదయగిరి రాజ్యమందు బోయవిడి లోపలకు కుడిచలపాటు" (11)

"మా నాయంకరానకుం జెల్లివుండే గిరిజావి వెలి బోయఁళలోని మహిమలారను." (12).

గుణగ (మూడవ) విజయాదిత్యునికి చాలాకాలం ముందునుంది, బహుశా వేంగీ చాళుక్యుల మూలపురుషుడైన కుబ్జ (మొదటి) విష్ణువర్ధనుని (క్రీ. శ. 624-641) కాలంలోనే, ఈ బోయ కొట్టాలను జయించి, బోయవీరులను తమ సామంతులుగా చేసుకొన్నట్లు పశ్చిమ చాళుక్య రెండవ పులకేశి (కుబ్జ విష్ణువర్ధనుని అన్న) కొప్పారం శాసనం సూచిస్తుంది.(13) చాళుక్య మూడవ విష్ణువర్ధనుని (క్రీ. శ. 719-55) కాలంలో అతని సామంతుడైన పృథ్వీ వ్యాఘ్రుడనే నిషాద బోయరాజు, ప్రసిద్ధుడైన పల్లవ సేనాపతి ఉదయచంద్రునితో వెల్లూరు వద్ద తలపడి ఓడిపోయాడు. ఉదయచంద్రుడు చాలా ఏనుగులను, మిక్కిలి కొల్లధనాన్ని, మూడవ విష్ణువర్ధనుని అధీనంలోవున్న నెల్లూరు జిల్లాలోని పశ్చిమోత్తర ప్రాంతాలను తనస్వామియైన పల్లవరాజు రెండవ నందివర్మకు సమర్పించి విష్ణురాజదేశాన్ని పల్లవరాజ్యం కావించాడని పల్లవ శాసనం చెప్పుతుంది(14). గుణగ (మూడవ) విజయాదిత్యుని కాలంలో, అతడు సింహాసనం ఎక్కిన సంవత్సరంలోనే ఏ కారణం చేతనో, ఐహు శాతవయసున చిన్నవాడని, నెల్లూరు మండలంలోని బోయరాజులు చాళుక్యుల అధికారాన్ని కాదని తమ స్వాతంత్ర్యం ప్రకటించుకొన్నారు.

పండ్రంగుడు

సత్త్వ సమన్వితుడైన గుణగుడు ఈ తిరుగుబాటును సహించలేదు. కడెయరాజు పుత్రుడు, సైన్యాధ్యక్షుడు అయిన పండ్రంగుని, బోయలను శిక్షించి, బోయకొట్టాలను లొంగొనమని పంపించినాడు. పండ్రెండు బోయ కొట్టాలలో కందుకూరు, నెల్లూరు ముఖ్యపట్టణాలు. కట్టెపూడుర్గమనే బలమైన కోట ఈ బోయరాజ్యానికి ఆయువుపట్టు. సామంత పదువతో బయలుదేరిన పండ్రంగుని సైన్యాలను ఎదుర్కొనడానికి బోయ దొరలు తమ సైన్యాలను కట్టెదురం, నెల్లూరుల



డాక్టర్ రామచంద్రరావు

వద్ద సమీకరించినట్లున్నారు. పండ్రంగుడు కట్టెపుదుర్గాన్ని నేలమట్టం గావించాడు; నెల్లూరుపురాన్ని తగులబెట్టినాడు. బోయదొరలను నిర్జించి వారి పండ్రెండు కొట్టారల దేశాన్ని ఆక్రమించినాడు. నెల్లూరునుండి తొండనుండలం సరిహద్దులలో, పులికాట్టు (పళ్ళయకావేరి) పరస్పరాకా తన సైన్యాన్నినడపి, దాని ఒడ్డున తనపేర పండంగ మాహేశ్వరుని ప్రతిష్టించి, పండ్రంగమనే ఊరు నిర్మింపచేశాడు. 13వ శతాబ్దంలో ఈ పండ్రంగేశ్వరుడికి చోళరాజులు చేసిన దానధర్మాలు తెలిపే తమిళ శాసనాలు ఉన్నాయి. ఈ శాసనాల్లో పండ్రంగం "జయకొండ చోళ లేక రాజేంద్ర చోళ మండలంలోని, పవిత్ర కొట్టానికి చెందిన పేరూరునాడులోని పండ్రంగం" అని "కడల్ కొండ పవిత్రరి కొట్టంలోని కాకండిపుర" మని పేర్కొనబడింది. (15) పండ్రంగుని విజయంతో అంతవరకు పల్లవులకు సామంతమండలంగావున్న నెల్లూరు మండలం చాళుక్య రాజ్యాంతర్భాగమయింది. పండ్రంగుడు చాళుక్యుల ప్రతినిధిగా, కందుకూరు రాజధానిగా తాను జయించిన భూమిని పాలించసాగాడు; 'కందుకూరు'ను వైభవంలో

---

7. Para 7 of Madras Epigraphical Report, 1035-36.
8. Nellore District Inscriptions Atmakur (30)
9. ,, Kanigiri (4)
10. Nellore District Incriptions Kanigiri (10)
11. ,, Udayagiri (46)
12. ,, Atmakur (37)
13. Epigraphia Indica, XVIII, 257.8
14. South Indian Inscriptions, II, 368
15. Nellore District Inscriptions, Gudur, 86-105

The Atmakur Co-op. Agricultural Development Bank Ltd.,

ATMAKUR. Nellore Dist. (A. P.)

Date of Starting	....	14-12-1939
No of Members	....	3,958
Loans issued to members	....	Rs. 84,60,467-54
Share Capital	....	8,01,240-00
Govt. Share capital	....	10,000-00
Reserve Fund	....	20,601-55

This Bank is issuing loans for wells sinking, Land reclamation, Purchase of Oil Engines, Electric Motors, Tractors, Construction of Tobacco Barns, Small Farmers Development Agency, International Development Agency & Co-op. Joint Farming Society Schemes are being implimented by our Bank.

S. Sivarama Sastry,
Manager.

Bulli Venkata Reddy,
Chairman.

దాయక్కుల రాజధానియైన 'వెజివాడ'గా మార్చినని చెప్పుకొన్నాడు (16). ఈ సంగతులనుబట్టి దాయ్యల కాలానికి నెల్లూరు ప్రసిద్ధి చెందిన నగరాల్లో ఒకటై, పండ్రంగుంచేత పరశురామ ప్రీతి కాపింపబడే గౌరవాన్ని, యోగ్యతను సంపాదించుకొంది.

చోళులు - తెలుగు చోడులు

దాయక్కుల తర్వాత నెల్లూరును పాలించినవారు చోళులుగా కనపడతారు పండ్రంగుని కాలంలో జయింపబడ్డ నెల్లూరు మండలంలో, పెన్నకుదక్షిణ భాగాన్ని అటుతర్వాత ఎవ్వడో పల్లవులు మరల స్వాధీనం చేసుకొన్నారు. చోళ సామ్రాజ్యానికి పునాదులువేసిన మొదటి పరాంతక చోళుడు (క్రీ. శ. 907-953) నాటికి మిగిలిన పల్లవుల ప్రాభవాన్ని అస్తమింపచేసి, కంటిమొదలు నెల్లూరు దాకావున్న వల్లనాడ్యాన్ని ఆక్రమించాడు (17). చోళులకు సామంతులుగా 12వ శతాబ్ద ప్రథమార్ధం నుండి కంటినుండి నెల్లూరు మండలం దాకా గల దేశాన్ని తెలుగుచోడులు పరిపాలించసాగారు. వీరిలో నల్లసిద్ధి 12వ శతాబ్ద ప్రథమార్ధంలో నెల్లూరు, కడప, చెంగల్పట్టు జిల్లాలతో పొందికగా వున్న రాజ్యాన్ని, కంది, విక్రమ సింహపురమనే నెల్లూరు మారు రాజధానులుగా పాలన చేశాడు. చోళచక్రవర్తి రెండవ రాజాధిరాజు (క్రీ. శ. 1163-79) బలహీనత వీరుగా, నల్లసిద్ధి తరువాత తెలుగు చోడాధిపులైన మొదటి బేత, ఎఱ్ఱసిద్ధి స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకొన్నారు. వీరి కాలం చరిత్ర సరిగా తెలియదు.

మొదటి మనుమసిద్ధి

ఎఱ్ఱసిద్ధికి ముగ్గురు కుమారులు- మొదటిమనుమసిద్ధి, రెండవ బేత, తమ్ముసిద్ధి. ఎఱ్ఱసిద్ధి తర్వాత మనుమసిద్ధిరాజ్యానికి వచ్చాడు. మనుమసిద్ధిపూర్వుడుమొదటి చోడతిక్కడు. మనుమసిద్ధి కాలంలో, చోళచక్రవర్తి మూడవ కులోత్తుంగుడు (క్రీ. శ. 1178-1216) తెలుగు చోడుల మీదికి దండెత్తివచ్చి కంది ప్రవేశించి మనుమసిద్ధిని ఓడించి. తిరిగి తెలుగుచోడులమీద చోళాధిపత్యం నెలకొల్పాడు. ఇతని మూడవ పరిపాలనా సంవత్సరమైన క్రీ. శ. 1180 నాటి శాసనాలు, నాడు నెల్లూరు రాజ్యానికి చెందిన కంది, కాళహస్తి, నందలూర్లలో లభ్యమగుటచే, ఈ చోళ విజయం క్రీ. శ 1180 ప్రాంతంలో జరిగిందని చెప్పవచ్చు (18). "మదురైయుం పాండియన్ ముడిత్తలైయుం కొండ్రరిశియు" (మధురను పాండ్యుని తలను కొన్నవాడు) అని ఇతనికి ఒక బిరుదు వుంది. ఈ బిరుదుతో కూడిన ఇతని శాసనాలు, నెల్లూరు రంగనాయకస్వామి దేవళంలో, నెల్లూరు పట్టణంలో ఒకటి రెండు ఇతరచోట్ల. 9. 10, 20, 26, 31, 35, 36 పరిపాలనా సంవత్సరాల నాటివి, కాలంతెలియనివిమరికొన్నిలభించాయి(19). ఈ శాసనాలనుబట్టి తెలుగు చోడరాజ్యం పూర్తిగా అతని అధీనంలో మండిందని చెప్పవచ్చు. క్రీ శ. 1180 లో ఇతని విజయఫలితంగా, మొదటి మనుమసిద్ధికి రాజ్యం పోయింది. చోళచక్రవర్తి తెలుగు చోడరాజ్యానికి మనుమసిద్ధి తమ్ముడైన నల్లసిద్ధిని పాలకుడుగానియమించాడు. క్రీ. శ. 1187 నుండి 1204 వరకుగల నల్లసిద్ధి శాసనాలు, నెల్లూరు రాజ్యంలో లభ్యమయినవి అతడు చోళులకు అధీనుడుగా పరిపాలించాడని తెలుపుతాయి (20). ఇతనికి మదురాంతక పొత్తపిచోళుడనికూడ పేరు. కులోత్తుంగుని 9వ 31వ పరిపాలన సంవత్సరాల పేర్కొన్న ఇతని శాసనాలు నెల్లూరు పెద్దమసీదు వీధిలో, రంగనాయకుల దేవళంలో లభ్యమయ్యాయి (21). ఇకనితర్వాత ఇతని తమ్ముడు తమ్ముసిద్ధి సింహాసనాన్ని ఆక్రమించి క్రీ.శ. 1204 నుండి 1208 వరకు కులోత్తుంగచోళునికి విధేయుడుగా పాలించినట్లు తెలుస్తుంది. కులోత్తుంగుని 29-వ పాలనా సంవత్సరంనాటి ఇతనిశాసనం రంగనాయకుల దేవళంలోవుంది. ఏకాలంలో నెల్లూరు నగరపరిస్థితులను క్రింద విడిగా చర్చించుకొందాం.

తెలుగు చోడులు- కాకతీయులు

మొదట మనుమసిద్ధి కొడుకు తిక్కడు, తాను తెలుగు చోడరాజ్యానికి సమైన వారసునిగా భావించి, నాటికి ప్రాభవంలో వున్న కాకతి గణపతి దేవచక్రవర్తి సహాయం అర్థించి, అతని సహాయంతో తమ్ముసిద్ధిని అతని సహాయుల్ను ఓడించి, 1208 లో రాజ్యానికి వచ్చాడు. ఇంతకు ముందు కొద్దికాలంక్రిందటనే, తిక్కడు, గణపతితో చేరి. ద్రాక్షారామం, శ్రీకూర్మం మధ్య తీరాంధ్ర దేశాన్ని పరిపాలిస్తున్న వెలనాటి పృథ్వీశ్వరుణ్ణి యుద్ధనిహతుణ్ణి చేయడంలో, గణపతికి తోడ్పడ్డాడు. తిక్కన సోమయాజి తన నిర్వచనోత్తర రామాయణంలో, కేతన తన దశకుమార చరిత్రలో (23) ఈవిషయాన్ని పేర్కొన్నారు. ఈ సహాయానికి ప్రతిఫలంగా, గణపతి తిక్కరాజును నెల్లూరు సింహాసనంమీద కూర్చోపెట్టినాడు ఈ విషయాలను కాకతీయ సైన్యాధ్యక్షుడైన జాయ సేనాపతి తన క్రీ. శ. 1213 నాటి చేబ్రోలు శాసనంలో చెప్పివున్నాడు (24).

తిక్కరాజు గణపతి సహాయంపొందినా, తన సరిహద్దులలోవున్న శత్రువులనుండి తన్ను రక్షించుకోడానికి తన రాజ్య సమగ్రత కాపాడుకోడానికి మూడవ కులోత్తుంగుని ఆధిపత్యం మన్నించక తప్పలేదు. కులోత్తుంగుని 36 పాలనా సంవత్సరంనాటి ఇతని శాసనం రాపూరుతాలూకా చీకవోలులోఉంది (25). కులోత్తుంగుని 35, 36

---

16. అద్దంకి శాసనం, Epigraphia Indica, XIX, 275

"పట్టంబుగట్టిన ప్రథమంబు నేడు–
బంగార్వమొప్పగ బ్రోచేది సేన
పట్టంబుగట్టించి ప్రభు బండరంగు–
బంచిన సామంత పదుచతో పోయ
కొట్టమ్యోండ్రొండు గొని వేగినాంటి–
గొబ్బియ త్రిభువనాంకుశ బాణనిల్చి
కట్టెవు దుర్గంబు గడుబయల్సేసి–
కందుకూర్చెవాడ గావించె మెచ్చి"

17. See History and Culture of the Indian People IV, P. 154.

18. Annual Report on Epigraphy, 403 of I919, 195 of 1892, 586 of 1907.

19. Nellore District Inscriptions. Nellore Nos. 83, 63, 64, 85, 69, 57, 72, 67, 70, 65, 87.

20. Nellore District Inscriptions, Nellore, 40, 85: Annual Report on Epigraphy, 317 of 1929, 198 of 1892, 601 of 1907,197 of 1894, 578 of 1907.

21. Nellore District Inscriptions Nellore, Nos. 85, 67.

22 అదే, నెం. 72

23. నిర్వచనోత్తర రామాయణం, I-32; దశ కుమారచరిత్ర, I-16.

24 Epigraphia Indica, V. P. 149

25. Nellore District Inscriptions, Rapur (8)

Best Wishes

&

Ugadi Greetings

TO

Our Esteemed Members

The Nellore Reading Room

& Maclean Library

TRUNK ROAD - NELLORE

Phone : 734

పాలనా వత్సరాల శాసనాలు నెల్లూరులోవున్నాయి. (26). ఇతనికాలంలో సేఉణ – యాదవరాజులు ఇతని రాజ్యంమీద దండెత్తారు; ఫలితంగా తిక్కడు కందితో పాటు దెంగల్పట్టు ఉత్తరఆర్కాటుజిల్లాలోని తన రాజ్యాన్ని కోల్పోయినాడు. మూడవ కులోత్తుంగుడు ఇతనికోలాటి సహాయాన్ని చేయలేకపోయినాడు. 1215 నుంచి 1228 దాకా తిక్కడి శాసనాలు కానరాకపోవుటచే ఈకాలంలో ఇతడు రాజ్యభ్రష్టుడై, తిరిగి కాకతీయ గణపతి సహాయంతో రాజ్యం సంపాదించుకొన్నట్లుంది. నిర్వచనోత్తర రామాయణం, తెలుగుచోడ శాసనాలు తిక్కడు ఇతరుల సహాయంలేకుండా, స్వశక్తితో కడపజిల్లాలోని కురుమలూరువద్ద శత్రువులను నిర్జించినాడని చెప్పినా (27), వరంగల్లుజిల్లాలోని క్రీ.శ. 1228 నాటి గణపతి మట్టెవాడశాసనం(28), జాయసేనావతి క్రీ.శ. 1231 గణపేశ్వరం శాసనం (29), గణపతి చోళ, సేఉణ, కర్ణాట సైన్యాలను నిర్జించి, తిక్కడికి మరల నెల్లూరు, కాంచీనగరాలు అప్పచెప్పాడని సూచిస్తాయి. దీనికి కృతజ్ఞతా సూచకంకాగానే, తిక్కడు గణపతి సామంతులలో ఒకడైన అంబదేవని బావమరదిని, గంగయ సాహిణిని ఎగువ పాకనాటికి పాలకుడుగా నియమించాడు తిక్కడి కష్టాలు ఇంతటితో తీరలేదు. అతడు తర్వాత చోళరాజు మూడవ రాజరాజు (1216—1246) పక్షం వహించి, 1239 లో జంబై వద్ద కర్ణాటకరాజు హొయసల రెండవ నరసింహుణ్ణి యుద్ధ నిహతుణ్ణి గావించి, మరుసంవత్సరం అతని కుమారుడు సోమేశ్వరుణ్ణి నిర్జించి, 'చోళస్థాపనాచార్య' బిరుదం వహించాడు (30). ఈ యుద్ధాలలోకూడా గణపతి తిక్కరాజుకు సహాయపడ్డాడని చెప్పడానికి అవకాశముంది అట్టి సహాయం లేకుండా తిక్కడిలాంటి దిన్నరాజు హొసలులను గెలిచివుండలేడు.

రెండవ మనుమసిద్ధి

తిక్కరాజు 1248 లో చనిపోయాడు. అతని తర్వాత నెల్లూరు తెలుగు చోళరాజ్యం అల్లకల్లోలమైంది. తిక్కడి తర్వాత తెలుగుచోడ సింహాసనానికి తిక్కడి కుమారుడు రెండవ మనుమసిద్ధి, అతని దాయాదులలో ఒకడైన విజయగండ గోపాలుడనేవారుతగాదాపడ్డారు. విజయగండ గోపాలుడు నెల్లూరు రాజ్యంలో వున్న చెంగల్పట్టు, ఉత్తర ఆర్కాటు జిల్లాలు ఆక్రమించి, కంది రాజధానిగా పరిపాలించసాగాడు. మనుమసిద్ధికి నెల్లూరు, కడప జిల్లాలు మాత్రం మిగిలాయి. తనకు సహాయంగా గండగోపాలుడు చోళచక్రవర్తి మూడవ రాజేంద్రుని (1246-1279) తో, కర్ణాటక సోమేశ్వరుని (1234-1260) లో సఖ్యం ఏర్పరచుకొన్నాడు; వారి సహాయంతో నెల్లూరు మండలాన్ని ఆక్రమించ ప్రయత్నించాడు. సూళ్ళూరుపేట నాగేశ్వరస్వామి దేవళంలో విజయగండ గోపాలుడి రెండవ పరిపాలనాసంవత్సరంనాటి తమిళశాసనం వుంది (31). పండ్రంగంలో 75; పావనాసంవత్సరంనాటి శాసనం వుంది (32). అదే సమయంలో, పడిహారులైన బయ్యన తిక్కనలు తిరుగుబాటుచేసి రెండవ మనుమసిద్ధిని నెల్లూరునుంది పారదోలారు (33). వైదుంబ వంశజుడైన రక్కస గంగడు కడపజిల్లాలోని తెలుగు చోడప్రాంతం మీద దాడిచేసి, తెలుగుచోడుల ప్రతినిధి, సేనాపతి గంగయ సాహిణిని పారదోలి కడప మండలాన్ని ఆక్రమించాడు (34). ఈవిధంగాపరిస్థితులు తనకు ప్రతికూలించగా, మనుమసిద్ధి రాజ్యభ్రష్టుడై, తమకు ఆప్తుడైన కాకతీయ గణపతి సహాయమర్థించాడు. ఈ సహాయాన్ని అర్థించడానికై తన మంత్రిని తిక్కన సోమయాజిని వరంగల్లు పంపించాడు. అప్పటికే తెలుగునేల నాలుగువెరగులా కవిబ్రహ్మ యశశ్చంద్రికలు వ్యాపించివున్నాయి. సోమయాజి రాకను గణపతి ఒక మహాగౌరవంగా భావించి, మనుమసిద్ధికి రాజ్యలాభాన్ని చేకూర్చడానికై, సామంతభోజుని నాయకత్వాన ఒక గొప్ప సైన్యాన్ని పంపాడు. గుంటూరు జిల్లాలోని నాయనిపల్లెలోని ఒక శాసనంలో ఈ సైన్యం సాధించిన విజయాలు పేర్కొనబడ్డాయి (35). అది నెల్లూరును ఖాళీచేయించింది. పడిహారి బయ్యన తిక్కనల, వారి సహాయుల తలలతోటి చెండాట ఆడి, ద్రావిడమండలం ప్రవేశించి, కులోత్తుంగ మూడవ రాజేంద్రుని చేతిక్కించుకొని, నెల్లూరు పాలకునిచే ఏనుగులను కానుకగా పడసింది. మనుమసిద్ధి ఈ యుద్ధాలలో పాల్గొన్నాడు; తంజావూరు జిల్లాలోని పాణ్ణేరు తేక పాలైయూరువద్ద, గండగోపాలుని సైన్యాలను అతనికి సాయంవచ్చిన ద్రావిడ, కర్ణాటరాజుల సైన్యాలను ఓడించాడు (36). తిక్కన ఈ విజయాలన్నింటా మనుమసిద్ధే సాధించాడనిచెప్పటం అతిశయోక్తిమాత్రమే (36). అతని వెనుకగల కాకతీయబలమే అతని విజయాలకు కారణం. పాలైయూరు యుద్ధం తర్వాత, సామంతభోజుడు సైన్యాలను కంచివైపు నడపి ఆ నగరాన్ని సులభంగా స్వాధీనం చేసుకొన్నాడు. (క్రీ.శ. 1250). కాని ఈ పాలైయూరు యుద్ధం మనుమసిద్ధికి గట్టి మేలు చేకూర్చినట్టులేదు. గండగోపాలుడి శాసనాలనుబట్టి అతడు తిరిగి త్వరలో కంచిని స్వాధీనంచేసికొని, ఆ ప్రాంతాన్ని 1282 వరకు పాలించినట్లు కనపడుతుంది (37). దివరకు మనుమసిద్ధికి నెల్లూరు మండలంమాత్రం దక్కింది. గండగోపాలుడు కంచిని మరల స్వాధీనంచేసుకోడానికి, కడపజిల్లాలో మనుమసిద్ధి వ్యవహారాలు అవకాశం కల్పించాయి. తెలుగుచోడుల ప్రతినిధిగా ఎగువపాకనాడును పాలిస్తున్న గంగయ సాహిణిని రక్కస గంగడు నిర్జించి, ఆ ప్రాంతాన్ని ఆక్రమించాడని పైన చెప్పాం. ఈ విషయంలో రక్కస గంగుడికి గుత్తిని పాలిస్తున్న తెలుగుచోడపాలకుడు సహాయపడ్డాడు. ఇతడు గంగయసాహిణిని ఓడించి 'గండపెండేర గంగయసాహిణి సర్వస్వహరి కార' అని బిరుదును వేసుకొన్నాడు (38). గణ

---

26. అదే, నెల్లూరు (65), (87)
27. నిర్వచనోత్తర రామాయణం, I 33; Annual Report on Epigraphy, 446 of 1920; Part II, Para 55.
28. Corpus, Inscriptionum Indicarum, 10
29. Epigraphia Indica, III. P.91.
30. నిర్వచనోత్తర రామాయణము, 1.-33: Annual report on Epigraphy 439 of 1937-38
31. Nellore District Inscriptions, Sulurpeta (8)
32. Nellore District Inscriptions, Gudur (91)
33. Annual 769 of 1922
34. నిర్వచనోత్తర రామాయణం 1.41
35. Annual report, 769 of 1922
36. నిర్వచనోత్తర రామాయణం, 1.39
37. Annual report, 137 of I916
38. చూడు, భారతి, 1938, పు. 157

Phone : 1516 P P

నవ్యతకు నాణ్యతకు

వివాహాది శుభకార్యములకు వలయు అన్నిరకముల వస్త్రములు,
లేడిస్ ఫ్యాన్సీ ఆర్టికిల్స్, ప్రెజంటేషన్ ఆర్టికల్స్ మరియు
పిల్లలకు రెడిమేడ్ దుస్తులు లభించును.

విచ్చేయండి

పూర్ణా డిపార్టుమెంటల్ స్టోర్సు

వస్త్రముల విభాగము

సుబేదారుపేట .... నెల్లూరు- 1

నమ్మకమైన మందులు – సరసమైన ధరలు
'పింగళ' జనాళికి ఆరోగ్యభాగ్యం ప్రసాదించాలని
మా ప్రగాఢ వాంఛ

నెల్లూరు ఫార్మశి

తిప్పరాజువారిసత్రం

ట్రంకురోడ్డు — నెల్లూరు

ఆనం పెంచలురెడ్డి మేనేజరు.

పతి, మనుమసిద్ధి సైన్యాలు ద్రావిడ మండలంలో విజయాలు సాధించి అక్కడనుండి కాళహస్తి మీదుగా గుత్తివరకి దండెత్తినాయి. అవకు జరిగిన యుద్ధంలో రక్కసగంగరాజు ఓడి, గంగయసాహిణి పాలిస్తున్న ఎగువపాకనాడు ప్రాంతాన్ని అతనికి తిరిగి ఇవ్వజేసినాడు. అయితే ఈ విజయం మనుమసిద్ధికి రాజ్యవరంగా లాభించలేదు; గణపతి గంగయసాహిణిని బాహత్తర నియోగాధిపతిగా (72 నియోగాలమీద అధిపతిగా) నియమించి, ఈ ఎగువపాకనాటిని అతనికి దత్తం చేసినాడు; మనుమసిద్ధి కాదనలేకపోయినాడు; తిక్కన ఈ విషయాన్ని పొదిక్యంతో, మనుమసిద్ధే గంగయ సాహిణి సేవకు మెచ్చి ఈ ప్రాంతాన్ని అతనికి దత్తంచేశాడని చెప్పాడు (39).

పాండ్యులు

13వ శతాబ్దం ఉత్తరార్ధానికి, ద్రావిడ దేశంలో చోళుల ప్రాభవం సన్నగిల్లి, పాండ్యులు వికసించారు. 1263లో మొదట జటావర్మ సుందర పాండ్యుడు (1251-1268) నెల్లూరు మీదికి దండెత్తివచ్చాడు. సుందర పాండ్యుడు 1251-57ల మధ్య దక్షిణ భారతాన్నంతా లొంగని, చోళులను అడది, వారి సామంతులుగా మెలగుచున్న తెలుగు చోడుల రాజ్యాన్ని తన అధీనంలోనికి తిసుకోడానికి ఉద్యుక్తుడైనాడు. మొదట, 1260 నాటికి గండగోపాలుడిని జయించి, కంచిని స్వాధీనం చేసుకొన్నాడు. ('కాంచీపురం కొండన్' అని సుందర పాండ్యుని విరుదు) (40). అటుతర్వాత 'వీర గండగోపాల' విరుదాంకితుడైన రెండవ మనుమసిద్ధిమీద పడ్డాడు. మనుమసిద్ధి సులభంగా లొంగలేదు. యథాప్రకారం కాకతీయగణపతిని, సేఉణ, బాణరాజులను సహాయ మర్థించాడు. కాకతీయ సైన్యాల దృష్టిని మరలించడానికిగా పాండ్యులు కొంత సైన్యాన్ని తమ సామంతులుగా వున్న మూడవ రాజేంద్రదేవ, కొప్పెరుజింగ, విజయ గండ గోపాలుల నాయకత్వంక్రింద త్రిపురాంతకం మీదికి పంపి (41), ముఖ్యబలాన్ని నడుపుకొని మొదట జటావర్మ సుందర పాండ్యుడు, భుజబల వీర విక్రమపాండ్యుడు, జటావర్మ వీరపాండ్యుడు తీరంవెంబడి నెల్లూరువైపు నడచి, ముత్తుకూరు (నెల్లూరకు తూర్పుగా 14 మైళ్ళు) చేరాడు. కచ్చిట 1263లో జరిగిన తుములసంగ్రామంలో వీరగండ గోపాల విరుదాంకితుడైన రెండవ మనుమసిద్ధి ప్రాణాలు కోల్పోయినాడు; కాకతీయసైన్యాలు కృష్ణానది వైపుగా తరుమబడి, అపారనష్టాన్ని పొందాయి. నెల్లూరు తెలుగు చోడరాజ్యం పాండ్య సామ్రాజ్యంలో అంతర్భాగమయ్యింది ఈ మన విజయాలకు సూచకంగా, జటావర్మ సుందర పాండ్యుడు నెల్లూరులో, కంచిలో, వీరాభిషేకం జరుపుకొని, తులాభారాలు చేశాడు (42). సుందర పాండ్యుడు, మనుమసిద్ధి సోదరులను నెల్లూరు నందు సామంత పాలకులుగా నియమించి తిరిగి పోయినాడు.

మనుమసిద్ధి తర్వాత...

మనుమసిద్ధి తర్వాత నెల్లూరు తెలుగు చోడుల చరిత్ర తెలియరాదు. జటావర్మ సుందరపాండ్యుడు తిరిగిపోయిన తర్వాత, చోళచక్రవర్తి, త్రిభువన చక్రవర్తిన్ వీరరాజేంద్ర చోళుడనబడే మూడవ రాజేంద్రుడు, నెల్లూరు రాజ్యాన్ని లొంగని, పాండ్యుల సామంతుడుగా 1262-1268 దాకా పాలించినట్లు శాసనాలు సూచిస్తాయి. చోడరాజ్యం అతని కుమారుడు రెండవ మనుమసిద్ధి ఇతని సామంతులుగావున్నట్లు కృష్ణాపట్నం, పుంజులూరు పాడు, పంద్రంగం, నెల్లూరు, ఉదయగిరి తాలూకా బిలకపాడులలో గల ఇతని శాసనాలు సూచిస్తాయి (43). ఈమూడవ రాజేంద్రచోళున్ని నిర్జించి, రుద్రమదేవి సామంతుడైన మహామండలేశ్వర నాగదేవ మహారాజు నెల్లూరు రాజ్యాన్ని 1271-1275 వరకు పాలించినట్లు శాసనాలు చెప్తాయి. ఇతని శాసనాలు ఆత్మకూరు తాలూకా పెరమన, కావలితాలూకా పెద్దకొండూరు, నెల్లూరు తాలూకా ఈదూర్లలో ఉన్నాయి (44). నాగదేవ మహారాజు తర్వాత త్రిభువన చక్రవర్తి ఇరుమడి కాళత్తి దేవుడు, లేక రెండవ కాళత్తి దేవుడు, మనుమసిద్ధి మొదటి కొడుకు, నెల్లూరురాజ్యాన్ని పాలించసాగాడు. ఇతని రెండవపాలనా సంవత్సరం (క్రీ.శ. 1279) నాటి శాసనం నెల్లూరుకు దక్షిణంగా ఇరవైమైళ్ళలోవున్న మదమనూరులో లభ్యమయింది (45). ఇతను ఎల్లా కాకతీయుల సామంతుడైన నాగదేవ మహారాజును త్రోసిరాజని నెల్లూరు సింహాసనాన్ని ఆక్రమించాడో తెలియరాదు. ఇతడు క్రీ.శ. 1279-1282వరకు పాలించినట్లు కనపడ్తుంది. అటుతర్వాత మనుమ గండ గోపాలుడు రాజ్యానికివచ్చాడు. ఈ మనుమ గండ గోపాలుడికి ఇరుమడి కాళత్తి దేవుడికిగల సంబంధం తెలియదు. కడప ప్రాంతాన్ని వల్లూరుపట్టణం రాజధానిగా కాకతీయ సామంతుడుగా పరిపాలిస్తూరు దాంబ అధికారాన్ని కాదన్న అంబదేవుడు, క్రీ.శ. 1290నాటి తన త్రిపురాంతకం శాసనంలో, అనుచరులతో రాజ్యభ్రష్టుడు గావింపబడిన మనుమ గండగోపాల్ని తిరిగి విక్రమసింహపుర సింహాసనంమీద కూర్చోపెట్టానని చెప్పుకొన్నాడు (46). ఈ సంఘటన క్రీ.శ. 1282 ప్రాంతంలో జరిగివుండవచ్చు. కొడవలూరు నందలి మనుమ గోపాలుడి శాసనం క్రీ.శ. 1284ను అతని మూడవ పాలనా సంవత్సరంగా పేర్కొంటుంది (47).

అంబదేవుణ్ణి శిక్షించడానికి క్రీ.శ. 1291లో రుద్రాంబ సైన్యాలు త్రిపురాంతకం మీదికి నడచాయి. ఈ సంఘటనకు ముందే, అంబదేవుడికి మిత్రుడైన నెల్లూరు మనుమ గండగోపాలుడు అంబదేవుడికి సహాయపడకుండా, కుమార (యువ రాజు) (ప్రతాప) రుద్రదేవుడ 'సకలసేనాధిపతి' 'దక్షిణ భుజాదండ'ము అయిన అదిదంమల్లు, తీరంవెంబడి నెల్లూరుమీదికి సైన్యాలు నడిపించాడు. మనుమ గండగోపాలుడు యుద్ధంలో నిహతు

---

39. నిర్వచనోత్తర రామాయణం, 1-41

40. Annual Report, 483 of 1919

41. Annual Report, 201, 197, 198 and 272 of 1905

42. South Indian Inscriptions, IV No. 865; Annual Report on Epigraphy, 1914, part II para 18

43. Nellore District Inscriptions, Gudur, 39, 85, 90; Udayagiri 48; Nellore 89

44. Nellore District Atmakur 51, Kavali 48. Nellore 21

45. Nellore District, Gudur 45

46. South Indian Inscriptions 465, 599

47. Nellore District Inscriptions, Nellore 31.

నెల్లూరు-2 లో

వర్తక వాణిజ్య హడావిడుల నడుమ

విశ్రాంతి మందిరము

అన్ని వసతులతో, అత్యంత ఆధునికంగా

విలసిల్లుతున్న

వినాయక లాడ్జి

5/58 పప్పులవీధి

స్టోన్‌హౌస్‌పేట – నెల్లూరు-2.

PHONES : 1459, 1469

శ్రీవెంకటరమణ విలాస్

(కాఫీ ఫలహారశాల)

పొగతోట – నెల్లూరు

ఉగాదికి

అందరికీ వందనాలు

ప్రో: బి. గంగాధరరెడ్డి

త్వరలో సుధాస్వీట్స్ ప్రారంభం

డయ్యాడు. తనవిజయానికి సూచకంగా అతిదం మల్ల 'మనుమగ డగోపాల విజయంద్ర' అనే బిరుదు వహించాడు (48). కాకతీయులకు మనుమ గండగోపాలుడికి యుద్ధం ఎప్పుడు జరిగిందో ఖచ్చితంగా తెలియదు. మనుమగండ గోపాలుడి తర్వాత 'రాజగండ గోపాల' బిరుదాంకితుడైన మధురాంతక పొత్తపిబోడ రంగనాథుడనేవాడు నెల్లూరు రాజ్యాన్ని క్రీ.శ. 1290 నుండి పాలించి నట్లు శాసనాలు సూచిస్తాయి. ఇతడు మనుమసిద్ధికి మనుమడుగా కనపడ్తాడు. ఇతని 6, 9 12, 25 పరిపాలనా సంవత్సరాలనాటి శాసనాలు రంగ నాయకస్వామి దేవళంలో ఉన్నాయి (49) అందువల్ల పై చెప్పిన యుద్ధం క్రీ.శ. 1290 ప్రాంతంలో జరిగిందని చెప్పవలసివున్నది.

ఏ పరిస్థితుల్లో రాజగండగోపాలుడు నెల్లూరు సింహాసనాన్ని అధిష్టించాడో తెలియదు. ఐతే పై యుద్ధంలో కాకతీయులపక్షం వహించి, ప్రతి ఫలంగా, వారి సహాయంతో నెల్లూరు పాలకుడై వుండవచ్చు. కాని అతడు కొద్దికాలంలోనే, కాక తీయుల శత్రువులైన పాండ్యులతో చేరాడు. ఫలితంగా కాకతీయులు మరోసారి నెల్లూరుమీదికి దండెత్తి రాజగండగోపాలుడితో, అతనికిసాయం వచ్చిన పాండ్యులతో పోరాడవలసి వచ్చింది. కాక తీయ సైన్యాలు గుంటూరుజిల్లా నరసారావుపేట ప్రాంతాన్ని పాలిస్తూవున్న కాకతీయ సామం తుడు తెలుగుచోళుడు అయిన మనుమగండ గోపాలుని (పైన చెప్పిన వానికంటె భిన్నుడు) నాయకత్వంలో నెల్లూరుమీద దాడిచేశాయి; రాజ గండగోపాలుడు, పాండ్యులు వారిని గట్టిగా ఎదు ర్కొన్నారు. మనుమగండగోపాలుడు తన నరసా రావుపేట శాసనంలో వహించిన 'ద్రావిడబల్వార్ధి పరిషణ బడబానల' 'రాజగండగోపాల విహితా హిత మానభంగ' బిరుదాలు, రాజగండగోపాలుడి ఓటమిని సూచిస్తాయి (50).

1310 లో అల్లాఉద్దీన్ ఖల్జీసైన్యాలు, మాలిక్ కాఫుర్ నాయకత్వాన వరంగల్లుమీద పడి ప్రతాప రుద్రుణ్ణి ఓడించాయి. ఇదే వీలుగా, నెల్లూరు పాల కుడు రంగనాథుడు తన స్వాతంత్ర్యాన్ని ప్రక టించుకొన్నాడు. ముస్లిం సైన్యాలు మరలిన తర్వాత తిరుగుబాటు చేసిన గండికోట పాలకుడు కాయస్థ మల్లిసేవట్టి నెల్లూరు చోడ రంగనాథుణ్ణి శిక్షించ డానికి ప్రతాపరుద్రుడు బుట్టయలేంక గొంకయరెడ్డి నాయకత్వాన సైన్యాన్ని పంపించాడు. గొంకయ రెడ్డి గండికోటను ఆక్రమించి, నెల్లూరువైపు సైన్యా లను నడపడానికి ఆయత్తపడుతుండగా, అతడు సైన్యాలను, ఢిల్లీసుల్తాన్ సైన్యాలతో, సుందర పాండునికి సహాయంగా, పాండ్యుల రాజ్యాన్ని ఆక్రమించిన కేరళరాజు రవివర్మను ఎదిరించ డానికి నడపవలసిందిగా 1311 లో ఢిల్లీనుంచి ఆదేశం వచ్చింది. ప్రతాపరుద్రుడు ఈ ఆదేశంతో స్వామికార్యం స్వ కార్యం సాధించవచ్చునను కొన్నాడు. సుల్తాన్ సైన్యాలతో చేరిన తనసైన్యాలు, ద్రావిడమండలానికి సాగిపోయేముందు, దారిలో నెల్లూరు చోడ రంగనాథుణ్ణి శిక్షించ వలసిందిగా, సైన్యాధిపతి ముప్పిడి నాయకుణ్ణి ఆదేశించాడు. ముప్పిడి నాయకుడి కొడుకు పెద్దరుద్రుడి క్రింద కాకతీయ సైన్యాలు నెల్లూరికి నడచి రంగనాథుణ్ణి ఓడించి, పారద్రోలాయి. నెల్లూరు రాజ్యాన్ని ప్రతాపరుద్రుడు ముప్పిడి నాయకుడికి దత్తం చేశాడు. ఇంతటితో నెల్లూరు చోళరాజ్యం అస్త మించిపోయింది. ముప్పిడి నాయకుడి శాసనాలు, నెల్లూరు పట్టణంలో, కందుకూరు తాలూకా వేంపాడులో, అత్మకూరుతాలూకా శ్రీకొండలోను లభ్యమయినాయి (51).

నెల్లూరు తెలుగు చోడుల పాలనాక్రమాన్ని తెల్పే చాటు పొకటుంది.

"ధీరుడై ధరయేలె దిరుకాళ దేవుండు
తిక్కనాయకుడేలె దేవమెచ్చగ
మన్మసిద్ధయేలె మహిమతో దీపించి
దాదినాగనయేలె ధర్మరీతి
మనుమగండ గోపాల మనుజాధిపతియేలె
స్వర్ణదేవుండతి ప్రభగనేలె
గోపినాథుండేలె గుణపయోరాశియై
రమణతో శ్రీరంగ రమణుడేలె
తిక్కనయు మఱియొక కొన్నిదినములేలె
నేలె మీతండ్రి మర్యాదలెల్లఁ గలుగఁ
గడఁగ నీవేలి తండఱంబొ మించి
శరదిగంధీ! సంగమ జ్ఞానచేంద్ర!
(చాటుపద్య మణిమంజరి, పు. 28)

రెడ్డి ప్రభువులు

1323 లో ఉలుఘ్‌ఖాన్ అనబడే మహమ్మద్-బిన్-తుఘ్లక్ వరంగల్‌పై దాడిచేసి ప్రతాపరుద్రుణ్ణి పట్టుకోవడంతో, కాకతీయ ఆంధ్రసామ్రాజ్యం అస్తమించిపోయింది. మిగిలిన దక్షిణ భారత దేశంతోపాటు ఆంధ్రావని ముస్లింముల హస్తగతమై పోయింది. కాని ఆంధ్రులు ఈ దాస్యాన్ని చాలా కాలం సహించలేదు. ఆంధ్ర సురత్రాణ, ఆంధ్ర దేశాధీశ్వర బిరుదాంకితుడైన ముసునూరి కాపయ నాయకుని నాయకత్వం క్రింద, రేచర్ల వెలమల, రెడ్డిపద్మనుల, హొయసలుల, అనెగొందెరాయల సహకారంతో క్రీ.శ. 1337 నాటికి ఆంధ్రదేశానికి ముస్లింరాక్షస పాలననుండి విముక్తికలిగింది (52). ఈ స్వాతంత్ర్యోద్యమ కర్తలు స్వతంత్ర హిందూ రాజ్యాను స్థాపించారు గోదావరి, పెన్న నదుల గల తీరాంధ్రాన్ని వరుసగా ఉద్దంకి, కొండవీడు, రాజమండ్రి రాజధానులుగా 1324 నుండి 1424 వరకు నూరేండ్లపాటు రెడ్డిరాజులు పాలించారు. 1336 లో హరిహర, బుక్కలు విజయనగర సామ్రాజ్యాన్ని స్థాపించారు. తెలంగాణాలో రాజ కొండ రాజధానిగా రేచర్ల వెలమలు తమ రాజ్యాన్ని స్థాపించారు. గోదావరికి ఎగువనగల కళింగాంధ్రాన్ని తూర్పు గాంగరాజులు పరిపాలిస్తూ ఉండినారు.

రెడ్డిప్రభువుల జన్మస్థలము నెల్లూరుజిల్లా కోవూరు తాలూకాలోని దువ్వూరు, గండవరము లైనా, వారి రాజ్యంలో నెల్లూరుగాని, నెల్లూరు మండలంగాని చాలాకాలం నిలదినట్లు కనపడదు. కడప, నెల్లూరు జిల్లాలోని రెడ్డిరాజులు పూర్వీకులు తెలుగుచోళులక్రింద రాజోద్యోగులుగా, ఎక్కువమంది సైన్యాధిపతులుగా వున్నట్లు కనపడుతుంది. రెడ్డి రాజులలో మొదటివాడైన ప్రోలయ వేమారెడ్డి శాస నాలు కందుకూరు తాలూకాకు దక్షిణంగా కన పడవు. కాని నెల్లూరు మండలానికి ముస్లింపాలన నుండి విముక్తి కల్పించినవాడు ప్రోలయ వేమారెడ్డే (1324-1353). నెల్లూరికో అతనికి దగ్గరసంబంధ

---

48. South Indian Inscriptions, X. 479 Annual Report,179 of 1905

49. Nellore District Inscriptions, Nellore 71, 62, 60, 74.

50. South Indian Inscriptions, IV. 661.

51. Nellore District Inscriptions, Nellore 80, Kandukur 84, Atmakur 56.

52. "అని తల్లి కలువచేరు శాసనము", భారతి, 1944 జూన్, జులై. విలసకామని శాసనము, భారతి, 1942, మార్చి.

నెల్లూరు సహకార వ్యవసాయ అభివృద్ధి బ్యాంకు లి., నెల్లూరు

మెంబర్ల షేరుధనం: రూ. **10,50,700-00** లు

సభ్యులనుండి రావలసినఅప్పులు రూ. **1,03,94,550-43** లు

నెల్లూరు తాలూకాలోని వ్యవసాయదారులకు కొత్తబావులు త్రవ్వుటకు, పాత బావులు మరమ్మత్తు చేయుటకు, ఎలక్ట్రిక్ మోటార్లు అయిలు యింజన్లు, ట్రాక్టర్లు. ట్రాక్టరు సనిముట్లు కొనుగోలుచేయుటకు పాటిమట్టి తోలుటకు మరియు నిమ్మతోటలు వేయుటకు, గొఱ్ఱెల పెంపకమునకు, పాడిపశువుల కొనుగోలుకు, భూమి అభివృద్ధి చేయుటకు యితర పనులకు అప్పులు యివ్వ ఒడును.

నాగారెడ్డి హరిశ్చంద్రారెడ్డి,
అధ్యక్షులు,

సి. సుందరేశన్,
కార్యదర్శి.

బాంధవ్యాలు వున్నాయి. అది అతని మాతామహుల ఊరు. వేమయతల్లి అనంతమ్మ అనంతమ్మ తండ్రి దొడ్డారెడ్డి విక్రమసింహపురీయుడు. 'ఉచ్ఛష్టి రిపుబల తక్షారమట్ట' విరుదాంకితుడు (53). ఆయనకు అనంతమ్మ పక్కందనగ ప్రసాదం వల్ల జనించింది. అనవేమారెడ్డి (1364-1386) మంత్రి పెద్దన. పెద్దన తాతగారు దిట్టపెద్దన ప్రోలయవేమారెడ్డి కాలం (1324-53)లో "విక్రమ సింహపుర అధ్యాసి"గా, అంటే నెల్లూరు పాలకుడుగా వుండేవాడని శ్రీనాథుడు చెప్తాడు (54) ఈ సందర్భాన్నబట్టి కందుకూరు కాలాకాకు ఇవతలి నెల్లూరు మండలం, నెల్లూరు నగరం, రెడ్డ ఏలుబడిలో ఉండేవుంటే, ఒక ఇరవైఏండ్లపాటు ఉండిఉండాలి. తరవాత వారి చేయిజారి, నెల్లూరునగరం, నెల్లూరుమండలం విజయనగర సామ్రాజ్యంలో ఒకభాగమైన ఉదయగిరి రాజ్యంలో అంతర్భాగాలుగా నిలిచిపోయాయి. పెద్దకాలంనుంది నెల్లూరు రాజ్యాజధానిగావున్న గౌరవాన్ని కోల్పోయినా, రాజకీయప్రాముఖ్యాన్ని, గొప్ప వ్యాపారకేంద్రంగా పరిఢవిల్లకోల్పోలేదు. దీనికికారణం అది ఉత్తర, దక్షిణభారతాలనుకలిపే ప్రధాన రాజమార్గంపై ఉండి, కృష్ణాపట్టణం రేవుపట్టణంగా గొప్ప వ్యాపారకేంద్రంగా వుండడమే. అందువలనే కేతన తన ఆంధ్రభాషా భూషణంలో కంచినుండి అయోధ్యకుగలమార్గం తెలుపుతూ,

"కంచి నెల్లూరు మఱి యొరుగల్లయోధ్య
యను పురంబులపై గంగకరుగుమనిన
పగిది నొకతోవఁజూపెవ...." (పద్యం 12)

అంటాడు. కుమరగిరి రెడ్డిశాలంలో దేశ, విదేశాలతో సుగంధ ద్రవ్యాలలో భారీ వ్యాపారం కొనసాగించిన అవది తిప్పయ్యసెట్టి (55) సోదరుల తండ్రి అవది దేవయ "రెడ్డివేమ జగతీపతికి ఖ్యాపైన"వాడు (56). దేవయతండ్రి పావాణిసెట్టి, "సింహ విక్రమ పట్టణశ్రేష్ఠుడైన సెట్టి జగజెట్టి" (57). శ్రీనాథుడు అవది తిప్పయసెట్టి ఖ్యాతసఖుడుగా నెల్లూరులోకొంతకాలం గడిపాడు (58).

విజయనగర సామ్రాజ్యం

క్రీ. శ. 1336 లో విజయనగర సామ్రాజ్య స్థాపన జరిగింది. ఈ రాజ్యస్థాపన గావించిన హరిహర, బుక్కరాయల పూర్వీకులు నెల్లూరు మండలంలో కొన్ని ప్రాంతాలు, కాకతీయుల సామంతులుగా నెల్లూరు పాలిస్తున్నట్లు తెలుస్తుంది. కనిగిరి తాలూకా గొడ్డనపీడులో లభ్యమైన శాసనం హరిహర, బుక్కరాయల తాత బుక్కరాయవొడయలు ఆ ప్రాంతానికి అధిపతిగా వున్నట్లు సూచిస్తుంది (59). ఈ బుక్కరాయల వొడయలు అతని కొడుకు సంగయరాయలు అనగా హరిహర, బుక్కలతండ్రి, నెల్లూరుపాలించినట్లు ప్రకటనబరచిన చాటువుంది

"నేలె మి తండ్రి మ్యాద లెల్లఁగలుగఁ
గశఁడ నీవేలి తండ్రి కంటె మించి
శక్తి గంభీర! సంగమక్ష్మాతలేంద్ర!" (60)

అనే పాదాలు సూచిస్తాయి.

క్రీ. శ. 1340 నాటికి హరిహరుడు పూర్వపశ్చిమ సముద్రాధీశ్వర బిరుదాల్ని వేసుకొన్నాడు. 1346 నాటికి విజయనగరరాజుల, అధికారుల శాసనాలు కోవూరు, కావలి, ఉదయగిరి తాలూకాల్లో కనబడతాయి. నెల్లూరు జిల్లాలోని మొదటి విజయనగర శాసనం క్రీ. శ. 1343 (శక. 1265) నాటి, బుక్కరాయల కొడుకు విరుపణ్ణ ఒడయకుది (61). అటు తర్వాతది, హరిహరుని తమ్ముడు కంపణ ఒడయకు శ. 1268 లేక క్రీ. శ. 1346-47 నాటి కొడవలూరు శాసనం (62) ఈ శాసనం ఆనాటికి నెల్లూరు మండలాన్ని, ఉదయగిరి రాజధానిగా కంపణ పరిపాలిస్తున్నట్లు తెలుపుతుంది. విజయనగరప్రభువులు తాముగెలిచిన ఈతూర్పుప్రాంతాని కంతా ఉదయగిరిని కేంద్రంచేసి, ఆ గిరిదుర్గాన్ని బలిష్టం చేశారు. అందువలనే, నెల్లూరుజిల్లాలోని విజయనగర శాసనాలు, "రాయసింహాసనానికి మొదలిదుర్గమైన ఉదయగిరి" అని ఉదయగిరి ప్రాముఖ్యాన్ని పేర్కొన్నాయి (63). కాని తూర్పు నాటికంతా నెల్లూరు సింహద్వారం లాంటిదిగా రాజకీయానికి, వ్యాపారానికి కూడలిగా దాని నడిబొడ్డున కందుకూరు ఉంది. అందువల్లనే, ఒకదాటువు

"ఉదయగిరి రాజ్యలక్ష్మికి
సదనము నెల్లూరు యట్టి సాధ్వీమణికిఁ
వదనంబు కందుకూరగు
పదయుగళం బాత్మకూరు ఐట్టేపాడుఁ"

అని చెప్తుంది.

గాంగులు-గజపతులు

కొండవీటి రెడ్డిరాజులలో చివరివాడు రాచవేమారెడ్డి (1420-1424) అసమర్థుడు. అతనికాలంలో అరాచక పరిస్థితులను ఆసరాగా తీసుకొని గజపతి సింహాసనస్థుడైన లాంగూల గజపతి అనబడే నాల్గవ భానుదేవుడు "కటకము మొదలుకొని ఉదయగిరి పర్యంతమున్నూ గిరిదుర్గ స్థలములు ఆక్రమించి. శ. 342 శకము లగాయతు శ. 1353 శకము దాకు 12 సంవత్సరములు" ప్రభుత్వం చేశాడని కొండవీటి క్రైఫీయతు చెప్తుంది (64) అప్పట్లో విజయనగర చక్రవర్తి ఇమ్మడి దేవరాయలు (1422-1446) బహమని సుల్తానులతో పోరుచుండుటచే, ఈ గజపతి దండయాత్రను అరికట్టుట సాధ్యమైనదికాదు. కాని, క్రైఫీయతు నందు చెప్పినట్లు, లాంగూల గజపతి ఏలుబడి 12 ఏండ్లకాదు; ఐదు ఏండ్లుమాత్రమే. క్రీ. శ. 1424 సంవత్సరంలో రాయ రాణువ, ఉదయగిరిని లొంగొని, ఉదయగిరినుండి సింహాచలందాకావుండే తీరాంధ్రాన్ని జయించినడి. ఇమ్మడి దేవరాయల సామంతుడుగా ఉదయగిరి రాజ్యంలోని పొదిలె సీమను పాలిస్తున్న సాంవ రాయని తెలుంగ రాయల శాసనం, 1426-27 నాటిది పొదిలి తాలూకా కూచపూడిలో వుండడం ఈ విషయాన్ని దృఢపరుస్తుంది.

క్రీ. శ. 1434 లో కపిలేశ్వర గజపతి (1434-68) అర్వాచీన తూర్పు గాంగరాజు నాల్గవ భాను

---

53. వేమభూపాలచరితం, III. 97
54. శృంగారనైషధం, I. V. 22
55. హరవిలాసం, పీఠిక 7
56. అదే — పీఠిక 18
57. అదే — పీఠిక 17
58. అదే — పీఠిక 30
59. Nellore District Inscriptions, Kanigiri 7; Venkataramayya —Vijayanagar Origin of the city and the Empire
60. చూడు 35 పేజీ.
61. Mackenzie Manuscripts, No. 15-4-17
62. Nellore District Inscriptions: Nellore 28
63. అదే, కనిగిరి 30; కందుకూరు 77
64. మద్దులపల్లి గురుబ్రహ్మ శర్మ: కొండపీటి సామ్రాజ్యము, పు. 90: కొండపీడు క్రైఫీయతు, పు. 10-11

పింగళనామ సంవత్సరానికి

ఫ్యాన్సీ ఎలక్ట్రికల్స్

శుభాకాంక్షలు

కోటివెలుగులతో క్రొత్తశోభ చేకూర్చే ఉగాది శుభతరుణంలో మీ గృహాలంకరణలకు కోటివెలుగులు చేకూర్చుకోండి. మావద్ద అన్నిరకముల కరెంటు సామానులు నమ్మకమైనవి సరసమైన ధరలకు విక్రయించబడును.

నిపుణులైన పనివారలచే అన్నిరకముల వైరింగులు, కైప్ ఫిట్టింగ్సు, మోటారు ఫిట్టింగ్సు చేయగలము.

ఫ్యాన్సీ ఎలక్ట్రికల్ వర్క్స

(విజయలక్ష్మి టాకీసు ప్రక్కసందు)

స్టోహవుస్‌పేట - నెల్లూరు-2



శ్రీ రామకృష్ణ యాత్రా స్పెషల్ సర్వీస్

(7/21 గోపురంవీధి)

రంగనాయకులపేట - నెల్లూరు-1

ఫోన్ : 922

సంపూర్ణ ఉత్తరదేశ యాత్ర

బయలుదేరు తేది 9—5—77 65 రోజులు

కాశీ, బదరీనాథ్, కేదారనాథ్, పశుపతినాథ్ (నేపాల్), కాశ్మీర్, సిమ్లా, జగన్నాథపురి, అయోధ్య, గయ జయపూర్, ప్రయాగ, అజ్మీర్, ద్వారక, పండరి, భద్రాచలంలతోసహా

గమనిక : తే 4—4—77 ది సంపూర్ణ రామేశ్వర యాత్రకు డీలక్సు బస్సు బయలుదేరును. టిక్కెట్ : రూ 325 లు.

దేవట్టి సింహాసన భ్రష్టుణ్ణి గావించి, సూర్యవంశ గజపతి వంశాన్ని స్థాపించాడు; అతడు 1454 నాటికి విజయనగర సామ్రాజ్యాంతర్భాగమైన కొండవీటిరాజ్యాన్ని సాధించి, కొండవీటిని, దిను కొండ, అద్దంకి మొదలైన దుర్గాల్ని హస్తగతం చేసుకొన్నాడు. అప్పటి విజయనగర చక్రవర్తి మల్లికార్జున రాయలు పత్త్రహీనుడు; 1463లో కపిలేశ్వర గజపతి మనుమడు, హంవీర గజపతి కొడుకు కుమార కపిలేశ్వరుని నాయకత్వంక్రింద ఒడ్డెసైన్యాలు, ఉదయగిరి, చంద్రగిరి, పడ్రవీడు, కంచి, వలుదలంపట్టు, తిరువారూరు, తిరుచినాపల్లి మొదలగు దుర్గాలను అవ్యాహతంగా జయించారు. ద్రావిడదేశంలో జయించిన దుర్గాలు రాష్ట్రము వెంటవే రాయలకు స్వాధీనపడినవి. ఉదయగిరి దుర్గం మాత్రం. గజపతుల అధీనంలో నిలిచిపోయింది. కపిలేశ్వర గజపతి తర్వాత పురుషోత్తమ గజపతి 1468 లో రాజ్యానికివచ్చి 1497దాకా పాలించాడు. ఇతడు సింహాసనానికై, ఇతని సోదరుడు హంవీరు తో పోరాడవలసి వచ్చింది. ఈ గజపతి అంతఃకలహాలు పిలుగా, 1469లో అప్పటిలో చంద్రగిరి పాలకుడుగనున్న సాళువ నరసింహుడు ఒడ్డెదళములు నెదిర్చి ఉదయగిరి దుర్గాన్ని స్వాధీనం చేసుకొన్నాడు. 1476 నాటికి అతడు మదిలీపట్టణం వరకు గల తీరాంధ్రభూమిని లోగొన్నాడు. సోదరునితో కలహమేర్పడిన పురుషోత్తమ గజపతి 1476 నాటికి కాని తన అధికారం నిలద్రొక్కుకోలేకపోయాడు. 1484 నాటికి అతడు కొండవీడు వరకు తిరిగి గెలుచుకొని, 1489 లో ఉదయగిరిని ముట్టడించాడు. అంతవరకు చంద్రగిరి పాలకుడుగనున్న సాళువ నరసింహరాయలు, 1485 లో రాయసింహాసనమెక్కాడు. నరసింహరాయలు ఈ ఉత్కళ దండయాత్రను స్వయంగా ఎదుర్కొన్నట్లున్నది. సాళువ నరసింహుడు పురుషోత్తముని చేతికిక్కి బందీకృతుడయ్యాడు; ఉదయగిరి దుర్గాన్ని పురుషోత్తమ గజపతికి సమర్పించి విడుదల పొందవలసివచ్చింది (65). పురుషోత్తముడు పూసపాటి బసవ భూపాలుణ్ణి తన ప్రతినిధిగా ఉదయగిరియందు నిల్పాడు (66). కొండవీడు, ఉదయగిరి దుర్గాలను కలుపుకోలేక పోయానే దిగులుతో నరసింహరాయలు 1490 లో మరణించాడు. ఉదయగిరి దుర్గం, దానికి సంబంధించిన రాజ్యము, ప్రతాపరుద్ర గజపతి (1497-1538) కి పురుషోత్తముని నుంది సంక్రమించింది.

తీరాంధ్రమునకు దక్షిణ ద్వారమని చెప్పదగ్గది ఉదయగిరి దుర్గము. 1509లో విజయనగర వజ్రసింహాసనాన్నధిష్ఠించిన కృష్ణదేవరాయలు, వచ్చివచ్చి 1513 లో ఉదయగిరి దుర్గాన్ని గజపతులనుండి తిరిగి గెల్చుకొన్నాడు. కృష్ణరాయల ముట్టడి 18 నెలలు జరిగినదని, కోటలోనికి ఒకే సన్నని ప్రవేశమార్గముండినదని, రాయలు బండలను కొండలను పిండిచేసి తన సైనికులు ప్రవేశించుటకు మార్గాలు ఏర్పరిచాడని న్యూనిజ్ చెప్తాడు (67). అప్పుడక్కడ దుర్గసంరక్షకుడుగా మన్న ప్రతాపరుద్ర గజపతి పినతండ్రి తిరుమల రాహుత్తరాయలు కృష్ణరాయల శరణుజొచ్చి లొంగిపోయాడు. కృష్ణరాయలు ఉదయగిరి విజయాన్ని సగర్వంగా 'ఆముక్తమాల్యద'లో ఇట్లా చెప్పుకొన్నాడు.

"ఇది కర్ణాట ధరాధృతి
స్థిరభుజా హేలాకలభ్రేభరా
డుదయోర్వీధర తత్పితృ
వ్యకృత నవ్యోపాయనోష్ణీష ర
త్న దృదంచత్ప్రభ కృష్ణరా
య వసుధాధ్యక్షోదితా ముక్తమా
ల్యద నాశ్వాసము హృద్య ప
ద్యముల నాద్యంబై మహింబొల్పగుఁ".

కృష్ణదేవరాయల పూర్వదిగ్విజయాన్ని తెల్పే శాసనాలు ఉదయగిరి దుర్గంపైన నాలుగు కలవు (68)

ఎడనెడ చేయిజారినను, అరవీటి వంశజులలో చిరకీర్తిశాలి అయిన మూడవ శ్రీరంగదేవరాయల కాలం (క్రీ. శ. 1642–1678?) లో గోలకొండ కుతుబ్ షాహిల సేనానాయకుడు మీర్‌జుమ్లా 1645 లో ఉదయగిరి దుర్గము నాక్రమించువరకు, ఉదయగిరి దుర్గం, నెల్లూరు మండలం విజయనగర పాలనలోనే ఉన్నట్లు చెప్పవచ్చును. నెల్లూరులో, రంగనాయకస్వామివారి తిరునాళ్లలో పంచామణం వారి మర్యాదలనుగూర్చి కాపు, కరణాల సమక్షంలో చేసిన కట్టడను తెలిపే మొదటి శ్రీరంగరాయల (1573–74) శాసనం ఉంది (68ఎ).

నెల్లూరు తిరుతెన్నులు

నెల్లూరు రంగనాయకస్వామి దేవళంలో 12, 13, 14, 15, 16, శతాబ్దాల శాసనాలు ఉన్నాయి. ఈ శాసనాల్లో ఉన్న సమాచారాన్నిబట్టి నాటి నెల్లూరు తిరుతెన్నులు కొంత అర్థంచేసుకోవచ్చు. నాటి నెల్లూరు, చెప్పుకోనానుకొని దర్గామిట్ట, మూలాపేట, రంగనాయకుల పేటలకు పరిమితమయినట్లు కనపడుతుంది. రంగనాయకస్వామి దేవళంగాకాక, పెద్దమసీదు దగ్గర, కావుబీధిలో, దిన్నబజారులో, దర్గామిట్టలో, ఇరుగోలమ్మ దేవళంలో, కలెక్టర్ కచేరిలో కొన్ని శాసనాలు లభించాయి. రంగనాయకస్వామి దేవళంలో చోళులనాటి, వారి సామంతులుగా వున్న తెలుగు చోడులనాటి తమిళశాసనాలు 25 దాకా ఉన్నాయి. వీటిలో పగం మూడవ కులోత్తుంగుడి కాలం (1178–1226) నాటివి (69). ఈ శాసనాల్లో అంతా నెల్లూరు "జయంగొండ చోళమండలంలోని చేడికుల మాణిక్కవలనాటి యందలి పడ్రెనాటి విక్రమసింహపురమను నెల్లూరు" అని పేర్కొనబడ్డది. నేటి రంగనాయకుల పేటను 'తిరుప్పాడ్ కడల్' (పాలకడలి) అని దేవళాన్ని 'చిత్రమేలి విణ్ణగర్' అని, దేవట్టి 'పళ్ళికొండ పెరుమాళ్' అని శాసనాలు పేర్కొంటాయి. వీరవీర రాయల (రెండవ) నాటి (1400-01) ఒక తమిళ శాసనంలో ఈ దేవుడు 'శయనరాయన పెరుమాళ్ళు' అని చెప్పబడ్డాడు. సుందరపాండ్యుని నాటి ఒక తమిళశాసనం, దేవళంలో 'సుందర పాండ్యశంది' అని ఆ రాజు పేరుట ఒకమండపం కట్టి, అక్కడి నిత్యోత్సవాలకు మోడేగుంటలో కొంత భూమిని దానంచేసినట్లు తెలుపుతుంది. క్రీ. శ. 1400 నాటికి ఊరికి, దేవళానికి మధ్య పెన్నానది పారుతుండేది. నాటివాడైన జక్కన తన విక్రమార్క చరిత్ర, ఏడవ అశ్వాసంలో, నెల్లూరును, పెన్నను రెండు పద్యాల్లో వర్ణిస్తూ, పినాకిని, 'పట్టణాంతర సీమ' యందు ఉందని చెప్పాడు. అందుకే 'పెన్నడాటితే పెరుమాళ్' సేవ అనే నానుడి ఏర్పడ్డది.

Udayagiri, 37, 38, 40, 41

---

65. సరస్వతీ విలాసం

66. ప్రబోధ చంద్రోదయం బసవ భూపాలుడిని గూర్చి "గజపతి సురథాలీ గడిదుర్గములకెల్ల నేరాజు వజ్రంపు బోరుతలుపు" – అని చెప్తుంది.

67. Forgotten Empire

68. Nellore District Inscriptions,

68ఎ అదే, Nellore 54

69. సూచిక 19 క్రింద చూడండి.

ANGARCHEROOTS.SNL
TRADE MARK
REGD. NO.97759
★NELLORE★

ఉగాది
శుభాకాంక్షలతో

నామ్నా : "లంగర్" ఫోన్ : 255

దక్షిణ భారతదేశంలో ప్రసిద్ధిగాంచిన

లంగర్ చుట్టలు, నశ్యము

ఘాటు, కమ్మదనము, సువాసనకు
ప్రఖ్యాతిగాంచినవి.

సింహపురి వాణిజ్యమండలి

స్టోకహవుస్‌పేట - నెల్లూరు-2.

పింగళ వత్సరం వర్తక వాణిజ్యవర్గాలకు అన్నివిధాల ప్రోత్సాహకరం
కావాలని ఆకాంక్షిస్తూ,

జిల్లాలోని వర్తకులెల్లరూ మండలిలో సభ్యులు కావలసిందిగా
కోరుతున్నాము.

పై. వెంకటేశ్వర్లు
అధ్యక్షుడు

కె. సుబ్రహ్మణ్యంగుప్త
కార్యదర్శి.

చిత్రమేళి విష్ణుగర్

ఈ రంగనాయకుల దేవళాన్ని నిర్మించినవారు నెల్లూరు కావువారని ప్రైవదం సూచిస్తుంది. మధ్యయుగంలో ప్రతి వృత్తి వారు సంఘంలో తమ హక్కులు సాధించుకొని నిలబెట్టుకోడానికి, సంఘం యొడల ప్రభుత్వం యెడల తమ బాధ్యతలు నిర్వర్తించడానికి ఒక వృత్తి సమయం (Guild) గా ఏర్పడేవారు. వ్యవసాయం వృత్తిగా కలవారందరు (వారి కులంతో సంబంధంలేకుండా) ఏర్పరచుకున్న సమయాన్ని తెలుగులో 'కాంపులు' అరవంలో "చిత్రమేళి" అనే సాంకేతికనామంతో పిలిచేవారు. ఈ సమయాలకంతా వారి వారి వృత్తులను, మనతలను ప్రతిబింబించే ప్రశస్తులు వుండేవి. చిత్రమేళి ప్రశస్తి ఇట్లా ఉంది- "శ్రీవతు భూమి వుత్రాణాం శ్రీమద్దోష్ణాం జీవినాం సర్వలోక హితాన్ న్యాయం చిత్రమేళస్య శాసనం జీయతాం. ఏతత్పాలనం రాష్ట్రపోషణమ్ శాసనమ్ భూమి వుత్రాణాం దాతుర్వర్ణ కులోద్భవమ్' (70). ఇక్కడ "దాతుర్వర్ణ" అనే పదానికి నాలుగు వర్ణాలనుండి, నాల్గు వర్ణంనుండి అని పండితులు వివిధంగా అర్థాలు తీశారు. అది ఏమైనా, ఈ "చిత్రమేళి" లేక "కా(ం)పులు" సమయం నిర్మించింది కాబట్టి రంగనాయకుని దేవళం శాసనాల్లో 'చిత్రమేళి విష్ణుగర్' (చిత్రమేళి విష్ణు దేవళం) అని పేర్కొనబడ్డది. ఇచట దొరికిన తొలి శాసనం 12వ శతాబ్దిగా ఉందుటచే, ఈ దేవళం చోళుల ప్రాభవంలోకి వచ్చిన తర్వాత. అంటే క్రీ.శ 1000 తర్వాత నిర్మింపబడి వుండవచ్చునని ఊహ. జయగొండ చోళమండలంలోని అనేక నాడుల "కాంపులు" కలసి, క్రీ.శ. 1197-98 లో 'తిరుప్పార్ కడల్ చిత్తిరమేళి విణ్ణగర్' (రంగనాయకులపేట చిత్తరమేళి విష్ణ్వాలయం) లోని తమ 'సభాయ' సమావేశ స్థలమైన 'చిత్తరమేళి మండపం'లో సమావేశమై 2200 కుళి (భూవిస్తీర్ణం) భూమిని అకరంగా దేవుడికి దానంచేశారు. ఆ దాన శాసనం క్రింద వివిధ 'కాంపు'సమయాలనాయకులు చేర్చాల్సిన (71). రంగనాయకుల దేవళంలో లభ్యమైన శాసనాల్లో ఇదే కాలక్రమంలో మొదటిదిగా కనపడ్తుంది. ఆరోజుల్లో ప్రతివృత్తి సమయం తమ సమయం పేట దేవళాన్ని నెలకొల్పేవారు.

సాలేశ్వర-అగసాలేశ్వర

నెల్లూరు పట్టణంలో దొరికినశాసనాల్లో సాలేశ్వర. అగసాలేశ్వర (72) దేవుళ్ళు చెప్పబడ్డారు. ఈదేవళాలు దర్గామిట్టలో, చెరువుఒడ్డున, ఇప్పటి గోరీలమిట్ట ప్రాంతంలో ఉండిఉండవచ్చు ఇరు కాలమ్మ గుడిలోని ఒక శాసనం సాలేశ్వరుణ్ణి పేర్కొంది.

నగరేశ్వరుడు

వర్తక సమయాలను (Trade Guilds) "నగర"మనే సాంకేతిక నామంతో పిలిచేవారు. నెల్లూరులోఒకనగరేశ్వరస్వామి ఉండేవాడు(73)

మనుమసిద్ధేశ్వర-మనుమకేశవ

'మనుమ' నామాంకితులైన తెలుగుచోడరాజులు తమపేర నెల్లూరులో 'మనుమసిద్ధేశ్వర' 'మనుమ కేశవ' దేవాలయాలను నిర్మించి, వానికి అనేక దానధర్మాలుగావించినట్లు శాసనాలుచెప్తాయి (74). ఇవి మూలపేట, చిన్నబజారులమధ్య ఉండివుండవచ్చు. నెల్లూరుకు తూర్పునవున్న కష్టాలపట్నంలో మనుమసిద్ధేశ్వర, (గండ) గోపాల ఆలయాలు ఉన్నాయి.

ఇరుకాలమ్మ

నెల్లూరు చెరువు ఒడ్డునవుండే నెల్లూరు గ్రామదేవత ఇరుగాలమ్మ దేవళంకూడా చాలాపురాతనం. "వర్ధాచెరువు" అనబడే నెల్లూరు చెరువును కాకతీయ గణపతి నిర్మించాడని ప్రతాపచరిత్ర తెలుపుతుంది. కాకతీయ సేనానులు ముప్పడినాయకునికి, అతనికొడుకు పెద్దభద్రుడికి పుణ్యంగా, "నెల్లూరు భూమికి నెల మూడు వర్షములు కుర్వ ధనకనక సమృద్ధిగానున్న", వారి భృత్యులు "ఇరుకలా పరమేశ్వరికి" కొన్ని దానధర్మాలు చేశారు (75). విజయనగర సామ్రాజ్య ప్రతినిధిగా ఉదయగిరిని పాలిస్తున్న సాళువ ఒబయలు కాలంలో (1364-65) అధికారి కాటమంగారం అనే అయన ప్రతిష్ఠాకారం సంత ఏర్పాటుచేసి, సంతలో "నానా దేశి పెక్కండ్రు" వర్తకులనుండి వసూలయ్యే వర్తకసుంకాలను "యిరుకలా పరమేశ్వరి" అంగరంగ భోగాలకు ఇబ్బేటట్లు కట్టడిచేశాడు (76).

నాగేశ్వరస్వామి

రెండు శాసనాలు నాగేశ్వరస్వామి దేవళాన్ని పేర్కొంటాయి (77). ఈ దేవళాలన్నీ అసహన పూరితమైన తుష్కసాలనలో ధ్వంసంకావింపబడ్డాయి. దర్గామిట్టలోని గోరీలలో, నెల్లూరు పెద్దమసీదులో ఈ శాసనాల్లో కొన్ని దొరకడమే దీనికి ప్రమాణం.

హరిహరనాథుడు

ఇంకా మిగిలిన, నేటికిదొరికిన శాసనాల్లోనుంచి ఇన్నిదేవళాల, దేవుళ్ళపేర్లు బయటపడినా హరిహరనాథుడిపేరుగాని, అతని దేవళంగాని ఎక్కడా పేర్కొనబడలేదు. తిక్కనకు దశకుమార చరిత్ర అంకితం చేసిన కేతన, ఆపుస్తకంలో ఒకపద్యంలో గావించిన నెల్లూరు పురవర్ణనలో, హరిహరనాథ ప్రస్తక్తిలేదు. తిక్కనకు నూరేళ్ళ తర్వాత ఉన్నవాడైన జక్కన విక్రమార్క చరిత్రలో చేసిన నెల్లూరు పురవర్ణనలో హరిహరనాథ ప్రస్తక్తిలేదు. వేటూరు ప్రభాకరశాస్త్రిగారు 'చాటు పద్యమణిమంజరి'లో సేకరించిన నెల్లూరుపుర వర్ణనను తెలిపే చాటువుల్లో ఈ దేవుడు కనపడడు. వీటన్నిటిబట్టి చూస్తే నెల్లూరులో హరిహరనాథ దేవాలయం వున్నట్లు కనపడదు. కావున హరిహరనాథుడు "ధర్మాద్వైతస్థితి" నందిన తిక్కన వ్యాఖ్యమున కాందిన

"సురనదియు గాళంబియు బెరసినట్టి
కాంతిపురంబు శోభిల్లు కాంతమూర్తి
నామనంబు నానందమగ్నముగఁజేయ
నెలమి సన్నిధిసేసె సర్వేశ్వరుండు"

మాత్రమే.

---

70. Nellore District Inscriptions, Nellore 55; South Indian Inscriptions VII, 129
71. Nellore District Inscriptions,
72. „ Nellore 81, Nellore 51, 50
73. „ Nellore 82
74. „ Nellore 91, 88, 87, 85; 83
75. „ Nellore 80
76. „ Nellore 78
77. „ Nellore 94, 51.

Grams : Consumers. Phone : 16

The Nellore Central Co-operative Consumers' Stores Ltd., Nellore.

REGD. NO K. 222. NAWABPET - NELLORE-2

Distributors of essential commodities through its depots attached with Fair Price Shops and serving the public at large in Nellore Town area and also dealing in mill-cloth at cheap and reasonable rates and all varieties of controlled cloth to weaker sections in Nellore District. A Branch of our stores is opened in Jalagam Vengala Rao Municipal Buildings which is in the nerve-centre of the town to cater all the requirements of the public under one roof. It has also entered the field of Colleges to serve the student population under 20 Point Economic Programme of Prime Minister of India by opening depots in College premises.

Sri S. Nageswara Rao,
C. S. R./Executive Officer.

Sri V. Veeraiah,
President.

శకుంతల - దుష్యంతుడు

★★★ శివారెడ్డి ★★★

విన్నారు భారతము మా
అన్నయ్యలు మీరు, దాన్ని ఆధారముగా
ఎన్నో మార్పులు, కూర్పులు,
కొన్ని వదిలేశ కథను కుప్రముచేశా.

ఎవరీ బంగరుబొమ్మ
నవలారత్నమ్ము, అవర నందనవరమీ
ఇవరాలు, మాలతీలత,
నవనీతపుముద్ద దోచె నా హృదయమ్ముఁ.

అందాలబరిణ, పుష్ప మ
రందము, వయ్యారిభామ, రాజ్యలక్ష్మి, యిం
దిందిర సన్నిభకుంతల,
కుందరదన యీ యపూర్వ కోమలి యెవతో!

ఏమీ కన్నుల పోయుగ
మేమీ నెన్నడలతీరు, యిది నిర్జర క
న్యామణియొ, కిన్నెర గజ
గామినియొ యిట్టిదాని గనవెచ్చోటఁ.

కన్నవారెవరో చిన్నారి పొన్నారి
చిన్నదాని పల్లెసీమ యేదో
అడిగి తెలుసుకుంటు అందాక చిత్రమ్ము
కుదుటుబడదు నేను కోలకోను.

కఠినమైన శిలలు కరిగి నీరైపోవు,
మోసులెత్తు యెండుమోళ్ళు, కవుల
కలము పరుగులెత్తు కలకండ గురిపింపు
కన్నెమిన్న పైరుగాలి సోక!

ఎవరమ్మాయివి? యీవన
మెవరిది? నీనామధేయ మెయ్యది? మా క
న్నవ ధన్యమాయె నిన్నన
వివరింపవె నీచరిత్ర విశదముగాగఁ.

వేటాడి అలసివచ్చితి,
పోటీ యిచ్చోట గలదె భోజనహోటల్?
లోటాకాఫీ, ఉప్మను
వాటము కేనోచుకోల వనమధ్యమునఁ.

అంటికంటెగొప్ప అతిథిసత్కారమ్ము
దానధర్మముల్లో దీనియించి
నట్టి దేదిలేదు అని ధర్మశాస్త్రాలం
నొక్కివక్కాణు, తెల్సి గుక్కతడుపు.

దూరదేశపోక్షి, దుష్యంతుడంటాడు
నన్ను, పెళ్ళిగాలనాకు, నేను
తగిన న్యాయికొరకు తంటాలుబడుతుండ
మదియ వోవిధంగ గడవతుండ.

జ్యోతిష్కుడొకడు నా కుడి
చేతిలో రేఖల్నుజూచి సెప్పాడబ్బా
యీ! త్వకలో లామారే
జై తిరద్దాము, దానిక్రై చూస్తుండా.

వారువీరు నాతో బేరానికొచ్చారు
వందలాది, నాకు యెందవలనో
మనసుబోళ, ఎంతోమంది సంబంధాలు
త్రోసివుచ్చ,ఐమ్మ రాసిపెట్ట!

కోడెప్రాయమొచ్చి కోడికూతేళాక
వూరుకోదు తొడిమ వూడినాక
యెడ్డెమన్డె మనసు అడ్డాలాగుద్ది
మాపురేపుంట్టి వూపుతుంది.

అస్తిపాస్తివుంది, ఆద్దాలుమహలుంది,
మూలమూల డబ్బు మూల్గుతుంది,
కారగీరువుంది కాని లాభంలేదు
కలికి సీకుదెలుసు కారణమ్ము.

కదువుకున్నదైతె సవరణంగారమ్ము
లక్కబొమ్మ నాకు ముక్కుమొగమూ
వొక్కటుంటెచాలు తక్కింది యెట్టున్న
సర్దుకుంటు, పల్లె చక్కదనము.

కన్నె నాకునస్తె కట్నంతో పన్లేదు,
మాఁషి చూపరైతె మాకు కొలము
మతము అవసరంల, మర్యాద ముఖ్యమ్ము
అంతవరకె, నాది వింతగైవు.

ఉరుకుతారు కొందరుఖలాటపడుతారు
సూటుకొరకు, హేటుబూటుకొరకు
రిస్టువాచికొరకు దెప్పైన ఖర్చైన
వుస్తైగట్టుకారు పొయ్యి మెళ్ళో!

బాలమంచిపిల్ల నీలాగెవుండేది
ఫేసు నోసు, నాకు క్లాసుమెట్టు
వియ్యె పాసైంది వీధింటి అమ్మాయి
ఎక్కడుందో యిప్పుడేమైందో!

కన్నవారులేరు కడతేరిపొయ్యారు
చిన్ననాడె దివిని జేరినారు
సకలమునకు నాదె సర్వాధికారమ్ము
మందెపెత్తనమ్ము మాటకంట!

చేదోయి కందిపోయెను
పూదోటకు నీరుపోసి ప్రొద్దొత్తము, నా
కేదో డాలేస్తుందీ
నీదువునికిజూస్తె గుండె నీరౌతుందీ!

మల్లెసొరభంల, మొల్లసొభాగ్యంల,
మావిచివురుతాకు మాగ్దవంల
కన్నుగవకువిందు కైసేయు నీమేను
తాళగలదె యెండ తాపమునకు

నిండుయవ్వనాన్ని, నిలేకప్రాయాన్ని
పైనపిల్లు, ద్రాక్షఫలరసాన్ని
మట్టిపాలుజేసి మడిగట్టికూర్చుంటె
వూరుకోదు కుర్రకారుజూస్తె

రంగులీను మేల్మిబంగారు సొధాల్లో
తరిపివెన్నెలల్లో తమ్మిపూల
పానుపుల్లో సతము పవళించు కలమాసి
చెట్టిపాలుజేసె చెనటిబ్రహ్మ!

తులసిపూసలేల, తూతూతు రుద్రాక్ష
పేరులేల, నారచీరలేల?
పెళ్ళిగాని ఆడపిల్లలీలాగుంటె
ముంచుకెవరురారు ముట్టుకోరు!

WISH ALL OUR

MEMBERS

CUSTOMERS & WOKRERS

A Happy & Prosperous

NEW YEAR

B. Krishna Reddy
President.

L. Venugopal Rao
Secretary.

The Nellore Dt. Lorry
Owners' Association,,
Stonehousepet — NELORE-2.

ఆడువుట్టువునకు అసలైనభాగ్యమ్ము
కూరిమిదిక రత్నభూషణమ్ము
మంగళప్రదమ్ము మాంగల్యమంటాను,
యివ్వబోరు దానికొవ్వబోరు

గాజులేసుకోరు నాజూకుగాదంచు,
వనువు బూసుకోరు, పైటసగము
రవికసగము, రానురాను నాగరికమ్ము
ముదరతుంది యిల్లో ముద్దియల్లో!

పట్టుగొమ్మలేక ప్రాకేదికష్టమ్ము
దుస్తరమ్ము మిగుల దుర్లభమ్ము
వువ్వబోది లతిక పురుషసంయోగమ్ము
అంటు స్త్రీకి ఎంతో అవసరమ్ము

తదువు పాములున్న, సంస్కారమెంతున్న,
దాసిజనములున్న, ధనములున్న
యీతకర్ర లేకనాతి జీవితయాత్ర
సాగబోదు, ప్రపంచ సార్వకంబు!

మగువకేని లేద మగవానికేగాని
పాతికేళ్ళకన్న పైనబడితె
పేడుగడితె పెళ్ళి పేచీకి దిగుతుంది
ఆ గిరాకి కాస్త ఆగిపోద్ది!

పక్కనూటిజెప్త వద్దంటె వొకవేళ
కాదనంటె నేను బాధపట్టు
నిన్నురాణిజేస్త నిను పూజపూజిస్త
కోమలాంగి నాదు కోర్కెదీర్చు

ముద్దుపెట్టమంటె ముఖము తిట్టిస్తావు
కౌగిలిమ్మనంటె కసురుతావు
ముట్టెపొగరుతాస్తి మునికన్నెలకు మీకు
వాయిదేస్తె పోను వదలుకోను

రాచవిద్దనొద్ది రమ్మంటె, కొగింత
జేర్చమంటె, కోర్కెదీర్చమంటె
బెట్టుజూపుతావు నెట్టిపారేస్తావు
మంచిదాన్ను పోతెమళ్ళిరాదు!

యైరయిందిగంట అమ్మాయి! పోవాలె
ప్రొద్దుబోతె దార్లొ పురుగుబుట్ర
సిగ్గదేల నన్ను చేపట్టు నెలవంక
దేనికింక లేనిపోనిశంక?

ఎత్తిపొడిచినాను ఏమేమొ అన్నాను
తప్పుసైమ. రాను తడవ తడవ
అలుకుగలమైతె అదివేరెవియమ్ము
జన్మరెస్తు ప్రేమువేస్తుజెయుము

రాకమా! నీతొ రాగూడదనిగాదు
నాకు నిపై ప్రేమ లేకగాదు
నిందమొయ్యబళ్ళ నిదార్చి నువుపోతె
చెప్పు? నీకుయేమి చప్పుజిమిడ!

ప్రాకులాడుతారు, పైపైనబడతారు
కోర్కెదీరినాక కొంపదీసి
పురుకుతారు మేమురచ్చుల్లొఒడ్డాక,
మిమొగోయ దొంగస్వాములండి


మగవాడు వెంటబడితే
సిగమెళ్కిబలాత్కరిస్తె సిగ్గువిడిస్తె
తెగబడితేపాపాణికి
యెగబడితే అడమాసి ఎంతేస్తదిరా?

నొక్కిమోవిపంటి, చెక్కిళ్ళముద్దాడి
విరుసుమరుసు విడిదివుచ్చె,
ఆ శకుంతలమ్మ ఆ పైన అగదాట్టు
పడ్డపాట్లు నేనువలికెదెట్లు?

దొడ్డినార్నిబోతె దోషంల మగనాలు,
తాళిమెళ్ళో వుంటెదాలు, యెట్నొ
పడితెకాలుజారి పాపమ్మునేరమ్ము
కన్నెపిల్లబ్రైలు కఠినశిక్ష!

తప్పుశకుంతలదంటె
వొప్పుకోదు ఆడజాతి, వుభయులదని నే
జెప్పి తప్పించుకుంటా,
యెప్పుడు యీలాగువుంట యెందుకుతంటా?

శృంగారమంటె కవులకు
బంగారము, యేజికొంత బారైనా, కో
నంగులకర్థముగాదె
సంగతి, చదువేరు వారిసభ్యతవేరూ!



ఉగాది శుభాకాంక్షలతో

శోధన్ పెయింట్స్

శోధన్ నగర్, నెల్లూరు-3.

అందమైన 'ఒలూసెమ్' సిమెంట్
పెయింట్ను తయారు చేయువాడు.

Our Ugadi Greetings

to one and all !

The Nellore Dt. Rice Millers Assn.,

NELLORE–524002.

Cables : ASHOK. Codes : BENTLEY'S
Phone : 307

Ugadi good Wishes to all our Customers

ASOKA EXPORTS CO.,

MANUFACTURERS & EXPORTERS OF MICA

Head office
GUDUR
NELLORE Dt. (A. P.)

Branch
GIRIDIH
(Bihar)

P. Pola Reddy – Managing Partner.

ఆర్మాగాన్‌నుంచి మదరాసుకు...

మూడువందలయేళ్లనాటి విషాదగాథ

శ్రీ మలిరెడ్డి పట్టాభిరామరెడ్డి ఎం. ఎ.

పాశ్చాత్య వ్యాపార స్థావరాలవల్ల ఆధునిక భారతచరిత్రలో నెల్లూరుకు చారిత్రక ప్రాధాన్యం ఏర్పడింది. తూర్పుతీరంలోని పులికాట్, ఆర్మాగాన్ యూరప్ వర్తకుల అభిప్రాదీన స్థావరాలలో ప్రముఖమైనవి. డచ్చివాళ్ళు 1606 లోను, ఇంగ్లీషువాళ్ళు 1611 లోను మచిలీపట్నం చేరుకున్నారుకాని, గోల్కొండ అధికారుల కూరత్వమూ, దమననీతి వాళ్ళు సురక్షిత ప్రాంతాలకు తరలిపోయేటట్లు చేశాయి. తూర్పుదీవులకు విస్తృతంగా ప్రవృత్తి ఎగుమతి చేయడానికి అనుకూలమైన దక్షిణ తీరాలవారికి ఆసరా అయ్యాయి. 1610 లోనే డచ్‌వారు పులికాట్‌లో కోట నిర్మించుకున్నారు. ★ ఆంధ్రప్రదేశంలోని మొత్తం కోస్తాతీరంలో నాలుగోవంతు–150 మైళ్ళు నెల్లూరు మండలానికే ఉంది. 17వ శతాబ్ది అంతా డచ్‌వాళ్ళదే వ్యాపారంలో పైచేయిగా ఉండేది. డచ్‌వాళ్ళ పెట్టుబడులు, ఎగుమతులు, లాభాలు ఇతరులకు అసూయాజనకంగా ఉండేవి. ఇంగ్లీషువర్తకులు డచ్‌వారితో ఎంతపోటీపడి వ్యాపారంచేస్తున్నా, తరచుగా ఋణాలకు డచ్‌వారే గతి అయ్యేవారు. 1612 నాటికి మలక్కా వస్త్రవ్యాపారానికి పులికాట్ ప్రధాన ఆధారంగా ఉన్నట్లు డచ్ అధికారులు పేర్కొంటున్నాయి. కోరమాండల్ తీరశాఖ పరిధిని విస్తృతపరచడంతో పులికాట్ 1617లో డచ్ గవర్నర్ పీఠమయింది. అంతటితో పెటపోలి, నోవోపోర్టు, నాగపట్నం, దేవానాంపట్నం, గోల్కొండ, వాలకొల్లు, దాఖారామం, భీమునిపట్నం, మొదలైన డచ్చి వ్యాపారకేంద్రాలన్నీ పులికాట్ ఏలుబడిక్రిందకు వచ్చేశాయి. మొగల్ చక్రవర్తులు 1689 లోను, 1712 లోను, 1713 లోను డచ్చి ఫర్మానాలను జారీచేశారు. ఐతే 1689లో మద్రాసులో ఈస్టిండియాకంపెనీ స్థావరం ఏర్పరచుకొనడంతో ఆంగ్లేయుల దశ తిరిగింది. డచ్‌కంపెనీ అతికిష్టమైన పరిస్థితుల్లో 18వ శతాబ్ది చివరిదాకా ఇంగ్లీషువాళ్ళపై ఆధారపడి మనుగడ సాగించవలసి వచ్చింది.

డచ్చివారు సహజసిద్ధమైన వాణికులు. వారు అప్పుడప్పుడే పెరుగుతున్న రాజకీయ బంధనాలను తెంచుకొని, పోర్చుగీసువారితో ఎడతెగని యుద్ధాలు చేసి సముద్రాధినేతలయ్యారు. ఐరోపా విపణికి కేంద్రమైన లిస్‌బన్‌కు గ్రహణంపట్టింది. లిస్‌బన్, వెనిస్ మహానగరాలు వెనుకబడిపోయినతర్వాత ఆమ్‌స్టర్‌డామ్ఐరోపావ్యాపారానికిపెట్టుబడికేంద్రం అయింది. ఒకకాలంలో లండన్ మహానగరంకూడా ఆర్థిక సహాయానికి, పెట్టుబడికి, డచ్‌వాళ్ళపై ఆధారపడవలసి వచ్చింది. డచ్‌కంపెనీ 17వ శతాబ్దిలో అధికభాగం, ఆంధ్రకోస్తాలో ఉత్సున్నత దశలో ఉండింది. క్రయానికిగాని, కయ్యానికిగాని పులికాటే వారి కర్మాగారమూ, కోటకూడా అయింది. గోల్కొండ నవాబుకాని, చంద్రగిరి ప్రభువుకాని, వారి సామంతులకాని సురక్షితమైన పులికాట్ కోటనేమి చేయలేకపోయారు. సముద్రయుద్ధంలో భారతీయులకు డచ్‌వారికున్న శక్తిసామర్థ్యాలులేవు. ఒకసారి గోల్కొండ అధికారులు డచ్‌వారిని బాధించగా, వారు మచిలీపట్నంనుండి తరలిపోయి ఆరేవును చుట్టుముట్టారు. చిట్టచివరకు గోల్కొండ ప్రభుత్వం సంప్రదింపులకు దిగి వారితో ఒక అంగీకారానికి రావలసివచ్చింది. ఈ తతంగమంతా డచ్‌వాళ్ళు పులికాట్ తీరంనుండే జరిపారు. చివరకు డచ్‌వాళ్ళు మచిలీపట్నంలో ఉండి వ్యాపారం జరుపుకొనేదుకు, గోల్కొండవాళ్ళు అంగీకరించవలసి వచ్చింది. ఈ సంఘటనలో విజయానికి కారణం గోల్కొండ రాజ్యానికి వెలుపల జరిగిన వ్యాపార స్థావరాలుండడమేనని మోర్ల్యాండ్ పేర్కొంటాడు. గోల్కొండకు నౌకాబలంలేదు. అందువల్ల మచిలీపట్నం పులికాట్ దయాదాక్షిణ్యాలపై ఆధారపడవలసివచ్చేది. తూర్పుతీరంలో ఆధిక్యానికి డచ్‌వారికిగల కొద్ది సాయుధనౌకలే తోడ్పడ్డవనికూడా మోర్ల్యాండ్ ఈ సందర్భంలో వ్యాఖ్యానించాడు. ఈ విన్న సంఘటనే 17వ శతాబ్దిలోని భారతదేశ పాలకుల బలహీనతను వ్యక్తంచేస్తున్నది. కేంద్రప్రభుత్వం బలహీనపడిపోతున్న ఈ రోజులలో విజయనగర సామ్రాజ్యంలోని సామంతులు, నాయకులు పరస్పరం ఎడతెగని అంతఃకలహాలతో, కయ్యాలతో తమ అస్తిత్వానికి వచ్చే ప్రమాదాన్నికూడా గమనించలేని స్థితిలో ఉన్నారని స్పష్టమవుతున్నది. పాశ్చాత్యులు మనదేశంలో నిర్మించిన స్థావరాలలో డచ్‌వాళ్ళ 'గెల్డ్రియా' మొట్టమొదటిది. ఈ నిర్మాణం ఆర్మాగాన్, మద్రాసులలో ఫ్యాక్టరీల స్థాపనకు దారితీసింది. ఈ సందర్భంలోనే ఒక విషయం చెప్పుకోవాలి. యూరప్ వర్తకులకు దళారులుగా, పెట్టుబడిదారులుగా ఉండిన స్థానికవర్తకులు వ్యాపారనిర్వహణలో వారిని ఆదర్శంగా గ్రహించి ఎందుకు

★ Though Pulicat was in the Madras district till 1863, greater number of Pulicat lake villages were transferred to Nellore district in the year, and added to the Gudur Taluk at the Sriharikota Division. Rundall's Revenue Settlement Report (1870) Para 2; G. O. 7th January 1863 No. 16.



మాన్యుడు, మహాదాత
కీర్తికాయుడు
దొడ్డ సుబ్బారెడ్డికి
స్మృత్యంజలి

(Space Donated)

పురోగమించలేదో ఆశ్చర్యంగావుంది. ఒకశతాబ్దం పాటు యూరపు వర్తకులతో అంతటి సంబంధాలు కలిగి ఉండికూడా, వీళ్ళ జీవనంలో ఎటువంటి అభివృద్ధీ కనపడదు. ఈ మండలంలోని స్థానిక పరిపాలకులుకూడా తమలో తాము కీచులాడుకుంటూ, ఒక గొప్ప అవకాశాన్ని గుర్తించలేదని పిస్తుంది.

గోల్కొండ అధికారులు మాటమాటికి ఇంగ్లీషు కంపెనీ వాళ్ళనుకూడా బాధించసాగారు. 1626లో ఇంగ్లీషువాళ్ళుకూడా ఆర్మొగాన్‌కు బదిలీ అయ్యారు. ఆర్మొగాన్ డచ్‌వ్యాపార కేంద్రమైన పులికాట్‌కు 40 మైళ్ళదూరంలో ఉంది. వెంకటగిరి పాలకులూ స్థానిక వ్యాపారులూ ఇంగ్లీషు వారికి స్వాగతమిచ్చారు. వీళ్లతో వ్యాపార ఒప్పందాలవల్ల అధిక లాభాలు గడించవచ్చునని వాళ్ళు భావించి ఉండవచ్చు. ఇంగ్లీషువాళ్ళు అక్కడ కోటకట్టుకోకుండా నివారించడానికి, స్థానికపాలకుడికి డచ్ వారు రెండు తుపాకులను బహూకరించారు. ఐతే ఇంగ్లీషు వారు బహూకరించిన ఫిరంగితో సంతృప్తి చెందిన స్థానికపాలకుడు ఆర్మొగాన్‌లో ఆంగ్లేయులు కోట కట్టుకోడానికి అనుమతించినట్లు ఇంగ్లీషు రికార్డులు పేర్కొంటున్నవి. కోట కట్టుకోడానికే కాకుండా, ఎగుమతులమీద మూడుశాతం, దిగుమతులమీద ఒకశాతం సుంకంతో వ్యాపారం సాగించుకోడానికి, నాణాలు ముద్రించుకోడానికి, రిజిస్ట్రేషన్ చేసుకోడానికికూడా ఇంగ్లీషువర్తకులు అనుమతిపొందారు. నాటి రికార్డులనుబట్టి, ఇంగ్లీషు వర్తకులు ఆస్థలానికి రాకముందే దానికి ఆర్మొగాన్ అన్నపేరున్నట్లు తెలుస్తున్నది. స్థానికుడైన కరణం ఇంగ్లీషువారికి చేసిన సహాయానికి కృతజ్ఞతాసూచకంగా, వారాతని పేరు పెట్టుకొన్నారనడం వాస్తవంకాదు. నిజానికి ఆపెద్దమనిషి అత్యాశాపరుడై, క్రూరంగా ప్రవర్తించినందుకు అతణ్ణి కరణీకంనుండి తొలగించినట్లుకూడా తెలుస్తున్నది.

150 గజాల పొడవు, 100 గజాల వెడల్పు ఉన్న ఆస్థావరం నిర్మించడానికి ఎన్నో నివాస గృహాలను నేలమట్టం చేయవలసి వచ్చింది. 1626 మార్చి 1 న ఇంగ్లీషువర్తకులు అందులో ప్రవేశించారు. డచ్‌వారిదాడికి భయపడి కోటపై తుపాకులు నిలిపి, సైనికరక్షణతో కోటను భద్రపరచుకొన్నారు. "మనం కోటకట్టుకొని నిలదొక్కగలిగితే లెక్కలేనంతమంది జనాన్ని వశంచేసుకోగలం. క్రమక్రమంగా స్థానికాధికారాన్నికూడా వశం చేసుకోగలం" అని మదిలీపట్నం లేవు ప్రధానాధికారి థామస్ బిల్ తమ ప్రధానకేంద్రం బహేకియాకు వ్రాశాడు. ఆర్మొగాన్ కోట తప్పకుండా నిర్మించాలని ఆయన పేర్కొన్నాడు. గోల్కొండవారి దౌష్ట్యానికి నిరసనగా 1628 లో మదిలీపట్నంలోని వ్యాపారకేంద్రాన్ని మూసివేసి, దాన్ని ఆర్మొగాన్‌కు తరలించారు. ఆ సమయంలోనే డచ్ వ్యాపారులు గోల్కొండవారిపై దాడి చేసి తమ హక్కులను సాధించుకున్నారు.

1629 ఆగస్టు 20 న ఆర్మొగాన్‌లోని ఇంగ్లీషు వ్యాపారులు బాటంలోని ఉన్నతాధికార కేంద్రానికి వ్రాసుకున్న లేఖలో తమ ఆర్థిక దుస్థితిని, దైన్యాన్ని వ్యక్తపరచుకున్నారు. ఏమైనా సహాయం అందనిదే ఏమీ కొనసాగదనీ లేకుంటే బిల్లర వెచ్చాలకుకూడా డచ్‌వారిని దేహీ అని యాచించవలసి వస్తుందని పేర్కొన్నారు. 1634 లో ఆర్మొగాన్ తాము భావించిన స్థాయికి చేరుకోలేదని దాని నిర్వహణాధికారిగా ఉన్న ఫాన్సిస్ డే పేర్కొన్నాడు. నౌకామార్గం లోతుగా లేదనీ, కావలసినంత వస్త్రం తయారుకావడం లేదనీ, స్థానిక నాయకుల పీడనలో వ్యాపారులు దరిద్రులై పోయారనీ వ్రాశాడు. పులికాట్‌కంటె మంచి రేవు కోసం ఫ్రాన్సిస్‌డే ప్రయత్నించాడు. అతడు దామెర్ల వెంకటరావు చెన్నపట్నంలో పారిశ్రామిక కేంద్రం ఏర్పాటు చేసుకోడానికి అనుమతించాడు. 1640 ఫిబ్రవరి 20 న ఆర్మొగాన్ కోటను మూసివేసి, రెండువేల పగడాల బాకీలు తీర్చివేసి డే, కాంగర్ ఇద్దరూ మద్రపట్టణం చేరారు.

ఆర్మొగాన్‌లో ఇంగ్లీషు ఫ్యాక్టరీ మూతపడడానికి కొన్ని ముఖ్యకారణాలను ఊహించుకోవచ్చు. డచ్చివాళ్ళు ఎక్కువపెట్టుబడి వనరులు కలిగిఉండడం, వాళ్ళు నేతపనివాళ్ళకు మంచి కూలీలు చెల్లించడం, అందువల్ల ఏర్పడ్డపోటీకి వాళ్లు నిలవలేకపోవడం జరిగిఉంటుంది. ఇంగ్లీషు వర్తకులు డచ్చివారికి దూరంగా ఉండాలనికూడా భావించి ఉండవచ్చు. నాటి పులికాట్ నాయకుడే దుగరాజపట్నంకూడా పరిపాలిస్తూ ఉండడం వల్ల, ఆ నాయకుడికి డచ్ వ్యాపారులు తరచుగా మంచి బహుమతులివ్వడమే కాకుండా, అంతర్యుద్ధాలతో సైన్యాలనుకూడా సమకూర్చి ఉండవచ్చు. ఈ కారణాలవల్ల అతడు డచ్‌వాళ్లకే సుముఖంగా ఉండి ఉండవచ్చు. చంద్రగిరి ప్రభువు తమిళదేశంలోని మధుర, తంజావూరు, చెంజి మొదలగు



పట్టాభిరామరెడ్డి

తిరుగుబాటుదారులైన సామంతులకు తనకు మధ్య తటస్థప్రదేశాన్ని ఏర్పాటుచెయ్యడానికి ఇంగ్లీషు కంపెనీవారిని ఆహ్వానించినట్లుకూడా పేర్కొనబడుతూంది. ఈ విషయంవల్ల, గోల్కొండ, బీజాపూరు సుల్తానుల దండయాత్రల భయంతో, తమిళదేశంలోని అంతర్యుద్ధాలతో, కర్ణాటక సామ్రాజ్యం శిథిలదశకు చేరినట్లు స్పష్టంగా తెలుస్తూంది.

ఆర్మొగాన్ దుగరాజపట్నం అభివృద్ధివల్ల నెల్లూరుమండల భవితవ్యం ఎట్లా మారి వుండేదో ఒక్కమాటు అంచనా వేసుకోవచ్చు. 1640-49లో ఇంగ్లాండులో రాజకీయవిప్లవం వచ్చిందిగదా! దాంతో అండర్ యూరపు ఆర్థికరంగానికి కేంద్రమయింది. ఇంగ్లీషుకంపెనీ సముద్రాంతర వ్యాపారంలో ప్రాబల్యం సంపాదించి, దచ్చి ప్రాభవాన్ని అణచివేసింది. చంద్రగిరి ప్రభువు, ఆయన సామంతులు క్రమక్రమంగా పెరుగుతున్న ఇంగ్లాండు ప్రాముఖ్యాన్ని గమనించి, ఆర్మొగాన్‌లోని ఇంగ్లీషు కంపెనీకి తోడ్పడివుంటే, పులికాట్ ఇంగ్లీషువారి అధీనమై ఉండేది. ఆర్మొగాన్ గొప్ప నౌకాశ్రయంగా అభివృద్ధి పొంది ఉండేది. మత్స్యకారుల గ్రామం చెన్నపట్టణం స్థానంలో ఈనాడు నెల్లూరు నౌకావ్యాపారంతో, సిరిసంపదలతో తులతూగిఉండేది. ఆర్మొగాన్, పులికాట్ వాణిజ్యంలో ప్రఖ్యాతిపొంది, వేలకొలది నేతగాళ్ళు, కలంకారీలు నిరంతరం ఐరోపా విపణికొరకు క్యాలికో, లాంగ్‌క్లాత్, తివాచీలు ఉత్పత్తిచేస్తూ ఉంటే, చెన్నపట్నం చిన్నపట్నంగా మాత్రమే మిగిలిపోయి ఉండేది. దురదృష్టంకొద్దీ దూరదృష్టి లేని పాలెగాళ్ళు ఒకరిగొంతుమీ ఒకరు కోసుకుంటూ, కలంకారీలను, నేతపనివారిని నాశనం చేశారు. నెల్లూరుకు పట్టిన ఈ దురదృష్టం చెన్నపట్నాన్ని

ఆరోగ్యకరమైన పైరు
పుష్టికరమైనపంట
తెగుళ్ళ నిరోధానికి

పొటాష్ అతిముఖ్యం!

ఉగాది శుభాకాంక్షలతో

నాయుడు దశరథరామరెడ్డి అండ్ కం.,

FRANCHISE DEALER - INDIAN POTASH LTD.,

ఉస్మాకాసాహెబ్‌పేట - నెల్లూరు.

ఫోన్: 96 Phone: 96

బంగారు
వెండి
నగలకు

కనమర్లపూడి
నారాయణశెట్టి అండ్ సన్

లక్ష్మీనిలయం

చిన్నబజారు - నెల్లూరు.

Kanamarlapudi
Narayana Chetty

Approved Jewellery Valuer

Registration Approved in Govt. of India.

13/594, Chinna Bazaar

NELLORE (A. P.)

మహానగరంగా, దక్షిణాదికి ముఖ్యపట్టణంగా మార్చివేసింది. ఆర్మాగాన్‌కు కొంచెం ఆగ్నేయంగా ఏర్పడ్డ బ్లాక్‌వుడ్ హార్బర్‌కూడా ఈ ఉపాయం ప్రాణంపోస్తూంది. ★ నెల్లూరుచరిత్రలో ఈశతాబ్దా యుద్ధాలకు, ఫ్లాగులకు, తుఫానులకు, ఉపద్రవా లకు, పీడనకు గుర్తుగామాత్రమే మిగిలిపోయింది.

నెల్లూరు జిల్లా ఎ ం ద్ర గి రి రాజ్యంలో అంత ర్భాగంగా ఉండేది. పులికాట్, నెల్లూరు, వెంకట గిరి, ఉదయగిరి, ఆత్మకూరు, రాపూరు పాలెగాళ్ల అధికారంలో ఉండేవి. విజయనగర సామ్రాజ్యం తిన్నాతిన్నమై, ముక్కలుముక్కలుగా అమర నాయ కులపాలనమైంది. ఈపాలెగాళ్లు చాలామంది అమర నాయకుల వారసులు. వీళ్ళలో వెంకటగిరి యాచమ నాయకుడు విజయనగర సామ్రాజ్యంలో 1614-18 నడుమ జరిగిన అంతర్యుద్ధంలో ప్రముఖపాత్ర వహించాడు. ఆ అంతర్యుద్ధం సామ్రాజ్యాన్ని సర్వ నాశనం చేసింది. విద్రోహులైన పధుర, చెంజి నాయకులకు వ్యతిరేకంగా రాజుకు గట్టి అండగా నిల్చి, మేటి వీరుడుగా, యాచమనాయకుడు చరి త్రలో ప్రసిద్ధి పొందినప్పటికీ, అతడి పరాక్రమం, వీరత్వం, సామ్రాజ్యపతనాన్ని నిలువరింపలేక పోయాయి.

గోల్కొండ దండయాత్రల వల్ల 1640 ప్రాం తాలకల్లా రాజకీయ పరిస్థితుల్లో తీవ్రమైన మార్పులు సంభవించాయి. మీర్ జుమ్లా నాయకత్వాన గోల్కొండ బలం గుండ్లకమ్మ దాటుకొని, తీరాం ధ్రాన్ని జయించింది. ఫలితం 1647కల్లా నెల్లూరు జిల్లా గోల్కొండ ఆధిపత్యం క్రిందకు వచ్చింది. నెల్లూరు జిల్లాలోని పాలెగాళ్ళు గోల్కొండ ప్రభువులకు విధేయులై మసలుకో సాగారు.

40 వేల పదాతిదళంతో, 4000 అశ్విక దళంతో మీర్‌జుమ్లా కొండపీడు నుండి కర్ణాటక రాజ్యంపైకి జయలుదేరాడు. 1642 ఏప్రిల్ 21న అతడి సైన్యాలు శ్రీహరి కోటను ఆక్రమించు కున్నాయి. అక్కడ నుండి పడమరగా దండ యాత్ర కొనసాగింది. రాపూరుకోట ముట్టడిసాగింది. వెంకట్రాదిరెడ్డి, చిమ్మారెడ్డి అనే సోదరులు ఈ ముట్టడికి నాయకత్వం వహించారు. ప్రఖ్యాతి పొందిన ఈ దుర్గం 1642 డిసెంబరు 31న గోల్కొండ సేనలకు లొంగిపోయింది. అటు తర్వాత నాలుగు రోజులకు కుల్లూరు కోట ముట్టడి ఆరంభం అయింది. గొప్పదండు కావలి ఉన్న ఈ దుర్గం ఒక మాత్రాన స్వాధీన పడలేదు. దీన్ని స్వాధీన పరుచుకోడానికి గోల్కొండ వారికి ఒక్క నెలరోజులు పట్టింది. ఆ పైన ఉదయగిరి అనేక పర్యాయాలు చేతులుమారింది. చంద్రగిరి సైన్యాలు కొన్ని విజయాలు సాధించాయి. అయితే మల్లయ్య అనే దుర్గాధిపతి స్వామిద్రోహం వల్ల చివరకు ఈ దుర్గం గోల్కొండ వారికి దఖలు పడింది. గోల్కొండ దారివద్ద లంచం పుచ్చుకొని ఈ అధి కారి 1643 జూలైలో దుర్గాన్ని పరాధీనం చేశాడు. అటు తర్వాత మీర్‌జుమ్లా సేనలు సిద్ధపటం వైపు నడిచాయి. గోల్కొండ సైన్యాలు అటుపోగానే చంద్రగిరి సైన్యాలు ఉదయగిరి దుర్గాన్ని తిరిగి ఆక్రమించుకున్నాయి. ఇది 1844లో జరిగింది. అయితే ఉదయగిరి దుర్గాధిపతిగా నియమింపబడ్డ కొమరి చెట్టి అన్న మారుపేరుగల బిన్నన్న తన ముందు వాడిలాగే స్వామిద్రోహి అయి దుర్గాన్ని 1645లో మీర్‌జుమ్లా ఆధీనం చేశాడు. అటు తర్వాత గోల్కొండ సైన్యాలు 1646 డిసంబర్ 11న పులికాట్‌ను ఆక్రమించుకున్నారు.

1659 ప్రాంతాలకు నెల్లూరు జిల్లా యావత్తూ గోల్కొండవారి హస్తగతమయింది. మచ్చానువరకు గల తూర్పు తీరం సమస్తం గోల్కొండ రాజ్యంలో చేరిపోయింది. విజయనగర సామ్రాజ్య చరిత్రను వివరించడానికి వీలుగా శిదిలా లనూ, శాసనాలనూ మిగిల్చి విజయనగరసామ్రాజ్య భానుడు అస్తమించాడు.

కుతుబ్‌షాహీ రాజ్యానికి 1674 లో మాదన్న ప్రధాన మంత్రి అయ్యాడు. అప్పటికి తెలుగు దేశంపై గోల్కొండవారి దండయాత్రలు సమాప్త మయ్యాయి. అక్కడ గోల్కొండ అధికారం సుస్థిర మైంది. గుండ్లకమ్మనుండి మచ్చాను వరకు గల భూభాగానికి మాదన్న దగ్గరిచుట్టం పొదిలి లింగన్న పాలకుడుగా నియమింపబడ్డాడు. స్థానిక నాయకు లను కరగ్రాహకులుగా నియమించారు. కాకతి సామ్రాజ్యం పతనమైన తర్వాత, మళ్ళీ ఇన్నేళ్లకు తెలుగుదేశం అంతా మాదన్న మహామాత్య పదవిలో ఒకే పరిపాలన క్రిందకు వచ్చింది.

అక్కన్న, మాదన్నల అధికారానికి అసూయ చెందిన ఈర్ష్యాపరులు పఠానులు. ఆఫ్గనులు మొదలైన కుట్రదారులు వాళ్ళను గోల్కొండ నడి వీధుల్లోనే హత్యచేశారు. ఈ హత్యోదంతం 1686 లో జరిగింది. ఆ మరుసటి సంవత్సరమే గోల్కొండ ఔరంగజేబు హస్తగతమైంది. తానిషా (అబుల్ హసన్) బందీఅయ్యాడు. కుతుబ్‌షాహీ సామ్రాజ్యం మొగల్ సామ్రాజ్యంలో అంతర్భాగంగా మారి పోయింది. నెల్లూరు జిల్లాలోని పాలెగాళ్ళు పూర్వం గోల్కొండవారిని సేవించినట్లే యిప్పుడు మొగల్ సామ్రాజ్యానికి విధేయులై మసలుకో సాగారు. మొగల్ సామ్రాజ్య విధేయులై సేవలు చేసినందుకు ప్రతికృతిగా వెంకటగిరి ప్రభువుకు ఈ క్రింది డాగీర్లు కానుకగామొగల్ ప్రభువు యిచ్చాడు. సర్వేపల్లి సర్కారులోని సర్వేపల్లి, నెల్లూరు, రాపూరు, వెంకటగిరి తాలూకాలు; చంద్ర గిరి సర్కారులోని కాళహస్తి, సత్యవీడు, చెన్నూరు, గూడూరు, తిరుపతి తాలూకాలు; కంది సర్కారు లోని విష్ణుకంచి, కారంగుడి, మొనవాక తాలూ కాలు. ఆ రోజుల్లో ఈ జాగీరుల్ల 25, 32, 615 రూపాయల దాకా సంవత్సరాదాయం వుండేది. ఆ తర్వాత కొద్దిరోజులకే దూపాడు, ఉదయగిరి, అద్దంకి, పొదిలి, మాచెర్ల, దర్శి, కారంపూడి, పెళ్ళూరు, ఆరికట్ల, కొచ్చెర్లకోట పాంతాలను మొగల్ ప్రభుత్వం వెంకటగిరి పాలకుడి తమ్ముడికి జాగీరుగా ఇచ్చింది. కొద్దికాలానికే ఈ ప్రాంతా లన్నీ వెంకటగిరి సంస్థానంలో చేరిపోయినవి. 1802 లో శాశ్వత పరిష్కారం (Permanent Settlement)జరిగినప్పుడు వెంకటగిరి సంస్థానం 800 గ్రామాలతో 117 చదరపు మైళ్ళు విస్తరించి వుండింది. వచ్చే రెండో శతాబ్ది ముగిసేటప్పటికి నెల్లూరు మండలమంతా మొగల్ ప్రభుత్వాధికారం క్రిందకు వచ్చింది. ఆ క్రిందకు వచ్చిన వెంకటగిరి సంస్థానంలో చేరిపోయింది.

విజయనగర సామ్రాజ్య పాలనలోని చివరి నూరేళ్ళ (1565-1659) సాంఘిక పరిస్థితులు,

---

★ "To the South of Armagon is an anchorage know as Blockwood's Harbor, because it was surveyed in 1821 at the instance of Sir Henry Block wood...it is the only place on the cormandal coast which offers any real protection to ships during an easterly gale. (Mclean : Madras manual of Administration Vol III P 281)

With compliments of

Hyderabad Film Centre

HYDERABAD (A. P.)

Sri Ch. Venkata Rao

Chairman.

Sri T. Subbarama Reddy

Vice-Chairman.

పోర్చుగీసు, డచ్, ఇంగ్లీషు వ్యాపారుల వ్యాకంవల్ల చక్కగా వెల్లడి అవుతున్నది. ఈ వ్యాపారులు తమతమ ఫ్యాక్టరీల పరిసరప్రాంతాల స్థితిగతులను, కలుగుతున్న మార్పులను బఖావాలోనో లండన్ లోనో, లిస్బన్ లోనో, ఆమ్స్టర్డామ్లోనో, సూరత్లోనో, బందరులోనో ఉన్న తమ ప్రిన్సిపాళ్ళకు వ్రాసేవారు. పోర్చుగీసు యాత్రికులు న్యూనిజ్, పేస్ వ్రాతలవల్ల విజయనగర సామ్రాజ్యా 250 అమరనాయకుల మధ్య ఎట్లా విభజింపబడి ఉండేదో తెలుస్తుంది. ఈ నాయంకరాలు రాజ్యానికి పన్నులరూపంలో ఆదాయాన్ని ఏ విధంగా సమకూర్చేవో కూడా వీళ్ళ వ్రాతలవల్ల తెలుస్తూంది. నిరుటి రాబడిఆబట్టి ఆయా నాయంకరాలు చెల్లించవలసిన కరధనాన్ని నిర్ణయించేవారు. అమరనాయకులు తమ అమరాలను కొన్ని వంతులుగానేసి గుత్తకిచ్చేవారు. ఇట్లా భూమిదున్ని సాగుచేసే రైతుకూ, సామ్రాజ్యాధిపతుకూ నడుమ ఇద్దరు మధ్యరు దళారులుండేవారు. గ్రామ పెద్దల నుండి కాని, రైతుల నుండి సామూహికంగా కాని పన్నులు వసూలు చేసేవారు. భూమిహక్కు ఎవరిదనికాని, గ్రామాలలో భూస్వామ్యం ఎవరికి చెందిందనికాని ప్రభుక్వాధిపతులు పట్టించుకునేవారు కాదు. మొత్తం వంటలో సగం కంటె పైగానే పన్ను రూపంలో కేంద్ర ప్రభుత్వానికి ముట్టేది. వ్యవసాయకుటుంబాలకు మిగిలేది గంజినీళ్ళకు కూడా సరిపోయేదికాదు. దక్షిణ భారతదేశంలో, హిందూ రాజ్యంలో వ్యవసాయకులు అమర నాయకుల చేత దారుణంగా అణచివేయబడ్డారని, అత్యంత దారిద్ర్యంలో బతికారని (న్యూనిజ్, పేస్ వ్రాసిన వ్రాతలను వ్యాఖ్యానిస్తూ) చరిత్రకారుడు సూవెల్ పేర్కొన్నాడు. ధాన్యం వ్యాపారం కూడా ఏ ఇబ్బందులూ లేకుండా నవ్యంగా సాగేదికాదు. ఒకే వస్తువుమీద దేశంలో అనేక కేంద్రాలలో మితిమీరిన సుంకాలు తీరవలు, బందిపోటుల నుండి, దారిదోపిడుల నుండి రక్షణలేకపోవడం, ఇత్యాది అనేక ప్రతిబంధకాలుండేవి. వ్యాపారులు నిరంతరం అననుకూల పరిస్థితుల్లో వ్రతకవలసి వచ్చేది. సార్థవాహులు ధన ప్రాణనష్టాలకు సిద్ధపడి విడారులను తరలించవలసి వచ్చేది. గోల్కొండ రాజ్యంలోనూ ఇదేస్థితి. అందరికంటె హెచ్చుపాటుపడిన వాడికి శిస్తువసూలుచేసే హక్కుదఖలు పరచేవారు. కరగ్రహణాధికారం ఒకటి రెండేళ్లకే పరిమితి అయి ఉండేది. ఆకారణంచేత పెద్ద పాటుపడి శిస్తు వసూలుహక్కు భుక్తం చేసుకొన్నవాళ్ళు, అతిదిదగ్గర బిల్లరగా పన్ను వసూలుహక్కు పొందినవాళ్ళు ఆ కొద్దికాలంలో వీలైనంత డబ్బు పిండుకొనేందుకు ప్రయత్నించేవాళ్ళు. డచ్, ఇంగ్లీషువ్యాపారులు తరచుగా పల్లెలూ, పట్నాలూ పాటపాడి పన్నువసూలు చేసుకుని లాభించేవాళ్ళు ఈ లాభాలనీ వస్త్ర వ్యాపారంలో పెట్టుబడి పెట్టేవారు. పారసీ, ఆఫ్గని వ్యాపారులు పన్ను వసూళ్ళలో పాశవికంగా ప్రవర్తించేవాళ్ళు. అత్యాశాపరులైన ఈకరగ్రాహకులు, పన్ను కట్టలేకపోయినా, ఆలస్యం అయినా రాక్షసంగా ప్రవర్తించేవాళ్ళని డచ్ యాత్రికుల వ్రాతలు సాక్ష్యమిస్తున్నాయి. ఒక పల్లెపెద్ద తన పాలం సాగుచెయ్యనందుకు ముక్కలు ముక్కలుగా నరకబడ్డాడట!

17వ శతాబ్దంలో తరచుగా సంభవించినకరవు కాటకాల్లో పల్లెపట్టులూ, పట్నవాసాలూ పొందిన సంక్షోభం అనాటి డచ్, ఇంగ్లీషు రికార్డులవల్ల విస్తారంగా తెలుస్తున్నది. తూర్పుకోస్తాలో 1618–19లో భీకరమైన కాటకం సంభవించింది. కరవువల్ల పెద్ద సంఖ్యలో ప్రాణినష్టాలను కొనగలిగినట్లు ఒక డచ్ గుమాస్తా మచిలీపట్నంనుండి వ్రాశాడు. పులికాట్ పరిసరాల్లో కరవుకారణంగా అధిక సంఖ్యలో మరణాలు సంభవించడంవల్ల తాను ఈ విధంగా ప్రాణినష్టాలను సమకూర్చుకొనవలసినవచ్చినట్లుకూడా అతడు పేర్కొన్నాడు. విజయనగర సామ్రాజ్యంలో ఏకబద్ధ భయానక క్షామంగురించి, మాచ్వోల్డ్ సొంతంగాచూచి అతివాస్తవంగా వ్రాశాడు. 1692లో అతడు తూర్పుతీరాన్ని విడిచిపెట్టాడు. తల్లిదండ్రులు వేలసంఖ్యలో పిల్లలను తీరప్రాంతాలకు తీసుకొనివచ్చి నామమాత్రపు దోసిళ్ళ వియ్యానికి ఇచ్చివేసేవారు. లవ్డే తన 'క్షామ చరిత్ర'లో 1623ను, 1628–29ని కాటకకాలంగా పేర్కొన్నాడు. 1630–31 కాటకం ఒక ఘోరకలి. సేనపనివాళ్ళు, రజకవృత్తివారు ఈ క్షామకాలంలో చాలావరకు తుడిచిపెట్టుకొని పోయినట్లు ఒక ఇంగ్లీషువ్యాపారి పేర్కొన్నాడు. పొలాలు, ఊళ్ళు అన్నీ పీనుగులపెంటలో నిండిపోయాయి. మానవకంకాళాలు, పశువుల మృతకళేబరాలు ఎక్కడబట్టినా కనిపించేవి. పస్తులున్న మనుష్యులు చచ్చిన జంతువులను పీకుతినేవారు. కుక్కలు అస్థిపంజరాలను నమిలేవి. నదీప్రవాహాల్లో శవాలు అప్పుతెప్పలుగా కొట్టుకొచ్చేవి. తల్లులు పిల్లల్ని అమ్ముకునేవారు. కొందరు నదిలో పడి ఆత్మహత్య చేసుకునేవారు. రహదారిప్రయాణం ప్రమాదపూరితమైంది. ఆకలిగొన్న మనుష్యులు మనుష్యులను చంపి మాంసం పీక్కుతినేవారు. ఈ వర్ణనల్లో కొంత అతిశయోక్తిపాలు ఉన్నా, ఆ ఘోరకలిని కన్నులకు కట్టిస్తున్నాయి. 1646-50 మధ్య సంభవించిన దుర్భిక్షాన్ని ఆనాటి ఇంగ్లీషు వ్యాపారుల ఉత్తరాలనుబట్టి ఊహించుకోవచ్చు. "కాటగం కర్ణాటక సామ్రాజ్యాన్ని వినాశనం చేసివేసింది. ఈ కాటకబాధవల్ల మీర్జుమ్లా దండయాత్రలను అడ్డుకున్నవారే లేకపోయారు. ఈ కాటకంవల్ల పులికాట్లో 15000 మంది చచ్చారు. శాంథోమ్లోని కలంకారీ పనివాళ్ళు, నేతపనివాళ్ళు చాలావరకూ మరణించారు. ఈ క్షామం ఒక్క మద్రాసు పట్నంలోనే 3000 మందిని పొట్టన పెట్టుకుంది. ఆ మూడేళ్ళూ కొనడానికి వస్త్రం ఏమాత్రం లభ్యంకాలేదు" అని మద్రాసునుండి సూరత్కు వ్రాయబడ్డ ఒకజాబులో పేర్కొనబడ్డది. ఈ కాటకం ఎంత భయంకరరూపం దాల్చిందంటే విజయనగర సామ్రాజ్యంలో జనసంఖ్యలో చాలా భాగం నశించిపోయింది. అయిదేళ్ళకుకూడా దేశం మళ్ళీ కోలుకోలేక పోయిందని మరో లేఖలో పేర్కొనబడింది. 1649 లో వ్రాయబడ్డ రెండు జాబులు అనాడు అలముకొంటున్న క్షామభయాన్ని చక్కగా వివరిస్తున్నవి.

తేవర్నియర్ అనే ఫ్రెంచి యాత్రికుడు, వ్యాపారి 1638-39, 1651, 1657-58, 1662-63 ల్లో గోల్కొండ రాజ్యాన్ని సందర్శించాడు. 1676 లో 'ట్రావెల్స్ ఇన్ ఇండియా' అనే అతడి గ్రంథం ప్రకటించబడ్డది. ఆనాటి వాణిజ్య వ్యవసాయాలకు, సంస్కృతికి ప్రజాజీవనానికి సంబంధించిన అనేక విశేషాలు ఆ గ్రంథంలో ప్రస్తావించబడ్డవి. విజయవాడ నుండి మదరాసుకు తేవర్నియర్ 13రోజుల్లో చేరుకున్నాడు. ఈ ప్రయాణం కొండవీడు, కొప్పారం, అద్దంకి, నానిబుపాడు, కందుకూరు, దాకేపల్లి, గండవరం, సర్వేపల్లి, వుదూరు, సోనప్పగుంట, ప్రళయకావేరిపైన బరిగింది. ఆ రోజుల్లో వ్యవసాయ భాగ్యనగరంలో నివసించే వారని, అధికారులుమాత్రమే హైదరాబాదులో నివసించేవారనే అంశాన్ని తేవర్నియరే మొట్టమొదట పేర్కొన్నాడు. థివ్నాట్ అనే మరో ఫ్రెంచ్ దేశీయుడు 1666-67 నడుమ గోల్కొండ రాజ్యాన్ని దర్శించాడు. బెర్నియర్, మనుక్కి ఇద్దరూ మొగల్ సామ్రాజ్యం మహోజ్వలదశలో వున్నప్పుడు ఈ దేశంలో పర్యటించారు. షోనర్ అనే డచ్ దేశీయుడు, మెథోల్డ్ అన్న ఆంగ్లేయుడు, మ

ప్రజల యొక్క బ్యాటరీ



క్రొత్త నిప్పో స్పెషల్ బ్యాటరీ

-ప్రతివారికీ అందుబాటులో వుండే ధరలో

నిప్పో స్పెషల్ పేపర్‌క్లాడ్ బ్యాటరీలు అదే ధరలో దొరికే
ఇతర పేపర్‌క్లాడ్ బ్యాటరీలకన్న ఎక్కువ శక్తితో నింపబడినవి--
మీ డబ్బుకు మరింత విలువను సమకూరుస్తాయి.

- ప్రఖ్యాతిగాంచిన నిప్పో హైపర్ మరియు హైటాప్ మెటల్‌క్లాడ్ బ్యాటరీలను తయారుచేస్తున్న **ఇండో నేషనల్** వారి సమర్పణ.
- ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన జపాన్ దేశపు నేషనల్ వారి సాంకేతికవిజ్ఞానంతో తయారుచేయబడినవి.

నిప్పో స్పెషల్

ఇండో నేషనల్ లిమిటెడ్

everest/436aq/NL-11

ఒక ఇష్టాకయాత్రికుడు 'రిపేమన్స్ ఆఫ్ గోల్కొండ' అన్న గ్రంథంలో తమ పర్యటనానుభవాలు వివరించారు. పిల్ల 17వ శతాబ్ది వ్యవసాయంలో తూర్పుతీరాన్ని, నుంచీవటాన్ని సందర్శించారు. ఆ శతాబ్దారంభంలోని పరిస్థితులు, మొగల్ సామ్రాజ్యంలోని స్థితిగతులు, మీర్ జుమ్లా దండయాత్ర పిమ్మట నెల్లూరు మండలం పరిస్థితులు ఆ గ్రంథంలో అభివర్ణింపబడ్డారి షోకర్ ఆనాటి ధరలను పేర్కొన్నాడు. బియ్యం రూపాయకు 40 శేర్లు, గోధుమలు 20 శేర్లు అమ్మే వారు. ఎద్దు ఖరీదు 4½ రూపాయ నుండి 5వరకూ ఉండేది. మేకవెల 5నుండి 10 అణాలదాకా ఉండేది. 4½ రూపాయకు (పగడా) 60నుండి 80కోళ్ళు అమ్మే వారు.

తూర్పుకోస్తాలో వ్యాపారమంతా మల్లయ్యశెట్టి చిన్నమశెట్టి (లేక కొమరిశెట్టి) వ్యాపార సంస్థ ఆధీనంలో ఉండేది. డచ్, ఆంగ్లీషు వ్యాపారులు పిళ్ళద్వారానే తమ పెట్టుబడులను పెట్టేవారు. 17వ శతాబ్ది పూర్వార్ధంలో పిళ్ళపేర్లు డచ్, ఆంగ్లీషువ్యాపారుల రికార్డుల్లో తరచుగా కనిపిస్తాయి. వారి వ్యాపార కేంద్రం పులికాట్‌లో ఉండేది. అక్కడనుండే దళాయలను తూర్పు తీరానికంతా పంపేవారు. యూరపు వినియోగం కోసం పులికాట్ నేత పనివారు అత్యుత్తమమైన బట్టను ఉత్పత్తి చేస్తున్న ఆ రోజుల్లో, నరసాపూరు, గోదావరి ప్రాంతంలో నౌకానిర్మాణ పరిశ్రమ, ఉక్కుపరిశ్రమ చక్కగా సాగుతున్న ఆదినాల్లో స్థానిక నాయకుల తోడ్పాటు, అండదండలు ఉండి ఉంటే ఆనాటి మన వ్యాపారులు కమ పెట్టుబడులతో యూరపు వినియోగానికంతా తమ గుప్పిటిలో పెట్టుకొని ఉండేవారు. రాజకీయ వాతావరణం అనుకూలంగా ఉండి ఉంటే లిస్బన్, వెనిస్, ఆమ్‌స్టర్‌డామ్, లండన్‌లవలె పులికాట్‌ను గొప్పవాణిజ్యకేంద్రంగా రూపొందించి ఉండేవారు. మీర్‌జుమ్లాకు గాని, మాదన్నకుగాని, యూరప్ రాజ్యాలను అదర్శంగా గ్రహించి, వారిని మించాలనే ఆలోచనే శేక పోయింది. శివాజీ వంటి నాయకుడు కూడా మహారాష్ట్రేతరులను పీడించడం, దోపిడీ చెయ్యడం వంటి సంకుచిత ఆలోచనలనే తప్ప, శిథిలమైన విజయనగర సామ్రాజ్య స్థానంలో భారత సామ్రాజ్యాన్ని నిర్మించే అవకాశాన్ని ఉపయోగించుకోలేకపోయాడు. ఆధునిక పద్ధతుల్లో మొగల్ చక్రవర్తులుకాని, కుతుబ్‌షాహీలుగాని, మహారాష్ట్రులు కాని సైనిక, రాజకీయ వ్యవస్థను ఏర్పర్చుకోలేక పోయారు. వ్యాపారం కోసం వచ్చి, తమ ఉనికి కోసం స్థానిక నాయకులవద్ద ప్రాధేయపడ్డ ఆంగ్లేయులు కోటలు కట్టారు, నాణాలు అచ్చువేశారు, స్థానిక ప్రజలతో సైన్యాన్ని సమకూర్చుకున్నారు, హిందూ మహమ్మదీయ ప్రభువుల నుండి రాజ్యాలు గెల్చుకున్నారు. ఇక్కడి స్థానిక నాయకులు తమ దేశంలో కళ్ళముందు జరుగుతూవచ్చిన ఈమార్పులనుగుర్తించనే లేకపోయారు. భారతదేశంయొక్క, సంఘం యొక్క పునాదులు పరియలు పారడానికి కారణాలను మూర్‌ల్యాండ్ ఇట్లా అభినర్ణించాడు: "ఔరంగజేబు పరిపాలనాకాలం ముగిసే సమయానికి ఇక్కడి ఆర్థికవ్యవస్థ భగ్నం కావడానికి సిద్ధంగా ఉంది. దినమొలలతో నేతపనివారు ఇతరులకోసం బట్టలు నేస్తున్నారు. నరనరకలాడే కడుపుతో పట్టణాల ఆకలి తీర్చడానికి పొలాలలో శ్రమించారు. భారతదేశాన్ని మొత్తంగా పరిశీలిస్తే ఈ కాలంలో అత్యవసరమైన వస్తువుల నెగుమతి చేసి, మారుగా నిరుపయోగమైన బంగారాన్ని, వెండిని మార్పిడి చేసుకున్నారు. అనుభవజ్ఞులు రతనాలు తెచ్చుకున్నారు. అడామగా ఏతికేడు ఆకలితో శ్రమించారు. ఆకలి కొంతమటుకైనా తీరుతున్నంత వరకూ వారిలో సహనం ఉంటూనే వచ్చింది. ఆ కొద్ది ఆహారం దొరకనినాడు కన్ను విడ్డలను బానిసలుగా అమ్ముకున్నారు. నరమాంస భక్షణ, ఆత్మహత్యలు, వస్తులు ఇవేవారు చేయగలిగినవి....."

ఈ వ్యాసరచనకు ఉపయోగపడ్డ కొన్ని గ్రంథాలు.

1. Rundall's Revenue Settlement Report 1870
2. Journal of Indian history VOL XLI
3. Madras Manual of Administration VOL III
4. The English Factories in India, Edited by William Foster
5. H K. Sharwani : History of Qutubsha Dynasty
6. Moreland: Akbar to Aurangzib

—

ఇందిరా టెక్స్‌టైల్స్

కాపువీధి — నెల్లూరు

పురుషులకు షర్టింగ్సు, షూటింగ్సు, పిల్లలకు స్కూలు డ్రస్సులు

మావద్ద సరసమైన ధరలకు లభించును.

DIL DIL DIL DIL DIL DIL

DETERGENT WITH DIFFERENCE


DIL DIL DIL DIL DIL

—A PRODUCT OF—

DETERGENTS INDIA LIMITED

OFFICE :
536, BALAJI COLONY
TIRUPATI

FACTORY :
RLY· KODUR
CUDDAPAH DT·



నా రాజకీయ జీవితం

-కొన్ని స్మృతులు

డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి

1921 జనవరి 28 తేది – నేను వి. ఆర్. దుకు పేర్లిచ్చిన మొదటి బ్యాచ్‌లో నేను వున్నాను. పట్టాభి సీతారామయ్య, గొట్టిపాటి బ్రహ్మయ్య తది హైస్కూలులో సార్టిఫికేట్ చదువుతూ, చదువు మానినాను. మా అన్న చంద్రశేఖర రెడ్డిగారు అప్పటికే కాంగ్రెసులో చేరి, ఉత్సాహంగా పని చేస్తుండేవారు. 1920 శాసనసభా ఎన్నికలలో బెజవాడ సుందరరామిరెడ్డిగారు పోటీచేయడానికి నిశ్చయించుకొని, ప్రచారం చేస్తుండగా, మా అన్న దానికి వ్యతిరేకంగా, ఎన్నికలలో పాల్గొన వద్దని ఉత్సాహపరచి, ఉదయగిరి తాలూకాలలో ప్రచారం సాగించారు. 1920 సెప్టెంబరులో కలకత్తా కాంగ్రెసు సమావేశంలో తీర్మానించబడిన అసహాయోద్యమ తీర్మానం డిసంబరులో నాగపూరులో ఆమోదించబడింది. అప్పుడు మాఅన్న– "ఐదులు మానుకోవలసిందన్న తీర్మానాన్ని కాంగ్రెసు ఆమోదించింది; కాంగ్రెసువాదిగా నా అభిప్రాయాన్ని మీరు అవలంబించాలని నేను కోరడంలేదు; మీ బాధ్యత మీరే వహించి నిర్ణయం చేసుకోవలె" అని అన్నారు.

అప్పుడు మొదటిఫారమ్ చదువుతుండిన మా తమ్ముడు రామిరెడ్డి, నేను చదువు మానివేయడానికే నిశ్చయించుకొని, మా నిర్ణయాన్ని మా అన్నకు తెలియజేశాము. తర్వాత మా నిర్ణయానుసారం జనవరి 28 తేది పాఠశాలనుంది విరమించుకొన్నాము. ఫిబ్రవరి 1 తేది మమ్మల్ని మా అన్న బందరు తీసుకవెళ్ళి ఆంధ్ర జాతీయ కళాశాలలో చేర్పించినాడు. అది కాంగ్రెసుతో నా తొలి అనుబంధం.

తర్వాత కల్గిన పరిణామాలన్నీ దాని ఫలితాలే. బందరు జాతీయ కళాశాలనుంది విశ్వభారతికి పోయాను; అక్కడినుంది 1927లో చదువు పూర్తి చేసికొని, తిరిగి వచ్చినాను.

1930లో ఉప్పుసత్యాగ్రహోద్యమం ప్రారంభమైనప్పుడు, జిల్లాలో సత్యాగ్రహంలో పాల్గొనేందుకు అప్పుడు ఓగుగంటి వెంకటసుబ్బయ్య జిల్లా 'అధినేత'గా నియమింపబడ్డారు. వారి నాయకత్వంలో, మొదటిజట్టుకు నేను నాయకత్వం వహించి, 1930 ఏప్రిల్ 13 తేదీన, ఉప్పుచట్టానికి వ్యతిరేకంగా, మైపాడులో ఉప్పు తయారుచేశాము. ఐతే వెంటనే నన్ను అరెస్టుచేయలేదు; మే నెల నాల్గవవారం వరకు మాకేమి నోటీసులు రాలేదు. ఈలోగా కోవూరు, కావలి తాలూకాలలో, గ్రామాలలో ప్రచారం చేశాము. నా తొలి రాజకీయోపన్యాసం కావలి బజారులో, ఓగుగంటి వెంకటసుబ్బయ్య అధ్యక్షతన జరిగింది.

తర్వాత గోగులపల్లిలో సత్యాగ్రహశిబిరం స్థాపించాము; వందలాది గోగులపల్లివాసులు సత్యాగ్రహంలో పాల్గొన్నారు. ఇంతలోగా, మే 26 తేదీన గూడూరు సబ్ కలెక్టరాఫీసులో జిల్లా కలెక్టరు యొదుట హాజరు కావలసిందిగా మాకు 22, 23 తేదులలో నోటీసులు వచ్చాయి. లేబూరు సుబ్బారామరెడ్డి, బొమ్మా శేషురెడ్డి, దువ్వూరు బలరామరెడ్డి, బత్తెన రామకృష్ణారెడ్డి నోటీసులు వచ్చిన వారిలో వున్నారు.

గూడూరులో పెద్ద ఊరేగింపు; దేశిరెడ్డి శేషరెడ్డి ఉపన్యాసం; ఎంతో ఉత్సాహంతో వందలాది వ్యక్తులు మమ్మల్ని అనుసరిస్తుండగా కోర్టుకు బోజరయ్యాము. విచారణ క్లుప్తంగా ముగిసింది; తలా మూడు నెలలు జిల్లాఖైదు విధించారు. నాకుమాత్రం ఏ క్లాసు యిచ్చి వెంటనే రాయవెల్లూరు జైలుకు తీసుకపోయారు.

అప్పటికే, రాయవెల్లూరు జైలులో భోగరాజు పట్టాభి సీతారామయ్య, గొట్టిపాటి బ్రహ్మయ్య తది తరులున్నారు. తర్వాత నన్ను అక్కడినుంది కడలూరు జైలుకు మార్చినారు. అక్కడ కళావెంకట్రావు, బ్రహ్మాజోస్యుల సుబ్రహ్మణ్యం, వెలకూటి వాడ వెంకటనరసింహం తదితరులుండినారు. ఆ మూడు నెలలూ కడలూరు జైలులో – ఏ క్లాసు గనుక– ఎటువంటి ఇబ్బందులూ లేకుండా గడచి పోయాయి. ఆగస్టు 25 తేదిన విడుదలచేయబడ్డాము.

నేను విడుదలయి వెలుపలికివచ్చేసరికి బెజవాడ శివకోటారెడ్డి జైలువద్దనే కాచుకొని వుండివారు. ఇద్దరంకలిసి మద్రాసుకు వచ్చాము; తర్వాత నేను 29 తేది నెల్లూరు చేరినాను.

నేను నెల్లూరు చేరేటప్పటికి, మదనమోహన్ మాలవ్య, విఠల్‌భాయ్‌పటేల్ తదితరనాయకుల అరెస్టుకు నిరసనగా వి. ఆర్. కాలేజి విద్యార్థులు సమ్మెచేస్తున్నారు. నేను కాలేజిమీదుగా మూలపేటకు వస్తుండగా, విద్యార్థులు నన్ను ఆపి, మధ్యాహ్నం తాము చేయబోతున్న ఊరేగింపులో నన్ను పాల్గొనవలసిందిగా ఆహ్వానించారు. నేనందుకంగీకరించి, మధ్యాహ్నం 3 గంటలకు కాలేజికి పోయినాము.

ఊరేగింపు కాలేజినుంచి బయల్దేరి జిల్లాబోర్డు ఆఫీసు ముందరకు చేరేసరికి పోలీసు అధికారి మునిలాల్ నన్ను అరెస్టుచేసినాడు. అరాత్రి వన్ను నెల్లూరు టౌన్ పోలీసు స్టేషనులో వుంచినారు. సెప్టెంబరు 1తేది నెల్లూరు తాలూకాఫీసులో సబ్ మేజిస్ట్రేట్ శ్రీరాములునాయుడు విచారణ జరిపి, నాకు ఆరునెలలు కఠినశిక్ష విధించి, ఏ క్లాసూ యివ్వకుండా నన్ను వెల్లూరు జైలుకు పంపింది

CONTINENTAL DIELECTRICS

EXPORTERS OF FABRICATED MICA CUT PARTS

(Spacers, Washers., Trimmers & Heater Elements)

GUDUR (Nellore Dt.)

Precision and workmanship our Speciality

ఫోన్ : 59

ALANKAR JEWELLERY

అలంకార్ జ్యూయలరి

Prop : Sait Javanmull Kushalchand & Co.,

చిన్నబజారు : నెల్లూరు.

22ct. Guaranteed upto-date Jewellers

and

ORDER SUPPLIERS

నూతనసంవత్సర శుభాకాంక్షలతో

మా ఖాతాదారులందరిని మరల, మరలా విచ్చేయవలసిందిగా కోరుచున్నాము.

వారు. వలావాడ్డాసు అని పేర్కొనకపోతే బైలు వరిభాషలో 'సి' క్లాసు అనిఅర్థం. అందువల్ల రాయవెల్లూరు క్వారెవ్ బైలులో సి క్లాసులో, సిక్లాసు దుస్తులుధరించి, వారిభోజనం చేసినాను; రాళ్ళుకొట్టే పనిచేపినాను; చేసినట్టు నటించాము.

తర్వాత వన్ను విడ్డాసుకుమారుస్తూ ప్రభుత్వం మంది సెప్టెంబరు 22 తేదీ ఉత్తర్వులు వచ్చాయి. విడ్డానులో అర్ని జిల్లాలకు చెందిన కొన్ని నందల మంది రాజకీయ ఖైదీలుండినారు. రాజగోపాలాచారి, పట్టాభిసీతారామయ్య తదితరులు ఎ క్లాసు లో వుండినారు అప్పట్లో గంజాంజిల్లా మద్రాసు రాష్ట్రంలో వుండింది కాబట్టి, విశ్వనాథదాసు వగైరాలుకూడా ఆ బైలులోవుండినారు. విడ్డాసు ఖైదీలు ఎక్కడాసుకు పోవడానికి అనుమతి ఉండేది. అప్పుడు బైలులో కొంత చదువుసంధ్యలు సాగాయి. అతిశిక్షలయినా, పనేమీ ఉండేదికాదు. గాంధీ-ఇర్విన్ ఒప్పందం క్రింద రాజగోపాలాచారిని, పట్టాభిని, తర్వాత మట్నూరి కృష్ణారావుగారిని బైలునుంది విడుదల చేశారు. ఆరోజు బైలంతా ఆత్యంతో కోలాహలంగా వుండింది; ఎవరెవరి గదుల్లో వాళ్ళు నినాదాలుచేసి, తమ ఉత్సాహాన్ని ప్రకటించుకున్నారు.

నన్ను 1931 ఫిబ్రవరి 7 తేదీన విడుదలచేశారు. అంతకుముందురోజున్నే – 6 తేదీన - మోతీలాల్ నెహ్రూ చనిపోయినందువల్ల, వెల్లూరులో హర్తాల్ జరిపినారు. తర్వాత గాంధీ – ఇర్విన్ ఒడంబడిక కుదరడం, రాజకీయఖైదీలందరూ విడుదలకావడం జరిగింది.

1931 లో జరిగిన ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘ సమావేశంలో గంపలగూడెం కుమారరాజా అధ్యక్షులుగాను, అయ్యదేవర కాళేశ్వరరావు స్వాగత కార్యదర్శిగాను, న్యాపతి నారాయణమూర్తి. నేను సంయుక్త కార్యదర్శులుగాను ఎన్నికయ్యాము అప్పుడే నేను అఖిలభారత కాంగ్రెసుసంఘ సభ్యుడుగాకూడా ఎన్నికయినాను.

పటేల్ అధ్యక్షత క్రింద సమావేశమైన కరాచీ కాంగ్రెసుకు నేను హాజరయినాను. భగత్‌సింగ్‌ను, ఉరితీసింది అప్పుడే. ఆ విషాదఛాయలలోనే ఎ. ఐ. సి. సి. సమావేశం జరిగింది. తర్వాత ఇర్విన్ పోవడం, వెల్లింగ్డన్ వైస్రాయిగా రావడం, ఒడంబడిక తారుమారు కావడం, మహాత్ముడు శాండుటేబిల్ సమావేశాలకు హాజరయి, రిక్తహస్తాలతో తిరిగిరావడమూ జరిగింది. 1932 లో గాంధీజీని అరెస్టు చేశారు; మళ్ళీ ఉద్యమం ప్రారంభమయింది.

విదేశీవస్త్రాలు బహిష్కరించవలసిందంటూ ట్రంకుకొడ్డుకొని అంగళ్ళముందు శ్రీమతి పొణకా కనకమ్మ సత్యాగ్రహం చేసింది. మమ్మల్ని అరెస్టు చేసి, నెల్లూరు సబ్ జైలులోవుంది. మేనెల 26తేదీన మా యిద్దరికీ చెరి 18 మాసాలు కఠినశిక్ష, నాకు అదనంగా రు 500లు జుల్మానా విధింది వెంటనే వెల్లూరి సెంట్రల్ జైలుకు తీసుకపోయారు.

అప్పుడు వెల్లూరుజైలులో మాతోపాటు రంగా గారు, నంబూద్రిపాద్, బెజవాడ శివకోటారెడ్డి, బెజవాడ వెంకటకృష్ణారెడ్డి వుండినారు. తర్వాత సత్యాగ్రహం సన్నగిలింది. కాలవ్యవధికి కొంచెం ముందుగానే - 1933 జూన్ 30 తేదీ – నన్ను, కనకమ్మగారిని విడుదలచేసినారు.

హరిజనులకు ప్రత్యేక ప్రాతినిధ్యం కల్పించే మ్యాక్‌డొనాల్డ్ పథకానికి నిరసనగా గాంధీజీ ఎరవాడ జైలులో నిరసన వ్రతం బూనినారు. అప్పుడు నాయకులందరూ సమావేశమై, అంబేద్కర్‌తో రాజీకుదిర్చి, గాంధీజీ వ్రతం మానుకునేట్టు చేశారు. అప్పుడు టాగోర్ చేత గాంధీజీకి నిమ్మరసం అందింపజేశారు; టాగోర్ అప్పుడొక గీతాంజలి గీతంకూడా గానంచేశారు. ఇదంతా నేను జైలులోవుండగా జరిగింది.

1934 లో హరిజనోద్ధరణ నిధికోసం గాంధీజీ ఆంధ్రదేశం సంచరించారు. నెల్లూరు జిల్లాలో అయన పర్యటనను నేను యేర్పాటుచేసి, అయనతో జిల్లాలోనేకాక, రేణిగుంట కడప, అనంతపురం ప్రాంతాలపర్యటనలోనూ కూడావున్నాను. తర్వాత అయనతో బెంగుళూరుదాకా వెళ్ళినాను.

1936లో జిల్లాబోర్డు ఎన్నికలు జరిగాయి; మొట్టమొదటి సారిగా కాంగ్రెసు పోటీచేయడానికి నిశ్చయించుకున్నది. నేను కోవూరు నియోజక వర్గంనుండి పోటీలేకుండా ఎన్నికయ్యాను. ఎన్నికల తర్వాత జిల్లా బోర్డును రెండుగా విభజించి, రెండింటికీ కొందరు సభ్యులను నామినేట్ చేశారు. అప్పుడు బొబ్బిలి రాజాగారు ముఖ్యమంత్రిగాను, స్థానిక పరిపాలనాశాఖ మంత్రిగాను ఉండేవారు. నెల్లూరు దక్షిణపు బోర్డుకు పెద్దలేక వెంకటసుబ్బారెడ్డి అధ్యక్షుడయ్యారు. ఉత్తరపు బోర్డుకు పొణకాగోవిందురెడ్డి నేను పోటీచేశాము.



డాక్టర్ గోపాలరెడ్డి

కాంగ్రెసు శిబిరంలో 19 మంది సభ్యులున్నారు. అందరూ ఓటింగుకు కావలికి వెళ్ళాము. కాని ఓట్లు లెక్కించగా నాకు 18ఓట్లు వచ్చాయి. ఒక్కఓటు తేడాతో గోవిందురెడ్డిగారు గెలిచారు.

1937 ఎన్నికల తర్వాత నేను స్థానిక పరిపాలనాశాఖ మంత్రి నయ్యాను; విభజన బోర్డులను రద్దుచేసి, జిల్లాకంతటికీ ఒకే బోర్డును ఏర్పాటు చేశాము అప్పుడే ఒంగోలుజిల్లా బోర్డు అధ్యక్షులుగా వుండిన కాసు బ్రహ్మానందరెడ్డిగారు. విభజన రద్దు కాగానే పదవి విరమణ చేశారు.

1937 ఎన్నికలలో నెల్లూరు, కోవూరు, ఉదయగిరి అసెంబ్లీ నియోజకవర్గాలకి నేను పోటీ చేయవలసి వుండింది. అప్పుడు జస్టిస్‌పార్టీ తరపున బెజవాడ రామచంద్రారెడ్డిగారు మద్దాసు కౌన్సిలు అధ్యక్షులుగా వుండేవారు. వారిని నేను ఎదుర్కొనవలసివచ్చింది. అప్పుడు నేను కందుకూరు నియోజకవర్గంనుండి పోటీచేస్తే, రామచంద్రారెడ్డిగారి అనుచరులంతా సహాయం చేస్తారని నాకు ఒక సూచన అందింది. కాని కాంగ్రెసు ఉద్యమంలో ఎక్కువగా కోవూరు తాలూకావారు జైలుకు పోయారుగనుక, నేను ఆ స్థానంనుంది పోటీ చేయడమే ఉచితమని నిర్ణయించుకొన్నాము.

నేను ఎన్నికలరంగంలో దిగినప్పుడు గెలుస్తానన్న ఆశలేదు జిల్లాబోర్డు ప్రత్యర్థుల చేతిలో వుండడం, వారు కౌన్సిల్‌లో వుండడం, వారి బంధువర్గం వారి జమీందారీ గ్రామాలు ఉదయగిరి





సృజన కంబైన్స్

తోడిరోయి గడిచింది

నిర్మాత: M. గోపాలకృష్ణారెడ్డి

దర్శకత్వం: K.S. రామిరెడ్డి B.Sc., D.C.,

పూర్ణారిలీజ్

RamaRaoArts



సంగీతం: సత్యం

కూటమి: గతేపేపాత్రో

స్క్రీన్‌ప్లే: M.D.సుందర్

కెమెరా: రామచంద్రబాబు

కూర్పు: M.S.మణి

కళ: భాస్కరరాజు

తాలూకాలో వుండడం-ఈ కారణాలవల్ల నాకు గెలుస్తామనే ధైర్యం లేకపోయింది. పైగా నాకు ఉదయగిరి తాలూకాతో మొత్తంగా పరిచయం లేకుండా వుండింది.

1937 జనవరి 10 తేదీ కావలిలో డాక్టరు కనుమర్ల సుబ్బరామయ్య తదితరులు 'కావలి ప్లాట్‌ఫారమ్' ఏర్పాటుచేసినారు. ఆ సభకు తూము లాలు శివరామయ్య అధ్యక్షత వహించినారు. నేను కాంగ్రెసునుగూర్చి ఉపన్యసించినాను; రామచంద్రారెడ్డిగారు జస్టిస్ పార్టీ, వారి ప్రభుత్వం వగైరా విషయాలు చెప్పినారు. అయన ఉపన్యాసానికి నేను ఉత్సాహంగా జవాబు యిచ్చినాను. మీటింగ్‌హాలు ఆవరణంలో జరిగిన ఆ సభకు కోవూరు, కావలి తాలూకాల్లోని పెద్ద రైతులు దాదాపు రెండువేలమంది హాజరైనారు. ఆ సభానంతరం నన్ను కావలి వురవీధులలో ఊరేగింపు చేయడం, అక్కడక్కడా హారతులివ్వడంతో నా ఉత్సాహం మరింత పెరిగింది. ఆ ఊరేగింపులు, ఆ హారతులు ఎన్నికలయ్యేదాకా సాగుతూనే వున్నాయి. ఉదయగిరితాలూకా గ్రామాలలో నేనూహించనంత ఉత్సాహం పెల్లుబికింది. ఆ రోజులలో 'జమీందారైతు' పత్రిక నాకు ఎంతైనా సహాయపడింది. అందులో కార్టూన్లైతేనేమి, సింగిసోదెలు, ఓటుకన్యా వివాహ ప్రకటనలు, ఓటర్లనందర్నీ హాజరుకమ్మని ఆహ్వానించడం-ఇట్లా అనేక విధాలుగా 'జమీందారైతు' నాకు ప్రచారం చేసింది. తద్వారా నెల్లూరు వెంకటరామానాయుడుగారి శక్తి సామర్థ్యాలు బాగా వెల్లడయ్యాయి.

ఫిబ్రవరి 18తేదిన ఎన్నిక జరిగింది. 20తేదినాడు కందుకూరు నియోజకవర్గపు ఎన్నిక జరిగింది. అక్కడ వెంకటగిరి కుమారరాజాతో బత్తిన పెరుమాళ్లునాయుడు పోటీచేశారు. ఆ నియోజకవర్గంలో నేను 19, 20 తేదులలో తిరిగి, ప్రజల ఉత్సాహాన్ని తిలకించినాను. అక్కడనుండే గూడూరుకు- కుమారరాజా ఓడిపోవడం తథ్యం అని- ఒక టెలిగ్రాం యిచ్చినాను. గూడూరులో బద్దెపూడి వెంకటనారాయణరెడ్డిగారు, కుమారరాజా తమ్ముడు రెండవ రాకుమారుడు పోటీ చేస్తుండినారు. నా టెలిగ్రాం ప్రజలను బాగా ఉత్తేజపరచింది.

ఫిబ్రవరి 28 తేదీ ఓట్ల లెక్కింపు జరిగింది. నేను, నా ఎలక్షన్ ఏజెంటు మేనకూరు సీతారామరెడ్డి హాజరైనాము. బెజవాడ రామచంద్రారెడ్డిగారు రాలేదు. అయనకు ఏ వేలా ఓట్లరా ఓట్లురాగా, నాకు 20 వేలాదిల్లా ఓట్లువచ్చినవి. మొత్త 84శాతం ఓట్లు పోల్ అయినవి. మద్రాసు గవర్నమెంట్‌లో మరెక్కడా అంత ఎక్కువ ఓట్లు పోల్ కాలేదు. ఉదయగిరి తాలూకాలో బెజవాడ రామచంద్రారెడ్డిగారికి 1500 ఓట్లు మాత్రం వచ్చాయి; నాకు 5 వేలా ఓట్లు వచ్చాయి. రెండవరకంగా కావలి తాలూకాలో, మూడవరకంగా కోవూరు తాలూకాలో వచ్చాయి.

ఉదయగిరి తాలూకాలో ఎన్నికల సంరంభం వేడివెర్రిగా వుండింది. కొన్ని గ్రామాలలో నన్ను 'గోపాలస్వామి' అని పిలిచి, అడవాళ్ళంతావచ్చి నమస్కారాలుచేసేవాళ్ళు. తాలూకాలోని అన్ని గ్రామాలూ తిరిగాను. ఎక్కడబట్టినా ఊరేగింపులు, కొన్నిచోట్ల హారతులు!

ఆ ఎన్నికలో నేను దాదాపు 250 ఉపన్యాసాలు చేశాను. జిల్లాలో నాల్గుస్థానాలనూ కాంగ్రెసు గెలుచుకొన్నది. నెల్లూరులో ఓరుగంటి వెంకటసుబ్బయ్య గెలిచారు. ఆంధ్రదేశంలో రెండు జనరల్ స్థానాలుతప్ప మిగతవన్ని కాంగ్రెసుకే దక్కాయి. బందరులో వల్లభనేని రాజాగారు గొట్టిపాటి బ్రహ్మయ్యను, నర్సాపురంలో జి. వెంకటరెడ్డి నాయుడు కొత్వాలి గోపాలరావును ఓడించారు. తమిళనాడులో ఒక్కస్థానం మాత్రం పోయింది. ముఖ్యమంత్రి బొబ్బిలిరాజాగారు, కౌన్సిల్ అధ్యక్షులైన బెజవాడ రామచంద్రారెడ్డిగారు, పిఠాపురం రాజా, అయన కుమారుడు, వెంకటగిరి కుమార రాజా, అయన తమ్ముడు – వీరందరూ ఓడిపోయారు; ఒక్క విజయనగరం మహారాజామాత్రం కాంగ్రెసు మద్దతుతో గెలిచినారు. అధికారంలో వుండిన జస్టిస్‌పార్టీకి 16 స్థానాలు మాత్రమే వచ్చాయి. వాటిలోకూడా క్రైస్తవులు, మహమ్మదీయుల, జమిందార్ల ప్రత్యేక నియోజకవర్గాలనుంచి ఎన్నికైనవారే ఎక్కువగా వుండినారు.

పార్టీ నాయకత్వానికి టంగుటూరు ప్రకాశం పంతులుగారుకూడా ప్రయత్నం చేశారుకాని కడపటికి రాజగోపాలాచారిగారు ఏకగ్రీవంగా ఎన్నికయినారు. అప్పుడు పార్టీ ఎన్నికలో నన్ను 'విప్'గా ఎన్నుకున్నారు.

గవర్నరు తన ప్రత్యేక అధికారాలను వినియోగించబోనని వాగ్దానం చేస్తేతప్ప, కాంగ్రెసు అధికారం స్వీకరించవని వర్కింగ్ కమిటి తీర్మానించింది. కడకు ఏప్రిల్ 1తేదిన కాంగ్రెసువదవి స్వీకరణ నిరాకరించగా, ప్రభుత్వంచేత ఎగువ సభకు నియమింపబడిన సర్ కె. వి. రెడ్డినాయుడుగారి ముఖ్యమంత్రిత్వంలో ఆర్గురు మంత్రులతో ఒకతాత్కాలిక మంత్రివర్గంఏర్పడింది. జాతైనాటికి కాంగ్రెసుకు, బ్రిటిష్ ప్రభుత్వానికి రాజీకుదిరి, గవర్నరు తన ఒకేషాదికారాలను వినియోగించవనివాగ్దానం చేయడంతో, కాంగ్రెసువారు పదవి స్వీకరించడానికి నిశ్చయించుకొన్నారు.

1937 జులై 14 తేదీన రాజగోపాలచారి మంత్రివర్గం పదిమందితో ఏర్పడింది. ఆంధ్రదేశంనుంచి ప్రకాశం, గిరి, నేను, బిత్రూరు మహమ్మదీయ నియోజకవర్గం నుండి ఎన్నికయిన తెలుగువాని యాకూబ్ హుస్సేన్ మంత్రివర్గంలో చేరినాము. నేను మంత్రినవుతానని ఏనాడూ ఊహించలేదు. అసెంబ్లీలో కడప కోటిరెడ్డి, టి. ఎన్. రామకృష్ణారెడ్డి, ఎన్. రంగారెడ్డి, ఎన్. శంకరరెడ్డి, హెచ్. సీతారామరెడ్డి వగైరా 15 మంది రెడ్లు వుండినారు. వారందరిలోనేనువయస్సులోచిన్నవాణ్ణి. ఐతే వారిలో నేనొక్కణ్ణే జైలుకు పోయినవాణ్ణి. రాజగోపాలచారి నన్నుజైలులోకూడా గమనిస్తు డే వారని, తర్వాత వారే బహిరంగంగా చెప్పినారు. ఏమైనా, ముప్పయి యేళ్ళయినా కాకముందే నేను మంత్రినయ్యాను; 1920 నుంచి ముఖ్యమంత్రి అధీనంలో వుంటుండిన సానిక పరిపాలనశాఖ నాకు అప్పగించబడింది.

బ్రిటిష్‌వారు మనతో సంప్రదించకుండా జర్మనీమీద యుద్ధం ప్రకటించడంవల్ల, ఆరు రాష్ట్రాలలోని కాంగ్రెసు ప్రభుత్వాలు రాజీనామా చేయడానికి నిశ్చయించినాయి. తొలుత రాజీనామాచేసింది మద్రాసుప్రభుత్వమే. 1937 అక్టోబరు 30 తేదీనాడు మేము రాజీనామాచేసి, గవర్నరు లార్డ్ ఎర్‌స్కిన్ వద్ద సెలవు తీసుకొని వచ్చినాము. ఆ రోజులలో గవర్నరు మంత్రివర్గ సమావేశాలకు అధ్యక్షత వహిస్తుండేవారు. సెక్రెటేరియెట్‌లో శాఖాధిపతులలో ముప్పాతిక వంతుకు పైగా ఆంగ్లేయులే వుండేవారు. కాంగ్రెసు మంత్రుల రాజీనామా తర్వాత, ముగ్గురు అధ్యయిజ్ నియమింపబడినారు.

తిరిగి 1946 మేవరకు ప్రజాప్రభుత్వం ఏర్పడలేదు. 1940లో యుద్ధానికి వ్యతిరేకంగా వ్యక్తిగత సత్యాగ్రహం జరిగింది. మంత్రులుగా, శాసనసభ్యులుగా వుండినవారు మళ్లీ జైళ్ళకు పోయారు. యుద్ధానికి వ్యతిరేకంగా జిల్లాలో సత్యాగ్రహం జరి

ఎక్కువ మైలేజికి, చిరకాలపు మన్నికకు

విజయ్

పుష్పక్ స్కూటర్స్



సులభ వాయిదాల సదవకాశము

ప్రభుత్వోద్యోగులకు, గుర్తింపు
పొందిన ప్రైవేట్ సంస్థలవారికి
కళాశాల పాఠశాల అధ్యాపకులకుగలదు.

శ్రీ జనార్దన ఏజన్సీస్

నెల్లూరు.

పనవారిలో మొదటి జట్టులోనే నేనున్నాను. నవంబరు 26తేది బుద్ధిరెడ్డిపాళెంలో మాజట్టు యుద్ధానికి వ్యతిరేకంగా నినాదాలు చేసింది. మమ్మల్ని అరెస్టుచేసి, కావలి డెప్యూటీకలెక్టరు నాకు ఒక సంవత్సరం కఠినశిక్ష రు 1000 లు జుల్మానా విధించాడు. మేము మొదట నెల్లూరుకు, తర్వాత తిరుచునాపల్లి జైలుకు తరలింపబడ్డాము.

1941 అక్టోబరు 6తేది రాజగోపాలాచారి, ప్రకాశంగారులు, నేను విడుదలయ్యాము. రాజగోపాలచారిగారి కడపటి కారాగారవాసం అదే.

1942 ఆగస్టు 9తేది బొంబాయిలో 'క్విట్ ఇండియా' తీర్మానం ఆమోదింపబడింది. ఆ సమావేశంలో నేనూవుండి, తీర్మానానికి అనుకూలంగా ఓటుచేశాను. తర్వాత అన్నిరాష్ట్రాలలో నాయకులందరినీ అరెస్టుచేశారు. కాని నన్నుమాత్రం చెయ్యలేదు. అందుకు కారణం బహుశా కాంగ్రెసు తీర్మానాన్ని వ్యతిరేకించిన రాజగోపాలాచారితో వున్నానని ప్రభుత్వం భావించి వుండవచ్చు ఐతే జిల్లాబోర్డు, మునిసిపల్, పంచాయితీ సభ్యులను, అధ్యక్షులను యుద్ధానికి సహాయం చేయవద్దని నేను, వంగల్లు కోదండరామరెడ్డి బాబులు ప్రచారాము; దానిమీద అక్టోబరులో మమ్మల్ని అరెస్టుచేసి, ఆరు నెలలు కఠినశిక్ష విధించి, బళ్ళారి అలీపురం జైలుకు పంపినారు.

జైలునుంది విడుదలకాగానే, నన్ను గేటువద్దనే తిరిగి అరెస్టుచేసి, వెల్లూరుకు డెటినూగా తీసుకపోయారు. 1943 నవంబరులో నేను ఒక నెల పెరోలీమీద విడుదలయ్యాను. మళ్ళీతిరిగి తంజావూరుకు పోయేటప్పటికి విడుదల ఉత్తర్వులు వచ్చాయి. అదే నా కడపటి కారాగారయాత్ర. నా రాజకీయ జీవితంలో ఆరుసార్లు జైలుకు వెళ్ళాను; మొత్తం నాలుగు సంవత్సరాలు జైలులో గడిపాను.

1946 అసెంబ్లీ ఎన్నికలలో నేను తిరిగి పోటీ చేసినాను. నా ప్రత్యర్థి డిపాజిట్టు కోల్పోయినాడు. మళ్ళీ 1947 మార్చిలో నేను మద్రాసు ఆర్థిక మంత్రి నయ్యాను. 1952 జనవరిలో జరిగిన ఎన్నికలలో ఉదయగిరి నియోజకవర్గంలో పోటీచేసి ఓడిపోయేంతవరకు నేను మద్రాసు ఆర్థికమంత్రిగా, రవాణాశాఖమంత్రిగా, శాసనసభా నాయకుడుగా వుంటూ పని చేసినాను. రాష్ట్ర విభజనానంతరం ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు అయ్యాను; 1955 ఎన్నికలలో ముఖ్యమంత్రినయ్యాను. ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత, హైదరాబాదులో హోంశాఖ మంత్రిగా కొన్నాళ్ళు, ఆర్థికశాఖ మంత్రిగా కొన్నాళ్ళు వున్నాను. తర్వాత 1958 ఏప్రిల్‌లో కేంద్రప్రభుత్వంలో మంత్రి నయ్యాను.

1962 పార్లమెంటు ఎన్నికలలో బెజవాడ రామచంద్రారెడ్డిగారితో – నేనప్పుడు జబ్బుగావున్నా– పోటీచేసి గెలుపొందిని. కేంద్రమంత్రివర్గంలో క్యాబినెట్ మంత్రి నయ్యాను. తర్వాత 1963 ఆగస్టు 24 తేది 'కామరాజ్ పథకం' క్రింద మంత్రి పదవికి రాజీనామా చేసినాను.

1965లో లాల్‌బహదూర్‌శాస్త్రి గారు ప్రధాన మంత్రిగా వుండగా, నేను కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ ఉపనాయకుడనయ్యాను. తర్వాత 1967మే 1 తేదీ ఉత్తరప్రదేశ్ గవర్నరుగా నియమింపబడ్డాను; ఆ పదవిలో అరవై రెండు నెలలు వున్నాను. నా రాజకీయ జీవితంలో మొత్తంమీద ఇరవై సంవత్సరాలా ఎనిమిది నెలలపాటు అధికారంలో వుండినాను. 1972 జులైనుంది రాజకీయాలతో నికట సంబంధం లేకుండా ఉన్నాను.

నా రాజకీయ జీవితానికి పునాది 1921లో నేను స్కూలు వదలడం. తర్వాత అన్ని సత్యాగ్రహోద్యమాలలో పాల్గొనడం, మద్రాసు, కర్నూలు, హైదరాబాదు, ఢిల్లీలలో మంత్రికావడం, ఉత్తరప్రదేశ్‌లో గవర్నరుకావడం–ఇవన్నీ ఆ పునాదిని ఆధారంచేసుకున్నవే. స్కూలు వదలింది మొదలు, పదవి విరమించేదాకా కాంగ్రెసు ఒడిలోనే పెరిగినాను; ఈ నాటికి కాంగ్రెసులోనే వున్నాను.

దేశ స్వాతంత్ర్యంకోసం ఉద్యమాలలో పాల్గొనడంలో వుండినంత ఉత్సాహం, ఎన్నికల పోరాటాలలో వుండేదికాదు. కాని నా జీవితంలో ఒక సంఘటన ననుసరింది మరొకటి జరిగాయి. నేనుచేసిన త్యాగాలకన్నా, పొందిన గౌరవాలు, పదవులు ఎక్కువ. ఒకముఖాకట్టి, కొంతమంది అనుచరులను ఏర్పరచుకోవాలని కానీ, నా సొంత పలుకుబడిని పెంచుకోవాలనికానీ నే నెప్పుడూ ప్రయత్నించలేదు. ఇప్పుడు రంగస్థలం నుంది వైదొలగి, దేశంలో జరుగుతున్న పరిణామాలను– కాంగ్రెసు అభిమానిగా–వీక్షిస్తున్నాను. నాకన్నా పెద్దలైనవారు పదవులలో వున్నారు; రాజకీయాలలో వుంటూ ఎన్నికలలో పోటీచేస్తున్నారు. నేను మాత్రం పండి రాలిన పండుమాదిరిగా పరిస్థితులు గమనిస్తున్నాను.

–ఇదీ సంక్షిప్తంగా నా జీవితగాథ.

ఉగాది పర్వదినాన

32 వ సంవత్సరములోకి

అడుగిడుతున్న శుభసందర్భంలో

అశేష అభిమాన కళాపోషకులకు

శుభాకాంక్షలు

మునీ ఆర్ట్స్

Estd. 1946 - Regd. Unit

సైకిబోర్డ్సు. మోడల్సు. ఎగ్జిబిషన్

సెట్టింగ్స్ తయారీదారు

సంతపేట (మంటపంవద్ద)-నెల్లూరు

Hearty Greetings to

the readers of

ZAMIN RYOT

G. Sreenivasulu Reddy

Somajiguda, HYDERABAD.

నెల్లూరు నగరమా!

-శ్రీ నాగభైరవ కోటీశ్వరరావు

ఓసి! నెల్లూర్ నగరమా! న
వ్యాంధ్రి జడలో పూలసరమా!
నిను దలంచిన నా మనస్సున
నిలుచు ఊహలు చెప్ప తరమా?

పెన్నలో బలకమ్మ లాడీ
పెన్నరుల కురులార్చు కొనునొక
నగ్ననుందరి వోలె నా నయ
నమ్ములకు సాక్షాత్కరింతువు

రంగనాయకు ప్రేమ నృత్యపు
భంగినులు జొల్వార్చ బచ్చపు
భోగ సతిగా, రాగ రతిగా
సాగి స్వాగతమిచ్చు దానవు

శిరము దర్గామిట్ట కాగా
ఉరము పురమందిరముకాగా
సంత పేటను పీఠిపై కూ
ర్చున్న నీవొక మహారాజ్ఞివి

షావులన్నీ సన్న జాజులు
మూపురమ్మున మల్లెపూలలు
టెంకురోడ్డే వాలు జడగా
తన్వి! నీ వయ్యారమెంతును

నాడు నెల్లూరనగ నెంతో
జాలకు నిలయమ్మంచు పిండిని
నేడు నిన్నే జాజిగా వగ
లాడిగా నేనెన్ను కొంటిని

నెల మొదట మా మనీ వర్డ్సు
ఘలఘల కవ్వించి, కిలకిల
నవ్వులను రువ్వేదవు-కోర్కెల
త్రవ్వేదవు గద జవ్వని!

మాస మధ్యమునుండి మాకవ
మాన కరములు నీదు దక్కులు
అవును నీవొక పద్ధి వెలయా
లంచు చెప్పను నాదు వాక్కులు

అయిన నేమాయెను లతాంగి!
అన్ని దొసగులు మరచు భంగి
నీ పురావర్తనము మాచే
నిండు నివ్యాకులను పొందును

ఒక మహాకవి తిక్కయజ్వను
ఒనరగా గారవము సల్పితి
వదే ఆంధ్రులు నిన్ను మరువని
సుధా సదృశ దివ్యస్మరణము

వర్ధమాన సమాజమను స
ద్వర్తనముగల సాహితీ శే
ఖారమున కొక నెలవునిచ్చితి
దానికీర్తికి బలము గూర్చితి

వర్తమానపు నవ్య కవితా
వనిత ఎక్కిన మేలి పల్లకి
చేత నెత్తిన మొదటి బోయీ
సుతుడు నీకు పతాకి భాయీ

అందుకే కాదందుకే కా
దెందులకు నిను పొగడుచుండుట
ఎన్ని కరవులు వచ్చినా నీ
వన్నపూర్ణవు ఆంధ్ర ధాత్రికి

నీదు భాషా నీదు వేషం
నీదు దెందవు బిద్వాసం
ఉన్న తీరూ, పెన్న నీరూ
ఎవ్వరెన్నడు మరువలేరు

ఓసి! నెల్లూర్ నగరమా! న
వ్యాంధ్రి మెడలో పూలసరమా!
నినుదలంచిన నా మనస్సున
నిలుచు ఊహలు చెప్పతరమా?

* * *

"పింగళ" నామసంవత్సరం

మీకు, మాకు . . . . మనకందరికీ

ఈ దేశానికి అంతటికీ

మంగళప్రదం కావాలని కోరుకొంటూ—

ఉగాది శుభాకాంక్షలతో

జి. హరిశ్చంద్రారెడి & కో.,

కంట్రాక్టర్స్,

8. వల్లభ అగ్రహారం,

ట్రిప్లికేన్, మద్రాసు.

నెల్లూరిసీమ ఆధునిక సంస్కృతీ సాహిత్యాలు

శ్రీ కె. వి. రమణారెడ్డి ఎం. ఏ.

"పెన్నదాటితే పెయమాళ్ళసేన" అనిఎవ్వరు ఎవరు ఎందుకన్నారోగాని, ధూర్జటి 'సుప్రయోగ'గా పేర్కొన్న పెన్నేరులోనే ఆంధ్రదేశం ప్రాదేశికంగా అంతమౌతుందనే భావం నేటికీ వుంది. 'అరవ' ప్రభావ ముద్ర వేషభాషలపైపడి నెల్లూరు తెలుగుదేశాన్ని తమిళదేశాన్ని చెరోదేశ కిలిస్తూ రావడం, ఈ ప్రాదేశికస్థితి ఫలితమే. ఆంధ్రోద్యమ ప్రారంభంలో ప్రత్యేక రాష్ట్రనిర్మాణాన్ని వ్యతిరేకించిన నెల్లూరీయులను గుర్తు చేసుకోవాలి. ఈ స్థితి మందిసెబ్బరలనటుంచి, ఇలాంటి ఏ కడభూమిలోనైనా మాతృసంస్కృతిపట్ల ప్రదర్శించే అభిమానం దురభిమానంగాకూడా వికసించడమనేది ఒక మనోవిశేషధర్మం. తక్కిన దేశంసమస్తం విడనాడిన వెనకటి ఆచార వ్యవహారాలు ఇలాంటి కడభూమిలో చలామణి అవుతూ వస్తాయి. పాతకింకా రోత ఏర్పడదు. సూక్ష్మంలో చెప్పాలంటే, ఇలాంటి కడభూమి వర్తమానకాలం మినభూతకాలం ఎక్కికూర్చుని ఉంటుంది. ఇది విపరీత చిత్తవృత్తి.

1927-28లో కావలి దువ్వూరి రామిరెడ్డి తన నాటకాన్ని ఎవరో ప్రదర్శిస్తుంటే చూచి తిరిగి వస్తూ, దారిలో వేదం వేంకటరాయశాస్త్రి (వే. వేం. శా.)ను చూచి అయన ఏమంటాడోనని ముఖం తప్పించాడట! ఈ సన్నివేశం పూర్తి వైయక్తిక విశేషమేనా? సాంప్రదాయికత సమక్షాన ఆధునికత ఆత్మవిశ్వాసబలంతో కాలూని నిలవలేక పోయిందని అంతరార్థం.

ఏభైఏళ్ళ పిదప నేడు నెల్లూరి పరిస్థితి దాదాపు ఇదే. కవిత్రయభయంకుల మొదలు వర్ధమాన సమాజ అధ్వర్యాన('అధ్వర్యవమున' అనమంటారేమో నెల్లూరి కోవిదులు?) ఏటేటా సత్కార సన్మానాదికాలతో వర్ణిత వర్ణనాలతో ఉత్సవ కోలాహల వాతావరణంతో, 'సుప్రసిద్ధ ఆంధ్ర కవులూ కవయిత్రులలో ఎవ్వరూ తప్పిపోకుండా జయంతులూ వర్ధంతులూ నడుపుతున్నారు. అధునికాంధ్ర సంస్కృతి, సాహిత్య నిర్మాణకే ఇక్కడ ఇంకా గుర్తింపైనాలేదు- గౌరవం మాట దేవుడెరుగు! ఏ నోరి నరసింహశాస్త్రి వంటి వారి ప్రయత్నాల ఫలితంగానో తప్ప, తక్కిన దేశంలో ప్రేతప్రాయంగా కూడాలేని 'నవ్య' సాహిత్య వరిషత్తుకే జీవచ్ఛవంగాతస్స ఇక్కడ సహాదరణ లేదు. అని శేదంటేనే, కందుకూరి, గిడుగు, గురజాడలు, ఈ భూస్వామిక-పండిత సాంప్రదాయిక దుర్గాన ప్రవేశించేదెలా?

యం. యస్. యం. రైల్వేవేతాక కందుకూరి వీరేశలింగం ఎప్పుడో ఒకసారి నెల్లూరికి వచ్చి వెళ్ళాడనే అనుకుందాం. ఆ నాటి యువకుల్లో ఉత్సాహులు కొందరు పూనికచేసి వీరేశలింగం పేరిట ఒక గ్రంథాలయాన్ని సైకం ఏర్పాటు చేశారనికూడా ఒప్పుకుందాం. వీరేశలింగం ఉద్యమం మాట ఏమిటి?

ఇంటర్మీడియెటు తెలుగు వ్యాసరచనకు విద్యార్థులు వాడవలసిన భాషాశైలి విషయంలో చెన్న వఖ్ఖాన గ్రాంథిక, వ్యావహారికాల మధ్య సంకుల సమరం సాగుతున్న సందర్భంలో, (1910-18), తెలుగుదేశపు జమీందార్లతో నెల్లూరి రెడ్లతో కలిసి కొందరు పండితులు ఏ భాషాశైలికి వత్తాసి ఇచ్చినట్టు? వేంకటగిరి, పిఠాపురం రాజాల చేదోడుతో తళత్తిన ఆంధ్ర సాహిత్య పరిషత్తులో, జయంతి రామయ్య పంతులు గొంతుసైకం వినబడనంతగా గొంతు దించుకున్న వేదం పండితకవే, ఒకప్పుడు 'స్త్రీ పునర్వివాహ దుర్వార నిర్వాపణమా'నే వివాద గ్రంథాన్ని సంపుసంస్కరణోద్యమం మీదికివచ్చా యుద్ధంలా విసరడం జరగలేదా? దీనికంతటికీ కారణమేమిటి? తెలుగు భాషాపదాలు ప్రాచీన/వ్యుత్పత్తి రూపాల గురించి సాహిత్య అకాడెమీ నెల్లూరి సభ్యులలో నేటికీ పట్టింపు ఉంటున్నదంటే, ఎందుచేత? మరి దాని అధ్యక్షమహాశయుని 'సంప్రదాయ'/పండితప్రియ అభినివేశానికి సామాజిక మూలాలేవైనా ఉన్నాయా? దివరికి, వేచనయోగి కవిత్వాన్ని (తత్వం మాట దేవుడెరుగు!) దినబుద్ధే కవిత్వాలకింకా సమాదరణ ఉంటూందంటే, కారణం? ఏ సీమలో యాభై సంవత్సరాల కిందటే తనకు "ఆశుకవితాసన్యాసమిప్పించుమా!" అంటూ వాణిని రాయప్రోలు సుబ్బారావు వేడుకున్నారో ఆ సీమలోనే కళాశాలాపండితు లప్పుడప్పుడు ఆశుకవితాప్రదర్శనలు జరపడానికి ఏమిటి సామాజిక కారణం? నెల్లూరికింకా వెనకబాటు తప్పలేదు. చేవచస్తూ చస్తూ ఉండికాబట్టి పుల్లసింకా రొడ్డుగా ఉంటూంది. ఇది సంప్రదాయాభిమానమైనా మేలే. నిజానికిది సంప్రదాయ దాస్యం

ఈ శతాబ్ది ముఖాన పొద్దుపొడిచేనాటికి నెల్లూరి సీమది ఇంకా నిద్రమంచమే. కొత్తగా రైలుబాట వచ్చి 'పట్నం'తో ముడిగలిపిందిగాని లేకుంటే, ఇంకా చాలాకాలందాకా నల్లెటూళ్ళు 'పెద్దకావు'ల అదుపాజ్ఞలకు లోబడి ఉండవలసివచ్చేది. 'గెరండాల'కు జతగా 'నారది'కూడా వడబట్టి కొంత మేలుజరిగింది. కాస్త ముందుగా 'కలి(ని?)గిరి రిజిర్వాయరు' సమకూరింది. 'సన్నకూడు' తిని 'ఉన్నమారాజులు' మాత్రం షోకులకూ రోకులకూ

శ్రీ ఆరణి కందప్పమేస్త్రి సత్రము

సంతపేట :: నెల్లూరు.

పై సత్రములో అన్నివసతులుకలిగిన రూములు బాడుగకు యివ్వబడును. బాత్ రూము, తదితర అన్నివసతులు కలిగిన గెస్టురూములు 2, కొత్తరూములు 4, పాతరూములు 2 కలవు.

కన్యకలాస్పత్రి రోగులకు అత్యంత అందుబాటు.

ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవలసిందిగా కోరుతున్నాము.

అల్లాడి వాసుదేవన్
చేర్మెన్-ట్రస్టుబోర్డు

ఎస్. ఆర్. కృష్ణారెడ్డి
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు

Grams: CABLES

Phone: Office: 987
Res.: 765

With the best compliments of

S. V. INDUSTRIES

Stonehousepet - NELLORE-524002 (A P)

Manufacturers of

Wires, Cables, Aerials, Plastic Cane,
P V C & Iron Conduet Pipes

Factory : Navalakh Gardens, Nellore-2.

దిగితే, 'పన్నెండు'మాత్రం పద్దిరిక్కకూ రాగి పంగటిమద్దలకూ మించి తమ అంతస్తు పెంచుకో లేదు. మిషనరీ దొరలూ దొరసానులూ రాబట్టిగాని, లేకపోతే మాలమాదిగలం నేటికీ నెలకంటుకున్న వెంపలి చెట్లుగానే ఉండిపోయేవాళ్ళు; 'రెడ్డిచట్టా' పొన్నుగర్రలతో తంగుడ్డతో పిడ్డతో తమ్ములతో ఇంకా తన పెద్దరికాన్ని సాగిస్తూ ఉండేవి. 'సర్కారుబళ్ళు' రాబట్టిగాని, లేకుంటే 'పెద్దవుస్తకం' (భారతం) ఇంకా మనస్సులపైనుంచి దిగి ఉండేదేనా? అరవవాళ్ళ కాఫీ హోటళ్ళు రాబట్టిగాని, లేకుంటే రెడ్డి గుర్రబ్బండి కట్టించుకుని వెళ్లారూ అల్లూరూ తిరిగేవాడా, ఇంటిపట్టున్నో పని మీదట్నో ఉండిపోకుండా? అయితే, నానా రూపాలతోవచ్చిన ఈ ఆధునికత, నెల్లూరి సీమకు రానైతే వచ్చిందిగాని అది నవ్యతగా మాత్రం మారలేదు. అంటే, ఇది బాలామట్టుకు పిక్కోటు గాటి లోనికిపోని పైపై మార్పు; అంతస్సు మాత్రం ఇంకా గతం గుప్పెట్లోనే ఉంటూ వచ్చిం దన్నమాట భూస్వామ్యమేకాదు, బాలాకాలంగా నిలిచి ఉండిన ఏ సామాజిక వ్యవస్థావిశేషమైనా, ఒక్క పట్టాన మారదు. సామాజిక వ్యవస్థ మారినా, దానికి సంబంధించిన సంస్కృతిమాత్రం మరికొంత కాలంవరకు వెనకటిలాగానే కొనసాగుతుంది. పొద్దుకూకిన వెంటనే చీకటిపడదు-ఈ రెంటినడుమ 'అసప్పొందేళ' ఒకటి ఉంటుంది. అది పగలూకాదు, రాత్రికాదు; అదీ ఇదీకూడా. అలాంటి అస్పష్ట భావావస్థలోనే ఒక ఇరవై ముప్పయ్యేళ్ళదాకా నడమంత్రంగా ఉంటూ వచ్చింది నెల్లూరిసీమ.

2

'పట్నం' నూరుమైళ్లలోనే ఉండడం నెల్లూరికి అనేక విధాలుగా కలిసివచ్చింది. 'అరవ' దేశానికి ఇవతలే ఉండడంవల్ల, కొని వందలేళ్ళ క్రితమే అక్కడికి వానా 'ద్రావిడ' బ్రాహ్మణశాఖలు వచ్చి స్థిరపడి, తెలుగువాళ్ళలో తెలుగువాళ్ళు కావడమంటుంది, తెలుగువాళ్ళ తలదన్నేంత తెలుగువాళ్ళు కావడం 'పుదూరి ద్రావిడ' బ్రాహ్మణుల్లో కనిపిస్తుంది. వావిళ్ళ, వేదం, పుదూరి, మామిడిపూడి, అల్లాడి, చదలవాడ కుటుంబాల్లో నుంచి భాషా సాహిత్య సేవకులు, పండిత-కవులు, చరిత్ర రచయితలు, న్యాయవాదులు, యావన్మాత్రప్రభావినే పొందారు. పట్నానికి రైలుబాటు పడిన తర్వాత వర్తమానికేమో వైశ్యులు, వ్యాపారులు, విద్యకు మొదట బ్రాహ్మణులు, తర్వాత బ్రాహ్మణేతర కులాలకు చెందిన వ్యవసాయ సంపదగల కుటుంబాల యువకులు పోవడం, పోయి 'కొత్తబుద్ధులు' 'పట్నవాసం' అలవాట్లు వెంటబెట్టుకురావడం మొదలైంది. ఏ వెన్నెలగంటి సుబ్బారావ్ లాగానో పళ్లె చెంచయ్యలాగానో, మెట్టుమీద మెట్టుగా సర్కారు కొలువులో పైకెక్కిపోయే రోజులు చెల్లుకున్నాయి. వాళ్ళ కొలువూ, చదువూ పెనవేసుకోగా, ఇవిమాత్రం విడివిడిగా ఉండిపోయాయి. వాళ్ళలో రాణించింది కొలువైనంతగా చదువుకాదు. వీళ్ళలో చదువైనంతగా కొలువుకాదు. స్వతంత్రమైన వృత్తులంటూ కొన్ని తలెత్తాయిగదా! ఏ మాత్రం చదువుచదివిని దంపూరి నరసయ్య పట్నంలో అంకపేరుమోశాడు? అంతపూపు పూపాడు? అంతటి దక్షులు కాలేకపోయినా, ఈ 'పిల్లకాయలు' కూడా తమతమ జీవనరంగాల్లో అంతో ఇంతో ప్రయోజకులైన వాళ్ళే. నెల్లూరే పట్నానికి చిన్ననకిలీగా మారసాగిన రోజుల్లో, మిషనరీ 'ఇస్కూళ్ళ' చదువులపై పల్లెటూళ్లలో ఉన్నవాళ్ళ 'అబ్బయ్య'లు రావశమూ మొదలైంది. ఇది డెబ్భయ్యేళ్ళ నాటికూట. అంటే, భూస్వామ్యం చెక్కుచెదరకుండా ఉంటూండగానే, దిగుపతి సరుగువలె పాశ్చాత్య విద్యాసంస్కృతులలోని ధనస్వామ్య వ్యవస్థాధోణులు నూదిలా దూరి రాసాగాయన్నమాట.

పాండ్య దండయాత్రలు, చోళ దేవాలయ ప్రతిష్ఠలు, హరిహరాద్వైత భావాలు, ఇంకావస్తే 'అబ్బనలీఖాన్ హయాము'లోనో ముందువెనకలుగానో కర్నాటక యుద్ధాలలో ఆనవాటుకో ఈ నవాబుకో నెల్లూరి నవాబుల అండదండలు, కర్నూలు నవాబు తిరగబడితే ఉగయగిరి నవాబు బోర్లాపడిన ఉదంతాలు క్లైవ్ రోజుల్లోనే దొడ్డాకుటుంబీకుడైన ఒక వ్యక్తి సైన్య సరఫరాదారుగా వ్యవహరించిన మునలు ఇంకా వెనక వెలుగోటి యాచమనాయుడు జీర్ణ విజయనగర సామ్రాజ్య పునరుద్ధరణోద్యమంలో పాల్గొన్న వ్యర్థ ప్రయత్నాలు-ఇవన్నీ నెల్లూరిని తక్కిన దేశంతో కలుపుతూనే వచ్చాయి. ఇప్పుడదికాదు విషయం. "దేశీయసంఘం"(కాంగ్రెసు)ఏర్పడిన తరుణంలో బొంబాయికి వెళ్ళిన నెల్లూరివాళ్ళెవరైనా ఉన్నారా అనేదికూడా కాదు. నెల్లూరివాళ్ళు లేకున్నా తెలుగువాళ్ళున్నారు. ఆధునిక జీవితప్రవాహంలో నెల్లూరి సీమ ఎప్పుడు, ఏయేవిధాలుగా కాలుమోపిందనేదే



కె. వి. రమణారెడ్డి

నా ప్రమేయం. అందుచేత 'పట్నం' ప్రస్తావన.

ఆ 'పట్నం'లో ఒకవైపున వేదం వేంకటరాయశాస్త్రి ఏలినవారి వద్దనుంచి 'మహామహోపాధ్యాయ' బిరుదం స్వీకరిస్తూంటే మరొకవైపున నెల్లూరి విద్యార్థులు అధునికభావాలతో సంఘటిత మౌతూ వచ్చారు. ఇవి రెండూ నెల్లూరి సాహిత్య, సాంస్కృతిక జీవితాన్ని గట్టిగా స్పందింపజేసిన విషయాలే. తన ఒక నాటకంలో జార్జినో, ఎడ్వర్డునో వే. వేం. శా. అభినందించకముందే, విక్టోరియా వజ్రోత్సవ సందర్భంగా ప్రశంసా శ్లోకాలు రచించడంకూడా జరిగింది. కందుకూరి, కొక్కొండ, గురజాడ వగైరాలుకూడా అప్పటికి ఆ ధోరణికి చెందినవాళ్ళే గనక, అది ఒక నేరమని వేలెత్తి చూపడంగాని, అది ఆనాటి రివాజు లెమ్మని ఉదాసీనత చూపడంగాని నా ఉద్దేశం కాదు. మన భూస్వామికమూ దాని 'సాంప్రదాయికమూ', అలాగే మన గ్రాంథిక భాషా భిమానమూ దాని 'సాంప్రదాయికమూ', ఒకదాని నొకటి ఆశ్రయించుకుని, ఆ రెండూసేరి పరాయి ప్రభుత్వాన్ని ఆశ్రయించాయి. మూడింటిలక్ష్యమూ స్వప్రయోజనమే, ముప్పేట పెద్దరికం. అయితే, మెకాలే ప్రవేశపెట్టిన విద్యావిధానం మాత్రం రూపంలో వర్ణంలో తప్ప (ఇవి అప్రధానమైనవి) తక్కిన వాటన్నిటిలోనూ ఆంగ్లేయులను మించిన మనుషులను తయారించేందుకు వాళ్ళ మనస్సులను మార్చబూనింది. బ్రిటిష్ సామ్రాజ్య దుర్గానికి ఇది రెండో ప్రాకారమౌతుందని ఆశించింది. పైకి మాత్రం మహోదారంగా, ఈ 'నల్లదొరల'ద్వారా పాశ్చాత్య విజ్ఞానం భారతీయ సమాజంలోని అట్టడుగుదాకా, పొరనుంచి పొరగుండా, దూరి

ఉగాది శుభాకాంక్షలతో

శరీర పోషణకు కావలసిన అన్నిరకములైన
విటమిన్లు, ప్రొటిన్లు సమృద్ధిగాగల

"పూర్ణా"వారి మిల్క్‌బ్రెడ్. మరియు కేకులు
ఎల్లప్పుడూ వాడండి.

తయారిదార్లు

పూర్ణా బ్రెడ్ మాన్యుఫ్యాక్చరింగ్ కంపెని

విజయగోపాలపురం - నెల్లూరు-2.

With the best compliments from

RAVI INSTITUTE OF COMMERCE

(Recognised by the Govt. of A. P.)

16/12, Muttaraju Gopalarao Street,
Trunk Road - NELLORE-524001

The Leading Institute which Imports Best Coaching in

TYPEWRITING, SHORTHAND & ACCOUNTANCY

P. Ravindranath Reddy,
PRINCIPAL.

ఇంకిపోవాలనడం జరిగింది. అట్టడుగుమాట ఎర దెరుగుగాని, వట్టనడిమిభాగందాకా ఇది ఇంక కారింది. కాబట్టే నెల్లూరి 'పిల్లకాయల' మద్రాసు కదువు ఇలా భిన్న సామాజిక వ్యవస్థలకు చెందిన భిన్న సంస్కృతులు ముఖాముఖి అయ్యాయి.

కి:క, గాంధీ శకాలకు ముందే నెల్లూరిసీమ సాంస్కృతికంగా కదంతొక్కడానికి దోహదంచేసిన శక్తి 'దివ్యజ్ఞాన సమాజం', వ్యక్తి ఆనీ బిసెంటు. అల్కాట్‌తో కలిసి బిసెంటమ్మ నెల్లూరికి వచ్చిన సందర్భాన, చాందస పండితులు కొందరు వాళ్లను కిళాన్నప్పటికి, మధ్యతరగతి కొత్త భావాలు మనస్సులు మాత్రం మంత్రముగ్ధమయ్యాయి. మైగా 'దివ్యజ్ఞానసమాజం' కొత్త వేషం వేసుకు చ్చిన పాత హైందవమే కాబట్టి, అనేకులకు ఇది 'పగిందినట్టు'గా ఉంటూ వచ్చింది. అందుచేతనే సాంప్రదాయిక శక్తులనుంచి దీనికి నిజమైన, బల మైన, ప్రతిఘటన రాలేదు. బెంగాలు రామకృష్ణ పరమహంస పాదాలముందు మోకరిల్లని అధునికుడు లేడన్నట్టుగానే, దివ్యజ్ఞాన సమాజపు కొత్త చాదస్తాన్ని తన పాతచాదస్తంతో సమాధానపెట్టుకోని అధునికులు అప్పట్లో ఉండేవాళ్ళుకాదు. అయితే బిళ్ళ అధునికత నవ్యతమాత్రంకాదు. దివ్యజ్ఞాన సమాజానికి తోడుగా వివేకానందుని ఉపదేశాల ప్రభావంకూడా మద్రాసునుంచి నెల్లూరు మీదికి తోలింది. ఎటొచ్చీ, బ్రాహ్మసమాజానికి చెందిన స్వేచ్ఛాభావప్రసారం, సంప్రదాయ విమర్శా దృక్పథం, హేతువాద వైఖరి, ఇక్కడికి తోడుగా రాలేదనాలి. ఉత్తరతీరాంధ్రదేశానికి దక్షిణ తీరాంధ్రదేశానికి సంస్కృతి విషయంలో ఒకానొక ముఖ్యమైన భేదం ఇది. గూడూరులాంటి చోటనే 'వివేకానందాశ్రమం'వంటి సంస్థలు తలెత్తాయంటే, నెల్లూరిలోకూడా ఎత్తి ఉండాలి.

బిసెంటమ్మ తనవంతుగా దక్షిణాది రాష్ట్రాలలో ప్రారంభించి నడిపిన 'హోమ్ రూల్' ఉద్యమం తాకిడి నెల్లూరికి బలంగానే తగిలింది. అప్పటికే బెంగాలీ 'బెర్రరిస్టు' ఉద్యమం వైపుకి ఉత్సాహవంతులూ ఆవేశపరులూ అయిన దేశాభిమానులు కొద్దిమంది తలలు తిప్పి ఉండేవారు. మదరాసులో కొమర్రాజు లక్ష్మణరావుతో, మల్లంపల్లి సోమశేఖరశర్మతోపరిచయ సంబంధాలుండిన చతుర్వేదుల వెంకటకృష్ణను ఈ సందర్భంలో స్మరించక తప్పదు. గూడూరు రైల్వేస్టేషనులో మందుగుండు సామగ్రితో నిండిన పెట్టె ఒకటి రైలుపెట్టెలో కనిపించిన విషయం గ్రంథస్థమై ఉంది. కి:క పేరే వెన్నెలకంటి రాఘవయ్యలాంటి అలనాటి మానూగు మిసాల నవయువకులకు వీరావేశం తెప్పిస్తూ, ఆయుధాలు చేతికందిస్తూ వచ్చిందనేకూడా వాస్తవం. అప్పుడప్పుడే మొగ్గ విప్పు సాగిన దువ్వూరి రామిరెడ్డి కవి-వ్యక్తి 'సింహావలోకనం', 'మాతృశతకం' వంటి రచనలు చేసేందుకు ఇవన్నీ బహిఃప్రేరణలు అలాగే, హోమురూలు ఉద్యమప్రభావం 'నా దేశాటనం డైరీ'లో కనిపిస్తుంది. ఆమంచర్ల సుబ్బకృష్ణరావు గారి రాజకీయజీవితం జిల్లాబోర్డు నుంచి శాసనమండలివరకు విస్తరించిన కాలంకూడా దాదాపుగా ఇదే. ఇంతకంటె గమనించదగిన విషయం, రాజాల, 'పెద్దగావుల', మునీబుల, పండితుల ప్రాభవానికి ప్రభుత్వానికి పట్టుసాగిన క్షీణత. అయితే ఇది రాత్రికిరాత్రి జరిగిన మార్పువంటిదికాదు. గునుపాటి యానాదిరెడ్డి వంటి పండిత పక్షపాతులు, దొడ్లా వెంకటరామిరెడ్డి నంటి స్వయంపండితులు ఒకవైపున, దువ్వూరి రామిరెడ్డి, ములుమూడి అని శేషాద్రిరెడ్డినంటి ఆధునికులు, ఇలా బ్రాహ్మణేతర వర్గాలకు చెందిన వ్యవసాయోపజీవుల కూటమిలోనే తరాల అంతరం నానాటికి స్పుటం కాసాగింది. ఇంకొకవైపున, పోట్లపూడిలో 'సుజన రంజని సమాజం' ఏర్పడి రాయప్రోలు సుబ్బారావు వంటి నవకవులను ఐయటినుంచీ, నెల్లూరి వెంకట్రామానాయుడు వంటి వారిని లోపలినుంచీ ఆకరిస్తూ వచ్చింది. మార్పువేసిన తొలిపిందెలైనా, ఇవి ఇలాంటివి సమాజ రంగస్థలంమీదికి వచ్చి గ్గాతు నవరించుకోసాగిన ఒక కొత్త పాత్ర వాంగుటం కాబట్టి సార్థకమైనవి. కులం ఏదైనా, సాంప్రదాయిక లౌకికాధికారానికి దూరమై ఉండిన మధ్యమవర్గం త్రిశంకువే కావచ్చు, ఉట్టికి స్వర్గానికి కాకుండాపోవచ్చు, ఏమైనా ఆనాటికి అదే పదివేలు.

నిజానికి, కులంకూడా ముఖ్యమైనదే. కులమూ వర్గమూ భిన్నాలైనా, కులంపేరుతో మందిమార్బలాన్ని కూడగట్టి వర్గ వ్యాపారాలను కులం వేదిక మీద బలిగాపెట్టింది తద్వారా తమ వర్గం గడుపుకునేందుకు, సంఖ్యాబాహుళ్యమూ వ్యవసాయిక మైన ధనాధిక్యమూ గల బ్రాహ్మణేతర కులాలతో పెనుకదలిక ఒకటి వచ్చింది. స్వసంఘ సంస్కరణను అపేక్షించి, శాఖాభేదాలను అతిక్రమ్యవివాహాలను అవిద్యను నిరసించేంతవరకు అది మంచే చేసింది గాని, పులినిబాది నక్క వాతలుపెట్టుకున్న చందంగా అగ్రవర్ణ ఆదార వ్యవహారాలను అనుకరించ బూనిందికూడా. అది అన్ని మందివికావు రాజకీయంగా, అప్పటికే ప్రభుత్వోద్యోగాలలో హెచ్చుభాగం అనుభవిస్తూ ఉన్న బ్రాహ్మణులపై బ్రిటిష్ ప్రభుత్వం అనుమానాలూ భయాలూ పెంచుకోవడం, ఆ ఉద్యోగాలకే కిందివర్గాలు ఆర్రులుచాపడం, రెండూ ఒకదానొకటి పోషించుకుంటూ వచ్చాయి. నెల్లూరి సీమకు సంబంధించి ఈ కులసంఘాల ప్రాబల్యం, సాహిత్యంలోనూ సంస్కృతిలోనూ తెచ్చిన మార్పులు చెప్పుకోదగినవేమీలేవు. గుంటూరు, కృష్ణామండలాల్లోలాగా ఇక్కడ స్వసంఘ పౌరోహిత్యాలవంటి, సద్బ్రాహ్మణ వ్యతిరేక బ్రాహ్మణ విరుద్ధ స్వీకారంవంటి పనులు జరగలేదు. దువ్వూరి రామిరెడ్డి 'నలతారమ్మ' వంటి కావ్యనిర్మాణంలోనూ, 'కృషీవలుడు' వృత్తిగౌరవంలోనూ చేసిన రచనలైనంతగా బ్రాహ్మణదూషణకు ఉద్దేశించినవికావు. రెడ్డి అన్నసంఘం ఇచ్చిన పోత్సాహం, ప్రోత్సలాలుమాత్రం విస్మరింపలేనివి. అయితే బ్రాహ్మణ్యమూ పాండిత్యభేషజమూ రెండూ ఒక్కటిగా పెనవేసినప్పుడు, తాను వాటిని నిరసించడమో పరిహసించడమో మానలేదు కూడా. రాజకీయంగానైతే, ఈమార్పు ఆమంచర్ల సుబ్బకృష్ణరావుగారి చేతినుండి వెంకటగిరిరాజా వంటి జమీందారులు చేతికేగాక, అంతకంటె తక్కువస్థితిగలిగినా ఆ తాలూకులోని తుంటలే అయిన కాటంరెడ్డి ఆదినారాయణరెడ్డి, బెజవాడ రామచంద్రారెడ్డి, పెళ్లేటి వెంకటసుబ్బారెడ్డి వంటి వాళ్ళ చేతులకు, పెద్దరికాని దానివెంట ప్రాపంచిక లాభాలనూ మార్పిడిచేసింది. కులసంఘంలో కులంలోని సంపన్న కూటమి రాజకీయాధికారలబ్ధికి సాధనప్రాయాలైనంతగా, తతిమాకూటాలవారి స్థితిని మెరుగుపరచేందుకు తోడ్పడలేదు.

3

నెల్లూరిసాహిత్య, సాంస్కృతిక జీవితంమాత్రం ఏ బయటితోపునైనా సహించకుండా, దాలావరకు తన గాడిలోపడి నడుస్తూవచ్చింది. వే. వేం. శా. శేషజీవితం ధనాభావంతో గడిచినా, ఏ యాచేంద్రుడో మరియే కొత్తజమిందారుడో, పాతమోతుబరిరైతో గ్రంథ ప్రచురణకు సాయంచేస్తూ ఉడతాభక్తి చూపించేవాడు. వైగా 'చాత్రసామ్రాజ్య ప్రదారంబు'గా, 'బంకు కళంకులేని' వే. వేం. శా. తన నాటకాలను ప్రదర్శింపజేస్తూకూడా మరింత అనువర బృందాన్ని సమకూర్చుకోగలిగాడు. ఆయన తమ్ముడైన వేదం వేంకటాచలయ్య తిరే

ఉగాది శుభాకాంక్షలతో





రేడియో అండ్ టి. వి. సెంటర్

అథరైజ్డ్ డీలర్లు: ఫిలిప్స్ ఫిలివిజ్, రేడియో మరియు
విజయ్ ఎలక్ట్రికల్ సామగ్రి.

14, వెంకురామానాయుడు బిల్డింగ్స్ - నెల్లూరు-1.

నెరు. అగాధమైనదేగాక ఆయన పాండిత్యం దురవగాహమైనదికూడా. అయినా అది సాహిత్య కల్పనకుగాక, చారిత్రక పరిశోధనకు, ముఖ్యంగా మత, మహాకావ్యరూపాల మూలాన్వేషణకు అంకితమైంది. 'అభినవ తిక్కన' బిరుదాంకితుడైన దుర్భా సుబ్రహ్మణ్యశర్మ ఎరికా పీఠాధిపతిగా, ఇరు పండిత కూటాలమధ్యసాగిన ముద్రిత వాగ్వాదాలు కేశఖండనవణమైన పాండిత్య ప్రకర్షలో ఎవనెడ దూరే మితిమీరిన నేరారోపణలకు దూషణలకు ఖండనమండనలకు రణగొణలకు – పాండిత్య వృక్షంవేసిన కుర్క్ర మూతి పిందెలకు–దాఖలా. గాంధీశకం అవతరించేవాటికి, స్థూలంగా ఇలా గుండేది సాంస్కృతికంగానూ సాహిత్యకంగానూ, ఇంతవరకూ మనిషికాని దశలో, సింహావలోకన పురమనే నెల్లూరు.

దక్షిణాఫ్రికానుంచి తిరిగివచ్చిన కొత్తల్లో నే మద్రాసుదాకా దిగివచ్చిన గాంధీం (అప్పటికింకా మహాత్మాగాంధీ కాలేదు) నెల్లూరికి పట్టుకొచ్చి తమ నడుమ కూర్చోబెట్టుకొని ఫోటో దిగినవాళ్లలో ఏ ఒక్కరూ తమ తర్వాతి జీవితంలో సుప్రసిద్ధ గాంధేయులుగా పరిణమించలేదు. అంతే, గాంధి తత్వం అప్పటికింకా మతసన్నిభం కాలేదన్నమాట.

సత్యాగ్రహోద్యమాల పేరిట జాతీయవాదం ఉద్యమరూపం ధరించాక మాత్రం, నెల్లూరుసీమ బిస్టిన్‌పార్టీకంకూడా కాదని చాలా ఉత్సాహంతో త్యాగంతో ముందుకు వచ్చింది. ప్రభాత భేరీలు, నగర సంకీర్తనలు, కల్లుగళ్ళ వేలంపాటల బాయ్‌కాట్‌లు, పికెటింగులు, లాఠీదెబ్బలు, శ్రీకృష్ణ జన్మస్థానయాత్రలు–అదొక సందడి. ఇది పల్లెలకూ వ్యాపించింది. రైతాంగంలో పై భాగాన్ని తట్టి లేపింది. కులాల అడ్డుగోడలూ, తరాల అంతరాన్ని తొసివేసింది. పాతబుద్ధుల కొత్తకారుకు చెందిన దీపాల పిచ్చయ్యశాస్త్రివంటి వాళ్ళుకూడా గుప్త నామాలతో స్వరాజ్య ఉద్యమ కావ్యాలను రచింప సాగితే, కొత్తబుద్ధుల కొత్తకారుకు చెందిన దువ్వూరి రామిరెడ్డి ఊరకుంటాడా? ఇక, వీరిద్దరికంటె తక్కువ తినలేదు కొమాండూరు పార్థసారథి అయ్యంగారు. జాతీయవాద సాహిత్యం గుణంలోనూ, రాశిలోనూ బాగానే సృష్టి అయింది. అయినా, ఆ ఉద్యమస్థాయికి సరితూగలేదనడం నిజం. నిరంతరం ప్రవాహప్రాయం కాలేదనడమూ అంతే

"దిప్రెషను అంబకోత" వచ్చిపడి జాతీయోద్యమానికి బలంగా వామపక్షభావాలను చేర్చడం వల్ల, రైతుమహోసభలు సైతం యుద్ధరంగాలైన ఘటనలు నెల్లూరుసీమలో మొదాతూ వచ్చాయి. కూలిరక్షణ సంఘమూ, రైతురక్షణ సంఘమూ, వ్యవసాయకూలీ సమ్మెలు, యువజన సంఘాలు, ఇవన్నీ మొలచాపాయి. మార్క్స్–ఎంగెల్స్‌ల 'కమ్యూనిస్ట్ మేనిఫెస్టో' కు మొదటి తెలుగు తర్జుమాకూడా నెల్లూరిదేనంటారు. బెజవాడ గోపాలరెడ్డికి వామపక్షం ఎదురొచ్చి పుచ్చలపల్లి సుందరయ్య ఐదారు జాతీయకళాశాలనుంచి శాంతినికేతనానికి ఎదిగిన గోపాలరెడ్డి తిరిగి వచ్చీరాంగానే జాతీయోద్యమంలోకి దిగి ఇంకాత్వరగా నాయకస్థానానికి ఎక్కిపోయాడు కాంగ్రెసు అస్టిన్‌పక్షాన ఇప్పుడు పెద్దపెద్ద భూస్వాముల కుటుంబాలను ఆశ్రయించింది. పరువుకూ ప్రతిష్ఠకూ సంబంధించిన విషయాలయ్యాయి. దువ్వూరి రామిరెడ్డి 'కాంగ్రెస్ వాలా' రాసిననాటి ఆదర్శబలం క్రమేపీ పలచబడి, ఆ పేరూ ప్రఖ్యాతి వంచన కావడానికి చాలా కాలం పట్టలేదు. 'ప్రొఛేజరు–నో ఛేంజరు' వైరుధ్యాలు పల్లెపాడు, గుండవరం. పోట్లపూడి వగైరా స్థలాలలో ఆశ్రమాలనో 'సూత్రయజ్ఞ' శాలలనో సృష్టించిన రోజులూ చూస్తూ ఉండగానే వెనక్కు వెళ్ళిపోయాయి. లవణోద్యమమూ ఆకర్షణ కోల్పోయింది. అధికార వ్యామోహం క్రిమిగా దూరి ఆశయ తమఫలాన్ని కళ్ళుబారించడానికి శాసనసభాప్రవేశం (1937) చాలాతోడ్పడింది. ప్రకాశం–పట్టాభి, ప్రకాశం–రంగా, ప్రకాశం–గోపాలరెడ్డి - వ్యక్తి స్పర్ధలకు నిలయం కాసాగిన దశలో ఉద్యమంగా ఉటూపడ్డినదల్లా పార్టీగా మారింది–పాత, కొత్త స్థితిపరుల పార్టీ. ఓడిన జమిందారీ, భూస్వామిక వర్గాలు కడుపు మంట, తలవంపు తగ్గగా, కాంగ్రెసులో దొడ్డినారిన దూరిపోయాయి. నెహ్రూని పేరు, పలుకుబడి పెత్తనం. ఎన్నిక గెలుపు ఉదాసీనతను ప్రవేశపెట్టింది వామపక్షశక్తులపై కన్నెర్రచెయ్యడంకూడా మొదలైంది. ఈలోపల మరొక ప్రపంచయుద్ధం బయలునుంచీ, 'మరో ప్రపంచం'కోసం పోరాటం లోపట్నుంచీ.

"దొరతనమొక్కవంక, తెగదోచు వణిగ్గణమొక్కవంక, తిరుగలి రాళ్ళమధ్యబడి" కృషీవలుని జీవితచిత్రం అబద్ధంలాంటి ఆదర్శీకరణ ధోరణిని విడిచి, చచ్చినట్టు కటికనేలకు దిగిరావడంచింది. ఎన్ని కల సంబరానికిముందు జమిందారీ రైతులపోరాటం, తర్వాతనేమో 'రైతుదండు' వగైరాలు నెల్లూరి వెంకటరామానాయుడి లేఖినికి పదునుపెట్టాయి. 'అముద్రిత గ్రంథ చింతామణి' నడిచినదోకు 'జమీందారైతు' వెలసింది. దాని కాంగ్రెసు పాక్షికతకు పోటీ జస్టిసు పక్షపత్రిక 'స్వతంత్ర'. ఉగాది వినోదావళులు, బ్రహ్మీ వ్యంగ్య చిత్రాలు, విమర్శ ప్రతివిమర్శలూ, ఇవన్నీ రాజకీయాన్ని రచ్చబండ కెక్కించడమో బురదగుంటలో ముంచడమో అయింది, పల్లెపట్టుకు వ్యాపింపజేశాయి. ఈమారు రాజకీయాల ప్రభావం మధ్యతరగతి ఫాయాజానికికూడా సోకింది. లేకుంటే 'ముద్రాసు కుట్రకేసు' అనబడేదానిలో ముద్దాయిలైన నెల్లూరివారిలో హేచ్చుభాగం ఈ కూటమికి చెందివుండేవారా? ఇలాంటివారే కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణానికీ వ్యాప్తికీ నడుంకట్టారు. వీటి మధ్య వర్గబాంధవ్యం (సాంకర్యం?) మాత్రమే గాక భావసంబంధంకూడా ఉంటూవచ్చింది. కాంగ్రెసు సోషలిస్టుపార్టీ సభ్యులుగా అఖిలభారత కాంగ్రెసు కమిటీ సభ్యత్వంవరకు ఎగబాకిపోయి, అక్కడ వల్లభాయిపటేలుతోడీకోకముందే, ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు సంఘంలో పట్టాభి సీతారామయ్యతో పేచీపడిన ఫలితంగా వీరిమీద గాంధీదాకా ఫిర్యాదులమీద ఫిర్యాదులు వెళ్ళాయి. నారపరెడ్డి రామిరెడ్డి వంటి వామపక్షాభిమానులైన సాదా రైతుకుటుంబీకులు ఇటు రాజకీయాన్ని అటు సాహిత్యాన్ని అభిమానించేనాటి పరిస్థితి ఇదీ.

వేదం పండితులదంతే భయభక్తులూ, దుర్భా పండితులదంతే భయగౌరవాలూ – ఇలా యిద్దరు తల్లుల ముద్దుబిడ్డలాగేవుంటూ, తన సాంతగొంతు విప్పుకున్నాక యావదాంధ్ర ప్రఖ్యాతికి ఎదిగొ హిందిన 'కవికోకిల' కలరుతాలను అనుకరిస్తూ పరిస్థితుల ప్రోద్బలం మూలంగా చరిత్రగతితో త్రుళికలిపిన నెల్లూరి కవుల్లో నారపరెడ్డి స్మరణీయుడు. వామపక్ష ఉద్యమాల వృద్ధిక్షయాలతో పెరిగి విరిగిన కవి – వ్యక్తిక్యం తనది. నెల్లూరి పల్లెపేద సాదల జీవితఖండాలను, అనుభవ శకలాలను కథానికలుగా లోకానికి ఎరుకపరచిన 'కరుణకుమార' ఉద్యోగరీత్యామాత్రమే ఈ మండలానికి చెందినమనిషి. మరొకవైపున, 'జమీందారైతు'ద్వారా పత్రికారచనలో అభ్యాసంపొందిన అత్తేయ నాటక రచనకు ఉపక్రమించి, వెంకటగిరి అమెచూర్స్ పక్షాన హాటు–మాటు ఇతివృత్తాలుగల నాటికలను ప్రదర్శిస్తూవచ్చాడు. జానపద జీవితంలోని అచ్చతనాన్ని ఆదర్శీకరిస్తూ 'శృంగార' పరమైన

మా సంస్థలను సందర్శించండి-
అభాగ్య బాలబాలికలను ఆశీర్వదించండి!

"...వాకాడు సంస్థలను చూచినవారెవరైనా ఇచ్చటి వాతావరణానికి ముగ్ధులుకాక తప్పదు. తల్లిదండ్రుల ఆదరణకు నోచుకోలేని ఎంతోమంది అభాగ్యులకు ఆశ్రయమిచ్చి, వాడిపోయిన మొక్కలకు నీరుపోసి, చక్కని గులాబీలలా బిడ్డలను పెంచుతున్న పిరికృషిని అభినందించని కఠిన హృదయులెవరూ వుండరు"

—శ్రీమతి రాజ్యం సిన్హా
డైరెక్టరు, సమాచార పౌరసంబంధశాఖ.

హరిజన విద్యార్థి ఉద్ధారక సంఘం - వాకాడు

సామాజిక ప్రయోజనం పూర్తిగా లోపించని ఇతి వృత్తంతో చంద్రశేఖర కవ్యశ్రీ రచించిన 'ఇదా ప్రపంచం' నాటకం, 'మీరాబాయి', 'బొబ్బిలి', 'కవిరి'వంటి నాటక ప్రదర్శనలకే ఎక్కువగా చెవులు కోసుకుంటూ వచ్చిన నెల్లూరికి కొత్తే. మరి, పులిగండ్ల రామకృష్ణయ్య ''తుఫాను'' నాటకం, నెల్లూరియాసను ఆశ్రయించిన హాస్యంవిషయంలో, దానికదేసాటి. ఫన్ డాక్టర్ చంద్రశేఖరం 'క్విక్ చేంజ్' వేషాల్లాగే దీనికీ విస్తారమైన ఆదరణ లభించింది. రామాపిలిం కంపెనీ, ప్రతిభా పిక్చర్సు, నెల్లూరీయుల తొలి సినీ వ్యయకాలు. ఇలా అడుగడుగ్గా నెల్లూరుసీమ ఆధునికతలోకి నడ్చింది.

ఆధునికత కాలికమైన విశేషం. నవీనత అలా గాదు; చిత్ర వృత్తికి, భావవైఖరికి, సంబంధించి విశేషం. పతాళిలాంటి కవుల నవీనత 'వైచిత్రి'కి అంకితమైనంతగా సామాజిక ప్రయోజనపరత్వానికి కాకపోవచ్చు. దానిలో పులిపికట్టెతనం పూర్తిగా విడగలేదు. అయినా పతాళి నిలిచి వెలిగిన సాహిత్య దీపంగాగాక, నాలుగు మెరుపులు మెరిసి మళ్ళీ కారుచీకటి–మిరుమిట్లుగొన్న కళ్ళకు వెనకటిచీకటే మేలనిపించే కారుచీకటి–విడిచివెళ్ళుతూ వచ్చాడు. మెరుపు ఆకర్షించినంతగా, ఎవరినైనా దీపమెలా ఆకర్షించగలుగుతుంది? గేయానికీ వచనకావ్యానికి అసళ్ళను దువ్వూరి రామిరెడ్డిగానే చూడగలిగిన నారపరెడ్డిని పతాళిని ఈ రెండు విషయాలలో తలదెత్తుకోవలసిందే.

'నరసకవి' మోదర్ల రామకృష్ణయ్య, గుర్రం వేంకటసుబ్రహ్మణ్యం, ముసినర్తి కొండమాదార్యులు అవపదడప, మరుపూరు కోదండరామిరెడ్డి వంటి వారిద్వారా ఇప్పటివరకున్నూ పండిత సంప్రదాయం కొనసాగుతూంది. తిక్కవరపు రామిరెడ్డి ధర్మమాంబ కవితయ బయంతులూ అంతే. వాటి అనుకరణ లెన్నెన్నో! ఈ సంప్రదాయానికి అమరణం జీవంపోస్తూవచ్చిన నేలటూరి రామదాసు అయ్యంగారేమి, ధరణికోట వేంకటసుబ్బయ్యేమి, పిల్ల పండితులు మరెందరో! పిలకలొక్కటే పాత బడ్డాయి గాని, పిలక సంప్రదాయం తలల్దొవల నిలిచిఉంది.

పౌరాణిక నాటక ప్రదర్శనలు కాస్త పాత బడ్డాయేమోగాని, పూర్తిగాపోలేదు. నెప్టా, నెఫ్కాల ద్వారా ఆధునిక నాటకరంగం నెల్లూరినొక తిరుణాళ్ళస్థలం చేస్తూంది. నెల్లూరిసీమ సినీనిర్మాతలు పౌరాణికచిత్ర నిర్మాణంలో నెరజాణలేగాని వై.వి. రావు నెలకొల్పిన సామాజికచిత్ర సంప్రదాయానికి ఒకరిద్దరైనా మంచివారసులు లేకపోలేదు.

'అముద్రిత గ్రంథ చింతామణి' వెలసినవీట ఈనాడు మూడు నాలుగుదశబ్దాల బిల్లర మల్లర పత్రికలున్నాయి.

స్థాలీపులకంగా ప్రస్తావించిన ఈ విడిఅంశాలను కూడగట్టితే కనిపించేదేమిటి?

నెల్లూరుసీమ రెండు సామాజిక వ్యవస్థల ద్వారా బంధంమీద కాలుమోపి ఒకఅడుగు అందులో, ఒక అడుగు బందులో పెట్టిఉంటున్నది. సామాజికంగా చాలామార్పులు వచ్చాయి. పరిశ్రమలేరాగా, వ్యవసాయంకూడా పెట్టుబడిదారీ పద్ధతులను అనుసరించడం చింతకాదు. అయితే భూస్వామ్యం చింత చచ్చిందనుకున్నా దాని సంస్కృతి పులుసింకా ఊటూంది. ఇది ఏల్నాటిశని. బండినాగరాజు వంటి యువ వండితకవులే దీని నుంచి పూర్తిగా బయటపడజాలకపోవడం, అంతటి ప్రతిభావ్యక్తత్వులు పూరా విస్ఫారి ఆధునిక సామాజిక దృష్టికో అలరారే అవకాశాలు ఈ సీమలో లోపించడమే.

నెల్లూరిసీమ సంస్కృతి, సాహిత్యాలు ముందడుగు వేస్తున్నాయి. అయితే ఈ వేగం చాలదు. గమ్యంకూడా నిర్దిష్టమూ నిర్దుష్టమూ కావాలి.

Our UGADI good wishes to all our customers in India and Abroad

P. V. SUBBA REDDY & Co.,
Exporters of Mica
GUDUR — Nellore Dist.

P. V. Subba Reddy
Propritor.

Sree Krishna Sreenivasa Mining Co.,
Owners of
SUVARNA GOURI MICA MINE
THATIPARTHI, Nellore Dist.

P. V. Subba Reddy B. A, B, L.
Managing Partner

నగరాలు నందనవనాలు

అనగా అనగా ఒకనగరం. ఆ నగరంలో ఏడు మేడలు. ఒకరోజు వాన కురిసింది. నగరం అంతా తడిసింది. మేడలు తడవలేదు. మేడా మేడా ఎందుకు తడవలేదు అంటే పూరి గుడిసెల్ని అడగ మన్నాయి. తాము తడవలేదుగదా అని మేడలు మురిసిపోతున్నాయి. మురికివాడలు మౌనంగా చూస్తు న్నాయి, మంచిరోజులకోసం. ఈలోగా ఇంద్రధనస్సువేసి 20 రంగులు విరిశాయి. అందులో ఒక రంగు పట్టణ ఆస్తులమిద పరిమితి విధించింది.

పట్టణప్రాంతాలు అసలే లక్షలాది జనంతో క్రిక్కిరిసి వుంటాయి. ఆస్తులున్నవారు దేవేంద్ర భవనాలకోసం వున్నస్థలమంతా ఆక్రమించుకుంటే లేనివారికి నిలువనీడలేదుగదా.

1976 ఫిబ్రవరి 17-వ తేదీనుండి దేశంలో పట్టణఆస్తుల పరిమితిచట్టం అమల్లోకి వచ్చింది. ఇది మన రాష్ట్రానికికూడా వర్తిస్తుంది. ప్రస్తుతం అధికజనాభావున్న. హైదరాబాదు, విశాఖపట్టణం. విజయవాడ, గుంటూరు, వరంగల్లు నగరాలకు యీ చట్టాన్ని వర్తింపచెస్తున్నారు.

లక్షనుంచి 2 లక్షలవరకూ జనాభావున్న మరో 8 పట్టణాల్నికూడా యీ చట్టం పరిధిలోకి తెస్తున్నారు.

పట్టణ ఆస్తుల పరిమితిచట్టం అమలును పరిశీలించేందుకు వొక ట్రిబ్యునల్ పనిచేస్తున్నది.

చట్టం అమలుచేసేందుకు ప్రత్యేకసిబ్బందిని నియమించారు. పట్టణాలలో కార్మికులు, వృత్తి పనివారు, బడుగువర్గాలవారు గుడిసెలు వేసుకొని కోకొల్లలుగావున్నారు. వీరికి గృహవసతిసౌకర్యం కల్పించబడుతూంది. మన రాజధాని హైదరాబాదును అభివృద్ధిపరచేందుకు నగరాభివృద్ధిసంస్థ ఏర్పడింది. ముఖ్యమైన యితర పట్టణాలకుకూడా యిటాంటి సంస్థలు ఏర్పాటుచేస్తున్నారు.

సమాచార పౌర సంబంధశాఖ - హైదరాబాదు.

DIPR No 25/76-77

ప్రతాపరుద్రీయ నాటకం
హానుమకొండ కైఫీయతు

శ్రీ నేలనూతల శ్రీకృష్ణమూర్తి ఎం. ఏ, బి. ఎల్.

నాటక రచనకు వస్తువుకావాలి. ఏదో విషయాన్ని తీసికొని దానిని మార్పులు కూర్పులుచేసి, చూడతగిన వాటిని దృశ్యంగా నిలిపింది, వినతగ్గ వానిని చెప్పింది, నేర్పుతో సహృదయ హృదయాలలో రసాన్ని కవి పుట్టించాలి. ఇట్టి నాటక ప్రయోగం సామాజికుల హృదయాలను ఉత్తేజ పరచి వారిలో రసాన్ని ప్రకోపింపచేస్తుంది. ఇదే నాటక సిద్ధి.

ఈ వస్తువును ఎక్కడినుంది తీసికోవాలి అనే ప్రశ్నకు జనాబు భరతమునే నిర్ణయించి పెట్టాడు. రామాయణ, భారత, భాగవతాలనుండి ఆఖ్యానాలు, బృహత్కథనుండి ప్రశస్త చరిత్రులైన వారి జీవితాలను నాటకకర్త వస్తువుగా గ్రహించవచ్చును. ఆ వస్తు సంవిధానాన్ని, తన నాటక నిర్మాణం కోసం మార్చి, కూర్చి సరిదిద్ది రమణీయంగా మలచాలి. ఈ నేర్పు శిఖరస్థాయినందుకొన్నప్పుడు, నాటకకర్త కీర్తికిరీటాన్ని ధరిస్తాడు. నాటకాన్ని చదివినవారు, ప్రయోగాన్ని చూచిన వారు 'సాధుసాధు' అను పొగడ్తలను వ్యాపింపచేస్తారు.

నాటకానికి ఏ వస్తువు స్వీకరించాలి అనే విషయంలో సామాన్యంగా పైన పేర్కొన్న గ్రంథాలు గాక, సంప్రదాయంగా జనశ్రుతిలో ఆబాల గోపాలానికి తెలిసిన కథనే, కవి చేబట్టి, తన మేధాశక్తితో రూపకాన్ని అల్లుతాడు. పాశ్చాత్యులలో షేక్స్‌పియర్ వ్రాసిన 35, 36 నాటకాలకు వస్తువు అనేక గ్రంథాలనుండి, చరిత్రనుండి, పరదేశాల సాహిత్యాలనుండి, సంప్రదాయ కథలనుండి తీసికొనబడ్డట్లు బుజువైంది. శర్మణ్య దేశీయుడైన గోథే (Goethe) తన ఫౌస్టు అనే నాటకానికి జనశ్రుతిలో అనుశ్రుతంగా వ్యాప్తిలో వున్న వస్తువును స్వీకరించారు. ఇట్లే మహా మేధావులయినవారు పూర్వ గాథలను నాటకీయంజేసి ప్రజాశ్రీకి మోదాన్ని గూర్చారు.

సింహపురిలో ప్రసిద్ధికెక్కిన నాటకం 'ప్రతాపరుద్రీయ నాటకము'. నాటక కర్త వేదము వేంకటరాయశాస్త్రి. వీరు ఈ నాటకాన్ని 1897 లో ప్రచురించారు. అనాటికి వీరు రచనకొరకై ఏ కథను అనుసరించారు అనేవిషయం పరిశీలనార్హం.


1) చరిత్ర : తుఘ్లక్ ప్రభువు అనేకమార్లు ఓరుగల్లుపై దండెత్తి, చివరిసారి తన సర్దారులనంపినాడు. వారు ముట్టడిచేసి, కాకతీయులనోడించి ఓరుగల్లు రాజ్యాన్నేలే ప్రతాపరుద్ర మహారాజును బందీగా ఢిల్లీకి కొనిపోయారు.

2) బృహత్ కథకు ప్రతిరూపమైన కథా సరిత్సాగరంలో, వత్సరాజు కథలు మెండుగా ఉన్నాయి. అందొకదానిలో వత్సరాజు, వేటకై పోతాడు. ఆ రాజు గొప్ప వైణికుడు; పైగా ఎంతటి క్రూరమైన ఏనుగునైనా లొంగదీయగల మేటి వేటరి. మోసంచేసి, వైరిరాజు సేనలకు బందీ అవుతాడు. ఈ సంగతి తెలిసిన మంత్రి యౌగంధరాయణుడు, తన చాణక్య తంత్రంతో తనరాజును మరల రాజధానికి చేరుస్తాడు. అందుకై ఆ మంత్రి శేఖరుడు వైరిరాజు పట్టణంలో పిచ్చివాడుగా తిరిగి, తన పగను సాధిస్తాడు. ఈ కథలనే శ్రీ శాస్త్రిగారు తెనిగించారు. వీరికి కథాసరిత్సాగరం, అందులోని కథలు, కరతలామలకాలు. ఈ కథనే, (బహుశః బృహత్కథలోనున్న దానిని) కాసుడు ప్రతిజ్ఞాయౌగంధరాయణమని, ప్రకరణంగా దిద్ది తీర్చినాడు. కాని ఈ రూపకం 1910 వరకు లోకానికి తెలియలేదు. కాబట్టి కథాసరిత్సాగరంలోని వత్సరాజీయము 1897 నాటికి తెలిసి ఉండవచ్చును.

3) మెకంజీ కైఫీయిత్తులలోని హానుమకొండ కైఫీయత్తునందుండే కథ ముఖ్యమైన సాధన సంపత్తి మెకంజీ పనుపున శ్రీ నారాయణరావు 1816 నవంబరు, 20 తేదీన జనశ్రుతంగా ఉండే కథను వ్రాసి ఉంచారు. (ధాతునామ సం. కార్తీక బహుళ 30) దీనివిషయం చదివిగాని, వినిగాని శాస్త్రిగారు తన నాటకవస్తువునకు దోహదం చేసుకొన్నారనవచ్చు. అందులో వ్రాసిన కండిక ఇట్లా ఉంది. ★

"ఈ ప్రతాపరుద్రునితో ఢిల్లీసులతాని యుద్ధంబుచేసి, ఢిల్లీకి తీసికొని పోయ్యినిన్ని తిరుగా రావడకున్ను జనములు ప్రసిద్ధిగా దేశములయందు వాడుకొనేది ఎట్లనగ; ఢిల్లీసులతాని బలంబులు గూర్చుకొని యేకశిలా నగరంబునకు ముట్టడులువేసి యేడు మార్లు యుద్ధంబుచేసి ఢిల్లీసులతాని ప్రతాపరుద్రుడ్ని పట్టుకొని ఢిల్లీకిం తీసికొనిపోయ్, అక్కడ వుండినంతట ప్రతాపరుద్రుని ప్రధానయ్యిన శివదేవయ్య యితనికే

★ ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి, మెకంజీ కైఫీయత్తులు సంపుటం VI (26, 29, 31) లో. పే. 97 నుండి 100 వరకు.



5/6 H. P. 7/8 H. P.

ఫీల్డ్ మార్షల్

ఆయిల్ ఇంజన్లు

ఎండలు ముదిరినా ఎడ తా రు కు బెడదలేదు.

ఫీల్డ్ మార్షల్

పుష్కలమైన నీటిని అందించి పైరును ఏపుగా పెంచి బంగారు పంటను యిస్తుంది!

తయారుచేయువారు:

పటేల్ మాన్యుఫాక్చరర్స్

రాజ్‌కోట్

BATLIBOI

సోల్ డిస్ట్రిబ్యూటర్స్:

బాట్లిబాయ్ అండ్ కంపెని ప్రైవేట్ లిమిటెడ్.,

మద్రాసు-600001.

రాధాకృష్ణా ఎంటర్ ప్రైజస్

సుబేదారుపేటరోడ్డు - నెల్లూరు.

ఫోన్: 1594



నెలనూతల శ్రీకృష్ణమూర్తి

యుగంధరుడని పేరు. యీ యుగంధరుడు ఢిల్లీకింజని వెళివాడనిపించుకొని ఆ ఢిల్లీ పట్టంయిన, రాజపీఠులలో ఢిల్లీ సులతానని ప్రతాపరుద్రుండు పట్టుకొని పోరుగంటికి బేడీలువేసి వుంచినాడని అరుస్తూరాగా, అక్కడవుండే జనులు యిపుడు ఢిల్లీ సులతాని ప్రతాపరుద్రుని పట్టుకొని ఢిల్లీలో వుంచినాడు. అదినేటి యెరుగక యీ లాగున అంటావుయని ప్రతాపరు
98-ద్రుణి ఢిల్లీశ్వరుండు పట్టుకొని గిరవు వుంచినాడని అనమని యెన్ని విధాల బోధించినాను, ఒకడు చినక ఢిల్లీశ్వరుణ్ణి ప్రతాపరుద్రుండ్ని పట్టుకొని పోరగంటికి బేడీలువేసి. చెరలోవుంచినాడని అరుస్తు రాగా, యీ సమాచారము చారులచే ఢిల్లీశ్వరుండెరింగి, అతణ్ని విరిచి అడుగగా అతండు ఢిల్లీశ్వరుని సముఖంబుననున్న వెళివాని నడకలు అగుపరచి ఢిల్లీ సులతానిని. ప్రతాపరుద్రుండు పట్టుకొని పోరుగంటిలో బేడీలుకేసి చెరలో వుంచినాడని అరవగాను, నిష్కారణంగా యితణ్ని దండించడం అధర్మమనిని; అతనికి ఎగక లేకుండా కొంచకు జనులను యితడు భోజనం యేవిధంగా చేశేవిన్ని, యెవ్వరితో విహితంగా మాట్లాడేదిన్ని కనిపెట్ట మని ఆజ్ఞాపించగాను, ఆవారు కనిపెట్టి వుండగా; వొకనాడు యీ వెళివేషం ధరించినవాడు, అరుస్తు వొక ఖాండం తీసుకొని పట్నానికి వెలవట వొక ప్రదేశంలో మహా రమ్యమయిన వనాంతరం వుండగా అక్కడికిపోయి జనులు సంచారంలేని చోటుగా జరిది. అక్కడ సమీపమందు ఖాళి వుండగా అక్కడ వంట చేసేటందుకు విస్తరించెట్టి అన్నం సిద్ధం అవుతుండగా సులతానియొక్క చారులు యితని యెరుకలేకుండా వచ్చి వొక్క వృద్ధుణ్ణియొక్క యీయనయొక్క చరియలు చూస్తుండగా, యింతలో అన్నం సిద్ధం అవుతూండగా ఆవలింత వచ్చిన దాయను అందుకు ఆహోద్యం పొందినవాడై వింతలేక అవలింతలు రాదని చతుర్దిక్కులందూది ఆలోచన చేస్తూండగా, ఢిల్లీశ్వరు ఛాయలు దాగి వున్నది జూచిన వాడై యిందువల్ల అవలింతలు వచ్చినదని దిగ్గునలేచి అన్న ఖాండం మీద వకరాతితో పగులగొట్టి అందులో మూత్రపురుషాదులు చేసి కలిపి నాలుగుదిక్కులచల్లి అక్కడనుంది అరుస్తు పట్నానికి వచ్చెను. అంత అదారులు యితని చెరియలు ప్రత్యక్షంగా చూచిన వారై ఢిల్లీశ్వరుని సముఖంబునకుం బోయిన తె(లి)చిన వృత్తాంతంబు విన్నవించినంతట యితడు కేవలం వెర్రివాడని నిశ్చయించినారు. యీ ప్రకారం కొన్ని దినములు జరిగిన తర్వాత వెర్రివేషముతో వుండిన యుగంధరుడు విశాలానగరము
99 నుండి వొక వర్తకుని నవరత్నాలు అతిశయమైనమువటివి తీసుకొని వాడ శిద్ధం చేసి యమునానదిలోనుంది ఢిల్లీకి తెప్పించి, ఢిల్లీశ్వరుని ముందు కొన్ని నవరత్నాలు యిచ్చినంతట, ఢిల్లీశ్వరుండు తన పట్నంలోవున్న వర్తకులను పిలిపించి ఆ రత్నాలు జూపించితే ఆ వర్తకులు జూచిన వారై. అయొక్క రవలు దేవమణులు సమానమయ్యిదిగను, ఢిల్లీశ్వరుండు ఆ వర్తకుల్ని పిలిపించినంతలో ఆ వర్తకుండు మేము పట్టణానికిరాము మీకు రత్నాలు కావలసి వుండినట్టుయితే వాడకు వచ్చి వాటి వెల తీర్చుకోవచ్చిది అనిచెప్పినంతట ఢిల్లీశ్వరుండును కొంత వర్తకులున్ను వాడకు పోయేటందుకు ప్రయాణమయి, రత్నాలు చక్కగా యెవ్వరికి తెలుసును అని అడుగగాను, ఆ వర్తకమును కను వారలన్ను రత్నాలపరీక్ష మాకు చక్కగా తెలియదు ప్రతాపరుద్రునకు తె(లు)సును అనచెప్పగా, ఢిల్లీశ్వరుండు ప్రతాపరుద్రునికి వెంటపిల్చుకొని యమునానదిలో నిల్చివున్న వాడకవచ్చిరి. వీరివెంబడి వెర్రివేషంతో యుండిన యుగంధరుకున్ను ఢిల్లీశ్వరుణ్ణి, ప్రతాపరుద్రుండు పట్టుకపోయిన యేకశిలానగరం యందు బేడివేసి వుంచినాడనిచెప్పి ఆవాడకువచ్చిన వాడుయను ఢిల్లీశ్వరుడున్నూ ప్రతాపరుద్రుడున్నూ వాడ ప్రవేశమైన తరువాత ఢిల్లీశ్వరునికి బహుసన్మానము చేసి రవలు అనీ చూపుతావుండి, వాడ నడపింది బందరు దగ్గరకు వచ్చిరి. అక్కడ ప్రతాపరుద్రుని దళంబులు ఎదురుగా వచ్చినది. ఈ దళంబులు ఢిల్లీశ్వరుండుజూచి బహు ఆశ్చర్యంబు అయితే ధైర్యాన్ని పొందినవాడాయెను. అక్కడనుంది ఢిల్లీశ్వరుణ్ణి, యుగంధరుడు యేకశిలానగరమునకు ప్రతాపరుద్రుణ్ణంతా తీసుకొనివచ్చి ఢిల్లీశ్వర్యుణ్ణి సింహాసనంబునన్ కూర్చుండజేసి నవరత్న స్థాపితంబగు సుదర్శము చేసిన సంకెళ్ళు తీసికొనివచ్చి ఢిల్లీశ్వరుణ్ణి ముందరనునిచి, మకుళితహస్తుండై నేను మీ పట్నంయందు ప్రతాపరుద్రుండు ఢిల్లీశ్వరుణ్ణి బేడీవేసి పోరగంటలో ఉంచినాడని చెప్పి సాటి బినా బంద్దిన్ నాయొక్క యుక్తితో మమ్ముల తీసుకు
100 వస్తిని, అని విన్నవించి బహుమాన సన్మానముగా అనేక ద్రవ్యాభరణాన్ను, మణులు, హారములు యిచ్చి ప్రతాపరుద్రుని అమమతిన చతురంగబలాలు వెంట ఇచ్చి, ఢిల్లీశ్వరుణ్ణి ఢిల్లీకిన్ మగుడ వంపించినవాడాయెను. అని ఇదేశముల యందున్నూ జనులు బహ్మ ప్రశిద్ధిగా వాడుకున్నారు. అయితే గ్రంథములయందు తిర్గి సుల్తానుని పోరగంటికి తెచ్చినట్టుగా లిఖితంలోలేదు.''

ప్రతాపరుద్రుని మంత్రి శివదేవయ్య. వీరే గణపతి సార్వభౌముని పాలనాకాలంలో ఉండి నెల్లూరి తిక్కనసోమయాజికి గొప్ప స్వాగతం, సన్మానం ఘటిల్లజేశాడు.

ఢిల్లీసేనలు తనరాజును బందీగా గొనిపోయినారనుసంగతి తెలిసి యుగంధరుడని పేరు పెట్టుకొని పిచ్చివానివేషంలో ఢిల్లీకిపోయి ఢిల్లీసుల్తాన్‌ను

ది నెల్లూరుజిల్లా సహకార కేంద్రబ్యాంక్ లిమిటెడ్ నెం. 2523 రు నెల్లూరు.

స్థాపితము: 1918

టెలిగ్రామ్: నెల్ బ్యాంక్ టెలిఫోన్: నెం. 44 రు

హెడ్ ఆఫీసు: నెల్లూరు

బ్రాంచీలు: గూడూరు, కావలి, ఉదయగిరి, ఆత్మకూరు, రాపూరు, సూళ్ళూరుపేట, వెంకటగిరి

భీమా చేయబడ్డ బ్యాంకు

రూ. 20,000 ల పరిమితివరకు డిపాజిట్లు భీమా చేయబడినవి.

అనుమతిపొందిన మూలధనము	రూ. 100.00 లక్షలు
చెల్లించబడిన మూలధనము	రూ. 76.73 లక్షలు
క్షేమనిధి	రూ. 7.78 లక్షలు
ఇతర నిధులు	రూ. 7.38 లక్షలు
వ్యాపార ధనము	రూ. 488.01 లక్షలు

మీ డిపాజిట్లు అధిక ఆహార ఉత్పత్తికి, గ్రామీణాభివృద్ధికి, జాతీయ ఆదాయమును పెంపొందించుటకు సహాయపడును.
అన్ని ప్రదేశములకు చెక్కులు, డ్రాఫ్టులు తక్కువ కమీషన్‌తో పొందవచ్చును.

నూతన గృహనిర్మాణము–కుమార్తెల వివాహములు–పిల్లల విద్యవంటి ఆలోచనకలవారికి కల్పలతయైన

శ్రీనిధి డిపాజిట్ పథకంలో చేరండి, 3½% వడ్డిని పొందండి.

ఇరువది సంవత్సరములలో డిపాజిట్ చేయబడిన పదివేలరూపాయల మొత్తమును 79,490 రూపాయలుగా అభివృద్ధిగాంచునట్టి క్రొత్తపథకంలో చేరండి.

సరసమైన మా వడ్డి రేట్లు

కరంటు డిపాజిట్లు ½ శాతం. సేవింగ్స్ డిపాజిట్లు 6 శాతం.

ఫిక్సెడ్ డిపాజిట్లు

5 సంవత్సరముల పైన	10½%
3 సంవత్సరములు, 5 సంవత్సరములలోపు	9½%
1 ,, 3 ,,	8½%
9 నెలలు, 1 సంవత్సరములోపు	7½%
6 నెలలు, 9 నెలలులోపు	6½%
91 రోజులు అంతకుపైన మరియు 6 నెలలలోపు	6%
46 రోజులనుండి 90 రోజులు	4%
15 రోజులుమొదలు 45 రోజులు	3½%

నేడే మా బ్యాంకులో ఖాతాను ప్రారంభించండి. అత్యుత్తమసేవను అందించగలమని హామీ యిచ్చుచున్నాము.

అనం భక్తవత్సలురెడ్డి చైర్మన్.

యం. వి. కృష్ణారెడ్డి కార్యదర్శి.

బందీగాచేసి, ప్రతాపరుద్రుడు ఓరుగల్లు తిసికొని పోయాడని, రాజవీధులలో తిరగబి, తాను అసలు పిచ్చివాడుగా ప్రవర్తించాడు. దారుల గుప్తపరీక్షకు లొంగలేదు. సుల్తాను పిచ్చివాడేనని నిర్ణయించుకొన్నాడు. గూఢచారులనుపంపి, రత్నవర్తకులను ఓరుగల్లునుండి ఓడలలో రప్పించి సుల్తానును ఓడలలో రత్నపరీక్షకై ప్రవేశింపచేసి. వారిని బందరుకోస్తాకు దేర్పించాడు. ఈ కైఫియత్తులోని ముఖ్యాంశాలుకొన్ని శాస్త్రిగారి నాటకంలో కనబడుచున్నవి–

1) 'యుగంధర' అనుపేరు నాటక పాత్రకు పెట్టడం. 2) రాజును బందీనుండి విముక్తి చేయుటకై వెర్రివేషంతో ఢిల్లీ పురవీధులలో తిరగడం. 3) దానులకండ్లలో దుమ్ముపైనుటకై కానుచండిన సిద్ధాన్నాన్ని మట్టిపాలు చేయడం. ఆవులింత–వింతలేక రాదనడం. 4) రత్నాల వర్తకుల యాన తంత్రం; ప్రతాపరుద్రుడే రత్నాలకు మదింపు చేయగడనడం. 5) బంగారుపంకెళ్ళ ప్రస్తావన. శాస్త్రిగారు వారి పితామహిద్వారా ఈ కథ విని యుండవచ్చు కదా! లేక మద్రాసు ముద్రిత గ్రంథభాండారంలో ఈ కైఫియత్తును చూడివుండవచ్చుకదా!

శాస్త్రిగారి నాటకంలో గొప్పతనం, విద్యానాథుని కార్యదక్షత, ప్రభుభక్తి పరాయణత్వం, మంత్రి యుగంధర రాజ్యతంత్రానికి దోహదమివ్వడం, చెకుముకిశాస్త్రి ప్రతిభ-పేరిగానిపాత్ర. ఇదేదాలు శాస్త్రిగారిని నాటక కర్తలలో శిఖరస్థానంలోనే స్థాపించడానికి.

గొర్రిల్లా

–శ్రీ గుంటూరు శేషేంద్రశర్మ

రా, సోదరా! ఇది గొరిల్లా యుగం!
బిస్తట్లో ఈఫానులు వడ్డించాను తిందామురా...
తిందాం మనకోసం నిరీక్షిస్తున్న తరుణపు బ్రహ్మరాక్షస పరిమాణాలు అందుకుందాం.
అవి వెన్నెల కిరణాలు కాదు–వెన్నెల దూలాలు, నెత్తిమీద పడకాయి రక్షించుకో

ఆ ఒంటరిగా కూర్చో ఉన్న కోకిలల్ని ఓదారుస్తూ గిలిదిపోకు!
ఎగిరేతోటల్లో పుప్పొడి పూసుకుని పరుగులెత్తేగాలి పళ్ళు బరువే మోస్తుందో
పాటల బరువే మోస్తూందో తెలీదుగాని
చైత్రానికిమాత్రం ఏదవడానిక్కూడా తీరికలేదు.

అదుగో వస్తున్నాడు గట్టుమీద తిరుగుతూ పిల్లకాలువలకు పాటలు నేర్పేవాడు;
ఆ పాటలుతిని కిశోరజలాలు గర్జిస్తూ దూకుతున్నాయి అరణ్యాల్లోకి–

హేమంతవనాల్లో చివరి ఆకు కొమ్మకు వేలాడుతూ గాలిలో తన బ్రతుకును తూచుకుంటోంది,
వచ్చే వసంతం తనకేరువుతుందో తలపోసుకుంటూ–
పరిచేల్లో వెన్న ఉదయించిందో లేదో చలి గజగజవణుకుతూ పారిపోయింది–

నలుదిక్కుల్నుంచీ ముసురుకొస్తున్న నూతన వాయువులు నా శరీర రంధ్రాలన్నిటిలోకి దూరి
నా ఎముకలన్ని పిల్లనగ్రోవులై నా నరాలన్ని సితారులై పాటలగోల రేపుతున్నాయ్

నా కన్నుల్లో కనుపిస్తున్నాయి భావితరాలు ప్రభాతం రాల్చిన కిరణాల గింజలు
ముక్కుతో పొడుచుకు తింటున్న కోడిపుంజుల కుటుంబాల్లా–

నెల్లూరులో

మీ ఇంటి రుచులను మరిపించే

ఉత్తమతరగతి మాంసాహార భోజనశాల

★

హోటల్ శ్రీ సవేరా

పొగతోట - నెల్లూరు.

"మరచక్రాల ధ్వనులు
వినడానికి కటువుగావున్నా
అవి కోకిల కూజితాలు"

ప్రగతిపథంలో

భవాని ఎలక్ట్రిక్ మెకానికల్
ఇండస్ట్రియల్ వర్క్స్

ఫోన్ : 459

ట్రంక్‌రోడ్ - నెల్లూరు.

SPECIALISTS IN

Reconditioning of Automobiles- Milling, Shaping,
Grinding, Turning, Welding Etc.

ఆంధ్రదేశంలో ఇంటింటా విజ్ఞానదీపం వెలిగించిన వావిళ్ల ప్రచురణ సంస్థ

శ్రీ మరుపూరు కోదండరామరెడ్డి

ఆంధ్రలో ద్రావిడులు

వావిళ్లవారు వుదూరుకాళి ద్రావిడ బ్రాహ్మణులు. ఎప్పుడో చాలాకాలానికిముందు. ద్రావిడ దేశంనుంది కొన్ని బ్రాహ్మణ కుటుంబాలు ఆంధ్ర దేశానికి వలసవచ్చినవి. ఇక్కడకువచ్చి మూడు శాఖలుగా చీలినారు. వుదూరు-దండిగుంట నెల్లూరు మండలశాఖలు, ఆరామశాఖ గోదావరి కోనసీమ చేరినది; ఈ మూడవశాఖకు కోనసీమ- పేడూరు వారని నామాంతరాలు. ఈ వంశవృక్షవుపాది కుంబకోణందగ్గర, కుంద్రమాణిక్యమనే అగ్రహారం. ఇంచుమించు ఏడువందల ఏండ్లకుముందు వీరు తెనుగునాట ప్రవేశించినారట. కొందరు కర్ణాటకమునకుగూడ వ్యాపించినారు.

వీరంతా వేదవేత్తలు-తపస్సంపన్నులు. పోయిన పోట్లలో ఈ విద్యాధనమే వారి జీవనయాత్రకు పెట్టుబడి అయినది. నెల్లూరుజిల్లాలో నాయుడుపేట దగ్గర వుదూరు (= కొత్తవూరు)లో చేరినవారు వుదూరుద్రావిడులైనారు. ఇక్కడకు రాగానే తెనుగు సంప్రదాయంప్రకారం ఇంటిపేర్లు పెట్టుకొన్నారు. వేదం పురాణం అనే పౌరుష నామధేయాలు కాకుండా, ఊర్లపేర్లు ఇంటిపేర్లు అయినవి. వావిళ్ల, దండిగుంటు, నేలటూరు, నాగమాంబాపురం, వరకవిపూడి, మామిడిపూడి మొదలైన గ్రామాలలో వీరు విద్యా గురువులు. చెన్నపట్నం అందరికీ కేంద్రం. ఇప్పుడు రెక్కలు వచ్చిన పక్షులవలె, దేశదేశాలకు పోయినారు. వుదూరువారు వన్నెకెక్కి రాణించని విద్యారంగమే లేదంటే అతిశయోక్తిగాదు.

కోవూరు కాలూకా దండిగుంటగోచేరిన ఈశాఖ, కేరళ శబరిమలై అయ్యప్పను సేవిస్తారు. మంత్ర విద్యా ప్రవీణులు. వీరతాగ్నిహోత్ర దేవతా కార్య నిర్వాహకులు అయినవీరు కృష్ణ దేవరాయల మన్ననలందినారు. మూడవది ఆరామశాఖ.

వావిళ్లవారు

వావిళ్లగ్రామం కోవూరు తాలూకా వాగర్తన వున్నది. మొదట వావిలి చెట్లు ఎక్కువగా ఉండినందున వావిళ్ల అనేపేరు వచ్చినదట.

వావిళ్ల రామస్వామిశాస్త్రి-తెనుగు పుస్తకాలను అందమైన రూపంలో శుద్ధపాఠాలతో ఆంధ్రులకు అందజేసి, సౌష్ఠవమిచ్చిన తెనుగుతల్లి మన్ననకు అప్పను దీర్చుకోను ఈ ద్రావిడవుత్తరు 1812లో వావిళ్లలో జన్మించినాడు. ఈ సంవత్సరం దక్షిణ దేశ గ్రంథ ప్రచురణ చరిత్రకు శ్రీకారం చుట్టిన శుభతరుణం. ఈ సంవత్సరంలోనే చెన్నపట్నంలో కంపిణీ ప్రభుత్వం ఫోర్ట్‌సెంట్‌జార్జి కాలేజిబోర్డును స్థాపించినది. రామస్వామయ్య తండ్రి వెంకటేశ్వర శాస్త్రి; తల్లి-మంగమ్మ. ఈ దంపతులకు నలుగురు మగ, ఒక ఆడబిడ్డ కలిగినారు. వారిలో కడ గొట్టువాడు రామస్వామయ్య.

రామస్వామి పెద్దన్న - వెంకటరమణశాస్త్రి ఇంగ్లీషు నేర్చి బళ్ళారిచేరి కలెక్టరు ఆఫీసులో కర్ణమేణా శిరస్తదారుడయినాడు. రెండవ అన్న-సుబ్బరాయశాస్త్రి ఆంధ్ర గీర్వాణములనుమాలం నేర్చి దండిగుంటలో తండ్రి దగ్గరనేవుండి సేద్యం చూచుకొంటుండినాడు. ఇక దగ్గరి అన్న-అనంత నారాయణయ్యకొ విద్యాభ్యాసానికి నెల్లూరు చేరినాడు.

రామస్వామిశాస్త్రి

రామస్వామి, అనంతనారాయణయ్య నెల్లూరులో, ఆనాటి ప్రఖ్యాత అధ్యాపకులు-గట్టుపల్లి శాస్త్రి, కృష్ణశాస్త్రి దగ్గర వేదాధ్యయనం గావించినారు. అతర్వాత ఈ ఇద్దరన్నదమ్ములు గోదావరి ద్రాక్షారామక్షేత్రంచేరి, వైయ్యాకరణ చక్రవర్తి-పాపయ్యశాస్త్రి శుశ్రూషలో వ్యాకరణం చదివినారు. దీంతో తృప్తిపడక విద్యానాథంతో చెన్నపట్నం చేరినారు. అనాడు మదరాసు అన్నిశాఖలకు కేంద్రంగా వెలసిఉండినది. అప్పుడు ఉత్తర మదరాసు-దాకలిపేట తండియారుపేటలు ఆంధ్రులకు సాంస్కృతిక కేంద్రాలు.

అప్పటికే, తండియారుపేటలో తంజావూరు రామానాయుడు సంస్కృత పాఠశాల తెనుగు వారికి సొంతపల్లెలాటిదై యుండినది. వెంకట నారాయణశాస్త్రి రామస్వామిశాస్త్రి ఈ విద్యాలయంలో చేరి, తమ సాహిత్యవిధరీతులకు మెరుగులు పెట్టుకొన్నారు. విద్య చదువు దగ ఇంకా తీరలేదు. మైసూరు చేరినారు. అక్కడ ముమ్మడి కృష్ణరాయ ఒడయరు స్థాపించిన ఉన్నత కళాశాలలో తమ విద్యలను బాగా, ఇద్దరన్నదమ్ములు పెంచుకొన్నారు. ఇప్పుడు ఈ వావిళ్ల సోదరులు నిండు శాస్త్రులు అయినారు:

ముద్రణోద్యోగం

వావిళ్లసోదరులు మైసూరులో ఉన్నప్పుడు కొందరు మిత్రుల సహాయంతో ఒక ముద్రాక్షరశాలను నెలకొల్పి కొన్ని కన్నడ పుస్తకాలను వెలువరించినారు. ఆ ప్రెస్సు సరిగా సాగలేదు. వావిళ్ల సోదరులు మదరాసు చేరి ముందుకథయొదించినారు. ఒకబంధువు సహాయంతో "వివేకరత్నాకర" అనేపెన్నును నెలకొల్పినారు. దీనిని నడుపుతూనే, మరికొందరి భాగస్థులతో "హిందూ భాషాసంజీవిని" ముద్రణాలయాన్ని స్థాపించినారు.

ప్రచురణాలయ ధర్మోద్దేశం

1869లో ఈ అచ్చుకూటమును స్థాపించుటకు వావిళ్ల సోదరులను హిందూధర్మము గీర్వాణాంధ్ర ప్రీతి ప్రేరేపించినది. ఈ శాఖలకు సంబంధించిన గ్రంథాలు అచ్చువేసి, ఆర్యధర్మప్రచారం చేసి, ఈ రెండుభాషల పుస్తకాలను ముద్రించి ఆంధ్రావళికి విజ్ఞానాన్ని పంచిపెట్టాలన్న ధర్మ

వెంకటగిరి సహకార వ్యవసాయ భూమి అభివృద్ధి బ్యాంక్

లిమిటెడ్ నెం. L F. 1

వెంకటగిరి టవున్ – నెల్లూరు జిల్లా.

పాలకవర్గ సభ్యులు

శ్రీ సి. శంకరరెడ్డి (చేర్మెన్) — శ్రీ ఆర్. వెంకటయ్యచౌదరి (వైస్ చేర్మెన్)
శ్రీ బి నరసారెడ్డి (మెంబరు) — శ్రీ ఎం రామచంద్రారెడ్డి (మెంబరు)
శ్రీ ఆర్. రామానాయుడు (మెంబరు) — శ్రీ ఓ. రమణారెడ్డి (మెంబరు)
శ్రీ యం. శివరామయ్య (మెంబరు)
శ్రీ కె. శీతారామయ్య (తాలూకా కో-ఆపరేటివ్ ఆఫీసర్) అఫిషియల్ మెంబరు

బ్యాంకు స్థాపించిన తేది : 4—5—63 — బ్యాంకు పని మొదలుపెట్టిన తేది : 16—5—63
అనుమతింపబడిన షేరు ధనం: 6,00,000 — వసూలు అయిన షేరుధనం : 5,50,000

మెంబర్ల తరపున అప్పులు

(1) నార్మల్ 29,75,000 — (2) A. R. D. C. C. P. 2,60,000
(3) I. D. A 4,33,000 — (4) A. R. C. 2,60,000
(5) A. R. D. C. Tractors 4,00,500 — (6) Taccavi 35,400
(7) S. F. D. A 2,80,000 — (8) Citrus 59,000
(9) Sheep 50,000 — (10) I. D. A. Tractors 65,000
(11) Cyclone relief loans 9,00,000

Total Rs : 57.17,900

మెంబర్లనుండి రావలసిన బకాయి వాయిదాలు : 1.6%

కేంద్ర భూమి తనఖా బ్యాంక్ వారికి వాయిదామీరిన బకాయిలు : Nill

బ్యాంక్ భూమి సరమ్మత్తులకు, ఆయిల్ ఇంజన్‌లు, ఎలక్ట్రిక్ మోటార్లు, ట్రాక్టర్‌లు కొనుటకు, కొత్తబావులు త్రవ్వుటకు, పాతబావులు రిపేరుచేయుటకు, నిమ్మతోటలు పెంచుటకు అప్పులు ఇవ్వబడును. 76-77 ఆర్థిక సంవత్సరములో గొర్రెలు కొనుగోలుచేయుటకు, నెల్లూరుజిల్లా వెనుకబడిన తరగతుల సహకార సంఘమువారి ఆర్థిక సహాయముతో అప్పులు బట్వాడా చేయబడివవి. గత 2 సంవత్సరములుగా సన్నకారు రైతు అభివృద్ధి సంస్థ నెల్లూరు వారినుండి సబ్‌సిడీ పొంది సన్నకారు, దిన్నకారు రైతులకు కొత్తబావులుత్రవ్వుటకు, ఆయిలుయింజనుకొనుటకు బట్వాడాచేయబడినది.

వెంకటగిరి సహకార వ్యవసాయ అభివృద్ధి బ్యాంకు ఫిక్సెడ్ డిపాజిట్‌లను అంగీకరించును. కాన సదరు బ్యాంక్ నందు డిపాజిట్ చేసి ఎక్కువ వడ్డీ పొందవచ్చును.

—సన్నకారు, దిన్నకారు రైతుల సేవయే సదరు బ్యాంకుయొక్క పరమార్థము—

సి. శంకరరెడ్డి
చేర్మన్

పి. రాజగోపాలరావు
కార్యదర్శి

సంకల్పము దీక్ష ఈ కార్యకర్తల లక్ష్యమై ఉండినది. ఇది లాభాపేక్షలేని ప్రయత్నమనవచ్చు.

ఈ ప్రెస్సులో ఇద్దరు నాయుళ్ళుగూడ భాగస్వాములై యుండినారు. ఇది ఆనాటి కలమత సామరస్యంగల వాతావరణం. కాని ఈ సంస్థ రెండేళ్ళుమాత్రమే నడిచినది. అనంతనారాయణ శాస్త్రి సంస్కృత అధ్యాపకుడుగా మైసూరు వెళ్ళిపోయినాడు. రామస్వామిశాస్త్రి ఒంటరిగా ప్రైనాడు. పాత వివేకరత్నాకరమనే ప్రెస్సును, మిణుకు మిణుకుమంటూ రామస్వామిశాస్త్రి సాగిస్తూనే ఉండినాడు.

అయినా, ఇంకొక ప్రెస్సును స్థాపించే ప్రయత్నం శాస్త్రి మానుకోలేదు. ఇతడు సరస్వతీ విలాసిగళావారు అనే నెల్లూరాయన జత దొరికినాడు. ఇద్దరూ కలసి–

సరస్వతీ నిలయం

అనే ఇంకొక క్రొత్తప్రెస్సును ఆరంభించినారు. ఇది వావిళ్ళవారికి నాలుగోది. దీనికి వుపయోగపడే కొట్టినది. అదారి నెల్లూరు చేరినాడు, శాస్త్రి మరల అచ్చుపని ఎడారిలో ఏకాకి అయినాడు. అచ్చు కూటువు పిచ్చి శాస్త్రికి బాగా తలకెక్కి వున్నది.

మదరాసు తండియార్‌పేట హైరోడ్డులో సొంత ఇంట సొంత ప్రెస్సును 1854లో "అదిసరస్వతి ముద్రణాలయం" పేర నెలకొల్పినాడు. ఇదే ఈనాటివరకు అదేదోట ఒక మర్రిచెట్టయి సాగి వస్తున్నది. ఒక ఫర్లాంగు నలుచదరపు లోగిలిలో, అనేక భవనాలుగల రొంపిలో, ఈ నూట ఇరవై ఏండ్లు సాగినది. రామస్వామిశాస్త్రి ఇమ్మారుడు– వెంకటేశ్వరశాస్త్రి దీనిని "వావిళ్ళ ప్రెస్"గా మార్చినాడు. ఈ "వావిళ్ళ"ముద్ర-చక్కటి అచ్చు క్వాలిటీ బ్రైండుతో ఆంధ్రదేశంలో ఇంటింట సరస్వతీ దీపం అయినది. ఇంకొక అంధ్రుడు – కాశీనాథుని నాగేశ్వరరావు అమృతాంజనం దీనిమాదిరే దేశంలో నానుడి అయిపోయినది.

వెంకటేశ్వరశాస్త్రి

వెంకటేశ్వరశాస్త్రి, రామస్వామిశాస్త్రి ద్వితీయ కళత్రం–జ్ఞానమ్మ కన్న బంగారు పంట. ఈయన జననం పంట ల్లూరు శివాలయంలో అని. రామస్వామిశాస్త్రి మొదటి భార్య–జానకమ్మ; ఈమెకు మంగమ్మఅనే ఒకేకూతురు. ఈమె చదలవాడ సుందరరామశాస్త్రి భార్య.

వెంకటేశ్వరశాస్త్రికి ఇద్దరు చెల్లెండ్రు. మొదటి అమె–జానకమ్మ, కాళహస్తి రామనాథం తల్లి. వెంకటేశ్వరశాస్త్రి మేనమామ దగ్గర సంస్కృతం అభ్యసించినాడు. ఈయన ఎనిమిదవ ఏటనే తండ్రి చనిపోయినాడు. ఒక పేరెన్నిక ఈ యన కుటుంబ గార్డియన్‌గా ఉండటం గమనింపదగిన సంగతి. శాస్త్రి కొన్నేండ్లు ఆంగ్లేయ పాఠశాలలో చదివి, వ్యాపార కారణంవల్ల చదువు మానుకొన్నాడు. వెంకటేశ్వరశాస్త్రి, అల్లుడు-భువనవల్లి సీతారామయ్య పెద్దకూతురు – సుబ్బమ్మను పెండ్లాడినాడు. ఇది ఒద్దికలేని దాంపత్యము; దీనికితోడు సంతానం లేదు. ఈ దుర్మతమే ఈసంస్థ నాశనానికి దారి తీసినది.

మదరాసులో ప్రింటింగ్ ప్రెస్సులు

1752 ప్రాంతాన మదరాసులో ఎస్. పి. సి. కె. ముద్రాక్షరశాల నెలకొల్పబడినది. ఈ క్రైస్తవ సంస్థ యే బహుజనపల్లివారి శబ్దరత్నాకరాన్ని సంకలనం చేయించి ముద్రించినది. వేపేరిలో ఇంకొకటి ఉండినది. దీనిలో ఇక్కడ గ్రంథ ముద్రణం ప్రారంభమైనది మొదట ఇవి ఇంగ్లీషు తమిళమునే ముద్రించెవి. తెలుగు అచ్చు వెనుక బడే ఉన్నది.

తెలుగు అక్షరాల పోత

కలకత్తా దగ్గర సేరాంపూర్‌లో ఒక పెద్ద ప్రెస్ ఉండినది. ఇది క్రైస్తవ మతప్రచారకులదే! అక్కడ వివిధ భారతీయ భాషల అక్షరాలు చేయబడినవి. డాకర్ కేరీ, తెలుగు మొదలైన భాషలు బాగా నేర్చుకొని, వాటిలోకి బైబిల్ ట్రాన్స్‌లేట్ చేయను మొదలుపెట్టినారు. తెలుగుముద్రణకుగా ఇతడు 407 కందపులను (మ్యాట్రిక్సెస్)ఇంగ్లండు నుంచి తెప్పించినాడు. ఇతడే 1813లో మొదట తెలుగు వ్యాకరణాన్ని ముద్రించినాడు. బళ్ళారి విశాఖపట్నంలోగూడ క్రైస్తవులు అచ్చుకూటాలు పనిచేయసాగినది. ఇట్లా ఆంధ్ర ముద్రణోద్యోగమంతా మొదట క్రైస్తవులదిగానే ఉండినది.

బ్రిటీషు కంపెనీ ప్రభుత్వం, కలకత్తాలోను మదరాసు ఫోర్ట్ సెంట్ జార్జిలోను, తమ ఆఫీసర్లకు స్థానికభాషల జ్ఞానం అలవరచేదానికి కాలేజీలు స్థాపించి, ఆ యా భాషలలో కొన్ని గ్రంథాలు ప్రచురించినది. సర్ థామస్ మన్రో మదరాసు గవర్నర్ కాగానే దేశభాషలలో ప్రచురణం ఎక్కువ చేసినాడు.



మరుపూరు కోదండరామరెడ్డి

1831 లో మదరాసు ప్రభుత్వ ప్రెస్ ఏర్పరుపబడినది. దీనితో గజిట్ ప్రచురణ ప్రారంభమైనది.

దీనితర్వాత, తెలుగు పునరుత్థాన జనకుడు-ఛార్లెస్ ఫిలిప్ బ్రౌను అయత్నపరచిన మహోన్నతకార్యము నడచి, ఆంధ్రభారతిని రక్షించి పోషించి వర్ధిల్లజేసిన ప్రథమ జాతీయ సంస్థ-వావిళ్ళ ప్రెస్!

దీనితో సమానంగా మరికొన్ని కార్యదీయ ప్రెస్సులుగూడ ఉండినవి.

సి. పి. బ్రౌను శాశ్వత సేవ

ఈ ఇంగ్లీషుదొర 1825లో మదరాసులో కుంపిని ఉద్యోగిగా చేసినాడు. ఇదే ఆంధ్రభాషా వికాసానికి ముద్రణకు అంకురార్పణ. తెలుగు బాగా నేర్చుకొని, బ్రౌను చాలా తాళపత్ర గ్రంథాలను సేకరించి-శోధించి-శుద్ధ ప్రతులు వ్రాయించి-బూలూరు అప్పయ్యశాస్త్రి మొదలైన మహాపండితులచేత వ్యాఖ్యానాలు వ్రాయించి, కొన్నిటిని ముద్రించినాడు. ఈయన మొదటి ప్రచురణ-వేమన పద్యాలు. స్వవిరచిత ఇంగ్లీషు అనువాదాన్ని చేర్చినాడు (1824). "ఆంధ్ర వాఙ్మయ దీపం ప్రమిదలో చిణుకు మిణుకని ఆరిపోబోతుంటే నేను ప్రాణంబోసినాను" అని అదొక సగర్వంగా చెప్పుకొంటున్నాడు.

దీనితర్వాతనే గుజర్లి వేటఫారకాలు బయలు దేరినవి. ఈ కాలంలోనే నెల్లూరు రంగనాయకుల పేటలో రెండు ప్రెస్సులు ప్రచురణలు సాగించినవి.

నెల్లూరులో ఉన్నత ప్రమాణాలతో
వికేంద్రీకరణ పద్ధతి గదులతో
నిర్వహింపబడుతున్న ఉత్తమ వసతిగృహం

కోమల లాడ్జి

జొన్నలగడ్డవారివీధి - నెల్లూరు

ఫోన్: 376

ఉగాది శుభాకాంక్షలతో

ఎం. ఆర్. శ్రీనివాసన్
మేనేజింగ్ పార్టనర్.

దశాబ్దాలుగా స్థాయికి, రుచికి, మర్యాదకు
నెల్లూరులో ప్రసిద్ధిచెందిన
శాఖాహార భోజనశాల

కోమల విలాస్

ట్రంకురోడ్డు - నెల్లూరు

హోటల్ 105 : ఫోన్ : ఆఫీసు 109

సదా మీ శుభాకాంక్షితులు

పి. ఎస్. వెంకటచలం
మేనేజింగ్ పార్టనర్

'పింగళ' నూతనసంవత్సరంలో
మా శ్రేయోభిలాషులకు, ఖాతాదార్లకు శుభాకాంక్షలు

Indane

కృష్ణా ఏజన్సీస్

PHONE : 2030

ఇండేన్ డిస్ట్రిబ్యూటర్స్

దర్గామిట్ట : నెల్లూరు 3

నెల్లూరు [illegible]లో మాత్రమే "డోర్ డెలివరీ [illegible]డను. ఇతర గ్యాస్ కనెక్షన్‌లు వున్నవారికి మా కనెక్షన్ ఇవ్వబడదు.

మావద్ద ప్రెస్టీజ్ కుక్కర్లు అన్నిసైజులలో లభించును.

వావిళ్ళవారితోగూడ నెల్లూరు నుండి మరి కొందరు పుదూరు ద్రావిడులు-వేదం, పురాణం, వదలవాడ-మదరాసు చేరి ప్రచురణం ప్రారంభించిరి. చీరాల ప్రాంతంనుండి కొందరు దేవాంగులు గూడ మదరాసు చేరి ప్రెస్‌లని ప్రారంభించినారు. తండియార్ పేటలో ఇలా చాలా దేవాంగుల ప్రెస్సులు ఉన్నవి.

వావిళ్ళ ప్రచురణాలయం

"చేతివ్రాత పుస్తకములు చదువుకొనే ఆ దినాలలో శ్రీ వావిళ్ళ రామస్వామి శాస్త్రులవారు ముద్రణాలయమును స్థాపించి, చదువరుల కష్టము నివారితి చేసిరి" అన్న-సి. పి. బ్రౌన్ ప్రశంసే వావిళ్ళ సంస్థకు శాశ్వత కీర్తిఫలకం!

గ్రంథప్రచురణం

వావిళ్ళ రామస్వామిశాస్త్రి సంస్కృతాంధ్ర భాషల వ్యాప్తికి, హిందూ ధర్మగ్రంథ ప్రచురణకు పూనుకొని కొన్ని ప్రెస్సులుపెట్టి దీనికి "ఆది సరస్వతీనిలయము"గా పేరుపెట్టినారు. 1854లో ఈయన ఈ సొంతప్రెస్సులో ప్రచురణ ప్రారంభించినారు. అది ఆయనకు నలభైరెండో ఏడు. 1891 వరకు-ముద్రాపకుడుగా, రచయితగా, వ్యాఖ్యాతగా ఆంధ్రభారతిని సేవించి ధన్యజీవులైనారు. 1854-62 మధ్య తెనుగు లిపిలో 17 సంస్కృత గ్రంథాలను, ఇతర పుస్తకాలు యాభైయింటిని ఎంతో వ్యయప్రయాసలకోర్చి వెలువరించినారు. ఈసేవకు లండన్ మ్యూజియం గ్రంథాలయం కొనియాడినది.

రామస్వామిశాస్త్రి భూరిప్రయత్నం

బ్రౌను పడిన శ్రమ ఫలితాన్నంతా కార్యరూపంలో గ్రంథరూపంలో రామస్వామిశాస్త్రి పెట్టగలిగి, ఆంధ్రభారతికి సుందర గ్రంథరూపం కల్పించినాడు ఈయన స్వయంకృషిగూడ మిక్కుటంగా ఉన్నది. ప్రాచ్యలిఖిత గ్రంథాలయమందలి గ్రంథాలకు ప్రతులు వ్రాయించి శోధిత శుద్ధరూపాలను చేయించి పెట్టినాడు. చాలావాటికి ప్రెస్ కాపీలగూడ సిద్ధం చేయించినాడు.

రామస్వామిశాస్త్రి స్వయంగా మనుచరిత్ర ఆముక్తమాల్యదకు వ్యాఖ్యానం వ్రాసి ప్రచురించినాడు ఆముక్తమాల్యద వ్యాఖ్యాన విషయంలో వేదం వేంకటరాయశాస్త్రి ఒక అభాండాన్ని సృష్టించినారు. వావిళ్ళశాస్త్రి ఇది వ్రాయలేదని, నెల్లూరు ఆదారి ఒకరు వ్రాసి అచ్చువేయుమని ఇస్తే ఈయన సొంతం చేసుకొన్నాడని-వేదం వారి ఆరోపణ. కాని, కన్నెమర లైబ్రరీలో బౌను సంతన పరదిపెట్టిన మూడు ప్రసిద్ధ వ్యాఖ్యానాలను, మరికొన్ని ప్రతులను పరీక్షించి, మంచి పండితుడైన రామస్వామిగారే దీనిని వ్రాసినారని చాలామంది పండితులు నిర్ధారణచేసి ఉన్నారు.

సంస్కృతరామాయణ భారత ప్రచురణ

ఎంతో వ్యయప్రయాసలకోర్చి రామస్వామయ్య సంస్కృతంలో వాల్మీకి రామాయణం, భారతాన్ని ముద్రించినారు. ఈ మహత్కార్యానికి చెన్నపురి పౌరులు శాస్త్రిని ఘనంగా సన్మానించినారు. ఆ రెండు గ్రంథాలను అంబారీ ఏనుగుపై పెట్టి మేళతాళాలతో నగరవీధులలో పెద్ద ఊరేగింపు జేసినారు. రామస్వామిశాస్త్రిని గౌరవించడంలో స్వస్థానం నెల్లూరుగూడ వెనుకపడలేదు. 9–11–1944 నాడు పురమందిరంలో ఆయన రూపపటం ఆవిష్కరింపబడినది. ఆ పెద్దసభలో పలువురు పండితులు వావిళ్ళవారి సాహిత్యసేవను కొనియాడినారు.



వావిళ్ల రామస్వామిశాస్త్రులు

నూతన ముద్రణ రీతులు

రామస్వామిశాస్త్రి పొడగరి-పసిమిఛాయ-అందగాడు. కాబట్టే తన పుస్తకాలకు గూడ అందం చేకూర్చినాడు. బ్రౌను చూపిన మానాను వృద్ధిచేసినాడు. పద్యపాదాల విడదీయించినాడు. పుస్తకాల సైజులు మార్చినాడు. అచ్చుతప్పుల పట్టికలను పారద్రోలినాడు. పూర్వపు పుస్తకాల లోపలి ముఖపత్రం పీఠిక గద్యల లోని విషయాలతో నిండి ఉండి కొండచీటి నేంతాడుగా ఉండేవి. ఇవి ఇంగ్లీషు పుస్తకాలలోగూడ చేరి ఉండినవని బ్రౌను వేమన పద్యాలను అచ్చువేస్తూ, ముక్తసరిగా మూడు పంక్తులలో ముగించినాడు (గ్రంథ-గ్రంథకర్త నామాలు, ప్రచురణాలయం పేరు). ఈ పద్ధతి నావిళ్ళ సొంతం చేసుకొని పాఠకుల యాతనను పోగొట్టినారు.

టైపుల విషయంలో రామస్వామిశాస్త్రి కొత్త తోవ త్రొక్కినారు. వాటి రూపాలను (ఫేసు)మార్చినాడు. ఇంగ్లీషుబాడీ అనే 14 పాయింటు టైపును స్వయంగా సృష్టింపజేసినాడు. దీనికిగా వావిళ్ళ వారు సొంత ఫౌండ్రిని (పోత కర్మాగారం) నెలకొల్పుకొన్నారు. ఆంటిక్ అనే ముద్ద అక్షరాలు గూడ ఈయనవనే.

వెంకటేశ్వరశాస్త్రి-ప్రచురణ కార్యక్రమం

రామస్వామిశాస్త్రి వావిళ్ళ సంస్థ అనే చిన్నమొక్కను నాటినాడు. ఆయన కొమారుడు-వెంకటేశ్వరశాస్త్రి దానిని పెంచి, ఊడలుదిగిన ఒక మహా వటవృక్షంగా చేసినాడు. సంస్కృతం, నాగరలిపి సంస్కృతం. తెనుగు ఇంగ్లీషు, అరవంలో వేయి గ్రంథాలను ప్రచురించినాడు. కొన్నిటికి పెక్కు సంపుటాలు ఉండేవి.

వెంకటేశ్వరశాస్త్రి ప్రచురణ చరిత్ర అద్భుతం; దాని వివరణ కొంత–

పీఠికలు - విమర్శలు

గుజిలీ ప్రతులలోనే విషయసూచికలు ప్రారంభమైనవి. ఇంగ్లీషులోవలె గ్రంథపీఠికలు విమర్శలు వావిళ్ళ పెంచిపెద్దజేసిన పూలకొమ్మ. వెంకటేశ్వర శాస్త్రి ప్రతిపుస్తకానికి ఆనాటి పెద్దలచేత విమర్శాత్మక పీఠికల వ్రాయించి ప్రచురించినారు. అందు గ్రంథకర్త విషయం, అందలి కవితా విమర్శలుండి పాఠకుని తగిన త్రోవలో పెట్టేవి. నేటి తులనాత్మక విమర్శలకు అదే బీజావాపము. ఇంతకు ముందు కాశీభట్ల బ్రహ్మయ్య, కందుకూరు వీరేశలింగం దీనిని ప్రారంభించినా, వీరు ఇందు ప్రత్యేక స్థానమాక్రమించుకొన్నారు.



ఫోన్సు : ఇల్లు : 738 – అంగడి : 335 – ఫ్యాక్టరీ . 1015.

ఉగాది శుభాకాంక్షలతో

వొమ్మిన సుబ్రహ్మణ్యం & సన్స్

స్థాపితం : 1958

సంతపేట - నెల్లూరు.524001.

ఉత్పత్తివారులు : మేలురకం పాలిథిన్ సంచులు, ప్లాస్టిక్ కేను మరియు ఆటవస్తువులు.
దీలర్లు : యినుము, వార్డువేరు, రంగులు మరియు మెట్రిక్ తూకములు, కొలతలు.
స్టాకిస్టులు : స్పెషల్ అలికుక్ కాశములు మరియు యింజనీయరింగ్ టూల్సు.
సప్లయిదారులు : ప్రయివేటు మరియు ప్రభుత్వ డిపార్టుమెంట్లకు.

మీ భవనములకు కావలసిన అన్నిరకముల సరుకులకు మాతో సంప్రదించండి.

పై వస్తువులు అన్ని హోల్ సేలుగాను, రిటైల్ గాను దొరుకును.

FIXED RATE - PROMPT DELIVERY.

రైతుసోదరులకు ఉగాది శుభాకాంక్షలు

రామకృష్ణ ఫర్టిలైజర్స్

17.68, టంకురోడ్ - నెల్లూరు-1

(క్రైం పోలీసుస్టేషన్ ప్రక్కన)

Dealers for : 1) CIBA-GEIGY of India Ltd 2) Rallis India Ltd, 3) SMP (P) Ltd Bombay 4) Devi Dayal Agro-chemicals- Bombay 5) Pesticides India- Udayapur.

Stockists for : American Spring & Pressing works Ltd, Bombay 2) The Nandi Hybrid Seeds- Chikballapur.

మావద్ద హైబ్రీడు సజ్జ. జొన్న. మొక్కజొన్న. యితర కూరగాయల విత్తనములు, ఆకుసత్తువ విత్తనములు పురుగు మందులు. మారుతి స్ప్రేయర్లు విక్రయించబడును.

డాక్టరు కట్టమంచి రామలింగారెడ్డి ఆక్స్‌ఫర్డ్‌లో చదువుచున్నప్పుడే, ఆయన చేత వెంకటేశ్వర శాస్త్రి కళాపూర్ణోదయానికి పెద్ద పీఠిక వ్రాయించి ముద్రించినారు. ఈ వ్యాసమే కవిత్వతత్త్వ విచార రూపంలో ఆంధ్రవాఙ్మయరంగంలో ఒక ఖాండ్ర వంటిదై విప్లవమార్గాన్ని చూపినది.

హిందూధర్మ గ్రంథ ముద్రణభారం ఎక్కువగా వావిళ్ళవారిపై బడినది.

మత వాఙ్మయం

ఈ బాధ్యతను మహిమోపేతంగా వావిళ్ళ-తండ్రి కొడుకులు నిర్వహించినారు. ఆంధ్రులకు ఇదే శరణ్యమైనది; ఈ పనికి ఈ పెద్దలు విని మయం చేయబడినదనవచ్చు. మతానికి, తత్త్వ శాస్త్రానికి, సాహిత్యానికి, వైదిక కర్మ కలాపానికి సంబంధించిన- అవసరమైన ప్రతి సంస్కృత పుస్తకం ప్రచురించినారు. ఇందు లాభాపేక్షవారికి కలగనేదేదు. కాబట్టి కొన్ని శాస్త్ర గ్రంథప్రతులు వేయి, వెలపోను నలభైఏండ్లు పట్టేది. ఏ చిన్న మతాంతరశాఖగూడ తమ స్మార్త గ్రంథము వావిళ్ళలో ముద్రించలేదన్న నిస్పృహ కొంది ఎరుగదు. ఇది వావిళ్లవారికి గుత్త అయిపోయినది.

వేదం, ఉపనిషత్తులు, ఇతిహాసాలు, వైదిక గ్రంథాలు ఎన్నిటినో ప్రచురించినారు. సంకలన గ్రంథం (అకరాది) ఇంగ్లీషులో అమూల్యపద్ధతి. దానిని వీరు చేపట్టినారు. "బ్రహ్మవిద్యాదీపిక" (1891 - రామస్వామిశాస్త్రి మరణించిన సంవత్సరం) చాల ప్రశస్తమైనది. "అష్టోత్తరశతోపనిషత్" ఇంకొక పెద్ద సంకలనం.

నవ్యరీతులు

వీటితోబాటు, ఆంధ్రసాహిత్యంలో ఎన్నో నవ్య రీతులను వీరు చేపట్టినారు. కాని అవి హిందూధర్మ ప్రదీపకాలుగానే ఉండితీరాలి. అయినా అధునాతన గ్రంథాలను వదలిపెట్టలేదు. కార్ అనే ఇంగ్లీషు పైనికోద్యోగి ఇంగ్లీషు అనువాదంతో సంకలనం చేసిన తెనుగు సామెతలను, బ్రౌను వేమన ఇంగ్లీషు తర్జుమాను అచ్చువేసినారు. నెపోలియన్ చరిత్ర, స్కాట్ నవలలు, యవనయామినీ కథలు, దర్వేషుల కథలు-వీరి విజాతీయ ప్రచురణలు. వినోద కథా కల్పవల్లి, కాశీమజిలీల కథలు ప్రజారంజకాలు.

కావ్య పురాణాదులు

ఆంధ్రభారత భాగవతాలు, ఉన్న పురాణాలు, అయిదువడిన ప్రబంధాలు, తెనుగులో తత్త్వగ్రంథాలు-ఒకటి వదలకుండా, వరిశోధించి ప్రచురించినారు.

జాతీయాభిమానం

వెంకటేశ్వరశాస్త్రి ఎంతటి హిందూధర్మాభిమానో, అంతటి శుద్ధ జాతీయుడాది. లోకమాన్య బాలగంగాధర తిలక్ దగ్గరశిష్యుడు. వందేమాతర గీతాన్ని భారతజాతికి ప్రసాదించిన బంకించంద్రుని ఆనందమఠాన్ను 1908 ప్రాంతాననే తెలుగులో వ్రాయించి (ఓ. వై. సి. దొరసామయ్య) ప్రచురించినారు. భారతీయ నాయకుల సంగ్రహ జీవిత చరిత్రల ప్రచురించి ఉత్తేజం కలిగించినారు.

రవీంద్రనాథ ఠాగూరు గ్రంథాలు చాలా వ్రాయించి ప్రచురించినారు. వీరి షడ్భాషామంజరి-అనేదే బహుభాషలు నేర్చుకొనేవారికి పట్టుకొమ్మగా వుండినది.

ఆంధ్ర టీకలు

బ్రౌనుదొర ఆంధ్ర ప్రబంధాలకు పండితులచే వ్యాఖ్యానాలు వ్రాయించి విద్యార్థులకు మహోపకారం చేసినారు. వాటి అచ్చుపని వావిళ్ళవారు పూర్తిచేసినారు. ఇది ఒకపాటి గ్రంథ శ్రమకన్నలుగాగూడ ఉండనది.

శతక వాఙ్మయము, కవుల చరిత్ర, వచన గ్రంథాలు, అనేకాలు వీరి క్యాటలాగులోనివి, చాలా ఉపయుక్తకరములు. ఆంధ్ర వాఙ్మయ చరిత్ర వ్రాయించినారు. శతక వాఙ్మయచరిత్ర, కవుల చరిత్రగూడ

సంస్కృతాంధ్ర నిఘంటువులకు లెక్కలేదు. సూర్యారాయాంధ్ర నిఘంటువుకు ప్రతిపక్షిగా "వావిళ్ళ" నిఘంటువును (4సంపుటాలు) వెలువరించినారు. వైద్య గ్రంథాలు, జ్యోతిష పుస్తకాలు పెక్కులు అమూల్యాలు.

వీరు ముద్రించి ప్రచురింపని శాఖలేదంటే అతిశయోక్తికాదు.

నాగరలిపి సంస్కృత గ్రంథాలు

ఇవన్నీ తెనుగులిపిలోవున్నా, నాగరలిపిలో గూడ 50 గ్రంథాలకుపైన సంస్కృతంలో ప్రచురించినారు. అందు 1933 లో 18 సంపుటాలలో వ్రచురింపబడిన సంస్కృత మహాభారతం దేశమందంతటా పేరుతెచ్చుకొన్నది. మహా విమర్శక పండితుడు- ప్రొపసర్ సి. వి. సుబ్రహ్మణ్యశాస్త్రి (ఎం. ఎ, అగ్గర్) దీనికి సంపాదకుడు.

వావిళ్ళ ఆంధ్ర భారతానికి ఒక ప్రత్యేక స్థానమున్నది - ఉస్మానియా యూనివర్సిటీ 5 లక్షల వ్యయంతో అనేక పండిత ప్రకాండుల సహాయంతో ఐదుఏండ్లు శ్రమించి ఆంధ్రభారత సంశోధిత పద్ధతిని వెలువరించినారు. వారికి మూలపాఠగ్రంథం (వల్‌గేట్) వావిళ్ళవారి ప్రతి. యూనివర్సిటీవారి పనిని వావిళ్ళవారి కృషి విలువ - పరిమాణం మదింపు చేయవచ్చు.

తమిళ ప్రచురణాలు

వావిళ్ళవారు తెనుగుబిడ్డలు తల్లిని సేవించిన ద్రావిడపుత్రులు కాబట్టినీ, చెన్నపట్నం తమిళుల తెలుగుల సమష్టిభాగం కాబట్టి తమిళసాహిత్యాన్ని గూడ పోషించినారు. తమిళంలో 50కి పైన పుస్తకాలు ప్రచురించినారు.

వెంకటరాజులు రెడ్డిగారు అనే తమిళ విద్వాంసుడు వీటికి సంపాదకుడు. ఈ రెడ్డి ఆంధ్ర సంస్కృత కన్నడ మళయాళములలోగూడ గట్టి పండితుడు. ఈ మధ్య చనిపోయేదాక, ఈ భాషల పరస్పర సన్నిహితత్వానికి పెద్దతాటిగా ఉండినాడు. ఈయనపూర్వులు మన-ఈదూరినుండి, నాంగునేరికి పోయినారు.

తమిళ ప్రచురణాలలో ఎన్నదగినది-తొలు కాప్పియం అను తమిళ ప్రథమ వ్యాకరణం. క్రీ. శ. మొదటి శతాబ్దపు ఈ వ్యాకరణాన్ని దేశభక్తి పరాయణుడు-ప్రథమ భారతీయ నౌకా వాణిజ్య జనకుడు-విప్లవవీరుడు-వి. ఓ. చిదంబరం పిళ్ళై సంస్కరించి ఎడిట్ చేసినాడు. రెండవది-అతిప్రఖ్యాతిగన్నది-శిలప్పదికారం (మణికథ). బాలవినోదిని అనే తమిళ బాలుర పత్రికనుకొంతకాలం ప్రచురించినారు. దీని సంపాదకుడు-తమిళనాటికి జాతీయభావవైతాళికుడు - సుబ్రహ్మణ్యం భారతి.

వార్తాపత్రికలు

దక్షిణాదిన అరవలకుకలెనే ఆంధ్రులకు ఆధునిక బలవత్తర సాధనమైన పత్రికారంగమున మంచి పేరున్నది. వెంకటేశ్వర శాస్త్రి లోకమాన్యతిలక్ రాజకీయపక్షీయుడు. అందుల్లమిత వాదధోరణి కలిగిఉండిన తిలకు ఆసిద్ధిసెటు ఉద్యమాలను బలపరచినారు.



శ్రీ వెంకటేశ్వర ఎంటర్ ప్రైజస్

(సూపర్ మార్కెట్ సమీపం)

17,61 ట్రంకురోడ్డు - నెల్లూరు

మావద్ద అతిసులభమైన వాయిదా పద్ధతులలో మరియు రొఖమునకు మీకు కావలసిన

స్టీలు బీరువాలు, 6 X 3 డైనింగ్ టేబుల్స్, టేబిల్ ఫ్యాన్సు, సీలింగ్ ఫ్యాన్సు, ట్రాన్సిస్టర్లు

మొదలగునవి లభించును: విచ్చేయండి.

కొరతలేని మందులతో
క్రొత్తగా ప్రారంభించబడి
డాక్టర్ల ప్రోత్సాహముతో
ప్రజాదరణ:పొందుతున్న

★

కుమార్ మెడికల్స్

నెం. 11 జలగం వెంగళరావు బిల్డింగ్సు.
స్వతంత్రపార్కు దగ్గర

నెల్లూరు

ఉగాది శుభాకాంక్షలతో

సుగుణా ఎంటర్ ప్రైజస్

నెం. 13 జలగం వెంగళరావు బిల్డింగ్సు

స్వతంత్రపార్కువద్ద - నెల్లూరు.

Dealers in all steel and wooden furnitures.

Stockists for ALANKAR steel products
Vjayawada-2

త్రిలిఙ్గ

అక్కిరాజు ఉమాకాంతంగారి సంపాదకత్వాన త్రిలిఙ్గ అనే ఆంధ్ర వారపత్రికను వీరునడిపినారు. ఈ పత్రిక 1941లో పెద్దఎత్తున రజతోత్సవం జరుపుకొన్నది. అధ్యక్షతవహించిన పూజ కేసరి పత్రికాసంపాదకులు-నృసింహ చింతామణి కిల్కర్ శాస్త్రి సేవలు కొనియాడినారు.

FEDERATED INDIA

ఈ పేరుతో ఒక ఆంగ్ల పక్ష రాజకీయపత్రి కను దా లా ఏ ం ద్దు ప్రచురించినారు. దీనికి ప్రపిద్ధులు-వ్యాసరరావు సంపాదకులు.

వెంకటేశ్వరశాస్త్రి-పార్శ్వదృష్టి

వెంకటేశ్వరశాస్త్రి తండ్రివలెనే మంచి వండి తుడు. ఇంగ్లీషులో తెనుగులో దాలావ్యాసాలుప్రాసి ప్రచురించినారు. వీరు మంచి జాతీయాభిమానులు. చెన్నపట్నంలో సాంఘిక రాజకీయ రంగాలలో మంది వ ఁకుబడి, సర్వపక్ష వాల్లభ్యత కలిగి ఉండినారు. ఆనాటి జస్టిస్‌పార్టీ ప్ర ము ఖు లు ఎంతటి సన్నిహితులో, ఆంధ్ర స్వరాజ్య నాయి కులుగూడ ఈయనకు అంతటి దగ్గరివారు. ఆంధ్ర ఉద్యమానికి నాయకులకు ధా రా ళ ం గా చందాలు ఇచ్చేవాడు.

సభలు-సన్మానాలు-బిరుదాలు

వెంకటేశ్వరశాస్త్రి చేసిన భాషాసేవకు తగిన మర్యాదలే జరిగినవి. 1919లో నెల్లూరులో జరిగిన ఆంధ్రసాహిత్య పరిషత్తు సమావేశంలో ఒకసువర్ణ చషకం బహూకరింపబడింది: నెల్లూరు పురమంది రంలో రూపపటం ఆవిష్కరింపబడినది.

కవిప్రేత విద్వన్మండలి వీరికి "శాస్త్ర ప్రదార భూషణ" అని బిరుదమిచ్చినది. ఆంధ్ర పండిత లోకం కడపలో సమావేశమై "భాషోద్ధారక" అనే బిరుదమిచ్చినారు. చెన్నపురి గోఖలే హాలులో శాస్త్రి రూప పటం ఆవిష్కరింపబడినది. దివరన 1955లో ఆంధ్ర విశ్వవిద్యాలయం కళాప్రపూర్ణ బిరుదమిచ్చినది.

త్రిలిఙ్గ రజతోత్సవ సందర్భంలో తె ను గు-ఇంగ్లీషు భాషలందు మంచి వ్యాసాలతో పెద్ద సంస్మరణ సంచికలు వెలువరింపబడినవి.

ప్రాసిక్యూషన్

ఇట్లా వావిళ్ళసంస్థ ఎదిగి ఎదిగి దిగంతవ్యాప్తి నొందినది. దీనికిదోడు కొందరు బ్రహ్మసామాజి కులను శాస్త్రి వైదికధర్మసేవ గిట్టలేదు. గోకేటి కనకరాజు గవర్నమెంటు ట్రాన్స్లేటర్‌గా ఉన్న కాలంలో, ఈ సంఘ సంస్కరణ పరాయణుడు వావిళ్ళవారు బూతు పుస్తకాలు అచ్చువేశారని వారిపై ప్రాసిక్యూషన్ దెప్పించినారు. 1911లో బ్రిటిషుప్రభుత్వం శృంగార కావ్యాలు ప్రచురించ రాదని చేసిన శాసనం క్రింద ఈకేసు మోపఁ బడినది. దీనిపైన దేశంలోగల పెద్దలు-రాజకీయ వాదులు-పండితులు సభలుచేసి, కేసు వదులుకో మని ఒత్తిడి చేసినారు. కేసు ఉపసంహరించు కొన్నారు.

ఈలోపల శృంగార పద్యాలచోట చుక్కలు బెట్టి మనప్రబంధాలు వచ్చినవి. 1937లో రాజ గోపాలాచారి కాంగ్రెసు ప్రభుత్వంగూడ; ఈ విషయం పట్టించుకోలేదు. 1947 లో ఆంధ్రకేసరి ప్రకాశం పంతులు ప్రభుత్వం ఈ అంశమును తొల గించినది.

నేటిక్షీణస్థితి

ఇట్లా నూటఇరవై ఏండ్లు పెరుగుదల చూసి, 1000 పుస్తకాలు వెలువరించి, హిందూధర్మాని భాషాదేవులను సేవించిన వావిళ్ళ ప్రచురణకు కడగండ్లువచ్చి దాకీర్తి దీపం ఆరిపోతున్నది.

శాస్త్రి ఒకరిని దత్తు తీసుకున్నట్లు ఒక వ్యాజ్యం వచ్చినది. ఈ లోపల విద్దలులేని భర్త మరణా నంతరం, భార్యకు అస్తి అంతా సంక్రమించే శాసనం వచ్చినది. దీనితో శాస్త్రి భార్య-సుబ్బమ్మ సంస్థను స్వాధీనంచేసుకొని, ధర్మసంస్థగా వ్యవహ రిస్తూ, తన చెల్లెలి అల్లుడికి స్వాధీనం చేసినది. ప్రచురణలు వస్తూనేవుండినవి.

దత్తస్వీకారపు కేసు కొట్టివేయబడినది. శాస్త్రి ఇంకొక చెల్లెలుకొడుకు, సంస్థ బాగా జరగడం లేదని, ధనం దుర్వినియోగం అవుతున్నదని, మద రాసు కోర్టులో దావా చేసినాడు. విచారణలో ఆబందరలు జరిగినవని రుజువైనది. భార్య చని పోయినది. శాస్త్రి ఎల్లు శా స్త్ర రీ త్యా సరిగాలేదని, ఎక్కువభాగం సంక్రమించే సంగతి స్పష్టంగా లేదని, సంస్థ ప్రభుత్వ స్వాధీనం (ఎ స్ చీ జ్) అయిపోయినది.

బ్యాక్సులు చాలా బాకీగా నిలిచిపోయినవి. ప్రభుత్వ రిసీవరు ప్రచురణాలయాన్ని, స్థిరాస్థిని అంతా స్వాధీనం చేసుకొని పుస్తకాలు-ప్రెస్-ఇండ్లు అమ్మి ప్రభుత్వ బాకీలను చెల్లువేసుకొంటున్నాడు. ఇట్లా పోను మిగిలింది, తమిళనాడి ప్రభుత్వ పొక్కసంలో లీనమైపోతున్నది. ఆంధ్రులసంస్థ నామరూపాలు లేకుండాపోతున్నది.

★

జంట థియేటర్లు

నెల్లూరు

ఫోన్ నెం. 1512

ఇది "ఉగాది" శుభసమయం! తెలుగువారి వెలుగుల ముంగిట
కొత్త వీడాది నవ్వే విలాస సమయం! ఆనందాల పందిట
అందరికీ ఆశలపూలు అందించేవేళలో

రసమయ జగతిలో రమణీయ రూపాలు

రాధా మాధవులు

థియేటర్ల జగతిలో కమనీయ శిల్పమూర్తులు

'రాధామాధవ్' (జంట థియేటర్లు)

నెల్లూరి సిగలోని జంట వెన్నెల పూలలా (రాధామాధవ్ థియేటర్లు)

పినాకిని తీరంలో రెక్కలు ముడిచి వాలిన జంట వెన్నెల పులుగుళ్లా కళాభిజ్ఞులైన,
ప్రేక్షక మహాశయులకు. ఆదరాభిమానాలతో

ఉగాది శుభాకాంక్షలు

అందిస్తూ స్వాగతాంజలి సమర్పిస్తూ నిలిచి

ఒక సొగసరి "రాధ", ఒక గడుసరి "మాధవ్" థియేటర్లు.

డేగా రామగోపాలరెడ్డి Ex. M.L.C.
మేనేజింగ్ పార్ట్‌నర్.

సాహిత్య పత్రికారంగంలో నెల్లూరి కీర్తిపతాక-
పూండ్ల రామకృష్ణయ్య సారస్వతసేవకు శాశ్వతప్రతీక

అముద్రిత గ్రంథచింతామణి

డాక్టర్ కాళిదాసు పురుషోత్తం ఎం. ఏ., పిహెచ్. డి.

ఆంధ్రదేశంలో పత్రికోద్యమం గత శతాబ్దిలోనే ఆరంభమైనా, అనాటి తొలిపత్రికల అన్వాలకూడా మిగలకుండా పోయింది. తొలి తెలుగు పత్రిక విషయం ఈ నాటికీ వివాదాస్పదంగానే ఉండిపోయింది. నెల్లూరు మండల పత్రికోద్యమం కూడా ఇందుకు భిన్నంగాలేదు. 1865 ప్రాంతాలలో దంపూరు నరసయ్య మొదలగు వారిచేతుల్లో పురుడు పోసుకున్న నెల్లూరు పత్రికోద్యమానికి సంబంధించిన తొలిదాఖలాలేవీ ఈనాడు మిగలలేదు. ఇప్పుడు లభ్యమయ్యే నెల్లూరు తొలి తెలుగు పత్రిక పూండ్ల రామకృష్ణయ్యగారి 'అముద్రిత గ్రంథ చింతామణి.'

అయితే ఈ ఒక్కవిషయం చేతనే ఈ పత్రిక స్మరణీయమంకాదు. 19వ శతాబ్ది చివరి పాదంలో ఆంధ్రదేశంలో సాగిన భాషాకృషికి, సారస్వత సంచలనానికి, చెలరేగిన పండిత వివాదాలకూ అముద్రిత గ్రంథ చింతామణి పట్టిన దర్పణం. ఆనాటి సారస్వతేయుల అభిరుచులకూ విమర్శనా పద్ధతులకు ఈ పత్రిక కంటె మరొక సజీవ సాక్ష్యం లేదు. ఆనాటి సాహితిపరులందరూ ఏదోవిధంగా ఈ పత్రికతో సంబంధం పెట్టుకున్నవాళ్ళే; ఈ పత్రికలోరేగిన వివాదాలలో పాల్గొన్నవాళ్ళే. కొందరు కవులు, రచయితలు ఈపత్రికలో తమ రచనలు ప్రకటించి, సుప్రసిద్ధులయ్యారు. వారికీర్తికి ఈ పత్రిక ఒక సోపానమయింది.

1885 నుండి దాదాపు 20 ఏళ్ళు ఈ పత్రికా వ్యవసాయం సాగింది. రామకృష్ణయ్యగారు ఈ సాహిత్యసవన నిర్వహణమే తమ జీవితాశయంగా చేసుకున్నట్టు కన్పిస్తుంది. ఆయన 28 వ ఏట ఆరంభించి, చివరిదాకా పత్రికను కొనసాగిస్తూనే వచ్చారు. పత్రికను కొనసాగించేందుకు తగినంత సాధన సంపత్తులున్నవారు కారాయన. ఏ రోజుకా రోజు ఇల్లు గడవడమే కష్టంగా ఉన్న ఆర్థిక స్థితిలో ఉన్నారు. అయినా ఆ పేదరికమూ, కష్టాలూ ఒక లెక్కలోకి రాలేదు. సంపన్నుల సహాయంతో, మిత్రుల సహకారంతో అముద్రిత గ్రంథ చింతామణిని నిర్వహించారు. ఈ నాటికీ, పండితులు, పరిశోధకులు చిన్నదానికి, పెద్దదానికి అముద్రిత గ్రంథ చింతామణిని ఆకరగ్రంథంగా ఉపయోగించుకుంటూనే ఉన్నారు. గత శతాబ్ది తుకీయపాదంలోని ఆంధ్ర సాహిత్య వికాసాన్ని పరిశీలించగోరేవారికి అముద్రిత గ్రంథ చింతామణి ఒక గొప్ప ఆకరగ్రంథం.

1865 ప్రాంతాలకే తెలుగు వృత్తాంత పత్రికలలో సారస్వత విషయాలు, మత విషయాలు చోటు చేసుకున్నాయి. బళ్ళారి నుండి వెలువడే 'యక్షిణి' అనే పత్రికను తమ బాల్యంలో ఎంతో ఆసక్తికో చదివినట్లు వీరేశలింగం పంతులుగారు పేర్కొన్నారు. 'దివ్వ య సూరి మొదలగువారు ముద్రించుచుండిన సుజనరంజని'లో విద్యాసార స్వత విషయాలు అనేకం ఉండేవని తెలుస్తూంది. కొక్కొండ వెంకటరత్నం పంతులుగారు 1871లో ఆంధ్రభాషా సంజీవనిని ప్రారంభించి పన్నెండేళ్లు నడిపారు. ఆ రోజుల్లోనే బందరునుండి పురుషార్థ ప్రదాయిని, స్వధర్మప్రకాశిని మొదలైన పత్రికలు వెలువడుతున్నాయి. రాజమహేంద్రవరం నుండి వీరేశలింగం పంతులుగారు వివేకవర్ధినిని నడిపారు. కాకినాడ, విశాఖపట్నం, మద్రాసు మొదలగు పట్టణాలనుండి అనేక పత్రికలు వెలువడుతూండేవి. అనాటి ఈ పత్రికోద్యమమే నెల్లూరి వారికికూడా ప్రేరణనిచ్చి ఉండాలి. కలెక్టరాఫీసు ఉద్యోగి అయిన ఉల్లిగొండం రామచంద్రరావనే మధ్యవండితులొకరు 1882 లో నెల్లూరులో విద్యార్థి కల్పభూజమనే పత్రికను ప్రారంభించి కొద్దికాలం నడిపారు. ఇదే నెల్లూరులో పుట్టిన తొలి సారస్వత పత్రిక. ఈ పత్రిక 1883లో నిలిచిపోయింది. పన్నెండేళ్ళు అవిచ్ఛిన్నంగా నడచిన 'ఆంధ్రభాషాసంజీవని'కూడా ఆయేడే ఆగిపోయింది.

తర్వాత సాహిత్యానికే అంకితమైన పత్రిక మళ్ళీ ఒకటి కొనసాగితే బాగుంటుందనే అభిప్రాయం పూండ్ల రామకృష్ణయ్యగారికి కలిగి ఉండాలి. పైగా ఉల్లిగొండం రామచంద్రరావు ప్రేరణ, తోడ్పాటు ఆయనకు ఉంది.

అముద్రిత గ్రంథ చింతామణి ప్రారంభించేనాటికి రామకృష్ణయ్యగారికి పట్టుమని పాతికేళ్లు కూడా లేవు. □ అప్పర్ ప్రైమరీ స్కూలు విద్యాభ్యాసం ముగిసినతర్వాత, ఆయన స్వయంకృషితో తెలుగులో 'నిరూఢమగు' సాహిత్యాన్ని గడించారు. జన్మతో కొంచెం నత్తి వచ్చినా, పుస్తకాలు 'నిరంకుశధారతో' చదివేవారు. అదేవిధంగా ఉపన్యసించేటప్పుడూ ఆయనకు నత్తి అడ్డం వచ్చేది కాదు. అప్పుడప్పుడే జీవితంలోకి అడుగు

□ 1860 జూలై, 14 రామకృష్ణయ్యగారి జననం. నెల్లూరుకు సమీప గ్రామం దువ్వూరు స్వగ్రామం. నియోగి బ్రాహ్మణుడు.

With the best compliments from:

M/s. BALAJI AGENCIES And INDUSTRIES

15/529 R. R STREET, NELLORE-1

Phone No. 1049

Distributors INTERNATIONAL TRACTORS, LAMBRETTA, MAC SCOOTERS and TRI-WHEELERS

Phone Nos 780 & 790 Grams: EXTRACTION

INDIA OILS & FERTILISERS CORPORATION

NAVALAKH GARDENS, NELLORE-2 (A. P.)

Producers and Exporters of Rice Bran oil, Neem oil, De-oiled Rice Bran and De-oiled Neem Cake.

పెరుతున్న రామకృష్ణయ్యగారికి హిందూ వర్నాకులర్ స్కూల్ ఆంధ్ర పండితులు ఒదయర్ పిర నాగయదేవరతో స్నేహం కుదిరింది. * ఇద్దరూ కలసి 1885 జూన్ 1వ తేదీన 'అముద్రిత గ్రంథ చింతామణి'ని ప్రకటించారు. ఈ పత్రిక 16 పుటలతో వెలువడేది. మొదటి నాలుగు పుటలలో వ్యాకరణాది శాస్త్ర విచారం, గ్రంథవిమర్శ సమస్యాపూరణం, వసుచరిత్ర మనుచరిత్రాది ప్రాచీన ప్రబంధములందలి కఠినపద్యములకు అర్థ నిరూపణము, భిన్నప్రతులలో పాఠాంతరములున్నచో కవిహృదయ నిర్ధారణ, లక్షణ విరుద్ధములగు శబ్ద సమాసములకు ఆక్షేపణ, పూర్వపక్ష సిద్ధాంతము, చాటు పద్య ప్రచురణ, విద్యా విషయికమైన లేఖలు మున్నగు అనేకాంశాలు ప్రచురించేవారు. తక్కిన పుటలలో అముద్రిత గ్రంథాలను సేకరించి, పరిష్కరించి ముద్రించేవారు. నిరాదరించబడి నశించిపోతున్న తాళపత్ర గ్రంథాలను సముద్ధరించడం ఈ పత్రిక ప్రధానాశయం. ఈ విషయాన్నే—

జనని బిడ్డగ నము
ద్రిత సద్గ్రంథముల సేకరించి కడు పరి
వ్కృతముగావించి యధా
మతి పత్రికగ గూర్చెదము క్రమంబుగ వానిన్.

అని మొదటి సంచికలోనే చెప్పుకున్నారు.

అముద్రితగ్రంథ చింతామణి మొదటి రెండేళ్లూ అతిష్టంగా కొనసాగింది. ఆటుతర్వాత రామకృష్ణయ్యగారు రోగగ్రస్తులైనారు. అయిదారునెలలు ఆయన జీవితాశ బిడిదిపెట్టి, మంచం పట్టడంవల్ల మూడోసంవత్సరం ప్రచురణ కొనసాగలేదు. స్వస్థత చేకూరిన తర్వాత 1887 అక్టోబరులో మూడో సంపుటం ఆరంభించినా అనేక అవాంతరాలు వచ్చిపడ్డాయి. సహాయంగా ఉండిన వీరనాగయ కవి, పత్రికవల్ల ఏ సహాయమూ లేదని నెల్లూరు విడిచిపెట్టిపోయారు. ఈ అదనులోనే రామకృష్ణయ్యగారిపై సివిల్ వ్యాజ్యం ఒకటి వచ్చిపడింది. అది పూర్తయేటప్పటికి ముద్రాక్షరశాలాధిపతి మరణించాడు. ఇన్ని ఆపదలు గడచి, మూడో సంపుటాన్ని 1890 డిసెంబరుకు పూర్తిచేశారు. ఈ కాలంలోనే రామకృష్ణయ్యగారికి ఇంకో సమస్య వచ్చిపడింది. తమ రచనలు ప్రచురించడంలేదని, వృత్తాంతాలు సరిగా వెయ్యడంలేదని కొందరు చందాదారులు పత్రిక పైకి కినుక వహించారు. వార్తలు ప్రకటించకపోతే పత్రిక వన్నెకెక్కదని చందాదారులు, మిత్రులు సలహా యిచ్చారు. ఏమి పాలుపోక, పత్రికాపోషకులలో ఒకరూ, ఆనాటి సుప్రసిద్ధ హైకోర్టున్యాయవాది, సాహితీ బంధువూ అయిన రావు బహదూర్ వనపాక అనంతాచార్యులను రామకృష్ణయ్యగారు సంప్రదించారు. ఆయన 'వృత్తాంతాది విషయముల నిందు ప్రాయ వలదనియు నిట్టి విద్యావిషయిక పత్రిక యొకటి యుండవలయుననియు నింగ్లీషుభాషయందు "ఆథీనియం" అను దీనింబోలు పత్రిక యొకటి వెలయుచున్నదని' దానిమాదిరే దీన్ని నడపమని ఆదేశించారు. వృత్తాంతాపేక్షకులు 'ఆంధ్రప్రకాశిక'ది పత్రికలు చూచుకుంటారని అయన సలహా యిచ్చారు. అంతట వార్తలు ప్రాయకూడదని, అముద్రితగ్రంథ చింతామణిని విద్యావిషయ పత్రికగానే కొనసాగించాలని రామకృష్ణయ్యగారు తీర్మానించుకున్నారు. "ఎన్ని విఘ్నములు గలిగినను మా శరీరయాత్ర యంతయు నిందే గడుపవలయునని నిశ్చయించుకొని నారము" అని పత్రికలో ప్రకటించుకున్నారు. 1891 జనవరినుండి నాలుగవ సంపుటి ఆరంభమైంది. ఆ నాటినుండి రామకృష్ణయ్యగారు అమరణం పత్రికా ప్రకటన, పుస్తక ప్రచురణలకే జీవితాన్ని అంకితం చేశారు.

రామకృష్ణయ్యగారు ఒకవైపు పత్రికను కొనసాగిస్తూ, మరొకవైపు తాళపత్రాలను పరిష్కరించి పుస్తక ప్రచురణ చేస్తూవచ్చారు. మిత్రవిందా పరిణయము, హరిశ్చంద్ర నలోపాఖ్యానము, తిమ్మన భర్తృహరి నీతిశతకము, ప్రబంధరాజ వేంకటేశ్వర విలాసము, చంద్రాంగద చరిత్రము, భోగినీదండకము, ఉత్తర హరిశ్చంద్రోపాఖ్యానము, వసుంధరా పరిణయము, యాదవ రాఘవ పాండవీయము మొదలైన ప్రాచీన గ్రంథాలను పరిహరించి, చక్కని పీఠికలనువేర్చి అచ్చువేశారు.



డాక్టర్ కాళిదాసు పురుషోత్తం

ఈ విధంగా అముద్రిత గ్రంథాలను ముద్రించడమనే తమ పత్రిక ప్రధానాశయాన్ని సార్థకంచేసుకున్నారు. ఈ గ్రంథాలకు రామకృష్ణయ్యగారు వ్రాసిన సుదీర్ఘమైన పీఠిక అయన పరిశోధనా దృష్టికి, పాండిత్యానికి నిదర్శనాలు. తాళపత్ర గ్రంథాల సేకరణ, పాఠ పరిశోధన ఆయనకు వినోదాలు. మద్రాసు వెళ్ళినప్పుడల్లా ప్రాచ్యపరిశోధనాలయంలో అడుగుపెట్టకుండా వచ్చేవారు కాదు. ప్రతిపుస్తకాన్ని పరిష్కరించే ముందు అనేక వ్యాకృతప్రతులను సంపాదించేవారు. సందేహనివృత్తి కోసం ఎక్కడెక్కడికో వ్రాసి పాఠభేదాలు తెప్పించుకునేవారు. "ఆ మూల్య గ్రంథములకంటె వానిఁ బూండ్ల రామకృష్ణయ్య వారొనర్చిన పీఠికలు మిక్కిలి వక్కగానున్న" వని కొక్కొండ వెంకటరత్నముపంతులు ప్రశంసించారు.

మండపాక పార్వతీశ్వరకవికి రామకృష్ణయ్యగారిచ్చిన ప్రాముఖ్యం మరెవ్వరికీ ఇవ్వలేదు. అర్వాచీన కవులలో ఓగిరాల జగన్నాథకవి కవిత్వమూ, పార్వతీశ్వరశాస్త్రి కవిత్వమూ ఆయన ఎక్కువగామెచ్చినవి. శ్రీమత్ త్రైపదేంద్ర గురుచరిత్రము, ప్రబంధ సంబంధ బంధనగ్రంథము, శ్రీ కృష్ణాభ్యుదయము మొదలగు పార్వతీశ్వరకవి కృతులను ప్రచురించారు. పార్వతీశ్వర కవి ఆత్మకథను, హరిహరేశ్వర శతకమును పేర వ్రాయించి అచ్చువేశారు. ఆయన జీవితాన్ని, కృతులను అముద్రిత గ్రంథ చింతామణిలో

---

* వీరనాగయ వీరశైవ మతస్థుడు. 15-7-1875లో నెల్లూరు హిందూవర్నాకులర్ స్కూలులో సంస్కృతాంధ్ర పండితుడుగా ప్రవేశించాడు. శివరాత్రి మాహాత్మ్యమనే చిన్న ప్రబంధాన్ని వెంకటగిరి ప్రభువు కంకితం చేశాడు. 1880లో గవర్నర్ బకింగ్‌హామ్ నెల్లూరు వచ్చినపుడు "శ్రీ బకింగ్‌హాం సింహపురీ సందర్శన"మనే చిరుకావ్యాన్ని రచించాడు. పిదుపర్తి సోమన బసవపురాణాన్ని పరిష్కరించి, సంస్కృతంలో ఒక పీఠిక వ్రాశాడు. వావిలపాడు తాలూకా శివరామపురమను స్వగ్రామంలో ఖరసంవత్సర ఫాల్గుణ మాసంలో శివసాయుజ్యాన్ని పొందాడు.

ఉగాది శుభాకాంక్షలతో

గృహాలంకారములు, గృహోపకరములు మీకు
ఏమి కావలయునన్న మా షో రూమునకు
విచ్చేయండి

PHILIPS
WORLD-CLASS
STEREO SYSTEM



ఫిలిప్స్ రేడియోలు, ట్రాన్సిస్టర్లు
స్టీరియో రికార్డుప్లేయర్లు
హెచ్. యం. వి. గ్రామ్‌ఫోను రికార్డులు,
రికార్డు ప్లేయర్లు
అల్వా: రెఫ్రిజిరేటర్లు
ఉషా: కుట్టుమిషన్లు
ప్రెస్టీజ్: ప్రెషర్ కుక్కర్లు
సుమ్మిత్, బజాజ్, రాలీస్ మిక్సర్లు
ఉషా, ఓరియంట్, రాలీస్ ఫ్యామిలి ఫ్యానులు

PHILIPS

బాబు ఎలక్ట్రానిక్స్

కాపువీధి - నెల్లూరు.

పూండ్లవారు వ్యాసంగా వ్రాశారు. సమకాలికులైన వడ్డాది సుబ్బరాయుడుగారి ముకుంద శతకాన్ని, మచ్చ వెంకటగిరి శుద్ధాంధ్ర నరోష్ట్య నిర్వచన శకవరిత్రాన్ని, మండపాక పార్వతీశ్వరకవి కుమారుడు కామశాస్త్రి ప్రాస్తావిక పద్యాలను ప్రచురించారు. ఇట్లా ఆయన ప్రచురించిన గ్రంథాలింకా పేర్కొనదగ్గవి చాలా ఉన్నాయి.

రామకృష్ణయ్యగారు స్వయంగా ఏ గ్రంథమూ రచించినట్లు లేదు. ఆయన అముద్రిత గ్రంథచింతామణిలో అవ్వవప్పుడు కొన్ని పద్యాలు వినోదంగా వ్రాశారు. వావిలికొలను సుబ్బారావు గౌరవపురస్సరంగా ఒక 'గణమాల'ను వ్రాశారు. ఇవే ఆయన పద్యాలు.

రామకృష్ణయ్యగారికి చాటు పద్యాల సేకరణపై మంచి ఆసక్తి ఉండేది. వంద పైచిలుకు చాటు పద్యాలు సేకరించి అముద్రిత గ్రంథచింతామణిలో ప్రచురించారు. ఆయనప్రకటించినచాటుపద్యాలలో కొన్ని వేటూరివారి సంకలనంలోనూ, మరికొన్ని దివాకర్లవారి సంకలనంలోనూ చోటుచేసుకున్నాయి. పూండ్లవారిని మాత్రం చాటుపద్య సంకలనకర్తగా ఎవరూ స్మరించలేదు. 'ఆరింటికి తా' అను వ్యాసంలో తిట్టు కవిత్వాన్నిగూర్చి వ్రాస్తూ, అప్పకవి మొదలైనవారు ఉదాహరించిన తిట్టు పద్యాలన్నిటిని వెలికితీసి చూపించారు. ఈ వ్యాసాన్ని సాహిత్య ఎకాడమీవారు తమ వ్యాస సంపుటిలో ముద్రించుకున్నారు. ※

అముద్రిత గ్రంథ చింతామణి ఆది లోనే వెంకటగిరి ప్రభువు రాజగోపాల కృష్ణయాచేంద్రుని ఆదరాన్ని సంపాదించుకుంది. వెంకటగిరి వారితో పాటు నూజివీడు, ముత్యాలంపాడు మొదలైన జమీందార్లు అముద్రిత గ్రంథచింతామణి పోషణ బాధ్యతను వహించారు. వీరితోపాటు రావుబహదూర్ పనప్పాకం అనంతాచార్యులు, బెజవాడ రామచంద్రారెడ్డి, ధర్మవరం రామకృష్ణమాచార్యులు, కోలావలం శ్రీనివాసరావు, సమర్థి రంగయ్యసెట్టి, అయ్యనకోట పార్థసారథిసెట్టి, నరహరి రాజామణిసెట్టి మొదలగు సాహితీపరులు, విద్యాధికులు పోషకులుగా ఉన్నారు. ఇంతమంది అండ ఉన్నా ఈ పత్రిక ఆర్థికస్థితి ఏనాడూ సుకరంగా ఉన్నట్లులేదు. ఈవిషయాన్నే రామకృష్ణయ్యగారిట్లా వ్రాశారు. "ఇది వృత్తాంత పత్రిక కానందున ఎల్లరకు సుబోధకముకాదు.



పూండ్ల రామకృష్ణయ్య

దీనిప్రాశస్త్యముగోరువారు సహజముగ పండితులే. కాకీపడినందుననే పండితులకు పత్రిక పంపకుండుట సరసము కాదుగద. ఒక్క భాషాభిమానియగు జమీన్‌దారు గారికి దీని స్థితిగతుల విన్నవించి యున్నారము." వెంకటగిరి జమీందారు రాజగోపాలకృష్ణ, ఆయన తమ్ముడు వెంకటకృష్ణయాచేంద్రుడు, బుచ్చిపోలు జమీందారు, మొదలగువాళ్లు అముద్రిత గ్రంథచింతామణి అప్పులపాలై పోకుండా కాపాడారు. వీరిచ్చిన ఆర్థిక సహాయం వల్లనే రామకృష్ణయ్యగారికి ఆ చివరిరోజులలో గొప్ప ఆత్మస్థైర్యం ఏర్పడినది.

వెంకటగిరివారికి రామకృష్ణయ్యపై గొప్ప అభిమానం ఉండేది. ఆయన "చరమస్థితిలో స్మృతిదప్పి యుండినటులనిని యపుడును శ్రీవారు కొంత ద్రవ్యము సహాయమొసంగి శ్రీ వెంకటగిరి రాజావారు పంపినారని దిక్కులు పిక్కటిల్లునట్లు ముమ్మూర్షువునకుగూడ శ్రవణగోచరమగునట్లు పెద్ద ధ్వనితో వారి చెవిలోజెప్పుమని యాజ్ఞచేసిరి". ఆంధ్ర కవిపండిత సంఘాన్ని రామకృష్ణయ్యగారు వేదంవారికోకలిసి ఎదుర్కొన్నప్పుడూ పరోక్షంగా ఈ రాజాగారే మాటకూ మంచికీ అండగా నిలచారు. ※

వేదం వేంకటరాయశాస్త్రి, వీరేశలింగం పంతులు, కొమర్రాజు వెంకటలక్ష్మణరావు, వెల్లాల సదాశివశాస్త్రి, వావిలికొలను సుబ్బారావు, ధర్మవరం రామకృష్ణమాచార్యులు, వడ్డాది సుబ్బరాయుడు, నడకుదుటి విరాజు, కొక్కొండ వెంకటరత్నంపంతులు, గురజాడ రామమూర్తి, నాగపూడి కుప్పస్వామయ్య మొదలగు అనాటి తెలుగు కవిపండిత సంఘమంతా అముద్రిత గ్రంథచింతామణిలో ఎప్పుడో ఒకప్పుడు రచన చేసినవారే. మండపాకవారినిగూర్చి చెప్పనేపనిలేదు. అముద్రిత గ్రంథచింతామణి పుటలలో పాతికభాగం ఆయన పద్యమాలికలకే కేటాయించారంటే అతిశయోక్తికాదు. పార్వతీశ్వరకవికీ పూండ్లవారికి తటవర్ణ బిందుపూర్వక యతివిషయంలో అభిప్రాయభేదం వచ్చి, ఆఖరకు వారి మిత్రత్వానికే భంగం కలిగేంతదూరం వరకూ వచ్చింది. వావిలికొలను వారు, ధర్మవరంవారూ అముద్రిత గ్రంథచింతామణివల్ల అధికంగా ప్రజ్ఞాధాన్ని పొందినవారే.

కొక్కొండవారి విశ్వేశ్వరీయాన్ని రామకృష్ణయ్యగారు ఎంతో సహృదయంతో సమీక్షించినా, ముందుగానే తమకు కలిగిన సందేహాలను పంతులుగారికి సముఖంలో వినిపించినా, ఏ సమాధానమూ చెప్పక పరుషంగా సంజీవనిలో సమాధానం చెప్పడంతో అది పెద్ద యుద్ధంగా

※ తిట్టుకవిత్వంపై పుస్తకం వ్రాసి అకాడెమి బహుమతి పొందిన శ్రీ రావూరి దొరస్వామిశర్మగారివ్యాసాన్ని చూచినట్లులేదు. చూచి ఉంటే పూండ్లవారు సేకరించి, ఉదాహరించిన "ఊరునాకు క్రొత్త, ఊరికినేగ్రొత్త! మాలొత్త నీ విమానమెత్త" అన్న పద్యశకలాన్ని విడిచిపెట్టి ఉండేవారుకాదు.

※ కవిపండిత సంఘ చరిత్ర తత్త్వము అన్న పుస్తకాన్ని శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి, కోవూరు సుబ్బరామయ్య, గుండ్లపూడి సుబ్బయ్య, సి. దొరసామయ్య కలిసి 1899 లో ప్రకటించారు. ఆంధ్ర కవిపండిత సంఘ ప్రతారణము అన్న పుస్తకాన్ని 1899 లోనే మంగు వెంకట రామానుజరావు ప్రచురించాడు. ఈ రెండుపుస్తకాలు పూండ్లవారి వర్ణాన్ని సమర్థిస్తూ వ్రాసినవి. వీటి ప్రచురణకు ఆర్థికసహాయం వెంకటగిరి వారు చేసినట్లుంది. ఇప్పటికీ ఈ పుస్తకాలు వందలసంఖ్యలో వెంకటగిరి వారి సరస్వతీనిలయ గ్రంథాలయంలో మూలుగుతున్నాయి.

గృహనిర్మాణమునకు. గృహాలంకరణకు
మీరు మద్రాసు పోనక్కరలేదు

మావద్ద ప్లష్ డోర్సు. సన్‌గ్లాస్ లేమినేటెడ్ షీట్లు, ఇండికార్ లేమినేటెడ్ షీట్లు, టేక్‌వుడ్ ప్లైవుడ్ షీట్లు, రోజ్‌వుడ్ ప్లైవుడ్ షీట్లు, కమ్మర్షియల్ ప్లైవుడ్ షీటు

M. M. FOAM ప్రపంచ పాలిష్

ఇండియా ప్లైవుడ్ కంపెనీవారి బ్లాక్‌బోర్డులు, ప్లైవుడ్ రకాలు, వెస్ట్ ఇండియా కంపెనీవారి వాటర్‌ప్రూఫ్ ప్లైవుడ్ షీటు మీరు కోరినసైజులలో తక్కువ రేట్లకు మావద్ద లభించును.

M. M. FOAM కంపెనీవారి పరుపులు, దిండ్లు, కుర్చీసీట్లు, **DUNLOP** కంపెనీవారి పరుపులు, దిండ్లు, కుర్చీసీట్లు, **U FOAM** కంపెనీవారి పరుపులు, దిండ్లు కంపెనీ రేట్లకే యివ్వగలవారము.

మాధవయ్య ఫర్నిచర్ షాప్

ట్రంకురోడ్డు - నెల్లూరు.

With the best Compliments of :-

Sarada Fancy & Kerogas Stoves

శారదా ఫ్యాన్సీ అండ్ కిరోగ్యాస్ స్టోవ్స్

రూం. నెం. 20. జె. వి. మున్సిపల్ బిల్డింగ్సు

ట్రంకురోడ్డు - నెల్లూరు-1.

మావద్ద అతితక్కువ ఖర్చుతో ఎక్కువ ఫలితమునుపొందు కిరోగ్యాస్ స్టౌలు మరియూ అన్నిరకముల ఫ్యాన్సీ వస్తువులు లభించును.

మారింది. ఇవివైవులా వాదాలు, ప్రతివాదాలు, దూషణలు జరిగాయి. కట్టకుంది వారన్నట్టు, ఆ విషయాలన్నీ మనసుపై తెచ్చుకోవడంకూడా తగదన్నంతదూరం పోయాయి. వావిలికొలను సుబ్బారావు, ఆర్. వెంకటసుబ్బయ్య, ధర్మవరం మొదలగువారు లోపల్లోపలే పూండ్ల వారిని ఈ వివాదంలో ప్రోత్సాహపరిచారు. పైకిమాత్రం తటస్థంగా ఉన్నట్లు నటించారు. అయితే కథ అడ్డం తిరిగింది. కోలాచలంవారి నాటకాలన్నీ అముద్రిత గ్రంథచింతామణిలో క్షీణంగావిమర్శింపబడ్డాయి. వావిలికొలనువారి కుమారాభ్యుదయాన్ని విమర్శిస్తూ రొద్దం వానుమంతరావు వ్రాసిన విమర్శ గ్రంథాన్ని రామకృష్ణయ్యగారు ప్రకటించారు. ఆర్. వెంకటసుబ్బయ్యగారు పరిష్కరించిన కాళహస్తి మాహాత్మ్య పరిష్కరణపై వేదంవారు రచించిన విమర్శ గ్రంథాన్ని అయన ప్రకటించారు. ఇట్లా అనాటి సమకాలిక పండితులు, కవులు వేదం వారితోపాటు, రామకృష్ణయ్యగారికీ బద్ధశత్రువు లయ్యారు.

వేదంవారు నాగానంద నాటకంలోనూ, ప్రతాపరుద్రీయ నాటకంలోనూ పాత్రోచితభాషను ప్రవేశపెట్టారు. కొక్కొండవారు, ధర్మవరంవారు, వావిలికొలనువారు, కోలాచలంవారు, ఆర్. వెంకటసుబ్బయ్యగారు అందరూ ఏకమై పాత్రోచితభాష వనికిరాదనిపించే ఉద్యమం ఆరంభించారు. 1897లో బళ్ళారిలో ధర్మవరంవారి సారథ్యంలో తొలిఆంధ్ర కవి పండిత సంఘసమావేశం జరిగింది. ఈసభకు 82మంది ప్రతినిధులు హాజరైకే అందులో వేదం వేంకటరాయశాస్త్రి, పూండ్ల రామకృష్ణయ్య, నేలటూరు పార్థసారథయ్యంగారు, కోవూరు సుబ్బరామయ్య, అయ్యనకోట పార్థసారథిసెట్టి మొదలగువారు నెల్లూరువారు, ఈ సమావేశంలో అసలు రంగు బయట పడకపోయినా, కృతివిమర్శనోపసంఘాన్ని ఈ పండిత సంఘం ఏర్పాటు చెయ్యాలనే ఆలోచన మద్రాసులో రెండోపండిత సభ జరిపేలోపలే, అప్పుడప్పుడూ సెలవేస్తూ వచ్చింది. కృతివిమర్శనోప సంఘాన్ని ఏర్పాటు చేసి, ఆ సంఘంచేత కృతివిమర్శ చేయించాలని, తద్వారా వేదంవారి, రామకృష్ణయ్య విమర్శలకు అడ్డుకట్ట వెయ్యాలని ధర్మవరంవారు ఆలోచన చేశారు.

1888-89లో రెండవ మహాసభ మద్రాసులో జరిగింది. ఆనాటి పండితుల నిజరూపాన్ని పూండ్లవారు 'అముద్రిత గ్రంథ చింతామణి పత్రికాధిపతికి వ్రాయబడిన విద్యావిషయికమైన లేఖలు' అనే చిన్న పుస్తకాన్ని అచ్చువేసి బయట పెట్టారు. వావిలికొలను సుబ్బారావు, ధర్మవరం రామకృష్ణశాస్త్రి, ఆర్. వెంకటసుబ్బయ్య మొదలగువారు కొక్కొండవారిని పరిహసిస్తూ, తపకు అంతరంగికంగా వ్రాసిన 85 లేఖలను అందులో ప్రకటించారు. ఈ చిన్న పుస్తకం పండితులలోని నైచ్యాన్ని, రెండునాల్కల ధోరణిని చక్కగా బయట పెట్టింది. అంతటితో పూండ్లవారి విరోధులు నిరుత్తరులై పోయారు. మళ్ళీ నెల్లూరులో జరపాలనుకున్న మూడవ కవిపండితసభ జరగకుండానే నశించిపోయింది.

అముద్రిత గ్రంథచింతామణి జీవితంలో 1890-1900 మధ్యకాలం అత్యున్నతదశగా అనుకోవచ్చు. 1900 నాటికి పత్రిక కు మిత్రులకంటె శత్రువులే అధికమయ్యారు. దానికితోడు ఆర్థిక దుస్థితి. పత్రిక ప్రచురణ 1899 నాటికే కుంటువడసాగింది. రామకృష్ణయ్యగారి మాటలలోనే ఆనాటి పరిస్థితిని తెలుసుకోవచ్చు. "ఈ నడుమ మేము భాషావిషయమై విశేషముగ శ్రమపడుచునే యున్నారము. భాషను గాపాడవలయునని మా యుద్దేశముగాని దాని నాశనము గావింపవలెనని మా యభిప్రాయముగాదు. ఇది మా పత్రికా మయూఖమువలన మీకు గోచరించియుండునుగదా! కొందఱొక్కటిగాజేసి భాషయందు మాటువులు చేయవలయునని ప్రయత్నింపగా నది మంచిపని గాదని ప్రకటించినగాని లోకము మేలుకొనదని ఎంచి, మేము సొంతపనులైనమాని, భాషారక్షక విషయమై కాలముంగడిపితిమిగాని, దానిని వ్యర్థపరుపలేదు. మేము భాషాదేవతకై పడిన ప్రయాసమును సూర్యాలోకమను పత్రికయందు మీరు చూచియుండవచ్చును * భాషాసంజీవనివలె నీ పత్రికయు పండ్రెండేడులు నెగడి, స్వకీయ ద్వాదశాబ్ద మధ్యమున గొంతకాలము విశ్రామము గొనినను తాణిముత్తరత్నమువలె లలివెలయగల-



"వేదాద్రిశిఖరాన వెలిగిన్న జ్యోతి".

నెల్లూరు జిల్లాలోని వేదగిరి నరసింహస్వామి కొండమీదనుండి సూర్యోదయదృశ్యం

-ఫోటో: పి. జి. ఎన్. రెడ్డి

---

* అముద్రిత గ్రంథచింతామణి ఆర్థిక దుస్థితివల్ల 1899 ఆగస్టు మొదలు 1900 మార్చిదాకా వెలువడలేదు. ఈ కాలంలో మద్రాసునుండి ప్రకటింపబడే సూర్యాలోకమనే వారపత్రికలో రామకృష్ణయ్యగారు వ్రాస్తూవచ్చారు. ఈ వారపత్రిక వేదంవారికి సంబంధించినది.

స్థాయిలో, సౌకర్యాలలో అభ్యున్నతము

అత్యంతాధునికమూనైన మా

చంద్రభవన్ డీలక్స్

(స్వతంత్రపార్కు సమీపం - నెల్లూరు)

ఏర్ కన్డిషన్డ్ గదులుగల మాలాడ్జిలో

విడిదిచేయండి – హాయిని పొందండి!

ఫోన్: 1256

50

సంవత్సరాలుగా

నెల్లూరీయుల రుచుల తీర్చుతూ

సేవచేస్తున్న

చంద్రభవన్

(ట్రంకురోడ్డు - నెల్లూరు)

కాఫీ భోజనశాల

ఫోన్: 362

పండుగలలో పబ్బాలలో పలుకరిస్తూ

ఉగాది చేదునంతా తీసివేసే

మా శ్రేష్ఠమైన సేమియానే వాడండి. మా క్యాండిల్సు

క్రొత్తసంవత్సరంలో కోటివెలుగులు ప్రసాదిస్తాయి.

SRI BABA CANDLE WORKS

Manufacturers of : CANDLES & VERMICELI

Factory: 3/274 LAKSHMIPURAM, Office: 5/590 Stonehousepet, NELLORE-2.

Phone No. 1907.

దని నమ్ముచున్నాము''.''-యదృష్టమ్-తదృష్టమ్-దీనందరెరింగియే యుందురు. పుట్టుటగిట్టుటకేకాని వసుధాశ్రమములో నశించునని వ్యధపడుటకు కీర్తి పత్రికల విషయమడుగనేల. తన్నాశనమునకు మార్గము లనేకములు అట్టివానిలో నీ పత్రిక కిప్పుడు వచ్చెబాధ యొక్కటియయ్యె. అప్పుడిది తిరుగుడువడు నప్పుడైరైన జేటాది యాతనీయనదో నడుగంటుటకు సందియమేందుకు? ఈ పత్రికావరి గ్రహీతలలో పెక్కురు విద్యావంతులేకాని ధనవంతులుగారు, వచ్చుబడి చాలక యిది ఋణగ్రస్తమైనది. ఇదియు యిది పుట్టినదొట్టి యార్జించిన యార్జన. అర్థబలమే యంగబలము; మొదటిది తగ్గినచో నదే రెండవది తగ్గునని వేరుగ నుగ్గడింపవలయునా? ఉత్తమదాతలైన నీ యథమర్థతను దొలగించి దీని ముప్పు దప్పింతురుగాత.''

నెల్లూరులో వేదంవారికి రామకృష్ణయ్య వంటి అనుచరులున్నట్లే వ్యతిరేకులూ ఒక కూటమిగా ఏర్పడిఉన్నారు. 1899లో వెంకటగిరిరాజా ఉన్నత పాఠశాల పండితుడు కొమండూరు రామానుజశర్మ సంపాదకత్వాన 'వాగ్వల్లి' అనే మాస పత్రిక నెల్లూరులో ఏర్పడింది. ఈ పత్రిక 1901లోనే నశించిపోయింది. ఆ కొద్దికాలంలోనే వేంకటరాయ శాస్త్రి వ్యతిరేకుల కూటంలోచేరి అముద్రిత గ్రంథ చింతామణిపై విరుచుకు పడింది. పూండ్ల వారిని వెటకారాలుగా పరిహసించింది. పూండ్లవారు ఆ చివరి రోజుల్లో ఎదుర్కొన్న చిక్కులను, దుస్థితిని వాగ్వల్లి ఇట్లా వ్యంగ్యంగా ఎత్తిపొడిచింది. ''మా పత్రిక మాకు జీవనాధారముకాదు. ముద్రాక్షర శాలాధిపతులకు మేమప్పుపడి మొగముదప్పించి తిరుగుచుండుట లేదు. మా పత్రిక ఋణగ్రస్తాలు కాదు''.

వెంకటగిరివారి సహాయంవల్ల అముద్రిత గ్రంథ చింతామణి ఆగిపోకుండావచ్చింది. ఐనా కుటుంబ సమస్యలు, పేదరికం ఆయన్ను ఎంతగానో కృంగదీశాయి. ఆరోగ్యం నాశనమయింది. 1902మార్చిలో వేదంవారికి ఒక జాబులో తన అప్పటి పరిస్థితిని ఎంత దయనీయంగా వ్రాసుకున్నారో చూడండి. ''నేను రోగినైతిని. దూరము నడువలేను. ఎండ సోకగూడదు. ఎట్లు జీవించగలనో దిగులుగానున్నది. రాజైశ్వర్యములు వలసియున్నవి. ఆర్జన సున్న, కడుపుపాటు చిక్కుటలేదు. చిత్త చాంచల్యము మెండుగానున్నది. ఇందుచే బక్షవాయువు వచ్చునట్లు తోచుచున్నది. ఏది వచ్చినను ననుభవింపక తీరదుకదా!''

రామకృష్ణయ్యగారికి ఆనాటి పండితులందరితో సత్సంబంధాలుండేవి. ఉత్తర ప్రత్యుత్తరాలుండేవి. 1897లో విక్టోరియారాణి అరువదేళ్ళ పాలన పూర్తి అయిన సందర్భంలో రాజమండ్రిలో సభజరిగింది. చిలకమర్తి లక్ష్మీనరసింహం పంతులుగారు ఆ సభలో చదివిన ప్రశంసాపద్యాలు చింతామణిలో అచ్చుపడ్డాయి. ''నా పద్యములు చూచినతోడనే నాంధ్రదేశమున నానాభాగములనుండి బహూకరణ లేఖలు నాకు వచ్చినవి. 'అముద్రిత గ్రంథ చింతామణి' పత్రికాధిపతులగు పంతులుగారు నన్నును, నా కవిత్వమును మెచ్చుకొనుచు నెల్లూరునుండి యొకలేఖ వ్రాసిరి.'' అని చిలకమర్తివారు తమ జీవిత చరిత్రలో ప్రత్యేకంగా వ్రాసుకొన్నారు. ఇట్లా హార్దికమైన స్నేహసంబంధాలు కలిగిన వ్యక్తులెందెందరో ఉండేవారు. రాజా మంత్రి ప్రగడ భుజంగరావు గారికి రామకృష్ణయ్యగారిపై మంచి అభిమానం. ఆయన నెల్లూరు వచ్చినప్పుడు ఒక సన్మానసభ ఏర్పాటు చేసి రామకృష్ణయ్యగారిని సన్మానించారు.

హరిశ్చంద్ర నలోపాఖ్యానాన్ని పరిష్కరించి ప్రకటిస్తూ, భట్టుమూర్తి, రామరాజ భూషణుడు వేరువేరనే వాదాన్ని రామకృష్ణయ్యగారు ప్రతిపాదించారు. ఆ సందర్భంలో వీరేశలింగం పంతులుగారి కవుల చరిత్రను తీవ్రంగా విమర్శించారు. తర్వాత కాలంలో తాము తొందరపాటున అంత పరుషంగా వ్రాశామనీ, మన్నించవలసిందనీ పత్రికాముఖంగానే ప్రకటించుకున్నారు. పూండ్లవారు కోరగానే వీరేశలింగపంతులుగారు రెండవ పర్యాయం 80పై చిలుకా గ్రంథాలను పంపి గౌరవించారు. వీరేశలింగంపంతులుగారు ఎంత పేరు ప్రఖ్యాతి వహించిన వారైనా అవసరమైనపుడు ఆయనను విమర్శించడంలో పూండ్లవారు ఏ మాత్రం వెనుదీయలేదు. రామకృష్ణయ్యగారు ప్రకటించిన గణపవరపు వేంకటకవికృత ప్రబంధరాజ వేంకటేశ్వర విలాసాన్ని చింతామణిలో వీరేశలింగం పంతులుగారు సమీక్షించారు. ఆ విమర్శలో బంధగర్భ కవిత్వ గ్రంథాలు గ్రంథకర్త అతికష్టపడి వ్రాశాడని సంతోషించడమేతప్ప, వేరేవిధంగా ఉపయుక్తం కావని పేర్కొన్నారు. చిత్రబంధకవిత్వం చూచి సంతోషించేకాలం పోతూందనికూడా ఆయన వ్రాశారు. 'ఒజ్జ పుచ్చకాయ' అన్న శీర్షికతో రామకృష్ణయ్యగారు ఈ మాటలను పరిహసించారు. పంతులుగారి రసికజనమనోభిరామము, శుద్ధాంధ్ర నిరోష్ఠ్య నిర్వచన నైషధాల్లో ఉన్న చిత్రబంధ కవిత్వాన్ని చూపి, ఇది ఒజ్జల పుచ్చకాయ సామెతగా ఉందన్నారు. వీరేశలింగం పంతులుగారి జీవితచరిత్రను, ఛాయాచిత్రంతోకూడా పత్రికలో ప్రకటించడమేకాకుండా, ఆయన కవులచరిత్రను అత్యంత ప్రామాణిక గ్రంథంగా పేర్కొని స్తుతించారు.

వేదంవారికి పూండ్లవారికి స్నేహం ఏ సందర్భంలో కలిసిందో తెలియదు. వేదంవారిపైన పూండ్లవారికి మంచిగురి ఉండేది. అముద్రిత గ్రంథ చింతామణి అన్ని విషయాల్లోనూ వేదంవారికొమ్ము కాసింది కొంతవరకూ ఈ కారణంచేతే ఆనాటి పండితుల ఆగ్రహానికి పత్రిక గురికావలసివచ్చింది. ''అముద్రిత గ్రంథ చింతామణి పత్రికాధిపతులయిన పూండ్ల రామకృష్ణయ్యగారున్నూ వేదం వేంకటరాయశాస్త్రులవారున్నూ జట్టుగా ఉన్నట్టు తోస్తుంది'' అని గిడుగు రామమూర్తిపంతులుగారు వ్రాసింది ఈ సందర్భంలో గుర్తుచేసుకోవచ్చు. వేదంవారి జీవితంలో పూండ్ల రామకృష్ణయ్యతో పరిచయం ఒక గొప్ప సంఘటన అన్నారు వేదంవారి జీవిత సంగ్రహంలో ఆయన మనుమలు శ్రీ వేంకటరాయశాస్త్రి పేర్కొన్నారు. ''శ్రీశాస్త్రుల వారి జీవితమున అముద్రిత గ్రంథ చింతామణి పరిచయమొక గొప్పస్థానముగా నున్నది''– అని ఒంగోలు వెంకటరంగయ్యగారుభావించారు. వెంకటగిరి రాజాగారితో వేదంవారికంటె పూండ్ల రామకృష్ణయ్యగారికే ముందుగా పరిచయం. బహుశా పూండ్లవారే వేదంవారిని వెంకటగిరి సంస్థానం వారికి పరిచయం చేసిఉంటారు. వేదంవారి నాటకాలను ప్రత్యేకంగా ఆడడానికే రామకృష్ణయ్యగారు ఆంధ్రభాషాభిమాని సమాజాన్ని 1899, మార్చి, 30 తారీకున నెల్లూరులో స్థాపించారు. మద్రాసులో ఆంధ్ర భాషాభిమాని సమాజంవారు నాటక ప్రదర్శనలియ్యడానికి వెళ్ళినపుడు, అముద్రిత గ్రంథచింతామణి ప్రచురణనుసైతం కట్టిపెట్టి సమాజంతోపాటుగా ఆయన మద్రాసు వెళ్ళేవారు. వేంకటరాయశాస్త్రిగారు తమ రచనలో ఎక్కడా పూండ్లవారిని ప్రస్తావించినట్లు కనపడదు.

రామకృష్ణయ్యగారి విమర్శ సంప్రదాయరీతిలో నది. సాధారణంగా శాబ్దిక విచారమే ఎక్కువగా ఉండేది. శకటరేఫవిచారము, పమేశ్వద్విచారము, శ్యమంతక శబ్దవిచారము, క్షకారము సంయుక్తాక్షరమా? వటుడు శబ్దము ప్రయోగార్హమా?

Phones: GUDUR: Office: 288, Factory: 268 Res: 275

Rao Insulating Company (Pvt.) Limited

Regd. Office:
WHITE FIELD P. O.
Bangalore Dt.
(Karnataka)

Mica works
GOGINENI PURAM
Gudur,
Nellore Dt. (A. P.)

Fabricators & Suppliers of all Types of Electrical Insulating Materials and Components.



హార్వ

T. 25 A-1

రష్యా వారి సాంకేతిక సహకారంతో డి. టి. 14-బి నమూనాతో అన్నిరకముల వ్యవసాయపనులు చేసేందుకు వీలుగా తయారుచేయబడినది.

మరియూ హెల్వీడ్యూడి

హిందుస్థాన్ ట్రాక్టర్ 50 H. P.

వ్యవసాయ రంగానికి వరప్రసాదం.

గ్రామ్స్ : ఒం. విరవములకు ఫోన్ : 1032

లతా ట్రాక్టరు వర్క్స్

జేమ్స్ గార్డెన్ - నెల్లూరు. 2

—అథరైజ్డ డిలర్లు—

నవభారత్ అగ్రికల్చరల్ అండ్ కమర్షియల్ కార్పొరేషన్

ప్రకాశం రోడ్ - విజయవాడ.2.

కళంకు శబ్దవిచారము, ఓష్ఠ్యనిరోష్ఠ్యవిచారము, నాటకములందు గ్రామ్యభాష ఉపయోగింపతగునా? దాటువపద్యముల స్థితిగతులు, తిట్టుపద్యములు మొదలగు వ్యాసాలు రామకృష్ణయ్యగారి విమర్శ విధానాన్ని వివరిస్తున్నాయి. అనాడు ఉత్తమ రచనలుగా పేరుపొందిన కన్యాశుల్కము, ప్రతాపరుద్రీయము, ధర్మవరమువారి నాటకములు, కవులచరిత్ర, కవిజీవితములు, మున్నగు గ్రంథాలను అయన చక్కగా సమీక్షించారు. ◆

పూండ్ల రామకృష్ణయ్యగారు జీవితమంతా సాహిత్యసేవలో గడిపారు. స్వార్థం, మనాతనాలేవీ అయనకు అడ్డంరాలేదు. ఎందరో మిత్రులకు, హితులకు ఈ కారణంగానే అయన దూరమయ్యారు. తన వర్గ విధేయత (అను స్వాకరణం బాధ యత) విషయంలో పార్వతీశ్వరకవి చూపిన ప్రయోగాలను పూండ్లవారు ప్రామాణికమైనవిగా అంగీకరించలేదు. సుదీర్ఘమైన వాదం జరిగింది. ఈ విషయాన్నిగూర్చి రామకృష్ణయ్యగారు వ్రాస్తూ తన హృదయావేదనను ఇట్లా వ్యక్తం చేశారు.


"పార్వతీశ్వరకవిగారి వ్రాతనుగని మేము దింతిచుచున్నాము. ఇప్పటికీ మాకు వారి కవనమునందత్యాదరముగలదు. మావత్రికవలననే వారిపేరు లోకమంతయు వెల్లివిరిసియున్నది. వారి చరిత్రమంతయు గ్రంథరూపముగ వారిచేతనే వ్రాయించి ప్రకటించినారము. వారి మఱికొన్ని పుస్తకములను ప్రకటించి యున్నారము. ప్రకటింతుము. ఇట్టిస్థితిలో వారియందుగల యనురాగము వీడునా? వారట్లు వ్రాయుటవలన మేమొకవిషయమును స్థిరీకరించుచున్నాము. మనవారిలోనుండు పండితులనుగాని, కవులనుగాని యే యాక్షేపణ చేయగ స్తుతించునంతదనుక వారిలోనుని గుణమును దెలియదు. అది తప్పినచో నన్నియు బట్టబయలవును. దీనొకరిద్దరి విషయమున, బరీక్షించియున్నారము. లక్షణములను, లక్షణానుసారములగు ప్రయోగములను జూపుచు నాక్షేపించినను శ్రీ శాస్త్రులవారొప్పక మా విషయమై యొక సీస మాలిక వ్రాసిరి. మాలికలు వ్రాయుటకేమి, అవని వారికవలీలమై యున్నది.

◆ అముద్రిత గ్రంథచింతామణిలో ఎందరో మహానుభావులు ఎన్నో గొప్ప వ్యాసాలు వ్రాశారు. వాటివిషయం ఇక్కడ ప్రస్తావించలేదు.

రామకృష్ణయ్యగారు 1904 సెప్టెంబరు 1 తేదిన నెల్లూరులో మరణించారు. అంతకుముందే అముద్రిత గ్రంథచింతామణి బ్రహ్మైనెల సంచికనుకూడా వెలువరించారు. 1900 మార్చి సంచికలో అయన ఇట్లా వ్రాశారు. "మాకితర వ్యాయామములులేవు. విద్యావిషయిక వ్యాయామమేనందే మా అక్కరకు తేరవలయునని శ్రీ శ్రీధరు నెల్లూరు ప్రార్థించుచుందుము."

నిజమే! పూండ్లవారి కోరిక ఫలించింది. అయన జీవితం సాహిత్యసేవకూ, పత్రికానిర్వహణకూ పూర్తిగా అంకితమైంది. అయన మరణంతో నెల్లూరు పత్రికోద్యమంలో ఏర్పడ్డ శూన్యం మళ్ళీ ఎన్నో ఏళ్ళకుకూడా పూరింపబడలేదంటే అతిశయోక్తికాదు.

★



With Compliments From :

Ram Sai Mica Exports

GUDUR - Nellore District.

Exporters of Quality Mica

V. V. V. R. K. YACHENDRA

Raja of Venkatagiri

MANAGING AGENT.

Grams : Saimica. Phone : 597.

Phone : 550

With the Compliments of :

ANANDA JEWELLERY

Peteti Venkateswarlu Sreshty

Gold and Silver Jewellery Merchants

Chinna Bazaar - NELLORE.

ఆనంద జ్యూయలరి

బంగారు వెండి నగల వ్యాపారం

చిన్నబజారు - నెల్లూరు.

‘వర్తమానతరంగిణి’లో తొలి నెల్లూరుజిల్లా లేఖ

..ఒక స్వర్ణయుగం?

తొలి తెలుగుపత్రిక పుట్టిన పాతికేళ్ళకుగాని నెల్లూరులో వార్తాపత్రికంటూ తలయెత్తలేదు. ‘గత శతాబ్దపు ఉత్తరార్ధమున’ దంపూరి నరసయ్య, నంబెరుమాళయ్య అనే ఇద్దరు కలెక్టరాఫీసు ఉద్యోగులు ‘నెల్లూరు పయొనీర్’ (Nellore Pioneer) అనే ఆంగ్లపత్రికను ప్రారంభించినట్లు ఒంగోలు వెంకటరంగయ్యగారు రాశారు.* అంటే, ‘నెల్లూరు పయొనీర్’ జననం 1869 లో అయివుండవచ్చు. దంపూరి నరసయ్య కలెక్టరాఫీసులో ట్రాన్స్‌లేటర్‌గాను, నంబెరు మాళయ్య సబ్‌మేజస్ట్రేట్‌గాను ఉండేవారు. ప్రభుత్వోద్యోగ బాధ్యతలలో వుండికూడా వారు ఆ పత్రికనెట్లా నిర్వహిస్తుండేవారో, ఆనాటి నెల్లూరు స్థితిగతులు, సుఖదుఃఖాలు, సమస్యలు, జనజీవితం వగైరాలు ఆ పత్రికలో ఎట్లా ప్రతిఫలిస్తుండేవో తెలుసుకునే అవకాశం మనకిప్పుడు లేదు. దురదృష్టమనండి, దౌర్భాగ్యమనండి– ‘నెల్లూరు పయొనీర్’ కడకు ఒక్కప్రతి అయినా లభ్యం కాకుండా, తీపి గురుతునైనా మిగల్చకుండా చారిత్ర గర్భంలో కరిగిపోయింది.

అయితే అప్పట్లో ఆతొలి ప్రయత్నానికి తగినంత ఆదరణ, పోషణ లభించలేదని మాత్రం చెప్పవచ్చు. అందుపల్లనే కాబోలు, ఒక్క సంవత్సరం గడిచేలోగానే ఆ పత్రిక అంతరించిపోయింది.

పత్రికారంగంలో నెల్లూరు హెచ్చుతక్కువ పాతికేళ్ళు వెనుకబడిందే అయినా, వార్తాపత్రికా ప్రాముఖ్యాన్ని గాని, వార్తాప్రచురణ ప్రాధాన్యాన్నిగాని గుర్తించడంలో ఎవరికీ తీసిపోలేదని మాత్రం చెప్పుకోవచ్చు. అందుకు ప్రబలనిదర్శనం 1842 నాటి ‘వర్తమాన తరంగిణి’లో ప్రచురింపబడిన నెల్లూరుకు సంబంధించిన సుదీర్ఘమైన సమాచార లేఖను ఉదహరించవచ్చు.

మొదటి తెలుగు పత్రిక యేదైనప్పటికి, మనకిప్పుడు లభ్యమవుతున్న తొలి పత్రిక ‘వర్తమాన తరంగిణి’. 1842 జూలై 8 తేది సయ్యద్ రహంతుల్లా సాహెబ్ మద్రాసులో ప్రారంభించిన ఈ వారపత్రికకు ఏడవ సంచిక నుంచి పువ్వాడ వెంకటరావు ఎడిటర్‌గా వ్యవహరించేవారు.

★★ శ్రీ పి. గోపాలకృష్ణ ★★

‘వర్తమాన తరంగిణి’ని అనాటి సమగ్ర సుందరమైన వార్తాపత్రికగా పేర్కొనవచ్చు. అందులో అనాటి సాంఘిక దురాచారాలపై విమర్శ, క్రిటిష్ పాలకుల దురాగతాలు, క్రైస్తవ మిషనరీల మతప్రచార కార్యక్రమాలలో జరుగుతుండే అన్యాయాలు అక్రమాలు, విద్యాసంస్థలకు సంబంధించిన అనేకానేక విషయాలు, సాహిత్య విషయాలు, గజెట్ వార్తానువాదాలు, యుద్ధ వార్తలు వగైరా విశేషాలెన్నో వుండేవి.

‘వర్తమానతరంగిణి’ తొలి సంపుటాలను భావితరాల వారికోసం పదిలపరచిపెట్టినవాడు సి. పి. బ్రౌన్. అయన పుణ్యమాఅని అవియిప్పుడు మనకొక అమూల్య సంపదగా, చారిత్రక ఖనిగా లభ్యమవుతున్నాయి. అందులోంది సేకరించిందే ఈ నెల్లూరుజిల్లా లేఖ.

మాదిరాజు రామయ్య అనే పాతకుడు రాసిన ఈ జాబు 1842 అక్టోబరు 20 తేది సంచికలో ‘ఉత్తరములు’ అనే శీర్షిక క్రింద అచ్చుఅయింది. దీన్నే ఇంగ్లీషులోకి తర్జుమా చేయించి, అక్టోబరు 4 తేది నాటి ‘ఏథీనియం’లో ప్రచురింపచేశామని మాదిరాజు రామయ్య తెలియజేశాడు.

ఈ జాబు టి. వి. స్టోన్‌హౌస్ పరిపాలనాదక్షతను, జనరంజకతను తెలియజేస్తూంది. స్టోన్‌హౌసు దొర 1835 ఏప్రిల్ నుండి 1844 ఏప్రిల్ దాకా నెల్లూరు జిల్లా కలెక్టరుగా వున్నాడు. జిల్లా రెవిన్యూ పరిపాలనకు సంబంధించి స్టోన్‌హౌసు దొర అనేక సంస్కరణలు చేశాడు; అటు ప్రభుత్వానికి లాభదాయకంగానూ, రైతాంగానికి శ్రేయోదాయకంగానూపాలనసాగించారు. కుఫిణీదొరతనం మీద తిరుగుబాటు చెయ్యడానికి ప్రయత్నించి, అధికారులను ఉడకాడించిన ఉదయగిరి జాగీర్దారు సయ్యద్ అబ్బాస్ అలీఖాన్‌ను అణగదొక్కేశాడు.

నెల్లూరును సమర్థవంతంగా పాలించిన జిల్లా కలెక్టర్లలో స్టోన్‌హవుస్ ఒకడు. అయన కలెక్టరుగానే కాక, అంతకు మునుపు అసిస్టెంటుగాను, హెడ్ అసిస్టెంటుగానూ, సబ్ కలెక్టరుగాను నెల్లూరులో పనిచేశాడు. అయన పరిపాలనాదక్షత పట్ల ప్రభుత్వానికి అపారమైన విశ్వాసంవుండేది. ఆనాటి రెవిన్యూపాలనలో అయన చేసిన మార్పులనుగూర్చి బాస్వెల్ మాన్యువల్ వివరిస్తూ యిట్లా అంటుంది◆–

“Government, in reviewing the Jammabandy Report for fusli 1243, expressed a hope that the new Collector (T. V. Stonehouse) would at once make use of his

* ‘సుబోధిని’ వారపత్రిక : 1933 ఏప్రిల్ 20 తేది సంచిక : ‘నెల్లూరు పత్రికల చరిత్ర’ వ్యాసం.

◆ Nellore Manual: JAC Boswell: Chapter XVIII; Page 519.

Phone Office 432
Res 464

The Krishna Mining
Company
Gogineni Puram
GUDUR
Nellore District

Mica Mine Owners & Exporters

Gogineni Venkateswara Rao,
Managing partner.

Owners of reputed mines like
SHAH, PALLIMITTA,
TELLABODU ETC.

Estd: 1913.

great experience of Nellore and his well known abilities in recommending(......) revision of the revenue system in force"

అంతటి పాలనాదక్షతని గూర్చి 'వర్తమాన తరంగిణి'లో ప్రచురింపబడిన జాబు చదవండి-

"మహారాజశ్రీ వర్తమాన తరంగిణి యడిటరు గారికి- అయ్యా - యీ అడుగున వ్రాయబడినటువంటిసంగతులను యింగిలీషు భాషలో తర్జుమా చేయించి యీనెల 4వ తేది మంగళ్వారం రోజున అథీనియం అనే న్యూసు పేపరులో బహిరంగపరచబడి యున్నది. అయినప్పటికి యీముఖ్యమయిన సమాచారము వర్తమాన తరంగిణి అనే పత్రికలోకూడా వేయించవలెనని అభిలాష కలిగి మీ ప్యాక వుత్తరం వ్రాయడమయినది. గనుక యీ సంగతి పబ్లిషు చేయించవలెనని కోరుతున్నాము.

మహారాజశ్రీ టీ. వి. స్టోనుహావుసు యస్క్వయరుగారు నెల్లూరు జిల్లా ప్రిన్సిపాల్ కలక్టరుగా ప్రవేశించినది మొదలు కొని వారు జరిగిస్తూవుండే న్యాయములవల్ల కాలవర్షములు చక్కగా కురుస్తూ మెట్ట మాగాణి ములుము జరీబు వగైరా భూములు పూర్తిగా సాగుబడి అయి బాగా ఫలిస్తూ కాలం సుభిక్షముగానున్ను ప్రజలకు అతి సౌఖ్యముగానున్ను వుంటున్నదేకాని ఏ విధమైన తొందరలున్నూ సంభవించడము లేదు. ఈ స్టోనుహావుస్‌దొరవారు గవనరుమెంటుకు అనేక విధముల ఫాయిదా చెయ్యడమే కాకుండా వుదయగిరి తాలూకా జమీదారు సయ్యదు అబ్బాసు ఆలీఖాను వగైరా రాజులలో కల్పుకొని హానరబిల్ కంపెనీ వారి విషయంలో ద్రోహ తలంపు తలచి అందున గురించి ప్రయత్నములు చేస్తూ వున్నందున సదరుదొరవారు బహుదూరము కృషిచేసి యావచ్ఛక్తినీ వినియోగపరచి యిందున గురించిన సంగతులు కూలంకషంగానున్నూ నిష్పక్షపాతంగానున్ను విచారణ చేయించినంతలో అతను ఆ ప్రకారం జరిగిస్తూవున్నది వాస్తవముగా రుజువులోకి వచ్చినందున ఆ కైఫియత్తు యావత్తూ గౌనరుమెంటుకు తెలియచేసి ఆ జమీందారు తాలూకు తాలూకా కాయం జప్తి చేయించి అతణ్ణి చంగల్పట్టులో కైదులో వుంచడముకు పంపించబడినందున అక్కడ ప్రవేశించిన కొద్దికాలంలోనే కాలం చేసినాడు. ఈ స్టోనుహావుస్‌దొరగారు యిటువంటి అసాధ్యమైన కార్యం సాధించడము వల్ల యీ విషయంలో చెన్నపట్టణము బొంబయి కలకత్తా యీమూడు గౌనర్‌మెంటులలో నిండా కీర్తి వహించడమే కాకుండా హానరబుల్ కోర్టాఫ్ డిరక్టర్సు గారి యొచటనున్ను యీ దొరవారి పేరు నిండా నమోదులోకి వచ్చినది. కాబట్టి అయ్యా యిడిటరు గారూ యీయొక్క సువర్ణమయమయినటువంటి తాత్పర్యానకున్ను ప్రబలమైన శక్తికిన్నీ యేమి చెప్పవలెను. యీ జిల్లాలోవుండే రయితులు వగైరాలకు భూములు దిట్టం యేర్పరచడమును గురించియేమి జమాబంది రయితువారి పైమిస్వలా చేయడమును గురించి యేమి సరకారుకు నష్టి లేకుండానున్ను రయితులకు అన్యాయము లేకుండా రిగులేషన్లను అనుసరించి న్యాయంగా జరిగిస్తూ వున్నందువల్లనున్ను యింకా రయితులకు వకరిలో వకరికి పుట్టుతూవుండే కల్తలు నిష్పక్షపాతంగా విచారణచేస్తున్న గ్రామాదుల అడాలతులోకివచ్చి రయితులు సౌఖ్యపడేలాగున చేయిస్తూవున్నందున రైతులు వగైరాలు ఈ కలకటరుగారివల్ల అన్ని విధములా సౌఖ్యపడుతున్నామనిన్ని స్వామి దయవల్ల యీయనే శాశ్వతంగా యిక్కడనే వుండవలెననిన్ని కోరివున్నారు.

పోలయిసు నిబంధనలను గురించి పూర్వం యేర్పడియుండే రిగ్యులేషన్లలో ప్రిసవట్టు వగైరా నిర్ణయములుగాక యింకా అనేక విధముల ప్రజలకు క్షేమం కలిగేలాగున్నూ దుర్మార్గులు అందరు పట్టుబడేలాగునన్ను గిదార్దవరిహాంకుములు వగైరాల మూలముగా కట్టుదిట్టములు యేర్పరచినందున వర్తకులు భారీకయితులు మొదలైన వారికి ఖూనీలు బందిపోటులు కన్నపు దొంగతనములు దారిదోపిడి యిటువంటి వుపద్రవములు అన్నీ నివారణ అయి నెమ్మదిగా వుండి వున్నారు.



గోపాలకృష్ణ

యింతేకాకుండా యీ దొరవారు నవుకరీలు యిచ్చే విషయంలో ముఖ్యంగా మేకువాళ్లలో పేదవాండ్లకు వారివారి స్థితిని కనిపెట్టిన్నీ శక్తిని విచారించిన్నీ వుద్యోగములు యిస్తూ వుంటారుగాని సిపార్సులు లేవనే హేతువుచాత రిక్తులకు పనులుకాకపోవడములేదు కాబట్టి అందువల్ల విస్తారం నుంచి వుమైదువార్లు యెల్లప్పుడు యీ న్యాయప్రభువును ఆశ్రయించి కచ్చేరిలో కనిపెట్టుకొని వుంటున్నారు.

సరకారునవుకర్లు తప్పితముచేసినట్టులైతే విచారించి తగయిరి చెయ్యడములో ఆయా మొకదమాను గురించిన సాధక బాధకములు యావత్తూ కూలంకషముగా విచారించి రుజువు అయితేనే బరతరపు చేయడముగాని లేనిపక్షమందు ఆ ప్రకారము అమలు జరిగించడము లేదు. నెల్లూరులో అనేకమంది కండ్లు కాళ్లు లేకుండానున్ను నిండా అశక్తముగానున్నూ పేదలుగానున్నూ వుండే వాండ్లయందు యీ స్టోనుహావుసు దొరగారు పుత్రవాత్సల్యం వుంచి తన స్వంతద్రవ్యములో నుంచి వ్యయపరుస్తు యిప్పటికి తనపేరు ప్రశిద్ధంగా జ్ఞాపకంవుండేలాగున సంరక్షణ చేయిస్తు వున్నారు గనుక "అయ్యా యిడిటరుగారు" యిది యెటువంటి సహాయమో యీ కార్యము చాయడమువల్ల

PHONE : 528

Yesveekay MINING Company

GUDUR — NELLORE DT.

♦

S. V. Krishna Reddy B. A.
S. V. Maheedhar Reddy B. Com.
PARTNERS.

Phone : Shop : 54
Res : 44

With the best Compliments—

A. C. Chengiah Chetty & Son

Dealers in Foodgrain & Fertilizers

SULLURPET.

I. ANANDA KRISHNAIAH
PROPRIETOR.

వారి హృదయం యెలాగంటి పశ్చాత్తాపం కలిగినది అయినదిన్ని యోచించుమా.

వకీళ్ళకులు రయితులు పేదవాండ్లు వగయిరాలు యేమి సర్కారు నవుకర్లు యేమి రివిన్యూ పోలీసు హాయిరు కలాలు వగయిరా విషయములలో యేసంగతిలో యీ దొరవారి యెదట ఫిర్యాదు చేసినప్పటికి భాగ్యవంతులు దరిద్రులు అనే భేదము యంతమాత్రములేకుండానున్ను సిపార్సులు మొదలైనవి లేకుండానున్ను నిష్పక్షపాతముగానున్ను విచారణచేసి తీర్పులు దాయదములవల్ల యే విషయములోనున్ను యవరున్ను అప్పీలు చేసుకోవలననే ఆపేక్ష లేనివారుగా వుంటున్నారు.

చెన్నపట్నంలో అనేకమంది పెద్దమనుషులు వకటిగాచేరి ధర్మ పల్లెకూటములు విద్యలు చెప్పిస్తూవున్నారు. సరేకాని అతిశయముకాదు. అయితే నెల్లూరులో మేష్టరు స్టోనుహవుసు దొరగారు వకరే స్వంతంగా పల్లెకూటములు యేర్పరచి యింగ్లీషు భాషనున్ను నెటివుయొక్క సంస్కృతం-తర్కం-తెనుగు-పార్సీ యివి మొదలయిన విద్యలు చెప్పిస్తు నేటివులకు బహు సౌఖ్యంకలుగుచేస్తున్నారు. కాబట్టి-'అయ్యా యిడీటరు గారూ' యిటువంటి ధర్మమయే కలకటరు చేయలేదని చెప్పడమునకు సందేహము లేదు.

ఈ దొరవారు నెల్లూరుకు ఈశాన్య భాగమందు నవాబుప్యాటకుపోయే మార్గంలో నూతనముగా తన స్వంతద్రవ్యం విస్తారం ఖర్చుచేసి పేటకట్టించి కోనేరు తొవ్వించి మేస్తరు స్టోనుహవుసుపేటు అని పెట్టి ॥క॥ నెల్లూరు వాయరు సూపరింటెండ్యాంటు కచ్చేరి స్థాపింపచేయడమువల్ల అనేకమంది గృహములు మొదలయినవి లేకుండావుండే వారికి యేమి వకీళ్ళకుయేమి సవుఖ్యము కలిగి సుఖపడుతూ అయనపేరు తల్చుకుంటూ వున్నారుగనుక 'అయ్యా యిడీటరు గారూ' చూడండి వక ధర్మముకంటే వక ధర్మము అతిశయించివున్నది.

ఇటీవల నెల్లూరులో వాంతిభేదివుపద్రవముల్ల జనులకు అత్యంతమయిని తొందర్లో సంభవించి నూట పరియంతంలో జరగవలసిన పద్ధతులను గురించి యేమి ఔషధములు వగయిరాలనుగురించి యేమి యావత్తు సహాయము చేసినందున ఆ వుపద్రవము తప్పిపోయి యీ దొరగారిపేరు తల్చుకుంటూనెన్నుదిగా వున్నారు.

ఈ దొరగారికి తెనుగు హిందూస్తాని వగైరా భాషలు చక్కగా రావడంవల్లరయితులు మొదలయినవాండ్లు యే సంగతిన్ని కాము స్వతహాగా మాట్లాడుకోవడమునకు వకరి సహాయము యంతమాత్రము నిమిత్తము లేదు.

కాబట్టి యీపైన వ్రాయబడిన అన్ని హేతువులవలన అనేకమంది కలకటర్లు వగయిరాలు యోగ్యులు వున్నప్పటికిన్ని యిన్ని విధముల యోగ్యత యీ స్టోనుహవుసు దొరకేగాని మరివకరికి వుండనేరదని చెప్పడమునకు సందేహములేదు. గనక యీ సంగతి అనేకమందికి తెలిసి సంతోషించడమునకు వ్రాయడమయినది.

గనక యీ ప్రభునయిన టి. వి. స్టోన్ హవుసు యెస్కొయరుగారు భగవంతుడి అనుగ్రహమువలన వారి పిల్లలు వారు యల్లప్పటికి సంతోషముగా అభివృద్ధిగా వుండవలెననిన్ని యీ దొరగారి యొక్క దవులతు దినదినానికి అతిశయిస్తూ అనేకనుండి పేదలకు సౌఖ్యం కలుగుతూ వుండవలెనని కోరుతున్నాను.

ఇంకా ఈ దొరవారి భూతదయ పశ్చాత్తాప సుగుణములు గురించిన్ని స్వతంత్ర శక్తిని గురించిన్ని న్యాయమును గురించిన్ని వ్రాయడమునకు శక్తిలేదని వ్యసనంగా వున్నది.

చిత్రగించవలెను
తమయొక్కవినయ
విధేయుడైన
మాదిరాజు రామయ్య

చెన్నపట్నం
1842 సం॥
అక్టోబరు 8 తేది

కలెక్టరు స్టోహవుస్ పరిపాలనలోని విశిష్టతలన్ని ఈ బొబులో స్థూలంగా వర్ణించబడ్డాయి. రైతులకు అయన చేసిన ఉపకారాలు, పౌరులకు కల్గించిన శాంతిభద్రతలు, న్యాయవిచారణలో సమదృష్టి, ఉద్యోగులపట్ల ఆదరణ, పేదసాదల పట్ల సానుభూతి, అంధులు అనాథుల యెడల



"పెన్నదాటితే పెరుమాళ్ళనేవ"

పెన్న-తీరాన రంగడి గుడి గోపురం. ఈ గోపురాన్ని 1845-59 లలో యరగుడిపాటి వెంకటావలంపంతులు నిర్మించారు. -ఫోటో: పి. జి. ఎన్. రెడ్డి.

THE **Sukriya** TAMBUL DEPOT

Phone : 695

Manufacturers:

HIGH CLASS PAN MASALAS, ZARDHAS, PAIN BALM & SCENTED NUT POWDER ETC, ETC,

39 ACHARI STREET :: NELLORE-1 (A. P.)

ది సుక్రియా తాంబూల డిపో., నెల్లూరు.

Prop: O. S. SAKARIA

Phone : 1068

RETAIL SALES DEPOT

599 Chinna Bazaar, NELLORE.

Phone: 1311

J. A. JEWELLERS

Chinna Bazaar – NELLORE (A. P.)

Prop: Sait Pannalal

President, Nellore Bullion Merchants Asson.,

అపారమైన దయ, కలవాడి భయంకర వ్యాధి నుండి ప్రాణులను కాపాడడం, సంస్కృతం, తర్కం, తెలుగు, పార్సీ భాషలు నేర్పే పాఠశాలలు స్థాపించడం–ఇట్లా అన్నిట్నీ పట్టి తయారుచేశాడీ శేఖరుడు.

స్టోడార్టవున్ దొర పేరును నెల్లూరు చరిత్రలో చిరస్థాయిగా నిలిపేది 'స్టోడార్టవున్‌పేట' దాన్ని నిర్మించినవాడు స్టోడార్టవున్ దొర. ఆ పేటను వాసయోగ్యం చేసేందుకు పెద్దపెద్ద వీధులు, వీధి కూడళ్ళలో శాఖాలు, నీటివసతికోసం పేట మధ్యన ఒక పెద్ద కోనేరు నిర్మించాడు. ఆ కోనేరుపేరు 'రంగవుష్కరిణి.' అప్పట్లో హెడ్ శిరస్తదారుగావుండిన మధ్వపతి పురుషోత్తమరావు ప్రేరణ ప్రోత్సాహాలతో స్టోడార్టవున్ దొర ఆ కోనేటిని త్రవ్వించారు.

ఆ కోనేరు త్రవ్వించేనాటికి సర్వేపల్లి కాల్వ లేదు. ఉయ్యాలకాల్వ ద్వారా కోనేటికి నీరువచ్చే యేర్పాటు వుండేది. కోనేటిలో ఎక్కువగా వున్న నీళ్ళను బయటికి వదలడానికొక తూము వుండేది; కోనేటిగర్భంలో మంచి బొంతరాతితో కట్టిన పెద్ద కాలి ఒకటుండేది. కోనేటికి పడమటితట్టు, ఐదు అడుగుల ఎత్తున ఒక పెద్ద రాతి దిమ్మె; దానిపైన రెండడుగుల ఎత్తుగల రాతిస్తంభం వుండేవి. ఆ స్తంభంమీద ఒక రాగిశాసనం వుండేది. అందులో కోనేటి వుట్టుపూర్వోత్తరాలన్నీ సీసమాలిక రూపంలో, అందమైన అక్షరాలతో చెక్కబడి వుండింది.

ఆ కోనేరు కాగుండిన రోజుల్లో అక్కడ రంగ నాయకస్వామి తెప్పోత్సవం జరుగుతుండేదట. సర్వేపల్లికాల్వ యేర్పడ్డతర్వాత కోనేటికి వీణ దశ కల్గినట్లుంది. ఆ కాల్వ చాలాలోతులో వుంది. దాంట్లోనుంచి కోనేటికి నీళ్ళు యెక్కేవికావు. అట్లా కొంతకాలానికి అందులో చుక్కనీళ్ళయినా లేకుండా పోయాయి; కడకది ఒక పాయిఖానాగా మారిపోయింది. కోనేటి మధ్యవున్న కాలిలో ఒక పిల్లవాడు పడివనిపోయాడట.

ఒకప్పుడెంతో వైభవంగా వుండిన కోనేరు రానురానూ అసహ్యంగా తయారైంది. దివరికి విస్సా లక్ష్మీనరసింహం పంతులుగారు ఆ కోనేటిని శాశ్వతంగా పూడ్పించేసి, దాన్నొక పార్కుగా తయారు చేశారు; 'గాంధీపార్కు' అని నామకరణం చేశారు.

కోనేటి శాసనం వుండిన స్తంభంకూడా నేల కూలింది. ఐనా శాసనం మాత్రం చాలాకాలం అ స్తంభాన్నే అంటిపెట్టుకొని వుండింది. 1926 ప్రాంతంలో కాబోలు, ఎవరో పుణ్యాత్ముడు దాన్ని గూర్చి మద్రాసు ఎపిగ్రాఫి శాఖకు తెలియజేస్తే, వారు నెల్లూరువచ్చి ఆ శాసనాన్ని ఫోటో తీసుకొని వెళ్ళారు. ఐతే అది ప్రాచీన శాసనం కాదు గనుక, ప్రభుత్వంవారు దాన్నిగూర్చి పట్టించుకోలేదట. తర్వాత కొంతకాలానికి ఆ శాసనం స్తంభం నుంచి ఊడిపడి పోయింది. కడకది దిక్కుమొక్కై, నడివీధిపాలై, ఏ కాల్వలో కొట్టుకపోయిందో, ఏమైపోయిందో తెలియదుకానీ, ఒంగోలు వెంకట రంగయ్యగారు 1944 నాటి 'జమీందారైతు'లో శాసనపాఠాన్నిమాత్రం యథాతథంగా యిచ్చారు. □ చూడండి–

శ్రీ రంగనాథోజయతు.

శ్రీమత్సమస్త ప్రతీపసమన్వితమైన
నెల్లూరు రాజధాని గల
జిల్లాకు మేస్తరు శ్రీ :: టిమొతివాన్‌సిలార్ట్
స్టోడార్టవుసనెడి ధరణియొకండు
రాజబింబము రీతి రాజిల్లప్రభువై
యనేకసంవత్సరా లేకచక్ర
మేపార్డ సాంరాజ్యమేలుచు ప్రజలకు
తండ్రిరీత్యధిక వత్సలతకూడి
ఇష్టసంప్రాప్తియ నిష్టగవర్తియుచు
దుష్టసంశిక్ష శిష్ట
సంరక్షణక్రియలో సలుపుచు కానేలు
వృద్ధి కెప్పుడు ననావృష్టిదోష
బాధలులేకుండ బహున్యాయ ధర్మముల్
జరుపుచు నతి యైశ్వర్యవంతు
డై చిరాయుష్మంతుడై యశోవంతుడై
సరస భార్యాపుత్ర సౌఖ్యవంతు
డై మహా భీమంతుడైయుండి నెల్లూరు
పురవాసులకు శుద్ధజల సమృద్ధి
శితవాత విశేషసిద్ధియు లేదిండి చిత్తగించి
దయార్ద్ర చిత్తుడగుచు
స్వాంకితమును ప్రకాశత వందచేయు
తత్పలితానిలంబుల సహితమైన
స్టోడార్టవుసుపేట నిచ్చటి నేర్పరిచె
రాజధాని కీశాన్యంబు తల్పశైల
నాథుని శ్రీరంగనాథుని యాలయశ్రేణి
కాగ్నేయాన శ్రేయమొగను
యీపేట మధ్యమంది మహాప్రభువొక్క
పోష్యవర్గంబులో ముఖ్యుడైన
హెడ్డు శిరస్తేదారు దితడన హరితసగోత్ర
వెంకటనరుసు పౌత్రుడనగ
శేషగిరిరాయణి జ్యేష్ఠపుత్రుడు మధ్వపతి
పురుషోత్తమ వంశులతడు
శ్రీ తల్పగిరి రంగనాథుని ప్రీత్యర్థముగను
ఈపేటకు భూషణంబు
గాను యీ రంగపుష్కరణిని యేపాటుజేసె
పుణ్యాపణంబు శేఖరిల్ల
యీ యుభయధర్మములును ఆచంద్ర
సూర్యస్థాయిగా నుండునట్లుగాను
తల్పాద్రిరంగ విఠ్ఠలుడన శ్రీ స్వామి
శ్రేయోభివృద్ధిని జేయుగాత

శాలివాహన శకవర్షసంఖ్య వెయ్యి
నేడునూర్వదువయారని యెన్న శుభద
శోభకృన్నామశ్రావణ శుద్ధపూర్ణ
మాస్యకివి పూర్తియయ్యె ధర్మములు రెండు॥

శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ

౧౮౪౩ సం॥ ఆగస్టునెల ౧౦ తేది.

ఈ శాసనాన్నిబట్టి ఆ కోనేటి స్థలం అంటా–అంటే యిప్పటి పార్కు వగైరా ప్రాంతం–రంగనాథాలయానికి చెందిన ఆస్తి అవుతుందా?

1843 ఆగస్టు 10 తేది వేయించిన ఈ శాసనం బట్టర్‌వర్తు, వేణుగోపాలశెట్టి సంతరించి ప్రచురించిన నెల్లూరు శాసనాల గ్రంథంలో చేరలేదు.

ఈ శాసనం వేయించడానికి పదినెలల ముందు, 1842 అక్టోబరు 20తేది నాటి 'వర్తమానతరంగిణి'లోని బాబులో కోనేటి ప్రస్తావన వుంది. దీన్నిబట్టి ఈ శాసనం కోనేరు త్రవ్వించిన తర్వాత వేయించిందిగా అనుకోవాలి.

మొత్తమ్మీద 'వర్తమాన తరంగిణి' బాబు, కోనేటి శాసనం–ఈరెండూ నెల్లూరుజిల్లా చరిత్రలో కలెక్టరు టి. వి. స్టోన్‌హౌసు (తర్వాత ఆయనకు 'సర్' బిరుదంకూడా యిచ్చారు) పాలనాకాలాన్ని ఒక స్వర్ణయుగంగా అభివర్ణిస్తున్నాయి.

□ 'జమీందారైతు' 1944 మార్చి 24 తేది సంచిక పేజీ 6.

:: Mr. Timothy Vansilart Stonehouse.

Phone (With Extn) : 370

SHANTI JEWELLERY

Jewellery Merchants

CHINNA BAZAAR - NELLORE

శాంతి జ్యూయలరి - నెల్లూరు

Prop : JATEMAL

Trust Board Member,
Sri Talpagiri Ranganadha Swamy Temple, Nellore.

SHREE JAIN SEVA SADAN

(Regd.No. 1/71)

12/426-A, GIDDANGI STREET, NELLORE.

OBJECTS:

1) To give free medical aid to the poor
2) To do poor feeding
3) To aid poor students in education
4) To help the flood and fire victims
5) All other social activities

REGULAR FEATURES OF THE PROJECT

a) Free Dispensary from 2 to 4 p, m.
b) Administering of oral polio and Triple Antigen from 12 to 1 p. m. (On all days except on Sundays)

చరిత్ర పుటలలో
చెరిగిపోని ఘట్టాలు!

కరువు బాధల కన్నీటి గాథలు

శ్రీ ఎం. అచ్చిరెడ్డి ఎం. ఏ.

కరువుకాటకాలలో ప్రతుకులు బరువుగా బాధగా గడవడం నెల్లూరుజిల్లాకు అనాదిగా అలవాటే! హిందూరాజుల పాలనాకాలంలోకూడా నెల్లూరుజిల్లా అనేక క్షామాలకు గురి అయినట్లు బుక్టర్‌వర్త్, వేణుగోపాలశెట్టి సేకరించిన నెల్లూరుజిల్లా శాసనాలవల్ల తెలుస్తూంది. మహమ్మదీయుల హయాంలోకూడా పెద్దకాటకాలుసంభవించినట్లు దాఖలాలైతే వున్నాయి గానీ, పూర్తి వివరాలులేవు. బ్రిటిషువారు ఈ దేశానికి వచ్చిన తర్వాత – అంటే క్రీ. శ. 1600 తర్వాత– సంభవించిన కరువుకాటకాలకు సంబంధించిన వివరాలుమాత్రం మనకిప్పుడు లభ్యమవుతున్నాయి.

1618–19 లో తూర్పుకోస్తాలో అటు మచిలీపట్టణంనుంది ఇటు పులికాట్ సరస్సుదాకా గొప్ప క్షామం ఒకటి సంభవించినట్లు హోర్‌ల్యాండ్ అనే చరిత్రకారుడు వ్రాశాడు. తర్వాత 1646–54 మధ్యకాలంలో నెల్లూరు – మద్రాసు ప్రాంతాలలో మరొక మహాక్షామం సంభవించినట్లు తెలుస్తూంది. ఆ తర్వాత, 1800 కు ముందు, నాలుగైదుసార్లు పెద్ద కరువులేర్పడ్డాయని శ్రీ మలిరెడ్డి పట్టాభి రామిరెడ్డి వ్రాసివున్నారు.

ఐనా 1800 తర్వాత, ఇంగ్లీషువారి పాలనకు సంబంధించిన పత్రాలలో మాత్రమే మనకు నికరమైన నిర్దుష్టమైన సమాచారం లభిస్తూంది. 1800 నుంది 1860 దాకా నెల్లూరుజిల్లా విపరీతమైన కరువుకాటకాలకులోనైనట్లునూ, ఈ జిల్లానుంది వేల, లక్షల సంఖ్యలో ప్రజలు ఇతర జిల్లాలకు, బ్రిటిషు కాలనీలకు వలసవెళ్ళిపోయినట్లు స్టేట్ ఆర్కీవ్స్‌లోని చారిత్రక పత్రాలవల్ల సమకాలికుల రచనలవల్ల తేటతెల్లమవుతూంది.

1806-07 నాటి దుర్భరక్షామం

1800 కి ముందే నెల్లూరు బ్రిటిషు హస్తగతమైనా, అది నిలువలేదు. కడకు 1801 లో నెల్లూరు ఈస్టిండియా కంపెనీ అధీనమయింది. మొట్టమొదటి జిల్లా కలెక్టరు జె. బి. థ్రావెర్స్ 1801 ఆగస్టు 2 తేది ఈ జిల్లాకు వచ్చాడు. థ్రావెర్సు జిల్లాలో అస్తవ్యస్తంగావున్న ఆర్థిక పరిస్థితినిచూచి, ఉరామరిక సర్వేనుసరించి భూమిశిస్తు పద్ధతిని ప్రవేశపెట్టాడు. ఆ పద్ధతివల్ల కర్ణే ఫలితాలు పూర్తిగా తెలియకమునుపే, 1806-07 వ్యవసాయ సంవత్సరంలో జిల్లా క్షామానికి గురియయింది. ఆంగ్లీషువారి హయాంలో జిల్లాలో ఏర్పడిన తొలికరువు అదే. అప్పటికి నెల్లూరుజిల్లా నెల్లూరు ప్రాంతం, ఒంగోలు ప్రాంతం అని రెండు ప్రాంతాలుగా వ్యవహరింపబడ్తుండింది. ఆ క్షామంవల్ల ఒంగోలు ప్రాంతంలో భూమిశిస్తు 27 శాతం తగ్గిపోగా, నెల్లూరు ప్రాంతంలో హెచ్చుతక్కువ 60 శాతం తగ్గిపోయింది. మొత్తంమీద జిల్లాలో శిస్తువసూళ్లు సగంకంటే తక్కువగా వున్నట్లు కలెక్టరు వ్రాశాడు.

ఆ కరువులో ప్రజాజీవితం దుర్భరమూ, దుస్సహమూ అయింది. లెక్కకుమించిన పశువులు చనిపోయాయి; ఎందరోరైతులు, కూలీలు ఇళ్ళువాకిళ్లూ వదలి వలసపోయారు. అప్పటి రెవిన్యూ పత్రాలను బట్టిచూస్తే, ఒంగోలు ప్రాంతంకంటే నెల్లూరు ప్రాంతం ఎక్కువగా బాధలకు గురియయినట్లు తెలుస్తూంది. నెల్లూరు ప్రాంతంలో ఇప్పటి నెల్లూరు, కోవూరు, గూడూరు, రాపూరు, ఆత్మకూరు, ఉదయగిరి, కావలి తాలూకాలు చేరివుండేవి; ఒంగోలు, కందుకూరు తాలూకాలు ఒంగోలు ప్రాంతంగా పరిగణింపబడ్తుండేవి. అప్పట్లో కనిగిరి తాలూకా దత్తమండలంలో చేరివుండేది. వెంకటగిరి, పోలూరు (సూళ్ళూరుపేట), దర్శి, పొదిలి తాలూకాలు జమీందారీలలో వుండేవి; కాబట్టి వాటి సమాచారం అంతగా లభించడంలేదు.

ప్రజాజీవితాన్ని పీల్చిపిప్పిచేసిన ఆ క్షామం నుంది జిల్లా తిరిగి కోలుకొడానికి రెండుమూడేళ్లు పట్టినట్లు ఆనాటి జిల్లా కలెక్టరు వ్రాశాడు.

గోరుచుట్టుమీద రోకటిపోటు!

గోరుచుట్టుమీద రోకటిపోటన్నట్లు, 1806-07 నాటి కరువునుండి జిల్లా పూర్తిగా తేరుకొనక ముందే, 1811 లో మరొక కరువు సంభవించింది. అప్పటి పాలనాధికారులైన కుంపిణీవారు జిల్లాకు శిస్తు రెమిషన్ ఏమీ యిచ్చినట్లు కనబడదు. ఎండే కడుపులు, మండే కడుపులతో ఒకవైపు ప్రజలు హాహాకారాలు చేస్తుంటే, మరొకవైపు వ్యాపారులు ఆహారధాన్యాలను నిలువచేసి, అత్యధిక ధరలకు విక్రయించి, అక్రమార్జనకు పాల్పడ్డారు. ఆనాటి క్షామంవల్ల జిల్లాలో ముమ్మరు 27 వేల స్టార్ పగోడాలు (దాదాపు లక్ష 89 వేల రూపాయలకు సమానం) శిస్తును ప్రభుత్వం నష్టపోయినట్లు జిల్లా కలెక్టరు టి. ఫే) బరు వ్రాశాడు. ఈ కరువు ముఖ్యంగా నెల్లూరు ప్రాంతాన్ని తీవ్రంగా చేసినట్లుంది. ఐతే జననష్టం వగైరాలనుగూర్చి ఖచ్చితమైన సమాచారం దొరకడంలేదు.

గుంటూరు కరువు.

నెల్లూరు వీధుల్లో శవాల కుప్పలు!

నెల్లూరుజిల్లా బ్రిటిషువారి పాలనక్రిందికి వచ్చిన తర్వాత మూడవసారి, 1832–34 మధ్యకాలంలో మరొక ఘోరమైన క్షామం సంభవించింది. అది

ఫోన్: షాప్: 547
ఇల్లు. 1381

మాదాల బాలతిమ్మయ్య

ఐరన్, హార్డ్‌వేర్ & పెయింట్స్ మర్చంట్స్

సంతపేట – నెల్లూరు

గత 30 సంవత్సరాలుగా మమ్మలను అభిమానించి ఆదరించిన మా ఖాతాదారులందరికి
హృదయపూర్వక ధన్యవాదములు చెప్పుకుంటూ

పింగళ సంవత్సరం

వారికి. సర్వశుభములు చేకూర్చాలని ఆకాంక్షిస్తున్నాము

మాదాల బాలతిమ్మయ్య కళ్యాణ మందిరం

రంగనాయకులపేట (ఫోన్: 1346) నెల్లూరు

మా కళ్యాణ మందిరంలో వివాహాలకు అన్నిసౌకర్యాలుగలవు. దానిని
వుపయోగించుకోవలసిందిగా మనవిచేయుచున్నాము,

ఒక్కనెల్లారికేకాక, గుంటూరునుకూడాదివరీకంగా పీడించింది. అందువల్లనే దానికి 'గుంటూరు కరువు' అనేపేరు వచ్చింది.

అప్పట్లో కలిక్టరీ ఇంజనీరుగా వుండిన ఒక ఆంగ్లేయుడు ఆ కరువుకాలంలో తన అనుభవాలను వివరిస్తూ వ్రాసిన సమాచారం, మద్రాసు నుండి వెలువడుతుండిన ఒక 'జర్నల్'లో ప్రకటింపబడింది. దాన్నిబట్టి గుంటూరులోను, పరిసర ప్రాంతాలలోను బాదాపు మూడవవంతు ప్రజలు, పశువులలో సగానికి సగం నష్టమైనట్లు తెలుస్తూంది.

ఆ దుస్థితి నెల్లూరుకుకూడా తప్పలేదు. ఒక అధికారి పంపిన నివేదికననుసరించి– నెల్లూరు పుర వీధులలో ఎక్కడజూచినా శవాలు కుప్పతిప్పలుగా పడివున్నాయి. వాటిని తప్పించుకొని వీధుల్లో నడవడం అసాధ్యంగా వుండేది. కలరా వల్ల మనుషులు కుళ్ళిన అకులపాలే రాలిపోతే, నీరు మేతలేక పశువులు పుంగలుసూది చచ్చాయి. ఒక్క నెల్లూరులోనే 607 మంది దిక్కూమొక్కూ లేని అనాథలయ్యారని ప్రభుత్వం అంచనా కట్టింది. పేదాసాదా కడుపు చేతపట్టుకొని, తండోపతండాలుగా కాలినడకన మద్రాసు చేరుకున్నారు. ఈ వలస ముఖ్యంగా నెల్లూరు దక్షిణప్రాంతం నుంది ఎక్కువగా వుండింది.

1832-33 లో శిస్తువసూళ్ళు సాధారణ సంవత్సరాలలో వసూళ్ళకంటే 50 శాతం తక్కువ. మరుసటి సంవత్సరంకూడా శిస్తువసూళ్ళు 65శాతం దాటలేదు. 1836-37 లోను, 1842 లోను పరాజు లేక కాటకాలు సంభవించాయి; కాని వాటిని పెద్ద కరువులుగా చెప్పుకోడానికి ఆధారాలులేవు. తిండి గింజల ధరలుమాత్రం కొంచెం పెరిగినట్లు తెలుస్తూంది.

మంచిరోజులు వచ్చాయి!

1842 నుండి హెచ్చుతక్కువ ముప్పయిమూడేళ్ళ పాటు నెల్లూరుజిల్లా కరువు రక్కసిబారిన పడలేదు. అప్పట్లోనే– 1850–64 మధ్యకాలంలో– నెల్లూరు వద్ద, పెన్నానదిమీద ఆనకట్ట నిర్మింపబడింది. దాని పుణ్యమాని జిల్లాలో– ముఖ్యంగా నెల్లూరు, గూడూరు తాలూకాలలో (అప్పటికింకా కోవూరు తాలూకా యేర్పడలేదు)– వల్లపు వ్యవసాయం బాగా వృద్ధి చెందింది. ఈ ప్రాంతాలలోని చిన్న చిన్న చెరువులకుకూడా నీటి సరఫరా అయింది. 1830–70 మధ్య మద్రాసు ప్రభుత్వం కొత్తగా తన్నులు విధించింది; ఉన్న రేట్లను పెంచింది. 1860–62 లలో పెంగల్పట్టు నుండి శ్రీహరికోట ప్రాంతాన్ని, దత్తమండలంనుండి కనిగిరి ప్రాంతాన్ని వేరుచేసి, నెల్లూరు జిల్లాలో చేర్చారు. 18–2–74 లలో జిల్లాలో కొత్త సెటిల్‌మెంట్ (Rundall Settlement) ను, వరుసగా నెల్లూరు, ఒంగోలు ప్రాంతాలలో ప్రవేశపెట్టారు. కనిగిరి తాలూకాను ఒంగోలు ప్రాంతంలో కలిపారు. ఈ స్వల్పవ్యవధిలోనే జిల్లాలో వ్యవసాయం బాలావరకు అభివృద్ధి చెందింది.



ఎం అచ్చిరెడ్డి

ధాతుకరువు

నెల్లూరు ఆనకట్ట ఫలితాలు జిల్లాకు పూర్తిగా అందకమునుపే, 1876–77 లో ప్రబలిన ధాతు కరువుకు జిల్లా గురిఅయింది. ఈ మహా క్షామం (The Great Madras Famine 1876–78) గూర్చి ప్రభుత్వపు రికార్డులేకాకుండా, ఇతరుల రచనలుకూడా విరివిగా లభిస్తున్నాయి. ప్రభుత్వపు రికార్డులతర్వాత చెప్పుకోదగినవి ముఖ్యంగా అనాటి క్రైస్తవ మిషనరీల రచనలు, 'మద్రాసు మెయిలు' దినపత్రికలోని వార్తావిశేషాలు. వీటన్నిటివ్వారా, అంతకు మునుపు క్షామాలలో తెలియని అనేక అంశాలు ఈ ధాతుకరువు కాలంలో క్షుణ్ణంగా లెక్కవేయబడినవి.

1875లోనే ధాతుకరువు సూచనలు కొంతవరకు కన్పించాయి. నైరుతి ఋతుపవనాలంతగా వర్షించలేదు. ఆ ప్రభావం అప్పటికి దత్తమండలం (రాయలసీమ) పైన వున్నంతగా నెల్లూరుమీద లేదు. ఐతే ఈశాన్యఋతుపవనాలు మాత్రం 1875 చివరిభాగంలో అతిస్వల్పంగా వర్షించినట్లు, 1876 జనవరిలో నెల్లూరుజిల్లా కలెక్టరు మద్రాసు ప్రభుత్వానికి పంపిన నివేదికలో పేర్కొన్నాడు. ఆ వేసవిలో ఎండలు మండిపోయాయి. జూన్ జులైలలో మంచి వర్షాలు లేకపోవడంచేత, ఆగస్టులో కరువుపనులు ప్రారంభించడానికి ప్రభుత్వ నిధులనుండి 10 వేలరూపాయలు కలెక్టరు మంజూరుచేశాడు. నెల్లూరు కలెక్టరు షార్ప్ (Sharp) అక్టోబరులో కనిగిరి ప్రాంతంలో పర్యటించి, వర్షాభావంవల్ల ప్రజలు బాలా దీనావస్థలో వున్నారని, త్రాగునీరు ఆహారం అత్యవసరం అని ప్రభుత్వానికి నివేదించాడు. దాదాపు జిల్లా పడమర తాలూకా లన్నింటిలోనూ ఇదేపరిస్థితి వున్నట్లు చెప్పవచ్చు. అయితే తూర్పుప్రాంతం-అంటే ఒంగోలు మొదలుకొని సూళ్ళూరుపేట (పోలూరు) దాకా–అప్పటికి పెద్దగా దెబ్బతినలేదు. కలెక్టరు మరొకనివేదికలో, ఉదయగిరికాలూకాలో పైరు మంచి ఫలితాలివ్వకపోవడంవల్ల వ్యవసాయకూలీలు కడుదీనావస్థలో వున్నట్లు, పట్టణాలలోని ముస్లిములలో నిరుద్యోగం ప్రబలంగా వున్నట్లు తెలియజేశాడు.

జిల్లా అంతటా ధాన్యం, పప్పుదినుసుల ధరలు విపరీతంగా పెరిగిపోయ్యాయి. 1875 డిసెంబరులో మణుగు బియ్యం ఖరీదు రు 2-7-0 లు వుండేది. అదేమణుగుబియ్యం 1876 డిసెంబరులో రు 5-14-0 లయ్యింది. జిల్లాలో దక్షిణాది ప్రాంతాలవారు మద్రాసుకు, ఉత్తరాదివారుకృష్ణాగోదావరి జిల్లాలకు (గుంటూరు ప్రాంతం కృష్ణాజిల్లాలో ఒకభాగంగా ఉండేది) తండోపతండాలుగా వలస పోయారని తెలుస్తూంది. పరిశీలన చేయగా, ఒంగోలు దక్షిణాది తాలూకాలనుండి కొందరు తమ ఆవులు, గొర్రెలను మందలుగా తోలుకొని వెళ్ళినట్లు కన్పిస్తూంది.

ఈ పరిస్థితులలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ తాలూకాలలో విస్తారంగా కరువుపనులు ప్రారంభింపబడ్డాయి. జమిందారీ తాలూకాలైన దర్శి, పొదిలి, వెంకటగిరి, సూళ్ళూరుపేట, (పోలూరు) లలోగూడ కొంతవరకు ప్రభుత్వం, కొన్ని చోట్ల జమిందార్లు కరువుపనులు పురమాయించారు. 1876 డిసెంబరు ఆఖరువారంలో జిల్లాలో ఉరామరికగా 49 వేల మంది కరువుపనులలో చేరివుండినారు. ఒక్క కందుకూరు తాలూకాలోనే వారిసంఖ్య 11,500 అటు; అందులో సగంకంటే ఎక్కువగా స్త్రీలు, పిల్లలు వుండినారు.

ప్రత్తికోడ్లు వెయ్యడం, పాతవి మరమ్మతు

ఫోన్: 1386

శ్రీ రాధాకృష్ణా వ్యవసాయ డిపో


17/293 యర్థబారివీధి - నెల్లూరు.

మావద్ద అధికోత్పత్తికి కావలసిన హైబ్రెడ్ సజ్జ, జొన్న, మొక్కజొన్న, ఆకు సత్తువ విత్తనములు కూరగాయల విత్తనములు, సస్యరక్షణ మందులు స్ప్రేయర్లు, స్పేరుపార్టులు దొరకును.

స్ప్రేయర్ల రిపేర్లు మా ప్రత్యేకత

Phone: 964

USHA



NELLORE FAN HOUSE

USHA SEWING MACHINES
&
USHA FANS
Trunk Road — Nellore-1

Usha Sewing Machines are available on easy instalments also.

Best wishes
to all our Customers

Remember for GENUINE
Automobile Spare parts
for Trucks.

DANAM AUTOMOBILE STORES

Motor Spare parts
&
Hardware Stores.

JAMES GARDEN
NELLORE-524002

With the best Compliments from-

P. Kota Reddy B. A.
(President)

Vekati Subbarami Reddy B. A., B. L
(Secretary)

D. Sreenivasulu (Treasure)

And
Member of

P. R. CLUB

GUDUR

Phone i 341

చెయ్యడం, చెరువులు త్రవ్వడం, చెరువుకట్టలు బాగుచెయ్యడం, బావులు త్రవ్వడం వగైరా పనులు చెన్నై చేస్తుండేవారు. అన్నిట్లోనూ ముఖ్యమైంది– సముద్రతీరం వెంబడి బకింగ్‌హామ్ కాలువ త్రవ్వకం. ఆ కాల్వతవ్వ, జిల్లాలోని మిగతా అన్ని పనులకూ ఈ జిల్లావాసుల సంక్షేమానికి ఉద్దేశించి నవే కృష్ణాజిల్లా (ఇప్పటి గుంటూరుజిల్లా) లోని గుంటూర్నుంచి మద్రాసువరకుగల ఈ బకింగ్‌హామ్ కాల్వ త్రవ్వకంపనిలో సగానికిపైగా దత్తమండలాల్లో బాగా దెబ్బతిన్న ప్రాంతాల కూలీజనానికి ఉద్దేశించబడింది. పెన్నాకు ఉత్తరాన కొంతమేరమాత్రమే నెల్లూరుజిల్లా వాసులకు కేటాయించారు. ఈ కాల్వపనులకు దత్తమండలంలోని ఐదు జిల్లా (అప్పటికి అనంతపురంజిల్లాలేదు) నుంది కూలీలు ఎక్కువగా వచ్చారు. ఇటువంటి వలసను ప్రభుత్వం అనేక విధాలుగా ప్రోత్సహించింది; వారికి ఉచితంగా దారిఖర్చులుకూడా యిచ్చింది.

మరునాడు–1877లో – ఈ కరువు రక్కసి కరాళనృత్యం పరాకాష్ఠాయిని చేరుకొని, 'ధాతు కరువు' (Great Famine) గా చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయింది. ఆసంవత్సరం వర్షాలు బాగా తగ్గిపోయాయి. 1876లో పంటలు బాగా దెబ్బతినడంవల్ల రైతులవద్ద ధాన్యం ఏమీ మిగలలేదు. కొద్దిమంది కర్షకులుమాత్రం దాచివుంచిన ధాన్యాన్ని అధికధరలకు విక్రయిస్తుండినారు. మార్కెట్టులో బియ్యం రు 7 లకు పైగా అమ్ముతుండింది. కరువుపనులమీద పని వారి ఒత్తిడి హెచ్చింది. మరికొన్ని రోడ్లు, కట్టడాలు కరువు పనులక్రింద ప్రారంభించబడ్డాయి. దత్తమండలాల నుంది వచ్చినవారుకాక నెల్లూరుజిల్లాలో కరువు పనులమీద జీవిస్తుండిన వారిసంఖ్య దాదాపు 70 వేలదాకా వుండింది. దీన్నిబట్టి జిల్లాలో దాదాపు 5 శాతం జనం కరువుపనులమీద, ఉచితభోజన శాలల్లోను బ్రతుకుతుండేవారని తెలుస్తూంది. మద్రాసు రాష్ట్రంలో దత్తమండలాల తర్వాత అధికసంఖ్య ఇదే. ఇతర జిల్లాకు, బర్మాకు, సైజాం ప్రాంతాలకు వలసవెళ్ళినవార్నిగూర్చి ఖచ్చితమైన సమాచారం ఏదీలేదు. మద్రాసు నగరంలో తెరవబడిన ఉచితభోజనశాలల్లో నెల్లూరీయులెంతమంది వుండేవారోకూడా తెలియదు.

క్షామ తర్వాత తిరిగివచ్చినవారురాగా, 1881 నాటికి ఇతర జిల్లాలలోవున్న నెల్లూరీయుల సంఖ్య ఇనాళా శెక్కలనుబట్టి తెలుస్తూంది. ఆ విధంగా స్థిరపడిన నెల్లూరీయుల సంఖ్య అన్నిటికన్నా కృష్ణా (గుంటూరుతో కలిసి) జిల్లాలో ఎక్కువగా వుండేది. 1881 లో కృష్ణాజిల్లాలో నెల్లూరీయుల సంఖ్య- 33,502. వారిలో సగానికిసగం స్త్రీలు గనుక, వారందరూ శాశ్వతంగా వలసవెళ్ళిన వారని చెప్పవచ్చు. ఆ శాశ్వత వలస అయితే సాధారణంగా పురుషుల సంఖ్య ఎక్కువగా వుంటుంది. 1881 నాటికి మద్రాసు నగరంలో అటువంటి నెల్లూరీయులు 8050 మంది మాత్రమే వున్నారని శెక్కశేల్చారు. అయితే కృష్ణాజిల్లాకు, మద్రాసుకు వెళ్ళిన మొత్తం నెల్లూరీయుల సంఖ్య కాని, తిరిగివచ్చినవారిసంఖ్యకాని తెలియడంలేదు.

ఈ ధాతుకరువులో బర్మాకు వలసపోయిన నెల్లూరీయుల సంఖ్యకూడా తక్కువగా యేమీలేదు. ఈ వలసను ప్రభుత్వంకూడా ప్రోత్సహిస్తుండేది; బర్మాలో ఉచితంగా భూమి యిస్తామని జిల్లా రాజపత్రా(District Gazatte)ల్లో ప్రకటించారు.

ముందు కరువుకు సంబంధించి మనకు లభ్యంకానివి, 1876–78లో ప్రభుత్వ నివేదికలలో పొందుపరచబడినవి, కొన్ని ముఖ్యమైన పరిశీలన అంశాలు వున్నాయి. ధాతుకరువులో అమలులో వున్న పనివిధానాలు, కూలిరేట్లువగైరాలు చూద్దాం-

ధాతుకరువు : పని విధానాలు

కరువుపనులు–ముఖ్యంగా బకింగ్‌హామ్ కాల్వ పని–మూడువిధాలుగా సాగింది. (1) కంట్రాక్టు (2) గ్యాంగ్ (Gang) (3) పనిబట్టి కూలి.

కంట్రాక్టు పద్ధతిలో కొన్ని ఫర్లాంగుల - లేదా దాదాపు ఒకమైలు-పొడవు కాల్వ కంట్రాక్టర్లకివ్వబడేది. వారిక్రింద పనిచేసే కూలీలకు కూలిడబ్బు ధాన్యరూపంలో యిచ్చేవారు. మంది శక్తి సామర్థ్యాలు కలిగి, బాగా దిట్టంగా పనిచెయ్యగల్గిన వారు ఎక్కువగా ఈ కంట్రాక్టర్ల క్రింద వుండేవారు. కాబట్టి వీరిలో సగటుమనిషి పనికానీ, కూలీకికానీ, మిగతా రెండు పద్ధతులలో పనిచేసే వారికంటే ఎక్కువగా వుండేవని చెప్పవచ్చు.

రెండవది - గ్యాంగుపద్ధతి. ఇందులో 10మంది నుంది 50 మందిదాకా ఒక గ్యాంగ్‌గా చేరేవారు. కంట్రాక్టరు మాదిరే వీరుకూడా కొంతభాగం కాల్వను పంచి తీసికొనేవారు. అయితే వైళ్ళు ఫర్లాంగులు కాదు; కొన్ని గజాలుమాత్రమే–ఒక్కరోజు పనికి సరిపోయేటంత. ప్రతిగ్యాంగుకూ ఒక మేస్త్రి ఉండేవాడు. అతనిద్వారా మిగతావారందరికీ దినకూలీలు అందజేయబడ్తుండేది.

ఇక మూడవ పద్ధతిక్రింద బలహీనులు, సోమరులు మాత్రమే చేర్తుండేవారు. ఈ పద్ధతిలో ప్రభుత్వాధికారులే స్వయంగా కూలీలచేత పనులు చేయించి, కూలీ చెల్లించేవారు. ప్రతి ఒక్కరిచేత వారు చేయగల్గినంతపని చేయించి, దినభత్యానికి సరిపోయే కూలీ యిస్తుండేవారు. వాళ్ళలో చాలా మంది కనీసపుపనికూడా చేసేవారుకాదు.

ఈపద్ధతుల్ని సక్రమంగా అమలుజరపడానికి తాసిల్దారు హోదా కల్గిన ఉద్యోగులను సూపర్ వైజర్లుగా నియమించేవారు. దత్తమండలాలనుండి వలసవచ్చిన కూలీల యోగక్షేమాలను చూడ్డానికి డెప్యూటీ తాసిల్దారు హోదాగల్గిన ఉద్యోగులు ప్రత్యేకంగా అయాప్రాంతాలనుండి వచ్చినట్లు తెలుస్తూంది.

డబ్బు బదులు ధాన్యం

కూలి చెల్లింపు పద్ధతి, కూలిరేట్లు విషయంలో అంతకుమునుపు ఏ కరువురోజుల్లోనూ లేని కొన్ని సూత్రాలను ధాతుకరువుకాలంలో ప్రభుత్వం ఏర్పరచుకోవలసి వచ్చింది. ఎంత జాగ్రత్తగా వ్యవహరించినా, కొన్నిచోట్ల అబందర అవకతవకలు తప్పలేదు.

తొలుత నగదురూపంలో కూలి చెల్లిస్తుండేవారు; కానీ మార్కెట్లో ధాన్యంధరలు చుక్కలను నిక్కిచూడ్డంతో, డబ్బుబదులు ధాన్యమే యివ్వవలసివచ్చింది. మొదట కొన్నిచోట్ల కొద్దికొద్దిగా మాత్రమే ఈ ధాన్యంకూలీ పద్ధతిని ప్రవేశపెట్టినా తర్వాత తర్వాత అన్నిచోట్లా అన్నిపనులకూ ఈ పద్ధతే అమలులోకి వచ్చింది. ఆ విధంగా ధాన్యం కూలీ తీసుకొంటుండిన కూలీలు మొత్తంమీద 75 శాతానికి పైగానే వుండేవారు.

ప్రభుత్వపు కూలిరేట్లు

మొట్టమొదట 1876లో కరువుపనులు ప్రారంభదశలో ప్రభుత్వం మూడవపద్ధతిక్రింద పనివారికి కనీస్యపు కూలీరేట్లను ఏర్పాటుచేసింది. అవి యిట్లా ఉండేవి-

మగవారికి ఒక్కొక్కరికి 2 పౌన్ల బియ్యం 6 పై

ఆడవారికి ఒక్కొక్కరికి 1½ పౌన్ల ధాన్యం 4 పైసలు
పిల్లకాయలకు „ 1 పౌను ధాన్యం 3 పైసలు

–ఇది మూడవవర్గపు కూలీల కథ్యాలు. అంటే దిగువ రెండువర్గాలక్రింద పనిచేసే కూలీల రేట్లు యింతకంటే హెచ్చుగా వుండేవన్నమాట. దీన్ని బట్టి మనకర్థమయ్యేది–మొదటి రెండు వర్గాలలో (కంసాళ్ళు, గ్యాంగు) చేరే కూలీలకు వని బాగా ఎక్కువగా వుండడమేగాక, వారి కటుంబాలలో మరికొందరి పోషణభారంకూడా వారిమీదవుండేది. మూడవరకం కూలీలకుమాత్రం ఈబరువు అంతగా వుండేదికాదు. ఎందువల్లనంటే, పనిచేయగల్గిన స్త్రీలు, పిల్లలకుకూడా కూలి, పనిచేయలేనివారికి వారితిండికి సరిపోయేంత 'ఉచిత రేషను' యివ్వబడ్తుండేది.

పెంపుల్ కూలిరేట్లు

కాని ఫై కూలీరేట్లు ఎంతోకాలం అమలుజరగలేదు 1877 ప్రిబవరి ప్రాంతాలలో సర్ రిచర్డ్ పెంపుల్ (Sir Richard Temple) అనే ప్రత్యేక అధికారిని ప్రభుత్వం క్షామప్రాంత పరిస్థితి సమీక్షార్థం దక్షిణదేశానికి పంపింది. ఆయన ఫిబ్రవరి దినరివారంలోనే నెల్లూరుజిల్లాకు వచ్చాడు. ఆయన మద్రాసు ప్రభుత్వానికి అందజేసిన తన నివేదికలో బకింగ్‌హామ్ కాల్వపనికి చాలినంత మంది పనివాళ్ళు లేరనీ; లెక్కలప్రకారం 90 వేల మందికి పని కల్పించే అవకాశాలున్నా, అందులో ఇరవయింటు మూడోవంతుమాత్రమే అక్కడ పని చేస్తుండివారనీ; పనివాళ్ళు బలంగా ఆరోగ్యంగా వున్నారనీ; అందుకు కారణం వారికి ప్రభుత్వం హెచ్చుకూలివివ్వడమేనని పేర్కొన్నాడు. అంతే కాదు; కూలీరేట్లు బాగా తగ్గించి ఎంతోడబ్బు పొదుపు చెయ్యవచ్చునన్నకూడా ఆయన సూచించాడు. ఆయన తలఒకటికి నిర్ణయించిన కూలీరేట్లు యివి:

మగవారికి 1 పౌను ధాన్యం, 6 పైసలు
ఆడవారికి 1 పౌను ధాన్యం, 3 పైసలు
పిల్లలకు ½ పౌను ధాన్యం, 3 పైసలు

ఈ పెంపుల్ రేట్లను అప్పటికి అమలులో వున్న రేట్లతో పోల్చిచూస్తే, డబ్బువిషయం అర్థంది, ధాన్యం కూలీలలో బాగా తగ్గుదల కనిపిస్తుంది. ఆడవాళ్ళ కూలీలలో అరపౌను ధాన్యం తగ్గించారు; మగవారికి, పిల్లకాయలకు సరిగ్గా సగం కూలి తగ్గించేశారు. ఆడవారికి డబ్బుకూలి ఒక పైసామాత్రం తగ్గింది.

పెంపుల్ రేట్లపై విమర్శలు

పెంపుల్ సిఫారసుచేసినరేట్లు వెంటనే మద్రాసు రాష్ట్రమంతటా అమలులోకి వచ్చాయి. అయితే అవి ఎవర్నీ తృప్తిపరచలేకపోయాయి. ఈ కొత్త రేట్లు తమ కనీసభత్యానికైనా చాలవని కూలీలు వాపోయారు. ఈ కూలిరేట్లను ప్రభుత్వాధికారులు కూడా విమర్శించారు. అనాటి కానిటరీ కమీషనరు డాక్టరు కార్నిష్ (Dr. Cornish) పెంపుల్ రేట్లతో పనివాళ్ళు తమబొందిలో ప్రాణాలు నిలుపుకోడానికికూడా చాలనట్లున్నాయని అన్నాడు. భార్య, భర్త, ముగ్గురు పిల్లకాయలువుండే సాధారణ కుటుంబానికి, వీపని చెయ్యకపోతే రోజుకు ఐదుపౌన్లు, పనిచేస్తుంటే 7 పౌన్లు ధాన్యం అవసరమవుతుందని డాక్టర్ కార్నిష్ నిరూపించాడు. కాబట్టి నగటుమనిషి కనీసపు కూలీరేటు రోజుకు 1½ పౌన్ల ధాన్యం, దాంతో కొంతడబ్బు యివ్వాలని అయన సిఫారసుచేశారు. అంతేకాదు– అడబ్బు ఒకపౌన్ను క్రొవ్వునిచ్చే పదార్థాలను, రెండు పౌన్ల పప్పుపదార్థాలను, తగుపాటిగా మసాలా ద్రవ్యాలను కొనుక్కోడానికి సరిపోయేట్టు వుండాలనికూడా ఆయన సూచించాడు. పెంపుల్ నిర్ణయించిన రేట్లేయిస్తే, కూలీలు పనిచేయగల స్థితిలో వుండలేరని స్పష్టం చేశాడు.

మరొక డాక్టరు విమర్శ

అప్పటి మద్రాసు ప్రభుత్వపు సర్జన్ జనరల్–డాక్టర్ రాస్ (Dr. Ross) కరువుపనులు ఆధారంగా బ్రతికే పనివాళ్ళమీద చాలా ప్రయోగాలు జరిపాడు. కడకు ఆయన తేల్చింది– పెంపుల్ రేట్లతో కూలీజనం ఆరోగ్యంగా వుండడం అసాధ్యం అని. అయన 1877 మార్చి ఏప్రిల్ నెల్లలో పనివారి బరువులు కొలిచి, వారి సగటుబరువు క్రమంగా తగ్గిపోతూందని, అనారోగ్యం పెరిగిపోతూందనీ; అందుకు కారణం, చాలిచాలని కూలీరేట్లని ప్రభుత్వానికి నివేదించాడు.

అయితే ప్రభుత్వం ఈ విమర్శను సులభంగా అంగీకరించలేదు. కరువువల్ల శవాలు విపరీతంగా చనిపోతున్నాయని, తక్కువ కూలాకు చెందిన పనివారు వాటిమాంసం తింటున్నారని, అందువల్ల డాక్టర్ రాస్ పరిశీలన చాలామంది విషయంలో సరికాదని జిల్లా కలెక్టరు ప్రభుత్వానికి జవాబు వ్రాశాడు. కలరా వగైరావ్యాధులు చచ్చిన పశువుల మాంసం తినడంవల్ల ప్రబలినాయేకాని, కూలిరేట్లు తక్కువ కావడంవల్ల కాదని వాదించిన ప్రభుత్వోద్యోగులు కూడా లేకపోలేదు.

ఈ వాదప్రతివాదాలింతటితో ఆగలేదు. 1877లో బకింగ్‌హామ్ – చాందోస్‌రాజు (Duke of Buckingham and Chandos) తన పర్యటనలో నెల్లూరు జిల్లానుకూడా సందర్శించి, కరువుపనుల్లో పనిచేసేవార్ని చూచాడు. చూచి ఆయన వ్యాఖ్యానించాడుగదా– పెంపుల్ కూలీ రేట్లు చాలా తక్కువగా వున్నాయన్నాడు; చాలీ చాలని కథ్యాలవల్ల కూలీజనం పరిస్థితి దినంగా హీనంగా వుందన్నాడు. వారు పాములను, బల్లులను పోలినవాటిని (ఉడుములా?) కూడా తిని బ్రతుకులీడుస్తున్నారనీ; పగలంతా కష్టించి పని చెయ్యడం, రాత్రిపూట వాటికోసం దగ్గర్లో వున్న అడవుల్లో తిరగడం– ఇట్లా బ్రతుకుతున్నారని అన్నాడు.

కట్టకడపటికి సవరింపు!

పెంపుల్ కూలీరేట్లమీద జరిగిన వాదప్రతివాదనలు భారతప్రభుత్వ దృష్టికి పోయాయి. చివరకు తాను నిర్ణయించిన రేట్లు చాలాతక్కువనీ; కూలీలు వాళ్ళ కుటుంబాలు ఆరోగ్యంగా వుండాలంటే ఆ కూలి చాలదని పెంపుల్ ఒప్పుకొన్నాడు. తర్వాత కూలీరేట్లు కొద్దిగా పెంచడానికి మద్రాసుప్రభుత్వం అంగీకరించింది. నెల్లూరుజిల్లాలో నగటు మనిషి ధాన్యపుకూలీ రోజుకు ఒకటిన్నర పౌన్లదాకా పెరిగినట్లు తెలుస్తూంది. ఆ సవరించిన రేట్లు 1877 చివరి తర్వాతగాని అన్నిచోట్లా అమల్లోకి రాలేదు.

ధాతుకరువు ఫలితాలు-
పదేళ్ళలో జనాభా తగ్గింది!

మొత్తమ్మీద ధాతుకరువు అనబడే 1876-78 నాటి మద్రాసు మహాక్షామం నెల్లూరుజిల్లాను మూడేళ్ళపాటు పిప్పి పిప్పిచేసిపారేసింది. దాని ప్రభావంనుంచి పూర్తిగా కోలుకోడానికి నాలుగైదేళ్ళు పట్టింది. 1880 దాకా ఈకరువు ప్రభావం, భయాందోళనలు ప్రజల్లో ప్రబలంగా వుండేవి. ఈకరువువల్ల వేలాదిజనం–ముఖ్యంగా సన్నజనం, కూలీలు–మరణించడమో, వలసపోవడమో జరిగింది. 1871 జనాభాలెక్కలతో 1881 జనసంఖ్యను పోల్చి చూస్తే, దాదాపు 12 శాతం తగ్గిపోయింది.

అంటే పెరగాల్సిన జనన లు తగిపోయిందన్న మాట! పెన్నేన ప్రారంభించిన నాటి నుంది ఈ నాటిదాకా–అంటే 1871 నుంది 1971 దాకాలెక్కలు చూసే, నెల్లూరుజిల్లాలో జనాభా గడం ఉన్నది ఆ దశాబ్దిలో తప్ప మరెప్పుడూ జరగలేదు.

నెల్లూరుజిల్లాను పట్టిపీడించిన కరువు కాటకాల కథలిది. చరిత్రపుటలలో చెరిగిపోని ఈ దౌర్భాగ్య మట్టాలవెనక ఎన్నికన్నీ ళ్లు, ఎన్నికడగండ్లు దాగి వున్నాయో చెప్పలేము. ఎన్ని పచ్చని సంసారాలు ఆ కరువు రక్కసికి బలి యి, నామరూపావశేషా లైనా లేనుండా పోయాయో, ఎన్ని నిండు కుటుం బాలు ఆ జ్ఞామాగ్ని కి గట్టరిం వినా ఆహుతయి పోయాయో ఊహించలేము.

ఈ కరువులవల్ల ఆర్థిక పరిణామాలేకాదు; ఎన్నో సామాజిక పరిణామాలుకూడా ఏర్పడ్డాయి. వాటినన్నిటి సమగ్రంగా పరిశోధించ వలసిన కార్యత చరిత్రకారులమీద ఉంది.

ఈ వ్యాసానికి ఉపకరించిన కొన్ని గ్రంథాలు:

1) M. Pattabhirama Reddy Some Features of Nellore Mandalam in the 17th Century

2) M. Pattabhirama Reddy East India Company in Andhra, with Special Reference to Agrarian System 1760-1820

3) Govt. of Madras: Proceedings of the Board of Revenue; 1800–1881

4) Famine Reports 1879-81: Govt of India

5) Papulation Census Report: Govt. of India

6) Govt. of Madras: Selections from the Records of Nellore Collectorate, Nellore 1876

7) J. A. C. Boswell: A Manual of Nellore District, Madras 1873

8) Rundall Settlement Reports 1870-72

9) M. Atchi Reddy: Agrarain History of Nellore Dt. : A Study of Selected Aspects (un published Ph. D. thesis submitted to the University of Delhi 1976)

10) V. Shanmugasundaram: The Great Famine of 1876-78 (un published Ph.D. Thesis. University of Madras 1964)

11) Dharmakumar: Land and Caste in South in India. Cambridge 1965

12) The Madras Mail: 1850-80



జనతా ఎంటర్ ప్రైజస్

జె. వి. బిల్డింగ్స్ – నెల్లూరు.

ఫోన్ : 1888

★

WELCOME

★

ఎస్టేట్ బ్రోకర్సు అండ్ స్కీము ప్రమోటర్సు

Grams: SHANTI

Phone: Shop 226
Res: 1126

Laxmi

JEWELLERY

(Air Conditioned)

WHOLESALE JEWELLERS

CHINNA BAZAAR, Post Box. No. 39

NELLORE-524001 (A. P.)



Grams: JEWELLERS G. L. No, 7/74 Phone: 1200
P. B. No. 52

Jewellery House

Wholesale Jewellers :: Prop: BHOORMAL

13/61 Mandapala St., NELLORE-524001.

నెల్లూరు సీమ

—శ్రీ ముదివర్తి కొండమాచార్యులు

శ్రీశైలమల్లేశు సిగలోని సిరిమల్లె
విరిసేనెవోని వాక్పరిణి గలిగి
సింహాచలేంద్ర నృసింహు వక్షముమీఁది
మంచిగంధమువోని మనసు గలిగి
భద్రగిరిప్రభు పాద గోదావరీ
నదివోని శుభజీవనమ్ము గలిగి
గరుడాద్రిమందిరు కస్తూరికాపుండ్ర
కమువోని సురభిళఖ్యాతి గలిగి

పొలఁపు బలు పొందిన తెలుంగు పుడమికల్లి
కూఁతులఁ దెల్గ గారాలకూచి యగుచు
నచ్చముగ నమ్మగుణముల నతిశయిల్లు
మేటి నెల్లూరుపురి యిను సీటుకత్తె.

నెల్లిధాన్యఁబు కొల్లగా నేలనాల్గు
చెఱఁగుల ఫలించుకతమున సిద్ధ మయ్యె
పరఁగ నెల్లూ రనెడుపేరు పాకనాటి
ధర్మ సామ్రాజ్యరమకు ముఖ్యాలపేరు.

చాళుక్య వల్లన చోళాది నృపతుల
కులకుగద్దెలు కుదుర్కొన్నచోటు
సురభారతికిలేని సొంపులు పెంపులు
తెనుగుకబ్బము కూర్చుకొనినచోటు
మగటిమి పురికొల్పి మగల పోరికిఁ బంపు
పడఁతుల కుగ్గుఁటా లిడినచోటు
నెఱికొఱ లన్నట్టి యురుదైన బిరుదమ్ము
ధరియించు దంటులు వరలుచోటు

పిడుప జిడజిడ నేసు లుట్టెడు పిసాణి
పంట నీరార దండిగా పండుచోటు
ఉత్తరపు పెన్నయొడ్డున నొప్పుగులుకు
బిరయశోహారి విక్రమ సింహనగరి.

పేఁటి నప్పుకమ్ము మును
విక్రమసింహవిభుండు గట్టి వి
స్తారయశమ్ముతోడ పరిపాలన
సల్పుఁ గాదు; ప్రాంతకాం
తారములెల్ల సింహసముదగ్రము
లౌటను గాదు ప్రోలికా
పేరు మఱిల్లుటిల్; ప్రజలు
విశ్రుత విక్రమసింహు లౌటనే.

వేంగినాటను వెలనాటి వెలసియున్న
గౌతమికి కృష్ణవేణికి గారవంపుఁ
జెలియలై పాకనాటికి కొలువునిచ్చు
పావన పినాకినిఁ మెచ్చ బ్రహ్మవశమె?

సుప్రదక్షిణనామ విశ్రుతిని గన్న
పెన్నజలకమ్ము పాపమ్ము పిలుకుమార్చు
బ్రహ్మరాక్షసపీడలఁ బాఱదోలు
కుష్ఠరుజ పుట్టుచెడఁ గూల్చి కుశల మొసఁగు.

శరనిధి మెట్టిన యిల్లుగ
పురమున్మరుచేతిఁబిల్లు పుట్టినయిలుగా
వరలు పినాకిని నెల్లును
పురమండలజనుల పుట్టుభోగులఁ జేయున్.

మున్నూటయ్వది గుళ్ళకో నెలఁగుచున్
మునిగిళ్ళ ఛాత్రాళికో
విన్నాణమ్ముగ వేదములో చదువు
పృథ్వీదేవతాపాళికిన్
మన్నిలై రహిమించు వంటకుల
మాన్యశ్రేణికిన్ పాపమై

వన్నెంగాంచిన సింహపత్తనము
గొప్పం జెప్పగా నేటిఁ?

ఎవటి భక్తవరేణ్యు లెల్లరు హరిహరా
ద్వైత సిద్ధాంత ప్రవర్తివరులు
ఎవటి పండితవర్యు లెల్లరు శాంత్రి
యార్థ తాత్పర్య రహస్యవిదులు
ఎవటి వీకోత్తంసు లెల్లరు యుద్ధవం
చక కథా నవరసా స్వాద రతులు
ఎవటి రాజ్ఞీకిజ్ఞు లెల్ల రుద్యోగమ్ము
సాంతమ్ము కంఠస్థ మైనవారు

ఎవటి వీరునా రనిగాక యెల్లజనులు
తిక్కమఖి భారతమ్మును తెనుఁగు తోఁట
నిచ్చలు విహార మొనరింతు రిచ్ఛతోడ
అట్టి నెల్లూరు పొగడంగ నలవి యగునె?

సాగరసంభవమ్ములఁగు శౌక్తిక
మౌక్తిక విద్రుమమ్ములఁ
రాగులు బొన్నలుం బలెను
రాసులు రాసులు వోసి దూరదే
శాగతులైన వర్తకుల కమ్మెడు
సింహపురీ వరమ్ములో
చాఁగురె! లక్ష్మి కాపురము సల్పెడు
నిల్కడ గల్గి నిత్యము

కాముండు మోపెట్టు కార్ముకమ్ముల పోల్కి
కడువంపు సొంపైన కన్నుబొమలు
వాడు సంధించు క్రొవ్వాడి తూపులరూపు
చులుకైన క్రీగంటి చూపుగములు

Phone : 400 Grams : NESTA

NELLORE STRAW BOARDS

NAVALAKH GARDENS - NELLORE.

Manufacturers of

Quality Straw Boards, Mill Boards and Other Boards.

Straw Boards according to the required specification of customers also undertaken.

WITH THE BEST COMPLIMENTS FROM

Pramodaya,
Agents : Bharat Refineries Ltd.
Nellore, Buchi & Kavali

P. T. Gopalachari & Sons
Dealers . Bharat Refineries Ltd.
Stonehousepet - Nellore-2.

Sairama Traders,
Dealers : Bharat Refineries Ltd.
Venkateswara Puram - Nellore-2

Prasanthi Fuels,
Dealers : Bharat Refineries Ltd.
Kavali - Nellore District.

Kennard & Co.
Dealers : Bharat Refineries Ltd.
Trunk Road - Nellore-1

వాడు పారింపు జ్యావల్లుల క్రైవడి
నిక్కు పెక్కులంగల సీలిజడలు
వాడు స్వారియొనర్చు వాజి వల్కుల రీతి
వాపించు నర్మసంభాషణములు

ఏమి వక్రువఱిగిగుబ్బ లేమి మోవు
లేమి మోము లేమినడుము లేమి ముక్కు
లేమి చెక్కులు నెల్దారు సీమలోని
అక్కువక్షియు నూహ్యా కనుఁగొఁదెల్లి

సోగ కనుంగవఁ బెళుకుఁ
జూపులు నర్తన మాడుచుండ లీ
లాగతి సంధ్యలఁ కుసుమ
లావిగ లమ్ముచు వూవుపెత్తులఁ
బీఁగరు; తత్పురీ వివణి
వీధులలో నడయాడ నానెో యా
రాగవతీ నితంబమును
రమ్యకుచంబులు రాయకుండగఁ

ఊరికి తూర్పునంక లవ
ణోదధి చెల్దెలికట్టడాక ము
క్కారులు వండు కండగల
కయ్యలు; తమ్మలపాకు తోఁటలున్;
నారికడంపు తోఁపులు;
వనప్రియ కూటయులైన చూతభూ
మిరుహవాటముల్ సొంపగు
మిరును భాగ్యరమాస్పదమ్మలై

కైలాసాచలవాస! శంకర! శివా!
కాత్యాయనీ వల్లభా!
నీలగ్రీవ! హరా! జటాజినధరా!
నీవే సవా మమ్మలన్
పాలింపన్ శరణంచు మ్రొక్కులిడు
సద్భక్తామ సంఘాధమై
మూలస్థాన మహేశ్వరాయతన
మొప్పున్ దక్షిణాశాతటిఁ.

ఉర్వీశాకి తూఁపై
కర్ణసుభగఖఁవిహఁగ కలనిస్వనమై
స్వర్ణాచెఱువు కనులకు
పూర్ణానందమ్ముగూర్చు పురికి ప్రతిదిఁ.

మార్గశీర్షమునందు మందినూనియతోడ
అభ్యంజనస్నాన మాడువాఁడు
కుంచంబు తలగడ కుంభినసేంద్రుండు
మంచంబుగా పవ్వళించువాఁడు
నాభిపంకజమందు వలువ అంఘ్రులదెంత
శ్రీదేవి భూదేవి చేఁగువాఁడు
ముక్కోటిపేఁగుజామున భక్తకోటికి
ద్వారదర్శన మిచ్చి తనుపువాఁడు

సొలపుఁజూపుల పెన్నక్కఁ జూచువాఁడు
భువనమోహన పృథుసుధామూర్తి సౌఖ్య
దాయకుఁడు తల్పగిరి రంగనాయకుండు
పట్టణోత్తరదిశయందు పఱఁతిల్లు

నిరవద్యంబగు వేదఘోష నడుమన్
విరాభిషేకంబు దు
ర్ధర దోశ్చండ పరాక్రముండు మధురా
రాజౌ జటావర్మ సుం
దరపాండ్యుం డెట గ్రక్కొనెన్ మును;
స్వభక్తవ్రాత రక్షాసమా
దర రంగేశ్వరు దివ్యసన్నిధిని
సందర్శించినం జాలదే?

జిలుఁగగు కంచిపట్టు మడి
చేరులు రవ్వలకమ్మలున్ మొగ
మ్మున తిరుచూర్ణరేఖకలు
పువ్వులనజ్జలు నిమ్మవండు చా
యల మనుమేను లొప్ప మనసారగ
రంగఁగొల్వ సంజలఁ
దులదుల వచ్చు వైష్ణవ
వడూటుల పోఁడిమిఁజూడ వేడుకొ.



కొలువయి యుండ రంగవతి
గోముగ చిత్రరిమేళ మండపిఁ
తొలకరి క్రొమ్మెఱుంగు సయి
దోడులు రంగుగ రామతీర్థపుఁ
వెలదిలవల్ విలాసములు
విభ్రమముల్ నవహావభావముల్
వెలయఁగ సల్పునాట్య మొక
వేయి కనుల్ వఱయుఁ కనుంగొనవ్.

రక్తి ఱంపిల్ల ఇరుగాళశక్తిసూత్ర
పరశురాముని కథఁబాడ వంబారు
కాళియందెఱ గజ్జెలు గల్లు రనఁగ
కాఁడవంబాడు మాతంగి కరమె పొగడ?

కనులంజూశక నానుపెట్టు? కనినఁ
గయ్యాళిగంపైన దు
ర్మనముం బట్టుట దుష్కరంబగు లోహో!
మాతంగికా దద్దిరా!
మనదైతేయ నిలింప నిర్మథిక
రంగత్తుగ భంగాబ్ధిలో
జననం బందిన ప్రేమదీవియగు
సాఁజ దిందిరా దేవియే!

పరమేశ్వరుఁడగొల్ల పద్మనాభుఁడు గొల్ల
పరమేష్ఠిగొల్ల కాపండుగొల్ల
చల్లద్రావినవార లెల్లను గొల్లలే
గొల్లజాతికి మించు కులము కల్ల
అంచు గ్రామము తూర్పుటంచున విలసిల్లు
గుడిలోని గంగకు కోరిమ్రొక్కి
వైశాఖపూర్ణిమ వాసరమ్మునఁ జాగు
జాతరలో కొమ్ము జంపురవళి

వీరణము తిత్తిమ్రోఁతలు విస్తరిల్ల
కొమ్మువారలు పూజరి గొల్లవారు
అడ్డతిక్కన రణవీరగాథ సెప్ప
నెత్తు రుడుకెక్కు; రోమముల్ నిక్కవొడుచు.

G. PADMANABHA REDDY

ENGINEERS AND CONTRACTORS.

Executing Specialised

IRRIGATION

PROJECTS

Head office: HYDERABAD. Managing branch office: POGATHOTA, NELLORE (A. P.) Phones: 142, 217.

నెల్లూరు సేద్యం: నాడు-నేడు

శ్రీ డి. వి. ఎస్. రాఘవేంద్రరావు, శ్రీ జి. వెంకటరావు

నూరేళ్ళనాటి వ్యవసాయం, ఆనాటి పంటలు, పనిముట్లు, అప్పటి సేద్యపు పద్ధతులు, రైతులు, వారి స్థితిగతులు, నమ్మకాలు–ఇవన్నీ పరిశీలిస్తే నాటికీ నేటికీ ఎంత మార్పు–ఎంతటి ఉప్లవాత్మక మైన మార్పు–అని ఆశ్చర్యం కల్గుకుంది. బహుశా 1863లో మద్రాసు ప్రభుత్వం వ్యవసాయరంగం మీద దృష్టి సారించడమే ఈ మార్పుకు శ్రీకారం చుట్టడమేమో! అప్పట్లో వ్యవసాయాన్ని నవీన పద్ధతులకు మరలించడానికై కొంత ప్రయత్నం జరిగింది. ఇంగ్లండు నుండి ఆధునిక వ్యవసాయ పరికరాలు తెప్పించి, సైదాపేటలో 350 ఎకరాలు ప్రత్యేకంగా సాగుచేశారు. అయితే స్థానిక పరిస్థితులపట్ల సంపూర్ణావగాహన లోపించడంవల్ల, ప్రయోగాత్మకంగా వ్యవసాయాన్ని సాగించడానికి తగిన సాంకేతిక పరిజ్ఞానం కల్గినవారు లేకపోవడంవల్ల ఆ ప్రయత్నం విఫలమైంది; 1871లో విరమించబడిందికూడా! తర్వాత సైదాపేటలోనే 1876 లోనే వ్యవసాయ కళాశాల స్థాపించబడింది. తర్వాత 1906లో ఆ కళాశాలను కోయంబత్తూరుకు మార్చారు. వ్యవసాయాన్ని శాస్త్రీయ దృక్పథంతో అర్థంచేసుకోడానికి, అవరించడానికి అది ఎంతో ఉపకరించింది.

'నెల్లు' అంటే తమిళంలో వడ్లు అని, నెల్లూరు వడ్లకు ప్రసిద్ధిచెందిన ప్రాంతంగనుక దీనికాపేరు వచ్చిందని ఒక నానుడివుంది. 'నెల్లు' నుంచి 'నెల్లూరు' వచ్చిందనడం ఒక చమత్కారమే అయినా, అందులో కొంతవాస్తవమూ లేకపోలేదు. నెల్లూరు అనేపేరును సార్థకంచేసేవి మొలగొలుకులు ధాన్యం. అయితే ఈ మొలగొలుకులు అతిప్రాచీనమైన పంటకాకపోవడం, నూరేళ్ళ యివతలివంటే కావడం గమనార్హం.

నెల్లూరుజిల్లాలో వందేళ్ళక్రితం– అంటే 1870 ప్రాంతాలలో– రెండు అదున్లు ఉండేవి. 1) పునాస, లేక ముదురు (జూన్-మార్చి), 2) పైరు (జనవరి-ఏప్రిల్). మొదటి అదునులో నైరుతి ఋతుపవనం వల్ల, రెండవ అదనులో ఈశాన్య ఋతుపవనం వల్ల పంటలు వండుతుండేవారు. అప్పటికీ యిప్పటికీ ఎంతతేడావుందో చూడండి! ఇప్పుడు వరి ముఖ్యంగా మూడుకార్డలో సాగుచేయబడుతూంది. ఎడగారు (మే, జూన్ – ఆగస్టు, సెప్టెంబరు), మొదటికారు-లేక మొలగొలుకుకారు–అరీఫ్(ఆగస్టు సెప్టెంబరు – డిసెంబరు, జనవరి), ఆఖరుగా మాడవకారు– రబి (జనవరి, ఫిబ్రవరి– ఏప్రిల్, మే). ఇతర పంటలకు రెండు అదన్లు మాత్రమే ఉన్నాయి.

పైర్లు, పంటలు- నాడు, నేడు

వంద సంవత్సరాలక్రితం (1870-71) నెల్లూరుజిల్లాలో పునాస లేక ముదురు అదునులో (జూన్-మార్చి) సాగుచేయబడుతుండిన వరి రకాలివి: పిషాణం, పెద్దసన్నవరి, వడసన్నవరి, తిరువర్నగవరి, మొసానం, కాళింగసాంబవ, ఈశ్వరకొర్రు; పైరు సీజన్‌లో (జనవరి-ఏప్రిల్) పెద్దకేసరి, పొట్టికేసరి, పొట్టినల్లవరి సాగుచేసేవారు.

ఈనాడు, అంటే 1976-77లో మొదటి పంట సీజన్‌లో సన్న మొలగొలుకులు, బుద్ధ మొలగొలుకులు, కర్ర మొలగొలుకులు, బల్క్ హెచ్ 9, కొత్త మొలగొలుకులు (9672, 9674); రెండవసీజన్‌లో దొంగనంబర్లు, ఐ ఇటి 2508; ఎడగారకు దొంగనంబర్లు, 2508 సాగుచేస్తున్నారు. కొన్నిచోట్ల ఎడగారు తర్వాత మొలగొలుకు వేయకుండా, నవంబరులో ఐ ఆర్ 20 నారుపోసి వేస్తున్నారు. ఐ ఆర్ 8 మెట్టకాలూకాల్లో సాగవుతున్నది. వరిలో యివిగాక యింకా అనేకరకాలు వ్యాప్తిలోకి వచ్చాయి. కాని చెదురుమదురుగా అతి తక్కువ విస్తీర్ణంలో, ప్రయోగాత్మకంగా సాగుచేయబడుతున్న రకాలు కాబట్టి, వాటిపేర్లు యిక్కడ పుదహరించడంలేదు.

జొన్నకు సంబంధించి పూర్వం పునాస అదునులో పెద్దజొన్న సాగుచేసేవారు; ఇప్పుడు అధికదిగుబడినిచ్చే సి. ఎస్. హెచ్. 1, సి. ఎస్. హెచ్. 5, స్వర్ణ జొన్నరకాలు సాగుచేస్తున్నారు పూర్వం పైరు సీజన్‌లో పైరుజొన్న వేసేవారు ఇప్పుడు జొన్న రెండవ పంటగా డి. 840, 168 వేస్తున్నారు.

పూర్వం నల్ల పునాసలో ముదురులో సాగుచేసేవారు. ఇప్పుడు ఎడగారు, రెండవకారుగా నల్ల సాగుచేస్తున్నారు. పూర్వం ఒకరకమేవుండేది. ఇప్పుడు నాటురకంతోబాటు, హైబ్రిడ్ రకాలు అధికపంటనిచ్చే విజయకాంపోజిట్ రకాలున్నాయి. ప్రస్తుతం అత్యధిక సంఖ్యాకులు హైబ్రిడ్ రకాలనే సాగుచేస్తున్నారు.

రాగికి సంబంధించి 1870–71లో పునాసలో వెల్లిరాగి లేక బిమిడ్ అనేరకం వేసేవారు. ఇప్పుడు ఎడగారులో గోదావరి అనేరకం; రెండవ పంటగా కళ్యాణి, శారద రకాలు వేస్తున్నారు.

పూర్వం పత్తి పునాసలో వేసేవారు. ఇప్పుడు మొదటిపంటకు వరలక్ష్మి, ఎం. సి. యు. 5, రెండవ పంటకు కృష్ణ వగైరాలు వేస్తున్నారు.

పూర్వం మిరప పునాసలో వేసేవారు; ఇప్పుడు మొదటి, రెండవ పంటలుగా జి 3, జి 5 వేస్తున్నారు. ఈ విధంగా పూర్వంలేని రకాలు వేరుశనగలో టి. ఎం. వి. 2 అని; నువ్వులలో టి.ఎం.వి.1. టి.ఎం.వి. 3 అని; తమలపాకులలో సాదా, బంగ్లా అని; అరటిలో అమృతపాణి, బస్‌రాయ్, బాంగ్లా కొంతఅని; ముంతమామిడిలో జి 2 మామిడిఅని; మల్లెపూలలో బొడ్డుమల్లె, రెక్కమల్లె, గుండుమల్లె అని ఇప్పుడు సాగుచేయబడుతున్నాయి. మంది నిమ్మ, గజనిమ్మ రకాలు అప్పుడూ వుండినాయి. కాని ఇప్పుడు నిమ్మలో కాగజీనిమ్మ అని, గజనిమ్మలో సాత్‌గుడి అని సాగుచేయబడుతున్నాయి.

నాటి నేటి పంటల విస్తీర్ణం, దిగుబడుల వివరాలను తెలియజేసే పట్టీ చూడండి–

పంటల విస్తీర్ణం: దిగుబడి

పంట	వాడు (1870-71) మొత్తం విస్తీర్ణం ఎకరాలలో	మొత్తం దిగుబడి పుట్టలో	ఎకరా దిగుబడి తూముల్లో	వేడు (1975-76) మొత్తం విస్తీర్ణం ఎకరాలలో	మొత్తం దిగుబడి పుట్లలో	ఎకరా దిగుబడి తూముల్లో
వరి	2,35,052	1,78,526	15½	4,92,000	4,07,500	19
తొన్న	3,63,887	67,430	4½	1,32,000	4,47,200	6½
నడ్డి	69,811	11,674	5½	48,000	28,640	11½
రాగి	41 089	27,517	9½	31,200	22,370	14
వత్తి	12,616	1,262	2	2.400	224	2
మిరప	3,876	1,938	2	19,200	7454	7½
పొగాకు	2,930	1,467	2	33,600	12,430	7½
వేరుశనగ	—	—	—	52,800	28,570	10
నువ్వు	205	11	1	4,800	1243	2½
తమలపాకులు	11	2200 గంపలు	200 గంపలు	7,680	1,38,24,000 గంపలు	1800 గంపలు
నిమ్మ, గజనిమ్మ	—	—	—	8,162	2448600000 కాయలు	300000 కాయలు
అరటి	—	—	—	1,334	10,67,200 గెలలు	800 గెలలు
మల్లెలు	—	—	—	701	43,00000 లీటర్లు	6000 లీటర్లు
తీడి	—	—	—	682	—	—

(ఒక పుట్టి 850 కిలోగ్రాములు. ఒక తూము 42 1/2 కిలోగ్రాములు. విస్తీర్ణం దిగుబడి మొత్తం పంటలకు కలిపి యివ్వబడింది.)

వ్యవసాయ పనిముట్లు

1870-71 లో నాగలి, గొర్రు, గుంటక, జడ్డి గు, దిండు, పండ్లమాను, నల్లమాను, గడ్డపార, చెలగపార, కొడవలి, పావడం, దోకుడప్పర ఆనేపేళ్లతో వ్యవసాయ పనిముట్లు వుండేవి.

ఈనాడూ యివన్నీ వున్నాయి. అయితే వ్యవ సాయం క్రమంగా యాంత్రీకరణం అవుతున్నది. ట్రాక్టరు, ట్లవర్ బిల్లర్, డిస్క్‌ప్లవ్, కల్టివేటర్, కేజ్‌వీల్ (సింగిల్, డబుల్), పడ్లర్, ఇనప నాగలి అదనంగా వచ్చాయి.

అరోజుల్లో వర్షమే ముఖ్యాధారం; భూ జల సంపదను సద్వినియోగపరచుకోవడం అనేది లేని అమాయకపురోజులవి. అదే ఈనాడు నెల్లూజిల్లాలో 11, 159 ఫిల్టర్ పాయింట్లు, 17800 బావులు, 11, 713 ఎలక్ట్రిక్ మోటార్లు, 10, 396 ఆయిలు ఇంజన్లు వున్నాయంటే ఈ నూరేళ్ళలో ఎంత ప్రగతిసాధించామో ఊహించుకోవచ్చు.

విత్తనాలు : ఎరువులు

అప్పట్లో పంటదిగుబడి అంతంతమాత్రంగా వుండేదంటే అందుకు విత్తనాలు, ఎరువులుకూడా కారణమే. విత్తనాలవిషయంలో శాస్త్రీయమైనదృష్టి అనాడు ఎక్కడుండేది? ఎరువులు అనాడు పరిమి తమేకదా? పశువులఎరువు, పాటిమన్ను, చెరువు మట్టి తప్ప చెప్పుకోదగిన ఎరువులంటూ వుండేవికావు. ఈనాడు ఆ ఎరువులుకాక, యింకా కంపోస్టు, సేంద్రియపుఎరువులు, రసాయనికపు ఎరువులు విస్తారంగా వాడుకలోవున్నాయి. ఇప్పుడు నెల్లూరు ర్యైతాంగం సాలుసరి వాడుతుండే రసాయనికపుఎరువుల వివరాలు చూడండి–

ఎరువులు	1971-72	72-73	73-74	74-75	75-76
	(మెట్రిక్ టన్నులలో)				
నత్రజని ఎరువులు(N)	8514	7081	7811	7184	10159
భాస్వరపు ఎరువులు(P)	3396	3257	3472	3151	2028
పొటాష్ ఎరువులు(K)	277	1040	1892	2022	944

సస్యరక్షణ

వందేళ్ళనాడు రైతులు తక్కువ దిగుబడినిచ్చే రకాలు వేస్తుండేవారు. రసాయనికపు ఎరువు లెట్టాంటివో ఎరిగినవారు కాదు; పశువుల ఎరువు కూడా తగినంతగా లభ్యమయ్యేదికాదు. అందువల్ల పురుగులు తెగుళ్ళు పంటలను ఎక్కువగా ఆశించేవి కావు. ఎక్కడైనా పురుగులు తెగుళ్ళు ఆశిస్తే, అని గాలిపాటువల్ల సోకిందనుకొనేవారు; గ్రామదేవతల ఆగ్రహంఅని నమ్మి జాతరలు గీకరలు జరిపే వారు. ఐతే కొంతమంది రైతులు పొగాకు కషా యం, మరికొందరు వేపకషాయం లేదా పైరత్రం కషాయం చల్లేవారు.

ఇప్పుడు అధికదిగుబడిరకాలు వేయడం, వాటికి తగినంత సేంద్రియపుఎరువులు, నత్రజనిఎరువులు వాడడం, మొక్కలు దగ్గరదగ్గరగా వుండడం, గాలిపారక మొక్కలమధ్య తేమ ఎక్కువకావడం, మొక్కలు బలంగా వుండడంవల్ల పంటలకు అనేక రకాలైన పురుగులు తెగుళ్ళు ఆశిస్తున్నాయి. వాటిని నివారించడానికి అనేకరకాలైన మందులు వాడు తున్నారు. ఒకప్పుడు ఈ మందులు సక్రమంగా తెలియకపోవటంవల్ల, పురుగుల తెగుళ్ళను అరి

కట్టడం కష్టసాధ్యంగా ఉండేది. అదే ఇప్పుడు వాతావరణ వరిస్థితుల ననుసరించి ఏయే ప్రాంతాల్లో ఏయేవంటకు ఏయేమందులు చల్లాల్సిందీ ముందుగానే పత్రికలద్వారా, రేడియో ద్వారా తెలియజేస్తున్నారు. ఆసలహాలను పాటించి, కొత్తగావచ్చిన పవర్ స్ప్రేయర్లు, డస్టర్లు వగైరాలతో, రైతులు సకాలంలో పురుగులు తెగుళ్లను అరికట్టగల్లుతున్నారు. వ్యవస్తుతం నెల్లూరు జిల్లాలో అందుబాటులోవున్న సస్యరక్షణ పరికరాలు ఇవి–

పరికరాలుఉన్న ప్రదేశాలు

పరికరం	వ్యవసాయ డిపో	కోఆప రేటివ్ సంస్థలు	పంచాయితీ సంస్థలు	పంచాయితీ సమితులు	సన్నకారు రైతుల అభి వృద్ధి సంస్థ	రైతులు	మొత్తం పరికరాలు
పవర్ స్ప్రేయర్లు	129	15	16	34	—	60	254
స్ప్రేయర్లు	460	49	609	846	29	1120	3180
పవర్ డస్టర్లు	1	—	—	—	—	—	1
డస్టర్లు	69	9	—	143	—	24	245
మొత్తం	657	73	705	1023	70	1204	3682

వ్యవసాయపరిశోధన

ప్రకృతిసిద్ధంగా లభించే వనరులను ఆధునిక సాంకేతిక విజ్ఞానంతో మేళవింది వ్యవసాయాన్ని కొనసాగించినప్పుడే అభివృద్ధి అనేది సాధ్యమవుతుంది. వ్యవసాయంలో క్రొత్తక్రొత్త పరిశోధనలు, ప్రయోగాలు చేయడం, వాటిఫలితాలను ఎప్పటికప్పుడు రైతాంగానికి అందజేయడం ముఖ్యం. అందుకే ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రతి ప్రాంతంలోనూ పరిశోధనాస్థానాలు నెలకొల్పి, ప్రాంతీయ సమస్యలను పరిష్కరిస్తూ, అధికోత్పత్తిని సాధించడానికి కృషి చేస్తూంది. నెల్లూరుజిల్లాలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా నెల్లూరులో ఒక ప్రాంతీయ వరి పరిశోధనాస్థానం, పొదలకూరులో దిసుధాన్యాల పరిశోధనాస్థానం, కావలిలో పొగాకు పరిశోధనాస్థానం, దింతలదేవిలో పశుగణాభివృద్ధి కేంద్రం నెలకొల్పబడ్డాయి.

నెల్లూరు–ప్రాంతీయ వరి పరిశోధనాస్థానం తొలుత 1937లో బుచ్చిరెడ్డిపాళెంలో స్థాపించబడింది. ఈ పరిశోధనాస్థానంలో మొదటి ప్రాంతీయ వంగడాలను అభివృద్ధిచేసి ఏడువంగడాలను విడుదలచేశారు. అవి–వి. సి. పి. 1 (సన్న మొలగొలుకులు), వి. సి. పి. 2 (బుడ్డమోగొలుకులు), వి.సి.పి. 3 (ఆత్రగడ్డ), వి. సి. పి. 4 (పిషాశం), వి. సి. పి. 5 (సన్నవర్లు), వి. సి. పి. 6 (కర్ర మొలగొలుకు), ఇవిగాక రెండవ పంటకు సి.ఆర్. 20 (దొంగనంబర్లు) విడుదల చేశారు.

ఈ పరిశోధనాస్థానాన్ని 1961 లో నెల్లూరికి మార్చారు. తర్వాత బల్క్‌హెచ్ 9 రకాన్ని విడుదల చేశారు. ఆరకం యిప్పుడు జిల్లాలో 90 శాతం విస్తీర్ణంలో పండించబడ్తూంది. ఐతే ప్రస్తుతం తెల్సిన రకాలకు అగ్గితెగులు సోకి పంట దిగుబడి తగ్గడం వల్ల, అగ్గితెగులుకు తట్టుకుని అధికదిగుబడినిచ్చే కొత్తమొలగొలుకులు సృష్టించడానికి 1965 నుంది పరిశోధన సాగుతూంది. ఆ కృషి ఫలితంగా బల్క్‌హెచ్ 9 అనే మొలగొలుకు రకాన్ని, అగ్గితెగులుకు పూర్తిగా తట్టుకొనగల్గి మశేషియారకం 'మిల్లిక్ కుర్చింగ్'తో సంకరపరచి, రెండు కొత్త రకాలను (9672, 9674) సృష్టించి రైతులకు అందజేశారు. అగ్గితెగులుకు తట్టుకొని, అధికదిగుబడినిచ్చే ఈ రకాలు 1976–77లో నెల్లూరుజిల్లా రైతాంగం 75 వేల ఎకరాలలో సాగుచేశారు. ప్రతిచోటా బల్క్‌హెచ్ 9 కంటే అధికదిగుబడి నిచ్చినట్లు తెలిసింది.

దేశ విదేశాలనుండి వచ్చిన కొన్నివేల వరిరకాలను ఇక్కడ పరీక్షించి, వాటిలో అగ్గితెగులు వగైరా చీడపీడలకు పూర్తిగా తట్టుకొని అధికదిగుబడులనిచ్చే 4 రకాలతో మన మొలగొలుకును సంకరపరచి, పైరకాలకంటే మేలైన వాటిని సృష్టించడానికి నిర్విరామంగా కృషిజరుగుతూంది.

నెల్లూరులో నవంబరు ఆఖరువారంనుంది ఫిబ్రవరి నెలాఖరుదాకా అగ్గితెగులు అభివృద్ధికావడానికి అనువైన వాతావరణ పరిస్థితులున్నట్లు పరిశోధనలో తేలింది. దేశం మొత్తంమీద అగ్గితెగులు ఇంత ఉధృతంగా సోకేప్రదేశం వేరొకటిలేదు. నెల్లూరు పరిశోధనాస్థానంలో అగ్గితెగులును అరికట్టేమందులు అనేకం పరీక్షింపబడ్డాయి. వాటిలో బెవిస్టిన్, ఫాస్మెల్, హినోసాన్ తెగులును నివారిస్తున్నాయి. అగ్గితెగులు ప్రమాదాన్ని వాతావరణాన్నిబట్టి ముందుగా తెలుసుకొని రైతులను హెచ్చరించేందుకుకూడా ప్రయోగాలు సాగుతున్నాయి.



కోవూరుతాలూకా చెలాయపాలెంలో 35 తలల అరుదైన తాటిచెట్టు

–ఫోటో శ్రీ ఎ. జగదీశ్

పొదలకూరు దిసుధాన్య పరిశోధనాస్థానం 1965 లో స్థాపింపబడింది. అక్కడ చీడపీడలకు తట్టుకొని అధిక దిగుబడినిచ్చే దిసుధాన్యాలను సృష్టించడానికై పరిశోధనలు జరుగుతున్నాయి. ఇప్పటికి వున్నవాటిలో వి. 840, 148 అనే కొత్త అధికదిగుబడి రకాలను సృష్టించారు. 'వరద' అనే అధికదిగుబడి వరిగరకాన్నికూడా సృష్టించారు.

1970 లో కావలిలో పొగాకు పరిశోధనాస్థానం ఏర్పాటు చేయబడింది. నెల్లూరుజిల్లా భూములు పొగాకు పంటకు ప్రశస్తమైనవిగా ఆ పరిశోధనాస్థానంలో కనుగొనబడింది. ఇప్పుడు జిల్లాలో పొగాకు విస్తారంగా పండించబడ్తూంది; ఏకేటా విస్తీర్ణం పెరుగుతూవుందికూడా. పొగాకులో అధికదిగుబడి సాధించడానికి వివిధ రకాలైన యాజమాన్యపు పద్ధతులమీద అక్కడ పరిశోధన సాగుతూంది.

దింతలదేవి పశుగణాభివృద్ధి కేంద్రంలో మేలురకం పశువులను సృష్టించేందుకు కృషి జరుగుతూంది.

మొత్తంమీద నెల్లూరుజిల్లా వ్యవసాయరంగం దినదినాభివృద్ధి చెందడమేగాక కొత్తపుంతలు తొక్కుతూ ముందుకు సాగుతూంది. ★

Phone: : 810031 (With 15 Extensions)

WITH BEST COMPLIMENTS OF:

HOTEL SAVERA

23-A Edward Elliat's Road.

MADRAS-4.

A. Venkatakrishna Reddy

M. Ramaraghava Reddy

A. Syamasundara Reddy

Directors.

మెకంజీ సేకరించిన ఒక నెల్లూరు కథ?

దింది చరిత్రశకలాలు దాలానే వున్నాయి. ఇటీ వలే స్వర్గస్తులైన నేలటూరి వెంకటరమణయ్య పేరు మీద చలామణిలోవున్న 'వెలుగోటివారి వంశావళి', 'హైదరు చరిత్ర' అనే రచనలు మెకంజీ (పొ॥)

Descriptive and Historical Sketches

15.D31.

OF

CITIES AND PLACES

IN THE

DEKKAN,

TO WHICH IS PREFIXED,

AN INTRODUCTION,

CONTAINING A BRIEF DESCRIPTION OF

THE SOUTHERN PENINSULA,

AND

A succinct History of its ancient Rulers:

THE WHOLE BEING INTENDED TO SERVE AS A BOOK OF REFERENCE TO

A MAP OF ANCIENT DEKKAN.

DEDICATED, WITH PERMISSION,

TO

THE HON'BLE SIR CHAS. EDWARD GREY, Kt.

Chief Justice of the Supreme Court of Judicature in Bengal.

BY

CAVELLY VENKATA RAMASWAMI,

Head Translator and Pundit in the Literary and Antiquarian Department.

Calcutta:

SOLD BY MESSRS. W. THACKER AND CO. ST. ANDREW'S LIBRARY.

1828.

కావలి వెంకటరామస్వామి 1828 లో ప్రచురించిన 'డిస్క్రిప్టివ్ అండ్ హిస్టారికల్ స్కెచెస్ ఆఫ్ సిటీస్ అండ్ ప్లేసెస్ ఇన్ ది దక్కన్' ముఖపత్రం.

నెల్లూరు అనే పదానికి అర్థమేమైనా వుందా? అర్థంపర్థంలేని వట్టి అక్షరగుచ్ఛమేనా అదీ? ఊర్ల పేర్లు అనేవి ఊరికే ఆకాశంలోంది ఊడిపడ్డవి కావుగదా. "గ్రామనామాలను వివరించినవాడే సర్వజ్ఞుడు"– అని కీ.శే. వేదం వేంకటరాయశాస్త్రి వారికే అన్నాడా? అసర్వజ్ఞత్వం మనలో వుండాలే గాని ఒక్కో వూరుపేరు వెనుక ఎంతో అంతరార్థం గోచరిస్తుంది.

నెల్లూరు అంటే నెల్లు+ఊరు అని పదవిభజన చేసి, నెల్లు అంటే ద్రావిడభాషల్లో వరి అనే అర్థం గనుక వరివండేవూరు నెల్లూరు అనే తాత్పర్యం చెప్తారు గ్రామవేత్తలు. నెల్లి అంటే ఉసిరికచెట్టు అనే అర్థంమీద ఒక బిడీయల్ సెమిమైథలాజికల్ కథనుచెప్పి తాత్పర్యాలు లాగేవారుకూడా లేక పోలేదు.

నెల్లూరు చరిత్రకు సంబంధించిన కథవొకటి నా ఇటీవలి ఔత్సాహిక పరిశోధనలో కనపడ్డది. ఈ కథ వెనుకవుండే కథాకమామిషు కావాలంటే పోలెడంతవుంది. అయితే అంతిమా వోపికా ప్రస్తుతం నాలోలేవు. నెల్లూరుకు సంబంధించి నెల్లూరు వూర్లకు సంబంధించి మెకంజీ మహాను భావుడు సేకరించిన క్రైఫీయత్తులు వుండడానికేమో వందలాది పేజీలున్నాయి. మనకు లేనిదల్లా ఇవన్నీ చూది దగ్గులేర్చి చెప్పగలిగిన స్వాములే. నేను ఇప్పటివరకు చూడగల్గింది కొన్నిడజన్ల పేజీలు మాత్రమే. వెంకటగిరి ఊర్లకు సంబంధించిన క్రైఫీయత్తులు, దానపత్రాలు వగైరా మతలబులు గురించి మెకంజీ మరాబా గుమాస్తా నారాయణరావు రిపోర్టులు కొన్నచూశాను. వీటిల్లో మననెల్లూరు సంబం

పునఃసేకరణ:
బంగోరె



బంగోరె

సేకరణల్లో నుంచి 'దొంగిలించి', వాళ్ళపేర్లు బెప్పకుండా ప్రకటించుకొన్నట్టివే! ఈ మెకంజీ పారస్వతంలోని దాలాలండికలు ఇంకా అసూర్యంపశ్యగానే వడివున్నాయి. ఇందుక్కారణం మన సోకాల్డ్ చరిత్రకారుల్లో కరుడుగట్టివున్న అజ్ఞానం.

నా చెదురుమదురు పరిశోధనలో కనవడ్డ నెల్లూరు కథను వదిలి దాలాదూరమే కాలావంక మణం చేశాను. ఇకదాలు. ఈ కథ కావలి వెంకట రామస్వామి 1828 లో కలకత్తాలో ముద్రించిన దక్కిణ నగరాలకు సంబంధించిన ఒక ఆంగ్ల గ్రంథంలోది. ఈ దక్కిణ నగరాలచరిత్ర గ్రంథం వచ్చిన ఒక సంవత్సరం తర్వాత ఇదే కావలి వెంకటరామస్వామి ఇదే మాసలో దక్కిణ కవుల చరిత్ర అనే మరో ఆంగ్ల గ్రంథాన్ని ప్రకటించాడు.

ఈ కథవున్న గ్రంథం కలకత్తా నేషనల్ లైబ్రరీలో శిథిలావస్థలో వుంది. నేనుచూచిన మరే పెద్ద చిన్న గ్రంథాలయంలోనూ దీనికాపీ కానరాలేదు. కనుక ఇదిదాకా రేక్ బుక్ గానే భావించవచ్చున్నది. బంగోరె దీనికి మైక్రోఫిల్మ్ కాపీ ఒకటి తీసుకొచ్చాడు. ఇది ప్రస్తుతం నేను పనిచేస్తున్న శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని సి. పి. బ్రౌన్ ప్రాజెక్టులో వున్నది. ఈ మైక్రోఫిల్మ్‌లోంది బ్రిటిల్ పేజీని, నెల్లూరు కథాభాగాన్ని ఫోటో ముద్రణ తీయించి ఆ పేజీలను యథాతథంగా ముద్రిస్తున్నాను. చదవండి. చదివి మీదీ నిర్ణయాలకు మీరుగావేరండి. మధ్యనేనెవర్ని?

ఒక్క విషయం మాత్రం చెప్పి ముగిస్తాను. ఈ కథలో ప్రస్తావనకొచ్చిన కావి, ఇప్పుడు మనం అనుకొనే వేమాలసెట్టి కావేనా? ఎవరీ వేమాల సెట్టి? ఈ నెల్లూరు కథానాయకుడైన వేసాలమారు (వేసలమరు) వేమాలసెట్టిగా మారాడా? సి. పి. బ్రౌన్ మనకు బిగిల్చిపోయిన డిక్షనరీనోట్స్ పంపుటాల్లో 'సెట్టి' కానరాడు. 'వేము' అనే పదం ప్రక్కన ఆయన సొంత అక్షరాలతో వ్రాసిపెట్టుకున్న నోట్సులో నెల్లూరులో వున్న వేమాలకావి అనిమాత్రమేవుంది. మధ్యలో ఈ సెట్టి ఎట్లా వచ్చాడు? కన్యకాపరమేశ్వరి పూజలు ఎట్లా వచ్చాయి? ఈ ప్రశ్నలను కావి చరిత్రకారులకు వదిలిపెడుతూ ప్రస్తుతానికి శలవు. చదవండి ఇంగ్లీషులోవున్న ఆకథనూ, అనువాదాన్ని:

NELLORE.

A town in the Karnatic, situated about a furlong to the eastward of the river Penna. The present town was founded near the old one by Vesalamaru, a thatcher and vender of hut-roofs, under the following remarkable circumstances:—The country round Nellore, though under the dominion of the Golconda priuces, was at the time in a state of anarchy and confusion, there being no legal authorities to redress grievances, or to correct abuses. When Vesalamaru, therefore, brought his commodities for sale, the inhabitants plundered him of his goods, without paying any thing at all for them; and the place being devoid of any local officer to take cognizance of offences, Vesalamaru found no one to give heed to his complaints. After he had suffered repeated losses in this way, he resorted to an expedient, boldly conceived, to procure the administration of justice in his native country; and the event proved that the end justified the means. Being a hale, lusty fellow, he took a stout cudgel, and daily stationed himself at a well near old Nellore, and levied a toll from every one that came to draw water, that he could overpower; and as this was the only place that the inhabitants could procure water to drink, Vesalamaru amassed considerable wealth; and urged by the best of motives, was determined to bring himself to the notice of the king of Golconda, which he effected in this manner. The water of the aforesaid well was of such excellent quality, that it was served at the tables of the princes of Golconda, and the servants of the palace used to come at stated times to draw for it. Vesalamaru had hitherto allowed them to do so unmolested, until having rea-

నెల్లూరు

పెన్నానదికి తూర్పుదిశగా దాదాపు ఫర్లాంగు దూరంలో, కర్నాటక రాజ్యంలోని ఒక పట్టణం. విడవలినేతగాడూ అమ్మకందారూ అయిన వేసాలమారు అనేవ్యక్తి కొన్ని చిత్రమైన పరిస్థితులలో, పాతపట్టణం సమీపాన్నే ఇప్పటి పట్టణాన్ని నిర్మించాడు. నెల్లూరు పరిసర ప్రదేశం గోల్కొండ రాజ్యంలో చేరిందే అయినా, ప్రజల బాధలు తీర్చే నాథుడుకాని, వారితప్పులు సరిదిద్దే అధికారికాని లేక, ఆ కాలంలో అరాచకంగా గందరగోళంగా ఉండేది. వేసాలమారు తనసరుకును అమ్మకానికి తెచ్చినప్పుడు స్థానికులు వాటికి మూల్యమే చెల్లించకుండా, దోచుకొన్నారు. అది నేరవిచారణ జరిపే స్థానికాధికారులెవరూలేని ప్రాంతం కావడంవల్ల, వేసాలమారగోడు వినేవారే లేక పోయారు. ఆతడావిధంగా మాటిమాటికి నష్టానికి గురియై,

(34)

lis. ' great riches, and desirous of being brought to the presence of the king; when the royal domestics came for water, he began to flourish about his stick, and told them the well was his property, and no *other* king on the earth should have the water without paying the tribute. As it may be supposed, Vesalamaru was soon overpowered, and carried bound to Golconda; and being interrogated by the king made the following speech. " Oh glorious monarch! may your prosperous reign continue long, and your mighty actions be recorded. While the rest of your Majesty's happy dominions is governed by officers that compel a due observance of the laws, my native country has not a single magistrate to prevent lawless plunder and acts against the peace: thus it was, Oh mighty potentate! that I a poor thatcher and vender of hut-roofs, had my goods pillaged continually by a fearless rabble, who were not in dread of being called to an account for their misdeeds. Having no alternative, I took advantage of the times, and circumstance, and levied an impost on my unjust countrymen, when they came singly to the well of Nellore; and being ambitious to make the state of my country known to your royal person, I attacked your servants, in order to be brought to your Majesty's presence—and lo! here I have attained what I desired. I have, O gracious king! three lacs of Hons, the fruits of my extortions, ready to lay at your Majesty's feet when you command me." It is said, that the king of Golconda was well pleased at the conduct of Vesalamaru, and presented him with the money he had acquired from his townsfolks, and appointed proper officers to rule the country, and keep the inhabitants in order. Vesalamaru laid out the riches he procured in building the new town of Nellore, near the site of the old one. The fort of Nellore was in ruins till it was garrisoned by British troops in 1801. The town consists of two long streets, in one of which is the market, and in the other the public buildings and houses of respectable people: besides these, there are some narrow lanes, and a road leading from the southern gate through an avenue to Ranga Naik Pettah, with two rows of houses built for the accommodation of Bramins, by a revenue officer named

కడకు తన వ్యవస్థలంలో న్యాయపరిపాలన జరగ డానికొక పాలనాపరమైన క్రొత్తమార్గాన్ని అను సరించాడు. అతడనుసరించినమార్గాన్ని లక్ష్యసిద్ధి సమర్థించిందని ఆ సంఘటన నిరూపించింది. అతడు మాంది దిట్టమైన మనిషి కావడంవల్ల, ప్రతికోట పాతపట్టణం సమీపానవున్న బావివద్ద పెద్దకొండ పుచ్చుకొని నిలిచి, సిళ్ళకువచ్చిపోళ్ళలో కాను లోబరచుకోగలవారందరినుండి సుంకం వసూలు చేసేవాడు. అక్కడి ప్రజలకు అదొక్కటే మంచి నీటిబావి కావడంచేత, వేసాలమారు పెద్దమొత్తాన్నే ఆర్జించాడు. తనసంగతి గోల్కొండ ప్రభువు దృష్టికి రావాలనే సదుద్దేశంతో అతనీ విధంగా చేశాడు. అబావి నీరు ఎంతో కాగుండేది గనుక, గోల్కొండ రాజులుకూడా ఆ జలాన్నే త్రాగేవారు. ఆ నీరు తీసుకపోవడానికి రాజసేవకులు నిర్ణీత వేళల్లో వస్తుండేవారు. వేసాలమారు అంతులేని సంపద ఆర్జించి, రాజసముఖానికి వెళ్ళాలనేకోరిక కల్లేదాకా, వారిని ఏమీ పీడించకుండా, నీళ్ళు తీసుకపోనిచ్చాడు. రాజసేవకులు నీళ్లకు వచ్చినపుడు అతడు తనదండాన్ని రుళిపిస్తూ, ఆ బావి తనసొత్తు అని, ఈ ప్రపంచంలోని ఏఇతరరాజూ సుంకం చెల్లించకుండా నీళ్ళుతీసుకపోరాదని అన్నాడు, అనుకొన్నప్పటి, వేసాలమారును రాజసేవకులు లోబరచుకొని, బంధించి గోల్కొండకు తీసుకవెళ్ళారు. అక్కడ రాజు ప్రశ్నించినప్పుడు అతడీ క్రింది విధంగా ప్రసంగించాడు. "ఓ మహాప్రభో! మీ రాజ్యం కలకాలం వర్ధిల్లుగాక! మీ మనతవహించిన రాజ్యాంనీ న్యాయపరిపాలనాదక్షులైన అధికారుల క్రిందవుండగా, నా స్వదేశంలోమాత్రం అరాచకాన్ని అశాంతిని దోపిడీని నిరోధించే న్యాయాధికారి ఒక్కరూలేరు. అత్యంతశక్తివంతుడవైన ఓ ప్రభూ! అక్రమాలను విచారించి సంఘవిరోధులను అడిగేవాళ్ళే లేకనే ధైర్యంతో గుండెబలిసిన బాట్లయిన దోపిడీగాళ్ళు విడవలి నేతగాళ్లయిన ఈ పేదవాడి సరుకులు దోచుకునేవారు. గత్యంతరంలేక, నేను ఆ కాలపరిస్థితులను అవకాశంగా తీసుకొని, నెల్లూరుబావికి ఒంటరిగా నీళ్ళకువచ్చే ఆ నీరిమాలినవారిమీద సుంకం విధించాను. నా దేశస్థితిని తమదృష్టికితేవాలనే ఆశతో, మీ సముఖానికిరావాలనే కోరికతో మీ సేవకులనుసైకం ఎది

ర్చాను. మహాప్రభో! ఇప్పుడు నాకోరికనెరవేరింది. దండుగలుగా వసూలుచేసిన మూడు లక్షల హన్నులు తమరు ఆజ్ఞాపించినవెంటనే తమపాదాల ముందు సమర్పించుకొంటాను". వేసాలమారు నడవడికకు గోల్కొండరాజు సంతోషించి, అతడు పట్టణ ప్రజలనుంది దండుగ వసూళ్ళద్వారా ఆర్జించిన ధనాన్ని అతడికి బహూకరించాడనీ; దేశాన్ని పాలించేందుకు, ప్రజలను క్రమబద్ధులను చేసేందుకు తగిన అధికారులను నియమించాడని చెప్పుకొంటారు. వేసాలమారు తాను సంపాదించిన సంపదతో, పాతపట్టణ ప్రాంత సమీపంలో కొత్తనెల్లూరు పట్నాన్ని నిర్మించాడు. 1801లో బ్రిటిష్ సైనికుల రక్షణ యేర్పాటు అయ్యేవరకు నెల్లూరు కోటశిథిలావస్థలో వుండేది. పట్టణంలో రెండు పెద్దవీధులున్నాయి; అందులో ఒకదానిలో

బడారు, ఇంకొకదానిలో ప్రభుత్వభవనాలు, కులీనుల గృహాలు ఉన్నాయి. ఇవిగాక కొన్ని ఇరుకు గొందులున్నాయి; దక్షిణ ద్వారంనుండి ఉపవనం మీదుగా రంగనాయకపేటకు వెళ్ళే మార్గంఉంది. ఆ మార్గానికిరువైపులా బ్రాహ్మణుల నివాసంకోసం కోటూరి నరసయ్యఅనే రెవిన్యూ అధికారి బారుగా ఇళ్ళుకట్టించాడు. ఈ ప్రదేశంలో ఆదిశేషువుపై మేనువాల్చిన రంగనాథుని విగ్రహంకల్గిన ఆలయం ఉంది. ఆ గోపురకుడ్యాలమీద అనేక శాసనాలు చెక్కబడివున్నాయి. నవాబుపేటలోని వర్తకులు విరామమెరుగకుండా పెద్దయెత్తున వ్యాపారవర్తకంచేస్తున్నారు. ఈ పట్టణప్రజలు ఇడారి అనే ఒకరకం ముతకగుడ్డను ఉత్పత్తి చేస్తున్నారు; అందులో అధికభాగం ఎగుమతిచేస్తున్నారు. 1787 లో ఈ పట్టణానికి సమీపాన అవ్వమైన రోమ్ బంగారు

(35)

Koturi Narasia. In this place is a temple of Ranga naik, with an image of Ruganauth, reclining on a couch formed by a coiled snake. There are many inscriptions engraved on the walls of the pagoda. A large quantity of cotton is continually sold by the dealers in the Nawab Pettah, and the natives of this town manufacture the Coast cloths called Izaree, extensive investments of which are exported. In 1787, a labourer discovered near this town, some Roman coins of the purest gold: many were melted down, but between 30 and 40 pieces were fortunately saved: they were mostly Trajan's, Adrian's, or Faustina's.

List of the Kings and Fouzdars who ruled over Nellore.

Mukantiswer,
Ranadhira,
Manodhira,
Nanda Raja,
Jayana Raja,
Chola Raja,
Ambhoja Raja,
Pratapa Rudra,
Manava Sidiraja,
Talavareddi,
Tikkanaik,
Mana Gopala,
Dandinajana,
Somadeva,
Kampila Naida,
Vasala Muri,
Podili Lingappa,
Velugoti Yachama Naidu,
Juleep Takallikhan,
Mutuf Subedar,
Satullakhan,
Anavardi Khan,
Suiagi Sha,
Abdullaha Khan,
Barakatulla Khan,

(36)

Mahommud Kamel,
Najabulla Khan,
Kagitulla Khan,
Mahommud Malik Asalam,
Nasaradowla,
Nuromahommud Khan,
Kutubudi Khan,
Nugulapati Venkata Raio,
Bolla Venkat Royulu,
Nuromahommud Khan,
Nasar Mahommud Khan.

నాణాలు కొన్ని ఒక కూలివాడికి దొరికాయి. వాటిలో చాలావరకూ కరిగించివేయబడ్డాయికాని, ఆదృష్టవశాత్తు ఘమారు 30, 40 నాణాలు రక్షింపబడ్డాయి. అవి ఎక్కువగా ట్రోజన్, ట్రెయాన్, ఫాస్టినాలకు సంబంధించినవి.

నెల్లూరును పాలించిన రాజులు ఫౌజుదార్లు

ముకంటీశ్వర్,
రణధీర,
మనోధీర,
నందరాజు,
జయనరాజు,
చోళరాజు,
అంభోజరాజు,
ప్రతాపరుద్ర,
మనసిదిరాజు,
తాళవరెడ్డి,
తిక్కనాయక్,
మానగోపాల,
దండినజన,
సోమదేవ,
కంపిలనాయిడు,
వాసలమూరి,
పొదిలిలింగప్ప,
వెలుగోటి యాచమనాయుడు,
జూలీప్ తకల్లిఖాన్,
ముతుఫ్ సుబేదార్,
సతుల్లాఖాన్,
అనవర్దిఖాన్,
సుయగిషా,
అబ్దుల్లాఖాన్,
బరకుతుల్లాఖాన్,
మహమద్ కమాల్,
నజబుల్లాఖాన్,
కగితుల్లాఖాన్,
మహమద్ మాలిక్ అస్లాం,
నసరదౌలా,
నూరుమహమద్‌ఖాన్,
కుతుబుదీఖాన్,
నాగులపాటి వెంకటరావు,
బొల్లా వెంకటరాయులు,
నూరుమహమ్మద్‌ఖాన్,
నాజర్ మహమ్మద్‌ఖాన్. ★

ఉత్తర దక్షిణ సంపదాయ వారధి—

నెల్లూరు శిల్ప పెన్నిధి

శ్రీ ఇంగువ కార్తికేయశర్మ

ఆంధ్రదేశంలో నెల్లూరుమండలం ఒక ప్రత్యేకతను సంతరించుకొనివుంది. చరిత్ర పూర్వయుగంనుండికూడా గోదావరి-కృష్ణాతీర సంస్కృతులకు వేదికవుగావుంటూ, అటు దక్షిణాపథసంపదాయాల మేలుకలయికకు వేదికగా విలసిల్లింది.

ఇటీవలకాలంలో-అంటే 19 శతాబ్ది చివరిభాగంలో-బ్రూస్ ఫూట్, డాక్టర్ ఫ్రాంక్ పి. మాన్జే వంటి పండితులు నెల్లూరు జిల్లాలో అనేక రాతియుగపు పరికరాలను సేకరించి, ప్రాచీన మానవుని సంస్కృతి జీవనరీతులనుగూర్చి తెలియజెప్పారు. ఆనాటి మానవుని ఉనికిని, పరిసరాలను, నైసర్గిక పరిస్థితిని చక్కగా సమన్వయపరచి సమగ్రంగా వివరించే ఉద్దేశంతో ఇటీవల డాక్టరు బెనర్జీ, శ్రీ టి. ఎన్. ఆర్. మూర్తి నెల్లూరు జిల్లాలో-ముఖ్యంగా ఆత్మకూరు, గూడూరు, రాపూరు, సూళ్ళూరుపేట, ఉదయగిరి, బిక్కవోలు, కావలి, కోవూరు ప్రాంతాలలో-పర్యవేక్షణ జరిపారు. ఆ పరిశోధనల ఫలితంగా పాతరాతి యుగపు మానవుని జీవిత విధానం, అతడు వాడిన ఆయుధసామగ్రి విస్తారంగా లభ్యమయింది. బిట్టేరు, గూడలి కొండలు, వీరదాచాడ భూపతయ్య కొండల నడుమ మధ్యరాతియుగపు పనిముట్లు విరివిగా లభించాయి. కనిగిరి కొండల్లో నూతన శిలాయుగానికి చెందినగొడ్డళ్ళు, బాడిశెలు, నివసించడానికనువుగా మలచిన గుహలు, రాతి మరుగులు ఇవీనవే కనుక్కోబడ్డాయి. నాణ్యమైన చిన్నరాతి రంపాలు, కత్తులు కూడా ఎక్కువగా దొరికాయి. ఈ కాలంలో (క్రీ. పూ. 2500) తొలిసారి అంధ్రుడు పొలాన్ని సాగుచేసి, పశువులను పాలించి, సామూహిక జీవితానికి పునాదులు వేశాడు. బురదగోడను పట్టి జీవించేవాడుకూడా. ఇనుప యుగానికి చెందిన బృహత్ శిలాసమాధులు (మెగలిత్) నెల్లూరు-ఆత్మకూరు మార్గంలో, దగ్గిపాడలి-కందుకూరు తాలూకాలలో కనిపిస్తాయి.

ఈ ప్రాంత చరిత్రావశేషాలేగాక కొన్ని ముఖ్యమైన చరిత్రకాలపు విశేషాలనుగూడా వివరిస్తాను.

కందుకూరు తాలూకా మాలెకొండలో అత్యంత ప్రాచీనమైన మునులగుహలు ఉన్నాయి. అక్కడి పెద్దగుహను 'పార్వతీగుహ' అని స్థానికులు పిలుస్తారు. ఉత్తరాన అశోకుడాకాలపు జైన-బౌద్ధ గుహలను పోలివుండడంవల్ల ఈ రాతిగోనలు గుహలు బౌద్ధ భిక్షువులకు అర్హతులకు వర్షఋతువాసానికై మార్గమధ్యన ఏర్పాటు చేయబడినవన్నమాట. ఈ 'పార్వతీగుహ' నొసటన ఒకశాసనం ఉంది-

"అరవాహల కులస నందసేఠి పుతస
సిరివీర సేఠినో దాన...."

ఈ బ్రాహ్మీశాసనానికి తెనుగుసేత-

"ఈ దానము అరవాల కులమునకు చెందిన నందశ్రేష్ఠికుమారుడు (శ్రీవీరశ్రేష్ఠి) గావించినది"

దీనిబట్టి బౌద్ధ జైన మతాలను శ్రేష్ఠి ప్రముఖులు ఎక్కువగా ప్రోత్సహిస్తుండేవారని తెలుస్తూంది. ఈ గుహను చేయించినవారు అరవల కులం వారు. అంటే అరువవారన్నమాట. ఈపదం నిశ్చయంగా తెలుగుశబ్దం. దక్షిణాది 'అరవల'-లేక అరవవాళ్ళ-నుద్దేశించి మనం చెప్పేపరిభాష. ఈ తీరానికి దక్షిణంగా (అంటే పెన్నకు దక్షిణాన) కాంచీపుర సమీపాన 'అరవక్ నాయ్'అనే తెగ వుండేవని టాలెమీ (క్రీ. శ. 2వ శతాబ్ది) పేర్కొని వున్నాడు. ఈ పేరు బహుశ వాడుకలో తెలుగుపదం నుంచి అతడు గ్రహించినాడని చెప్పవచ్చు. ఈ అరవవారు నివసించిన చోటునుండి ఈ నామం కులనామమై వాడుకలోకి వచ్చింది.


ఏది ఎట్టున్నా క్రీ. పూ. 2-3 శతాబ్దినాటికే నెల్లూరు ప్రాంతంలోకూడా తెలుగుపదాల శాసనాలు వున్నవనడానికిది ఒక తార్కాణం. బౌద్ధ-జైన సంస్కృతులు ప్రాచీన భాషలను మరుగుపరచి ప్రాకృతాలను మాత్రం పైకి తెచ్చాయి. క్రీ. పూ. 3వ శతాబ్ది నుండి క్రీ. శ. 4-5వ శతాబ్దివరకూ కూడా ఎక్కడో కొన్ని పేర్లు, పదాలుతప్ప, శాసనాలలో తెలుగు కానరాదు.

ఈ మూడు గుహలలో శిల్పం కనబడదు. ఇవి కేవలం నూర్గమధ్యాన వున్న ఆరామస్థలాలు మాత్రమే-క్రీస్తు పూర్వం నాటివి.

నెల్లూరుకుదగ్గరలో, కోవూరు తాలూకా పడుగుపాడు గ్రామంలో ఒక పురాతనమైన దిబ్బవుంది. అక్కడొకచోట సాతవాహన చక్రవర్తుల నాణాలు లభించాయి. అవి సీసపువి. సాతవాహనరాజు-వశిష్ఠి పుత్ర సాతకర్ణి (క్రీ. శ. 116-145), యజ్ఞశ్రీ (క్రీ. 162-191) ల పంచాతో వున్నాయి. సాతవాహనకాలంనాటి ఇటుకలు, మట్టిపాత్రలుకూడా ఇక్కడ లభ్యమవుతున్నాయి.

గూడూరు తాలూకాలోని బుద్ధపాడు అనే గ్రామంలోకూడా పురాతన వస్తుస్థలం వుంది. అక్కడ క్రీ. శ. 1-వ శతాబ్దినాటి కట్టడాల అవశేషాలు, మట్టిపాత్రలు దొరుకుతున్నాయి. బౌద్ధమత వ్యాప్తివల్ల ఆగ్రామానికి 'బుద్ధపాడు' అనే నామాంతరం ఏర్పడింది.

గండవరం – రాజుపాళెం మధ్యనవున్న పెద్దపాడు అనే చేలలో పాతిమట్టిది బయలున్నాయి. అది శ్రీ ఇంగువ రామకృష్ణశాస్త్రి మాగాణి. ఆ స్థలాన్ని పరిశీలించగా, క్రీ. పూ. 2 వ శతాబ్దికి చెందిన ఎరుపు-నలుపు రంగుమట్టి పాత్రలు, ఇటుకలు,



చిత్రం 1: రామతీర్థంలోని రామలింగేశ్వరాలయం
క్రీ. శ. 9-10 శతాబ్దానికి ఈ పురాతనాలయానికి ఇటీవల సిమెంటు పూతలుపూసి స్వరూపమే మార్చేశారు.

క్రీ. శ. 1-2 వ శతాబ్ది రోమ్ నగరంలో లభ్యమైన 'రౌలెటెడ్' (Rouletted) అనే మట్టిపాత్రలు దొరికాయి. అట్లాగే రామతీర్థంలోని రామలింగేశ్వరాలయ పరిసరాల్లోకూడా. రామతీర్థంలో ఇది వరకు త్రవ్వకాలుచేయగా, బాలా ఇటుకకట్టడాలు, మృత్తికాభాండాలు, బౌద్ధ సంప్రదాయం వున్నట్లు తెలియవచ్చింది. ఇప్పటున్న రామలింగేశ్వరాలయం క్రీ. శ. 9-10 శతాబ్దిలో తూర్పు దాబుక్కులు నిర్మించింది. కాని చిత్రమేమిటంటే, గర్భాలయంలోని లింగం తెల్లని దాదేపల్లి సున్నంతో చేయబడి వుంది. పంచారామక్షేత్రాలైన ద్రాక్షారామం, అమరావతిలలో ఎట్లా అయితే బౌద్ధస్థలాలలో శివలింగ ప్రతిష్ఠ జరిగిందో, అట్లాగే ఈ రామతీర్థంలోకూడా జరిగింది. దేవాలయ స్వరూపం గజపృష్ఠాకారం. చేజర్ల నాగార్జున కొండలలోవలె చైత్య గృహాలను బోలివుంది. ఇప్పుడు ఈ దేవాలయానికి సిమెంటు పూతవేసి, స్వరూపమే మార్చివేశారు (చిత్రం 1) సముద్రతీరాన వుండడంవల్ల ప్రాచీనంగా ఈస్థలం కోస్తాప్రాంత బౌద్ధారామక్షేత్రాలతో ఎక్కువ సాంధవ్యం కల్గివుండిందనడంలో సందేహంలేదు.

సాతవాహన-ఇక్ష్వాకు కాలంనాటి పట్టణాలు మనకు అమరావతి ధరణికోట, నాగార్జున కొండల్లో లభ్యమయ్యాయి. గుంటూరుకు దక్షిణంగా, కంగోలు-మార్కాపురం మధ్య ఇటీవల చందవరం (సింగరికొండ)లో పెద్ద బౌద్ధారామం, నగర శిథిలాలు వెలుగులోకి వచ్చాయి. నెల్లూరికి దక్షిణాన మనకిట్లాంటిది ఇంతదాకా దొరకలేదు. ఇటీవల నాయుడుపేటకు 30 కి. మీ. ల దూరంలో వున్న పుదూరు గ్రామంలో నేను స్థానీక స్థలాన్వేషణ చేశాను. ఆ గ్రామానికి పడమటికట్టు, పుదూరు ఒక్క కిలోమీటరులో 60 ఎకరాల విస్తీర్ణం కల్గిన ఎత్తయినపాతిమట్టి దిబ్బలున్నాయి. ఎత్తయిన చతురస్రాకారపు ప్రాంతం చుట్టూ కోట గోడలు, కందకం ఉన్నాయి. శిథిలమై పోయిన ఇటుక కట్టడాలు పెక్కుచోట్ల కానవచ్చాయి. ఆ ఇటుకలు 21×10×3½ అంగుళాలు కల్గిఉన్నాయి. సాతవాహన ఇక్ష్వాకు కాలం నాటివిగా కనబడ్డుస్నాయి. ఆ స్థలాన్ని మరింత నిశితంగా పరిశోధిస్తే, మరగునబడిన ఎన్నో చారిత్రక విశేషాలు తప్పక లభిస్తాయి. ఈ అవశేషాలనుబట్టి, క్రీ. పూ. 2-3 శతాబ్ది మొదలు క్రీ. శ. 4-5 వ శతాబ్దివరకు నెల్లూరుజిల్లాలో బౌద్ధ జైన స్థావరాలున్నాయని తెలియవస్తూంది. ప్రాచీన చారిత్రక స్థలాలను నగరాలను మరింత సమగ్రంగా పరిశీలించి, పరిశోధించాల్సిన అవసరం ఎంతైనావుంది. ఇటీవల కాంచీపురం, కావేరిపుంపట్టణంత్రవ్వకాలలో, అమరావతి, నాగార్జున కొండలలో లభ్యమైన పాలరాతి శిల్పాల్ని, బౌద్ధగృహాల్ని క్రీ. శ. 2-3 శతాబ్దినిలిపి దాయి. ఈ సంస్కృతిని ఆ కాలంలో దక్షిణాదికి చేరవేయడంలో నెల్లూరుజిల్లా ప్రముఖపాత్ర నిర్వహించిందనడంలో ఏమాత్రం సందేహంలేదుకాని, వివరాలు తెలుసుకోవలసిన అవశ్యకతమాత్రం వుంది.

నెల్లూరు జిల్లాలోని (ఇప్పుడు ప్రకాశంజిల్లా) పరోక్ష ముఖ్య ప్రదేశం-భైరవకోన. మన కోస్తా ప్రాంతంలోని చారిత్రకగుహాలన్నిట్లోనూ అత్యంత సుందర ప్రకృతి మధ్యవుంది భైరవకోనలోని త్రిమూర్తిగుహా సముదాయం. ఈ పర్వతాలు అంబవరం, కొత్తపల్లి గ్రామాలకు చెందినవి. కనిగిరినుండి దర్శిగుర్రపుపేటమీదుగా 35 కి. మీ. బస్సులో ప్రయాణం చేయాలి.

ఈ శిలావాస్తు శిల్పాలు రెండు అంతస్తులలో, మొత్తం ఎనిమిది దేవాయతనాలుగా కూర్చబడ్డాయి. ఇవి క్రీ. శ. 7-8 శతాబ్దాలలో తూర్పు దాబుక్కులు నిర్మించినవిగా చెప్పవచ్చు. పెక్కు చిన్న శాసనాలు శైవాచార్యుల పేర్లను, చేయించిన భక్తుల పేర్లు జ్ఞాపకమిమ్మల్ని గా-ఈ ప్రదేశముయొక్క పవిత్రతను ఖ్యాతిని చాటిచెప్పున్నాయి.

ఇక శిల్పరీతిని పరిశీలిస్తే ఆకాలపు పెక్కుశైలుల సమ్మిళితమైనట్లు గోచరిస్తుంది. అటు పల్లవులు, ఇటు పాండ్యులు, దాబుక్కులు రీతులు కనబడ్తున్నాయి.

ముఖ్యగుహల కెదురుగా ఒక పెద్ద బండపైన



చిత్రం 2: భైరవకోనలో చండికేశ్వరుడు

కాండ:శివ ప్రతిమ (దశభుజాలు). ఆ ప్రక్కనే హరిహరుడు–ఎంతో సమాజంగా చెక్కారు. ఇవి మహానందివురంలోని శిల్పాకి ఏ విధంగానూ తీసి పోవు. ఈ హరిహరతత్వం నెల్లూరు సీమలో తర్వాత ప్రసిద్ధమైందికదా! ఇన్నటికన్ కోష్టాలను మించిన వినాయక, చండికేశ్వరుల ప్రతిమలు, ముద్దుగా బుద్ధిసుంతులుగా కూర్చున్న బాలురవలె చూడముచ్చటగా ఉన్నాయి. (చూడు చిత్రం 2)

ఇక ద్వారపాలకులు గదాధరులై దర్శనాయాలతో నిలువెత్తున. కొమ్ముల తలపాగాగల్గి తీరుగా వ్యతిగుహ ప్రాంగణంలో ద్వారానికిరువైపులా సజీవంగా నిల్చివున్నట్లు కనబడ్తారు. ఈ ద్వారపాలకుల కుడివైపున బమ్మ ఎడమవైపున మహా విష్ణువు కోష్టాలలో వున్నట్లు కన్పించవలె ఈ ఇరువురు దేవతలు సర్వేశ్వరుని గుడిలో చేర్చబడడం శైవప్రామాణ్యాన్ని చాటడమే! మధ్యగావున్న ముఖ్య గుహాలయంలోని త్రిముఖమూర్తి చెక్కడాన్ని చూచి వివరిస్తాను (3 చిత్రం). ఈగుహ చతురస్రంగా; మధ్యన నల్లరి లింగం రాతి పీఠంపై అమర్చబడివుంది. వెనుకగోడపై అర్ధ శిల్పంగా చెక్కబడిన – కేవలం వక్షందాకా చూపబడిన– త్రిముఖ శివుని బాలా శక్తివంతమైన దేవతగా ఊహాదిస్తున్నారు. శైలినిబట్టిచూస్తే ఈ వ్యక్తిను క్రీ.శ. 9–10 శతాబ్దానికి చెందిందిగా తోస్తుంది. ముగతా దేవతామూర్తులు వాస్తువుల కన్నా తర్వాత గాదింపబడినవి. శిల్పంతిరు నిశితంగా పరిశీలిస్తే, బొంబాయివద్దవున్న 'ఎలిఫెంటా' లోని మహా దేవులగుహాలోవున్న రాష్ట్రకూటరాజుల నిర్మాణా



కార్తికేయశర్మ

నికి సామీప్యంకల్గివుంది. కానీ ఎలిఫెంటాలోని చెక్కడం చాలా పెద్దది: పూర్తిగా అర్ధశిల్పం. ఇక్కడ ఇంచుమించు రేఖాచిత్రంగా కొద్దిగా లోతబడింది. దాని ముఖాలశైలిలో రెండూ ఒకటిగానే వుండడం గమనార్హం. పండితులైన స్టెల్లా క్రామ్రిష్, గోపీనాథరావుగారలు ఈ శిల్పాన్ని 'మహేశ్వరుడు'గా తలచి. మూడుముఖాల శివుని తత్పురుష, అఘోర, వామదేవులుగా భావించారు.

కానీ అట్లాదని తోస్తూది. మూడవచిత్రం చూడండి ఎమరుగా వున్న ముఖం నేత్రం గల్గి, గంగను జటాజూటంలో వుంచి, సౌమ్యమూర్తి శివునిగా రూపొందించబడింది. కుడివైపు ముఖం అఘోరుడు (రౌద్రస్వరూపం). ఎడమవైపక్క ముఖం స్త్రీ సమ్మోహనరూపం–వీటన్నింటిలో చూపు కొంటున్న ఉమ. అనగా శక్తిస్వరూపిణి. ఈ విధంగా ఈ చిత్రం ఉమామహేశ్వరుల శక్తి స్వరూపాలను వివరీకరిస్తూంది. అమ్మవారులేని లోటును ఈ చిత్రం గోడవెనుకగా చెక్కి పూరించారు. ప్రజలు ఈ గుహాలయాలను దుర్గ–భైరవ కోనలుగా కొలుచుట ఎంత సమంజసమో ఇప్పుడు పూర్తిగా అర్థమవతూంది.

ఇటువంటి శిల్పసంపద ఎంతోవుంది నెల్లూరు జిల్లాలో. దాన్ని గుర్తించి, భద్రపరచుకోవడం అందరి బాధ్యత.



చిత్రం 3: భైరవకోనలో దుర్గ–భైరవకోన

నెల్లూరు నుడులు-నానుడులు

శ్రీ బండి నాగరాజు

నెల్లూరు మాండలికాల్ని గురించి చర్చించే ముందు మాండలిక పదాలస్వరూప స్వభావాల్ని పరిమితుల్ని మనకొరకు శాస్త్రీయ అంశాల్నిగూర్చి క్లుప్తంగా ముచ్చటించుకోవడం అవసరమవుతుంది. ఈనాడు మాండలికాలపరిధి బాలావరకు చెరిగి పోయివుంది. అది శుభ పరిణామమే. అందుకు కారణం పత్రికలు, సినిమాలు, రేడియో ప్రసంగాలు, తదితర ఉపన్యాసాలు కూడాను. కొన్ని మండలాలవాళ్ళు ఉద్యోగరీత్యా ఇతర మండలాలకు వెళ్ళడం వాళ్ళ మాండలికం అక్కడి వాళ్ళ నాకర్షించి ప్రచారం పొందడం తరచు జరుగుతున్నది. అంచే మాండలికాల ఆంతర్యం తగ్గిపోవడం కాదు. ఇట్లా ఒక్కొక్కప్రాంతంలో ఒక్కొక్కరూపం వాడుకలో వుంటున్నది.

నువ్వు వద్దా? నాకు వద్దా?

పై 'వద్దా' అనే మాటను రెండువిధాలుగా పలుకుతున్నాము. మొదటి దకారం కాలవ్యోద్ఘాణ కలది. రెండోది దంత్యం. ఇక 'యాస' గురించి వివరణ అక్షరబద్ధంచేసి చూపడం శాస్త్రీయంగా అసాధ్యం కాదుగాని, సామాన్యపాఠకులలో తెలివిడి చెయ్యడం కష్టమే. International Phonetic Script ద్వారా 'యాస' ను రికార్డు చెయ్యవచ్చు. ప్రస్తుత వ్యాసపరిధిలో అది సాధ్యపడదు.

సాన్నిహిత్యం పెరుగుతున్నది. ఇది భాషకు పుష్టిని తుష్టిని కలిగించగల్గుతుంది.

మొదటిమొదట 'వ్యావహారికం' ఉభయ గోదావరి ప్రాంతాలనుంచి రంగాని కెక్కడంవల్ల, మంది ఊపుకూడా పుంజుకోవడంవల్ల తదితర ప్రాంతీయాలు బాలావరకు వాడుకనుంచి తొలగిపొయ్యాయి. 'ఎలా', 'ఇలా' వంటివి మన మాండలికాలకావు. అట్ట, ఇట్ట అని మనం వాడుతాము. అటుమొంటి, అమోస్తురు, తోపాటు, నిక్కసాయవంటి మాటలు దరిదాపు తొలగిపొయ్యాయని చెప్పవచ్చు. ఈ ప్రమాదం జరక్కుండా మన శబ్ద సంచయాన్ని, అర్థసంపదను, యాసను, వాడుకను కాపాడుకోవడం మనవిధి. మన ప్రాంతీయపు పలుకుబడిలోవుండే వ్యాకరణంగాని, వాక్య నిర్మాణంగాని ఇతర మండలాల వారితో కొంత విభేదిస్తుంది. ఇట్టి మాండలికం యొక్క పరిధి శబ్ద, అర్థాలకుమాత్రమేగాక అవి వాడేతీరు, యాస, వ్యాకరణం, వాక్యనిర్మాణం తదితర అంశాలపై గూడా ఆధారపడి వుంటున్నది.

వచ్చితివా?- వచ్చావా?- వచ్చినావా?- వచ్చినావా?- వచ్చావా?

మన నెల్లూరు మాండలికాలకు సంబంధించి నేను చెయ్యివేసినంతవరకుకప్ప అంతకుమించి పటిష్టంగా కృషి యింతవరకు జరగలేదన్నది గర్వోక్తి కాదు. నా స్వల్పకృషికి దోహదంచేసినవాళ్ళతో పాటు అంతరాయాలు కల్పించి అడ్డేపజలు చెయ్యబూనుకున్నవాళ్ళూ లేకపోలేదు. ఎందరో మహానుభావులు...

ఇక్కడ కొన్న మన "నెల్లూరు నుడులు-నానుడులు" స్థాలీపులాక న్యాయంగా స్వీకరించి గచ్ఛద్ వ్యాఖ్యగా కొన్నిసంగతులు మనవిచేస్తాను.

1. అద్దోనం. ఆధ్యానము = అమూర్ధను-నుంచి అధ్యాన్నముగామారి యీ వాడుకరూపంవచ్చింది. మార్గంలేని ప్రదేశం అంటే పాడుచోటు అని అర్థవిపరిణామం ఏర్పడింది. అద్దోనపుకొంప అంటాము. 'అద్దోనం చెతుకుమద్యం' అని నానుడి. చతుర్మధ్యం-అంటే నాలుగుప్రక్కలా దారివుండే చోటు భద్రతలేనిదని. అద్దోనాన వుంటుందా, ఒక రవ్వ కనిపెట్టుండయ్యా.

2. అమ్మిడి. (రూపాంతరం) అమ్మిడ. వెంబడి అనే గ్రాంథికరూపంనుంది భ్రష్టమయింది. వెన్న - బడి = వెన్నుబడి, వెనుబడి, వెన్‌బడి, వెంబడి - రూపనిష్పత్తి. బడి = అనుసరించి. ఆపటి కాలివాళ్ళు బడిపొయ్యేతలికే తొందరగా వచ్చేసింది. వెంబడి. ఎ బడయింది. ఎంబడి-ఎమ్మడి-అమ్మిడి-ఇట్లా రూపనిష్పత్తి. వెంబడిపోవు = వెంటబడిపోవు, అనుసరించిపోవు, దగ్గరగావుండిపోవు. తొడుగాపోవు-ఇట్లా అర్థవిపరిణామం జరిగి అమ్మిడ అంటే దగ్గర అనే అర్థం వచ్చింది. ఇట్టొచ్చి నాయమ్మిడి గూసోరాదా.

3. అరిచేతిగీకలు మాసేవేళ. అరచేతిలో గీకలు కనబడనంత కనుచీకటి ఏర్పడేవేళ. సూర్యాస్తమయానంతరవేళ అరిచేతిగీకలు మాసేయాల్టికే కన్నుగొరికినాడు.

4. ఆగబాగాలు. (రూ) ఆగబోగాలు. "ఆగబాగాలు అంకమ్మశివాలు" అని నానుడి. రచ్చరాయిడి అని అర్థం. ఆగము = గలభా. భోగము అంటే గొప్పను అనుభవించుట. గొప్పను ప్రదర్శించే గలభా అని అభిప్రాయం. దివరకు పైవిధంగా అర్థవిపరిణామం ఏర్పడింది. వీంది మీలాంటిలో రాత్రంతా ఆగబాగాలుగా వుణిండె.

5. అడగూతురు. సాధారణస్త్రీ అని అర్థం. రెండు పదాలూ ఒకే అర్థం ఇస్తున్నా యిది ఊతపదం. అడగూతురిమిని చెయ్యి జేసుకోనాటికి నీకేం అధికారం? పాపం అడగూతురు అంటే అన్నది పోనిండ్రా. (అందరికి కూతురువంటి అడది అని అభిప్రాయం).

6. ఉగ. ఊహ- ఉహ- ఉగ- రూపనిష్పత్తి. ఊహతెలిసే వయస్సు- అని అర్థం.

ఎగుడు దిగుడులు లేని సుగమమౌ బ్రతుకంటె
ఉగ చాలని చరిత ఒదవ దెందులకు
సుగము లేదుర తెలుగువాడ.

7. ఉడికిన గొర్రిపేగు తెంపలేదు. చిన్న సులభమైన పనికూడా చెయ్యలేని అపమర్దుడు- అన్న అభిప్రాయంలో వాడే నానుడి. నువ్వోరే, ఉడికిన గొర్రిపేగు తెంపలేవు, నన్నేం జెయ్యగలవు?

8. ఉడ్డ, ఉడ్డా. మొత్తం అని అర్థం. ఉడ్డా ఉడ్డాలంగా నూక్కోపొయ్యాడు. ఉడ్డ మొత్తం– అనేది ఊతపదం (అడకూతురు మాదిరి) ఉడ్డా మగ్గురు అంటే దానా కొద్దిమంది అని అభిప్రాయం. "మొత్తం (వచ్చినవాళ్ళు) అందరూ కలిసి మగ్గురు" అని భావం. నలుగురూ అంటే అందరూ అని; మగ్గురు అంటే కొద్దిమంది అని అర్థం. ఉడ్డామగ్గురుంటే యింట్లోనే చెయ్యలేక పోతే పెద్దిళ్ళల్లో ఏం చెయ్యగలవు?

9. ఎగనాం పెట్టు. ఎగునామము పెట్టు నుంది వచ్చింది. ఎగునామము పెట్టుట అంటే ఎవరి వాటికి నిలువునామము పెట్టుట అని అభిప్రాయం. వైష్ణవులు మాయచేసేవాళ్ళని తా వి ం చి చెప్పే నానుడి. ఎగగొట్టు అని అర్థవిపరిణామం. బడికి పరే ఎగనాం పెట్టిని, పిలగాణ్ణాన్నా అడిపిచ్చుకో గూడదా? (వంగవామాలుపెట్టు- అదే నానుడి గూడా యిట్టంటిదే.)

10. ఎప్పలకారి. హెచ్చు - ఎచ్చు - ఎచ్చులు; ఎచ్చులు (గొప్పలు) చెప్పుకొనేవాడు లేక ప్రదర్శించేవాడు. ఎచ్చులకారి (రూ) ఎప్పలకారి. మతు బర్థంలో కారి ప్రత్యయం వచ్చింది. జంబాలుకారి (అరవంలోగూడా) పైత్యకారి, షావుకారి మొ. ఈ డొట్టి ఎప్పలకారి వచ్చిమిరపకాయే, నేనేవో అనుగన్నాగాని. ఎచ్చుల-లోని మధ్య ఉకారం వరిసర ప్రభావంతో అకారంగా మారడం భాషా తత్వశాస్త్రం ప్రకారం సహజమే.

11. ఏలవ యెత్తుకొను. ఏల = శృంగారపు పాట. ఏల నుంది ఏలవవచ్చింది. బూతులు తిట్టడం మొదలు పెట్టుట అని అర్థం. నామింద ఒక పే ఏల వెత్తుకోని కూసోనుండాడయ్యా.

12. ఐ. ఔరా–ఆశ్చర్యార్థకం వంటిది; ఐరా-నుంది వచ్చింది. ఐ! బలే చిత్రంగా వుండాదే!

13. ఒడిబాల (చీర). ఒడిబ్రాలు – నుంది వచ్చింది. బ్రాలు = బియ్యము. చీర పెట్టి ఒడిలో బియ్యం వగైరా మంగళద్రవ్యాలు ఉంచి పంపే తతంగం. పెళ్ళిలో ఒడిబాల దగ్గర పెళ్ళికొడుకోళ్లు అలిగిపోయినారు.

14. ఒ ప్ప నా సి. ఒప్పనితనం. ఇటువంటిదే పీనాసి. ఒ ప్ప నా సి ది. ఒప్పనాసివాడు మొ. వాడుకలు.

15. ఓహోరుమంటే. ఓహోరే అంటే, మహా ఎక్కువ అంటే–అన్నమాట. ఓహోరుమంటే వది బోట్లు రావచ్చు. ఓ హో రు మ ని లెక్కేస్తే వెయ్యుండేను.

16. కడముంత. మట్టిముంత. దూరంగావుంది పైపన్లకుపయోగించే మట్టిచెంబు. తక్కువతరగతి వాళ్ళకు అంబలినీళ్ళు మొ. ఇచ్చేటందుకు; కాళ్ళు కడుక్కునేటందుకు ఉపయోగించేది. కడముంతతో గూడ నీళ్ళీడు, బంకడు.

17. కాలూ చెయ్యీ కూడేసుకొను. కావలసిన కనీసవసతులు ఏర్పరుచుకొను. కాలూచెయ్యీ కూడేసుకొని ఒక రవ్వ అట్టుండేటప్పటికే ఈ బిందమేకువచ్చి తగులుకొనె!

18. కూట్నీళ్ళకు అడుగు–అమ్ముకొను. దానా తక్కువ వెలకు అడుగు అ మ్ము కొ ను. ఎటూ అమ్ముకోవఁసొస్తదని కూట్నీళ్ళ కడగతుండారు. (కూడు+నీళ్ళు = కూటినీళ్ళు, కూట్నీళ్ళు- చద్దినీళ్ళు అని అభిప్రాయం.)

19. గాటాలుతిను-పడు. రకరకాల క ష్టా లు అనుభవించు అని అర్థం. బాగా గాటాల్దిన్నావోణ్ణి నాకిదొక లెక్కా బమా?

20. గుడులుపడు. రహస్యంగా సన్నిహితంగా ఆలోచన తెగక మాట్లాడుకొను. ఏందో వాళ్ళల్లో వాళ్ళు గుడులుపడతున్నారు, మనకేం తెలుసు లోఅంతరం?

21. దాటుభారతం. చేటుసైజులో అచ్చవుతూ వుండిన (పూర్వీకం పుస్తకాలన్నీ పె ద్ద సై జు లో అచ్చయ్యేరి) భారతం. పెద్ద బొక్క. దాటు భారతం అంటే కంపరామాయణం మాదిరి విస్తరించిచెప్పి విసుగుబుట్టించే విషయం, వర్ణన అన్నమాట. నీ దాటుభారతం నాదెగ్గిర జవవబాకజో నేనల్లేను.

22. దాదవ. చెద్దుము = పని-నుంచివచ్చింది చెద్దుఁవు, చైదఁవు, దాదవ–రూప నిష్పత్తి. సరైన పనికాదని అర్థం. ఏందీ దాదవ, యి చ్చో నా చేశేది?

23. దాల్తి. (రూ.) కాల్తి. క్ష లో క్తి నుం చి వచ్చింది. ఎగకాళిగా అనేమాట అని అర్థం. నాతో గన కాల్తిబడకాక చెంపబగలద్ది చెప్తుండా.

24. దాష్టాలా. దేష్టలు–నుంది వచ్చింది. పరిహాసించదగ్గపనులని అభిప్రాయం. నువ్వూ నీదేష్టాలు నాకేం పట్టుకోడంలా.

25. చెకలు. (రూ.) శకలు. చెకండాలు, చెక ణ్ణాలు అనిగూడా వాడుక. పరిహాస ప్రసంగాలు,



నరసింహకొండమీద లక్ష్మీనరసింహస్వామి ఆలయదృశ్యం —ఫోటో: పి. జి. ఎస్. రెడ్డి.

ప్రవర్తనలు–అర్థం. ఎందరూ బలె చెకలు బడతుండారె.

26. తడుబ్బాత. తడుపు+పాత. పాత అంటే గుడ్డ అని అర్థం. (గుడ్డపాత అనేది ఊరపదం) స్నానం చేసేటప్పుడు మొకం కడుక్కొని లేదా గోదిపెట్టుకొని తడుపుకొనే గుడ్డ అని వ్యుత్పత్తి. అంటే గోదిఅని వాడుక. దట్టాన తడుబ్బాతగుడ్డ వుందిష్టైత్తరా.

27. తలగుడ్డ పడిపోవు. అవమానం కలగు. అంతలోకే తలగుడ్డ బడిపోదులేవయ్యా.

28. తాంబాళం తాంబూలము–నుంది వచ్చింది. తాంబూలంపెట్టుకునే పెద్దతట్ట అని అర్థం. తాంబాళతట్ట అనిగూడా అంటారు. పక్కింటోళ్ళ తాంబాళం అడిగిరా, పాకం బట్టుకోని యిచ్చేస్తావని చెప్పు.

29. తుట్టమారా. పూర్తిగా అని అర్థం. తుట్టమారా పంచెడుపైందాకా కనుక్కోలేకపోతినే, నువ్వు చెరసనాబత్తుడివని తెలిసిగూడా.

30 తూర్పారబట్టు (రూ) తూర్పానబట్టు. గింజలు చెత్త వేయవరిచేటట్టు గాలికి పట్టు అని అర్థం. నిష్కారణంగా కఠిన విమర్శనేయు అని అభిప్రాయం. నువ్వు జేసిండేదంతా తూర్పానబడ్తానుండు.

31. తూర్పురేకలు మైలవిడుచు. తూర్పుదిక్కున సూర్యకాంతిరేఖలు వెడల్పుగా కనిపిస్తూ చీకటి (మైల) ని తొలగించడమని అభిప్రాయం. వేను తోళ్ళోకొచ్చినాను అప్పుడే తూరుపు రేకలు మైలిడస్తుండాయి.

32. తైక్కమంటే. (1) ఏమన్నా, (2) మాటి మాటికి- అని అర్థాలు. తైక్కమంటే తన్నడాని కొస్తావేంది పైపైకి.

33. దరువు. ఇష్టారాజ్యమైన పద్ధతి అనే అర్థంలో వాడుక. మంచి దరువు గనుక్కున్నావు గదరా. ఏం మళ్ళీ దరువు మార్చేసినాడే? (ఇక్కడ పద్ధతి అని అభిప్రాయం.)

34. దళమెత్తుకొను. మంది మార్బలంతో కూడి వ్యతిరేకించివచ్చుడు. నా మింద దళమెత్తుకొని వుండాడు నేనేంజేసినాననో?

35. దళమేసి పుట్టు. పూర్వజన్మంలో దళం (వర్తి) మొ. పూజాద్రవ్యాలతో దేవుణ్ణి పూజించి అత్యష్టంతో పుట్టు. దానికేం నాయినా దళమేసి పుట్టింది, ఏంజేసినా చెల్లోకైపోద్ది.

36. నిమి నిమాలు. బొటాబొటీగా సరిపడేసి అని అభిప్రాయం. తిక్కటుకికూటికి నిమినిమాలుగా వచ్చింది నువ్విచ్చింది.

37. సిళ్ళు నములు. ఏమి చెప్పకే తటపటాయించు–అని వాడుక. ఏవన్నా అడిగితే సిళ్ళు నములుతారెందుకు, కరుగ్గా చెప్పెయ్యరాదా?

38. పుణ్యపుత్రురాలు. ఏమీ పట్టించుకోకుండా సాగినమ్మ వున్నట్టుండే మనిషి అనిఅభిప్రాయం. అంతరగదజగతావుంటే పుణ్యపుత్రురాలు గూడో నున్నట్టు పలకొచ్చా బాశేలి?

39. పుసుకుడు. పురుషుడికి ఏక్యాణపువాడుక. అసమర్థుడన్న అర్థ ధ్వనియే ప్రయోగం అపుసుకుడు జెప్పాడంటా యీ పుస్కుడు జేసుకోనొచ్చాడు. పుస్కి అనిగూడా వాడుక. హీనపరిచి తిరస్కరించేటప్పుడు వుపయోగిస్తాము. పోరా పుస్కి, నీదేంది?

40. పెడద్దరం. పెడ–అర్థం తీసే మనస్తత్వం అని అభిప్రాయం. అటువంటివాడు పెడద్దరపోడు. ఎంతజెప్పినా నీ పెడద్దరం నీదేనా, పెడ్రాదానికి పెద్దరోగానికి మొందులేదంట.

41. పెంకుదీయు. లాభంలేదనిచెప్పు, అశవదులుకొను– అనే అర్థధ్వనుల్లో వాడుక. పెన రెడ్డి పెంకుదీసినాడంట్నే యిహన బొయ్యి యేట్లో దూకండి.

42. పైటాళ, పైటికూడు, పైటేషం. పగలు యొక్క ఔపవిభక్తికరూపం పగటి. గ-హ-ఖ-య అక్షరాలు పరస్పరం ఆదేశంకావడం ఉద్ధారణలో గమనిస్తాము. పగటి, పహటి, పఅటి, పయటి, పయిటి, పైటి- ఇట్లా రూపనిష్పత్తి సాధ్యం. వేళ, వేషం- వీటిలో ఆదిహల్లు లోపించడం కద్దు. పైటి+వేళ = పెటేళ– ఇందులో మధ్యచ్చు 'ఐ-ఆ' లకు మధ్యస్థంగా పలికినప్పుడు పైటాళ అవుతున్నది. ఇక్కడ పగలు అనేమాటకు సాయంకాలం 3 గంటల ప్రాంతమని సామాన్యార్థం. పైటికూడు సాధారణంగా సాయంత్రం టిఫిన్ ప్రైములో తినే అన్నం. (రూపవిక్రతికి ఇవి తగిన ఉదాహరణలు) పైటేషగాళ్ళేరా, అయ్యోరు గాదుగనె!

43. పోరాసి. ఒప్పుకోలేని, ఒప్పలేని– అని అర్థం. వాడిది అమిత పోరాశిబుద్ధి.

44. బల్లంపీటు. పూర్వకలవు పెద్దబొది. పెద్ద బల్ల అనిగూడా అంటారు. బల్లపీటమధ్య అనుస్వారం రావడం విశేషం. బల్లపీటమింద ఉంగడి బరిశె పెడ్తిరే మణిశి గూకునేదెట్టి?

45. బాసేలి. (రూ.) బాశేలి. భాగ్యకాలినుంది వచ్చింది. మధ్యచ్చు ఆ-ఏ మధ్యస్థం. మామూలు స్త్రీ అని అర్థం. ఎవరీ బాశే), గుర్తుబట్టలేకుండానే?

46. బైశాట్లు. బైసిమాలిన పనులు, అవమానకరమైన పనులు-అని అర్థం. ఎందుకొచ్చిన బైశాట్లురా!

47. బొడ్డుసైక. ఊరు నడిబొడ్డునవుండే చలిక (రచ్చరుగు) చలిక, చయిక, సయిక, సైక-రూపనిష్పత్తి.

48. ముక్కణాం. (రూ.) ముక్కనాం. ముక్కు మునుంగా-అనే నానుడినుంది ఏర్పడిన భ్రష్టరూపం. ముక్కుదాకా అని అర్థం. ముక్కణాంగాదిని ముసుగుదన్ని పొండుకుంటే దొమ్మరాక?

49. లట్టాలుగొట్టు/పడు. నిష్కారణంగా తిరుగు, అనవసర శ్రమపడు– అని అభిప్రాయాలు. లట్టాలుగొట్టుకుంటూ తిరక్కపోతే ఏదన్నా పనిబాటా చూసుకోరాదా?

50. వక్కాకు. తాంబూలం అని అర్థం. (వక్క+ఆకు) వక్కాకు మార్చుకున్న పాటి పెళ్ళయినట్టా, పిట్టమింద పెళ్ళిళ్ళంటివి యెగిరిపోతుండాయి.

51. శాస్త్రం. (రూ.) శాస్తరం. కథ అని అర్థం. ఒరే పిలకాయల్లారా నేనొకశాస్త్రం జెప్తా వినండ్రా. పొడుపుకథ అనిగూడా అర్థాంతరం. ముందు నేనేశిన శాస్త్రం యిప్పు. తర్వాత నీదానికి నేంజెప్తా.

52. సన్ననూలొడుక. సన్ననూలు వడకునుంచి వాడుకపడింది. సన్నబడి తేలిపోతావుండడమన్న అర్థధ్వనిలో ప్రయోగం. ఏం పిల్లా సన్ననూలొడకతుండావే, లావెక్కతావని తిండి మానేస్తుండావా?

ఇక్కడ కొన్నిపదాలనుమాత్రం ఎత్తుకొని క్లుప్తంగా పరిచయంచేశాను. ఎక్కడా రూపనిష్పత్తి, వ్యుత్పత్తి, ప్రయోగసరళి సూచించాను. శాస్త్రీయంగా ఇంకా ఎన్నోఅంశాలు గుర్తించవలసివుంది. ★

నెల్లూరుజిల్లాలో పారిశ్రామికావకాశాలు


శ్రీ పి. ఓబుబురెడ్డి

ఏప్రాంతపు ఆర్థికపుష్టికైనా ప్రధాన దిక్సూచి దాని పారిశ్రామిక ప్రగతి. ప్రతిసంవత్సరం కళాశాలల నుంది వేనకువేలు విద్యార్థులు ఈ ప్రపంచంలో అడుగుపెట్టడంతో నిరుద్యోగం అన్నది అటు ప్రభుత్వానికిటు సమాజానికి ఒక పెద్ద సవాలుగా పరిణమించింది. కాబట్టి వీలైనంత ఎక్కువమందికి ఉద్యోగావకాశాలు కల్పించడం సమాజ బాధ్యత అయింది. ఆ లక్ష్యాన్ని త్వరగా సాధించాలంటే, విరివిగా పరిశ్రమలు స్థాపించడం ఒక్కటేమార్గం.

వ్యవసాయానికి–అందులోనూ ముఖ్యంగా ధాన్యోత్పత్తికి – దేశవ్యాప్తంగా ప్రఖ్యాతిచెందిన ప్రాంతం నెల్లూరుజిల్లా అంతేకాదు; నిరిధరంగా జిల్లాలో కొదవలేదు. సాహిత్యరంగంలోకానివ్వండి కళారంగంలోకానివ్వండి, లేదా పరిశ్రమల్లోనో-పరిపాలనలోనో కానివ్వండి, ఎందరో నిష్ణాతులను దేశానికి అందించిన ఖ్యాతిగల్గిన ప్రాంతమిది. పారిశ్రామికవేత్తలుకూడా ఈ జిల్లాలో దాలామందే వున్నారు.

ఇంతవరకూ నేలను నమ్ముకొని, వ్యవసాయంలోనే నిమగ్నులైవుండిన అనేకమంది, ఇటీవల భూపరిమితుల చట్టంవల్ల, ఇప్పుడిప్పుడే వ్యవసాయేతర రంగాలపై దృష్టి లగ్నంచేస్తున్నారు. వ్యవసాయం తర్వాత చెప్పుకోదగింది, మంది రాబడినిచ్చేది పారిశ్రామికరంగమే.

కాబట్టి చిన్న, పెద్ద పరిశ్రమలను స్థాపించడానికి ఉత్సాహం కనబరిచేవారిని బాగా ప్రోత్స



జిల్లాలో పెద్దపరిశ్రమ నిప్పో డ్రైసెల్స్ ఫ్యాక్టరీ

హిందాలి; వారికి తగిన ప్రాతివదిక నేర్పరచి, అనుకూల వాతావరణాన్ని కల్పించాలి పరిశ్రమలు స్థాపించడానికి నెల్లూరుజిల్లాలో అంతులేని సహజ సంపద వుంది. తూర్పున పొడవైన సముద్రతీర ప్రాంతం వుంది. అక్కడ ఉప్పుకు సంబంధించిన పరిశ్రమలుకాని, మత్స్య పరిశ్రమలుకాని బాగా వృద్ధిచేయవచ్చు. దక్షిణప్రాంతం మైకాపరిశ్రమకు దేశఖ్యాతి సార్జించింది. ఆ పరిశ్రమను యింకా పెంపొందించడానికి అవకాశాలున్నాయి. ఇటు పెన్న వుంది; దీనిని వినియోగించుకొని గాజు పరిశ్రమలు స్థాపించవచ్చు. పశ్చిమాన నుండికకం కొల్లసున్నం లభిస్తుంది; దాన్ని సద్వినియోగం చేసుకోవచ్చు.

ఇన్ని అవకాశాలు, వనరులు కల్గివుండికూడా ఇంకా నెల్లూరుజిల్లా పారిశ్రామికంగా వెనుకబడే వుందంటే ఆశ్చర్యం, విచారం కల్గుకుంది. నెల్లూర్లో యివ్వబున్న చెప్పుకోదగిన పరిశ్రమలు యివి– ఒకటి ఇండోనేషనల్ లిమిటెడ్. ఇది ఓ సా కా (ఐపాక)లోని మట్టుషితా ఎలక్ట్రిక్ ఇండస్ట్రియల్ కంపెనీ లిమిటెడ్ వారి సహకారంతో ఎలక్ట్రిక్ డ్రైసెల్ బ్యాటరీలు ఉత్పత్తిచేసే ఫ్యాక్టరీ. మరొకటి వెల్లూరు కో ఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్లు. చేపలు రొయ్యలు వగైరాలను ఎగుమతిచేసే కొత్త వ్యాపారసంస్థ బిగా సీ ఫుడ్స్, పొగాకు వ్యాపారం చేస్తున్న ఈస్టిండియా టొబాకో కంపెనీ కూడా పేర్కొనదగినవే. ఇవిగాక 'ఇండస్ట్రియల్ ఎస్టేట్'లోను, ఇతరత్రాను కొన్ని మధ్యతరహాపరిశ్రమలు, లఘుపరిశ్రమలు పైకివస్తున్నాయి.

భారీపరిశ్రమలను ఎక్కువగా ఈ ప్రాంతానికి రాబట్టాలంటే అందుకు అనువైన వాతావరణాన్ని సృష్టించాలి. మద్రాసు నగర పారిశ్రామిక వాతావరణప్రభావం నెల్లూరుమీద ఎక్కువగావుంటుంది. గనుక, ఇక్కడికి పరిశ్రమలు వ్యాప్తికావడంకాని, పారిశ్రామికవేత్తలను ఆకర్షించడంకాని సులువే.

రాష్ట్ర సరిహద్దుల్లోవున్న తడ వంటి ప్రదేశాల్లో లఘుపరిశ్రమలకు తగిన ప్రాతిపదిక నేర్పరచవలసిందిగా నేను ప్రభుత్వానికి సూచించాను. ఆంధ్రప్రదేశ్‌లో విద్యుచ్ఛక్తికి కొరతలేదుగనుక మద్రాసుకు వెళ్ళిన పారిశ్రామికవేత్తలు చాలామంది అక్కడ పరిశ్రమలు స్థాపించడానికి ముందుకు వస్తారు. అది జిల్లా పారిశ్రామికాభివృద్ధికి దోహదం చేయదలచని నా విశ్వాసం.

ఇక్కడొక మాటచెప్పాలి. ఏపరిశ్రమయినా ఒడిదుడుకులు లేకుండాను, ప్రతిభావంతంగాను నిర్వహింపబడాలంటే కార్మికుల సహకారం ముఖ్యావసరం. నెల్లూరులో కొత్తగా ఎదిగివస్తున్న పరిశ్రమలలో కార్మికనాయకులమని చెప్పుకొనేవారి బెడ్యం చాస్తిగా ఉంటున్నది. ఇది నాస్వీయానుభవం. కాబట్టి కనీసం ఐదేళ్ళదాకా అయినా కొత్త పరిశ్రమలకు పారిశ్రామికవర్గాలు అన్యథా భావించకుండాచేయడం మంచిదనిపిస్తూంది. ఆవిధంగా నైనా కార్మికుల సమస్య పరిశ్రమలకులేకుండా పోతుందేమో! ఏపరిశ్రమయినా తన కార్మికులకు న్యాయసమ్మతమైన వేతనాలిచ్చి, వారి శ్రేయస్సును రక్షించి, వారిని తృప్తిపరచాలన్నది అందరూ అంగీకరించే సూత్రమే. అలే దానికి కొన్ని పరిమితులున్నాయి. పరిశ్రమ స్థోమత, స్థానికంగా జీవనాకాల వద్ధతి–వీటిమీదకూడా ఆధారపడి



పి. ఓబులరెడ్డి


వుంటుంది.

పారిశ్రామికాభివృద్ధికి కొన్ని ప్రాథమికావసరాలున్నాయి. అవి–మంచినీళ్ళు, విద్యుచ్ఛక్తి, నీటి సరఫరా వగైరాలు. వీటిని సమకూర్చడంలో స్థానిక ప్రభుత్వోద్యోగుల సహాయ సహకారాలు అవసరం.

సంప్రదాయబద్ధంగా వ్యవసాయ ప్రాంతమైన నెల్లూరును పారిశ్రామిక ప్రాంతంగా మార్చాలంటే పారిశ్రామికంగా వెనుకబడిన ప్రాంతాలకు యిచ్చే ప్రోత్సాహం, రాయితీలు దీనికి యివ్వాలి.

పరిశ్రమ శైశవావస్థలో వున్నప్పుడు కొన్ని పన్నులు మినహాయిస్తే అవి వీపుగా పెరగడానికి అవకాశం వుంటుంది. ఈ రోజుల్లో పరిశ్రమ ఉత్పత్తివశకు రాకముందే పంచాయతీ, మునిసిపల్ పన్నులు కట్టమంటూ ఉద్యోగులు ప్రత్యక్షమవుతున్నారు. అసలు పెట్టుబడి, ముడిసరుకు, యంత్రాలు సమకూర్చుకోడానికి ఇబ్బందివడే దిన్న పారిశ్రామికుడు, ఉత్పత్తి ప్రారంభంకాకముందే పన్నులు చెల్లించాల్సివస్తే, అతని పరిస్థితి ఎట్లా వుంటుందో వూహించుకోవచ్చు. కాబట్టి బోనసు' గ్యాట్యుటీలలో మాదిరే, ఈ పన్నులలోకూడా కనీసం ఐదేళ్ళదాకా మినహాయింపు యివ్వడం అవసరం.

అన్నివైపులనుండి సహాయం, సహకారం, ప్రోత్సాహం, మద్దతు లభిస్తే, నెల్లూరుజిల్లా పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందడానికి అవకాశం వుందని నా నమ్మకం. అవిధంగా నెల్లూరు జిల్లా అభివృద్ధిని సాధించిననాడు నిరుద్యోగసమస్య చాలావరకు పరిష్కరించబడగలదు. ★



పెన్నతీరాన అన్నవాడ కామాక్షమ్మ దేవాలయం. ఫోటో: పి. జి. ఎస్. రెడ్డి.

గోద్రేజ్ వారి అసమానమైన Godrej నాణ్యతలోనే వుంది ఆ తేడా అంతా!



గోద్రేజ్ వారు ఇవుడు వివిధరకములైన ఆఫీసు పరికరములు. టైపురైటర్లు, రెఫ్రిజిరేటర్లు సరఫరాచేస్తున్నారు.

గోద్రేజ్ గ్యారంటీతో వస్తున్న ఈ పరికరములు చాల దృఢమైనవి, సొగసైనవి.

ఏజంట్లు:

పి. ఓబుల్ రెడ్డి అండ్ సన్స్

విజయవాడ గుంటూరు

నెల్లూరు తిరుపతి.

నెల్లూరు పారిశ్రామిక రంగంలో
ఒక ధృవతార—

Crank shaft grinding, Re-Boring &
Oil Engine repairing.

ఆంధ్రా ఇంజనీరింగ్ వర్క్స్

ఆర్. ఆర్. స్ట్రీటు - నెల్లూరు.

మా ఖాతాదారులకు ఉగాది శుభాకాంక్షలు.

"ఆంధ్రా యింజనీరింగ్ వర్క్స్ స్టాఫ్"

'పింగళ' తెలుగు ప్రజలకు

ఆయురారోగ్యైశ్వర్యములు ప్రసాదించాలని కోవూరు తాలూకా
నార్తు మోపూరులో వేంచేసియుండు

శ్రీ శివ, రామాలయ దివ్యక్షేత్రములపక్షంగా
ఆర్. కె. చారిటీస్‌వారు ఆకాంక్షిస్తున్నారు-

ధర్మకర్తల మండలి:—
శ్రీ రేబాల లక్ష్మినరసారెడ్డి, శ్రీ మేనకూరు బాలకృష్ణారెడ్డి, శ్రీ సోమిరెడ్డి
రాధాకృష్ణారెడ్డి, శ్రీ దువ్వూరు చంద్రశేఖరరెడ్డి, శ్రీ రేబాల విజయకుమారరెడ్డి,
శ్రీ రేబాల వెంకురెడ్డి, శ్రీ ఓరేపల్లి వెంకటసుబ్బయ్య ఎం. ఎల్. ఎ.

Phone : 977

United X-Ray Clinic & Diagnostic Centre

16/118. Trunk Road - NELLORE-1 (A P)

100 M. A. Screen Plant With Screening Facility
Microbiology Section Attached

యునైటెడ్ ఎక్స్‌రే క్లినిక్ & డయాగ్నొస్టిక్ సెంటర్

ట్రంకురోడ్డు (కో-ఆపరేటివ్ బ్యాంకు ఎదురుగా) నెల్లూరు-1

With the best Compliments from:

Dr. P. Madhusudana Sastry M.S.,F.I.C.S.
Dr. J. Eswaraiah G.C.I.M.
Dr. A. V. S. Ramamurthy L. I. M.

పవిత్ర సముద్రతీరగ్రామమైన మైపాడులో వేంచేసియుండు

శ్రీ అన్నపూర్ణా సమేత శ్రీ ప్రసన్న విశ్వేశ్వరస్వామిని సాక్షిగణపతి, వల్లిదేవసేనాసమేత శ్రీ సుబ్రహ్మణ్యస్వామి

వార్లను దర్శించి తరించవలసిందిగా భక్తకోటిని కోరుచున్నాము.

ఈ క్షేత్రము నెల్లూరుకు 14 మైళ్ళదూరం మాత్రమే

— ధర్మకర్తలమండలి —

శ్రీ పట్నం పేరారెడ్డి, శ్రీ కొండూరు ఆదిశేషారెడ్డి, శ్రీ అయితా చెంచుసుబ్బయ్య
శ్రీ గజ్జల దినకర్‌రెడ్డి, శ్రీమతి గండవరం అనసూయమ్మ.

ఎ. ఎత్. నరసింహయ్య
కార్యనిర్వహణాధికారి.

శ్రీ చలంచర్ల రాఘవరెడ్డి
అధ్యక్షుడు.



శ్రీ పేదగిరిపై వేంచేసి, నూత్నవత్సర శోభతో అలరారుచున్న
శ్రీ లక్ష్మీ నృసింహస్వామి, లక్ష్మీఅమ్మవార్లు
శ్రీ గోవిందరాజస్వామివార్లను
దర్శించి వారి ఆశీస్సులను పొందవలసినదిగా కోరుతున్నాము.

ఆంధ్ర ప్రజానీకానికి ఆయురారోగ్య భోగభాగ్యములు ప్రసాదించవలసిందిగా
శ్రీ లక్ష్మీనృసింహస్వామివారిని ప్రార్థించుచున్నాము

— ఇట్లు ధర్మకర్తల సంఘం —

కాకాని సుబ్బరామయ్య బి. ఎ., బి. యల్ , డాక్టర్ ఎస్. సాయినాథ్ (B.SC.M B.B.S)
కోరాడ పిచ్చిరెడ్డి చక్కా చెంచురామయ్య, వేళ్ళపల్లి వెంకటయ్య.
కుమారి మాదిరెడ్డి మంజుల

వి. ఎల్. నరసింహం బి. ఏ.
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

దువ్వూరు చంద్రశేఖరరెడ్డి
అధ్యక్షులు.



కాంతికి
మన్నికకు–

సిల్వానియా బల్బులు జ్యోతి బల్బులనే వాడండి!

మావద్ద సిల్వానియా బల్బులు, ట్యూబులు, మరియు
జ్యోతి బల్బులు సరసమైన ధరలకు విక్రయించబడును

ఉగాది శుభాకాంక్షలతో

జ్యోతి ఎలక్ట్రికల్ ఏజన్సీస్

Stockists : 1) Sylvania & Lakshman, Hd: Products 2) Jyoti Lamp Works

15/203-2, బృందావనం - నెల్లూరు-1 ఫోన్: 1601



సర్వజన ప్రియుడు, దయామయుడు, ప్రేమార్ద్రహృదయుడు, మాసంస్థ స్థాపకుడు

స్వర్గీయ కలవకూరు వెంకటరెడ్డిగారిని

భక్తితో సంస్మరిస్తూ మాఅభిమానులు, శ్రేయోభిలాషులు, ప్రయాణీకులకు

ఉగాది శుభాభినందనలు తెలియజేస్తున్నాము

కె. వి. ఆర్. బ్రదర్స్

ట్రంకురోడ్డు (ఫోన: 224) నెల్లూరు-1.

కోవూరు కో-ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరి లిమిటెడ్, నెల్లూరు.

నెల్లూరు. కోవూరు తాలూకాలలోని ప్రజలందరకు

మా ఉగాది శుభాకాంక్షలు



పెన్నానది గట్టున పోతిరెడ్డిపాళెం గ్రామములోని 122 యకరములలో మా ఫ్యాక్టరీ స్థాపింపబడనున్నది. తే 1—12—78 ది నుండి చక్కెర ఉత్పత్తి ప్రారంభించును. దీనికి షుమారు రూ 7½ కోట్ల రూపాయలు ఖర్చుకాగలదు. దీనిని కట్టుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, చెరకు పండించు రైతులు 2½ కోట్ల రూపాయలు షేరుధనము చెల్లింతురు. 100 కి 72 రూపాయలు ప్రభుత్వమువారు, రైతులు 28 రూపాయలు షేర్లు చెల్లించెదరు. షుమారు 5 కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వ బ్యాంకులు ఫ్యాక్టరీకి అప్పుగా యిచ్చెదరు. ఈ ఫ్యాక్టరీ రోజుకు 1250 టన్నుల చెఱకు ఆడును. 1250 బస్తాల చక్కెర తయారుచేయును. ఈ ఫ్యాక్టరీకి షుమారు 7000 యకరములలోని చెఱకు కావలెను. ఫ్యాక్టరీలో షేర్లు తీసుకొన్న రైతులు ముందుకువచ్చి విరివిగా చెఱకు పండించమని కోరుచున్నాము.

చెఱకులో యకరమునకు రెండు మూడువేల రూపాయల నికర ఆదాయము వుండునని చెఱకు పండించిన రైతులు చెప్పుచున్నారు.

గునుపాటి రామచంద్రారెడ్డి M. L. C.
ప్రెసిడెంటు

ఆర్. కోదండరామిరెడ్డి
మేనేజింగ్ డైరెక్టరు.



Homage to our
Founder
Mg- partner
A· RAMA REDDY

With Compliments of-

A. Rama Reddy & Co.,

Major Contractors,
Minagallu,
Nellore Dt·

రెండేళ్లు నిండాయి!

రెండు సంవత్సరాలలోనే రిట్రేడింగ్ రంగంలో
మాకృషి రాష్ట్రంలోనే పేరుప్రభ్యాతులు పొందిం
దని నమ్రంగా ప్రకటించుకొనుటకు సంతోషిస్తున్నాము

రిట్రేడింగులో శాస్త్రీయ
దృక్పథం సాంకేతిక
సమర్థత నిజాయితీ వర్తనం

ఈనాడు, ఏనాడూ మారని
మా ధ్యేయాలు!

ఎ. పి. ఎస్. ఆర్. టి. సి. కి, ఐ. ఎస్. ఆర్. ఓ. (శ్రీహరికోట) కి
రిట్రేడ్‌చేసే ఏకైకసంస్థ మాది. రిట్రేడింగ్‌లో మా విశిష్టతను
ఇదే చెప్పకనే చెప్తుంది!

కార్లు, ట్రాక్టర్ ముందు–
వెనుకటైర్లు, ట్రక్కులు,
వ్యాన్లు, స్కూటర్లకు
సబంధించిన టైర్లు అన్ని
సైజులలో రిట్రేడింగ్
చేయగలం.

నెల్లూరు
రిట్రేడింగ్ కంపెనీ

ఫ్యాక్టరీ: పాలిటెక్నిక్ ఎదురుగా
నెల్లూరు-524005.

ఫోన్. కోవూరు 94 షో రూం: నెల్లూరు 293

మా ఖాతాదార్లకు

ఉగాది శుభాకాంక్షలు

★

కె. వి. సుబ్బారెడ్డి అండ్ కంపెనీ

BURMAHSHELL DEALERS

మద్రాసు బస్‌స్టాండు, దర్గామిట్ట - నెల్లూరు

గ్రామ్స్: ఆటో సర్వీసు　　ఫోన్: 306

ఉగాది శుభాకాంక్షలు

యం. జి. బ్రదర్స్

పొగతోట — నెల్లూరు.

— డీలర్స్ —

1) MASSEY-FERGUSON
ట్రాక్టరు మరియు పనిముట్లు

2) ENFIELD (Bullet or ENFIELD 200cc)
మోటారు సైకిల్స్

3) AMCO
బ్యాటరీలు

4) REPCO
క్లచ్ పార్ట్స్

5) ICI డ్యూకో, డ్యూలక్స్ పెయింట్స్

The Kavali Co-operative Agricultural Development Bank Ltd.,

No. V. 332. KAVALI Nellore Dist.

Share Capital	....	Rs. 6,91,434-00
Borrowings	....	59,20,074-00
Members Loans	....	59,66,075-00
Reserve Fund	....	56,742-00

Loans are being issued for

1. Dug wells & Development of wells
2. Purchase of Oil Engines & Electric Motors.
3. Purchase of Tractors.
4. Construction of Tobacco Barns.

K. Ramachandra Reddy,
Chairman.

M. Rathaiah,
Business Manager.

"పింగళ" లో రైతాంగం

ధనధాన్యాలతో కళకళలాడాలని మా ప్రగాఢ వాంఛ!

అన్నిరకాల రసాయనిక ఎరువులు, తెగుళ్ళ మందులు, ఖరారైనధరలకు

మావద్ద పొందవచ్చును.

★

యడ్లపల్లి గోవిందుశెట్టి

(ఛేర్మన్, శ్రీ పాండురంగ అన్నదాన సమాజ కమిటీ, ట్రస్టీ, శ్రీ కన్యకాపరమేశ్వరి దేవస్థానం)

స్టోన్‌హవుస్‌పేట (ఫోన్ : 352) నెల్లూరు.

పింగళ సంవత్సరం

రైతాంగానికి

మంగళప్రదం కావాలని మా ఆకాంక్ష!

భూసారాన్ని సహజంగా పెంపుచేసే

మా కంపెనీ

ఎముకలపిండి, ఎముకలజవ వాడండి!

ఆంధ్ర బోన్‌మీల్ కంపెనీ

ఆఫీసు : నెల్లూరు-2 — ఫ్యాక్టరీ : కొడవలూరు

The Udayagiri Co-operative Agricultural Development Bank Ltd.,

L. F. No. 7, VINJAMOOR

1. Members Loans outstanding	—	Rs.	51,64,029-00
2. Members Paid-up Share Capital	—		4 52,570-00
3. Loans disbursed during the year 1975—76	—		15,49 814-00

We advance loans for the productive Agricultural purposes such as:

1) Digging Wells
(2) Sinking filter points
(3) Purchase of Oil Engines, Elec. Motors, Tractors and other Agricultural implements
(4) Land Levelling and Bunding
(5) Tobacco Barns
(6) Raising of Citrus Gardens
(7) Raising of Fruit Gardens
(8) S F D A Scheme
(9) Sheep Rearing
(10) Loans to Co-op. Joint Farming Societies

Ryots are requested to avail this best opportunity by obtaining loans from this Bank.

Sri Kasim Venkata Reddy,
President.

Sri Gongati Ramana Reddy
Vice-President,

Sri Guvvala Konda Reddy
Treasurer.


DIRECTORS

Sri Palagiri Alluru Raju
Sri Allampati Chinna Reddy
Sri Ubbarapu Subbarayudu
Sri Vaddamani Sreenivasulu
Sri Andra Chengala Reddy
Sri Varikuti Venkatarami Reddy

K. Venkateswarlu B. Com.,
Secretary.


పారకులందరికి మా హృదయపూర్వకమైన

ఉగాది శుభాకాంక్షలు



భారత్‌వారి
సూపర్ డీలక్స్
మల్టీఛానల్
టెలివిజన్

టెలివిస్టావారి ఎలైట్ (సాలిడ్ స్టేట్) మల్టీఛానల్ టెలివిజన్



మీ యింట్లో టెలివిజన్
అమర్చుకొనడానికి
మాతో సంప్రదించండి.

ఎ. బి. టెలివిజన్

ఫోన్ నెం: 935

ఎ.9, అరబిందోనగర్ (జిల్లాకోర్టు ఎదురుగా) నెల్లూరు.524003.

"భారత్", "టెలివిస్టా"వారి టెలివిజన్లకు అనుమతిపొందిన డీలర్లు

(PERFECTION IS OUR PHILOSOPHY - ELECTRONICS IS OUR BUSINESS.)

GRAMS:
NUTPOWDER.

PHONES
LAKSHMIPURAM 25796.

NIRMALA NUTPOWDER
RANKS TOP IN TASTE AND STANDARD
ONCE YOU TASTE IT YOU NEVER MISS IT

NIRMALA'S
DELUXE
NUT POWDER

A GOLDEN OPPORTUNITY FOR BETEL CHEWERS

TRADE MARK

NIRMALA NIRMALA NUTPOWDER MANUFACTURING Co. NIRMALA

నిర్మల

REGD: NO. 245550

TRADE MARK

నిర్మల

వక్కపొడి

TRADE MARK

NIRMALA

NUTPOWDER

MG. PARTNER
B. KONDA REDDY

MANUFACTURERS
NIRMALA NUTPOWDER MANUFACTRING Co.
TRUNK ROAD
NELLORE-1

COVER PRINTED AT ORR JAY PROCESS, MADRAS-2.